తమిళనాడులో కాలవశం కలింగరాయన్ పేరెలా వచ్చిందో, ఏనాటిదో తెలీదు. తమిళాన కలింగ అంటే నాజూకు నేతబట్టట. శ్రీకాకుళం శబరులలో చేనేతవారు అర్సి సవరణలు. అర్సీ, అరుసవెల్లి సంబంధం తెలియాలి. కులింద - తంతుకారులది ఒకప్పుడు గొప్ప వృత్తి సంఘము. కలింగలో పొందూరు నేతబట్టలకు, బరంపురం పట్టు పంచెలకు ప్రసిద్ధము.

ఆర్సు, అరసు కన్నడంలో హోడా సూచిస్తుంది కాబట్టి గిరిజనుల్లో కోయ దొర, రాజగోండు ఎంటి వాడికో?

జనవాచకంగా కలింగులు కాళింగులనే కులమున్నది. కాళింగులు తెలుగు వారు. నమ్మకాన్ని నిడదవోలు వేంకటరావుగారూ, శ్రీ ముద్దాడ లచ్చునాయుడూ బలపర్చారు. చతుర్వర్ణం పడికట్టు కళింగుల్లో త్రివర్ణం - కళింగ బ్రాహ్మణులు, కళింగ కోమట్లు (వైశ్య), కాళింగులు. చివరి వారు క్షత్రియ, శూద్రులుగా వ్యవహరిస్తారు. కళింగ నాయకుడ్ని కాంతో అంటారట. సాంతోలు చంద్రవంశ క్షత్రియులమన్నారు. సమతు, సాంతో, సామంత సంబంధాలు తెలియాలి. గుంజాం శ్రీకాకుళం, విశాఖపట్నాలలో కాళింగుల జనాభా ఎక్కువనుకుంటాను. శ్రీ భీమేశం ముఖలింగాలయార్చకులు పారాశర గోత్రపు కాళింగులు భువనేశ్వర్ నుండి వచ్చారని జాబువార్సెను. కాళింగుల త్రిపర్ణ విభజన ఒరిస్సా - ఓడ్రుల్లో ఉందా?

కళింగ కరు (ఏనుగు) లకు పర్యాయపదము. నగ, నాగ (కొండలు, పాములు)ములకూ పర్యాయపదము. నాగ ఒకప్పుడు నారు, నీరు, నక్షత్ర సంబంధము. యక్ష నాగులు జైన బౌద్ధాలలోనూ, వ్యవసాయపు శైవశాక్తేయాలో ఉన్నారు సర్వారాధకులూ, సర్వ సాంకేతికులున్నారు. నాగ నానార్థాలలో మహా, పెద్ద - సామూహిక వాచకము. హరప్పావారు నాగులంటి ఉభయులకు పంట, వర్తక సంబంధమున్నది.

కోడుంక అంటే వలస. కలింగలో ఊరి పేర్లులో వలసలున్నాయి, కళింగకు ప్రాచీనకాలంనుండీ వలసలున్నాయి. కరి, కరు, కారు - నల్లవారు, మంచివారు, రూపసులు - కళింగలో అన్ని దేహచ్ఛాయలున్నవారున్నారు.

వంశధారా (మునని) సాగరసంగమ స్థలనామం. కళింగపట్నం పూర్వ నామం కన్నగర, కాటికర్దన -కార్తికేయ ధాము యట. ప్రసిద్ధమైన రేవు. కర, కజ-సుంకము. కర, కూల తీరప్రాంతము, కళింగ తీరప్రాంతం - కజుంగల్‌ను కళింగ గాగీర్వాణీంచారా? ఒకప్పుడు కళింగలో కామరూపదేశాన్నారు అస్సాంలోకొలాంగ్ ఒకనది. రెండు చోట్లా కాక్తేయం, మాతృప్రాధాన్యత ప్రసిద్ధము. కొరాపుట్టి జిల్లాలో ఒకవిధమైన నార కరెంగ్. శకాంకుని. నాటి శాసనాల్లో శైలోద్భన రాజ్యం కొన్యోధ కళింగ కలెంక, కలుంగ మండలము. రాళ్లు కొండలున్నతావు. కజుంగల్‌అంటేకోస్తా.

నాగరికత వెనుకనున్నది. నారు, నీరు, వెలుగు. రెంటిని నర నారాయణ చేసి పూజించారు. చిరకాలంనుండీ చేసుకుంటున్న పండుగలు, పూజిస్తున్న ప్రతిమలు, చెప్పుకుంటున్న పుణ్యకథలు - వీటన్నిటా ఉన్నది భూమిపై పంట, అందుకవసరమైన నీరు, సూర్యరశ్మి. "రామాయణము" పంటకథ పోలికలు, పేర్లూ ఇతరదేశాల్లో ఉన్నవి. కాని రామునికన్న సీత ప్రాచీనము. సీత, అసీత. ఇర్‌సీతు. ఇస్తార్, ఈశి, దేమూతర, పెర్సిఫోనీ - మెసపొటామియా, ఎజిప్టు, గ్రీసు దేవీ గాథల్లో పంట, సీతాపహరణం, లంకావాసం పోలికలున్నవి. బీజం - క్షేత్రం నీరు - భూమి కథలు. మెసపొటామియా కథల్లో జలదేవుడు సృష్టించినవి కదలపు మెదలపు, తినపు, త్రాగపు, వంశవ్యాప్తి చేయలేనివి. భూదేవి సృష్టి చేతనాలు - వంశవ్యాప్తి చేసాయి. పేర్లూ, అవతారాలు వేర్వేరు. అసలుభూమి. వీరందరికీ గర్భోత్పత్తి చేశాడు జలదేవుడు.

ఆదిమ వ్యవసాయం నాటినుండీ ఉర్వరతంత్ర. ఫెర్టిలిటీ - ఫెకండేషన్ కల్ట్‌లో కథలు, సమ్మకాలు ఆచారాలు, హింసా, బలీ వ్యాపించాయి. ఎంత పెద్దది-విలువైనదైతే అంత ప్రశస్తం - మామూలు పూజలు, పోతులు కన్న మిన్న ఏనుగులు, గుర్రాలు సమర్పించుటలో ప్రత్యామ్నాయాలు పిండీ, మట్టి బొమ్మలు బహుపురాతనాచారము. గోండువారు అమ్మవార్లకు సమర్పించినవి ఈ బొమ్మలు పురావస్తు శాఖవారికి ఇలాంటి బొమ్మలు శ్రీకాకుళం ప్రాంతాలలో లభించాయి.

కిరాతక దశలో ధనుర్బాణాల వ్యాప్తి - యుద్ధాలలో వాడుక, దేవతాప్రతిమల నేకం ధనుర్ధారులు. ద్విశూల, త్రిశూల పుబ్బులు - మెఱుపులు - వాన - వ్యవ సాయ సంబంధం - ఇతరదేశాల్లో జలదైవాలు ద్వి - త్రిశూలధారులు. ఆదిమ వ్యవసాయంలో వాడినది చేగొడ్డలి. వ్యవసాయనికుపయోగించిన గొడ్డలినిర్మాణాలకూ, యుద్ధాలలోనూ వాడారు. సుమెరుల నాటికే పరశు పవిత్రము. దానికి సృష్టి, స్థితి, లయ కారకత్వమిచ్చి దేవరూపంగా పూజించారు. ఉర్వరతంత్ర సంబంధమున్న దైవాలు పరశు హస్తులు. హల, ముసలాయుధాలు వ్యవసాయం నాగలినుండి ఏర్పడెను. పశుపోషకులు తమకూ పశువులకు ఆహ్లాదకరంగా వేణువు వాడారు. శబర కిరాతక పర్యాయ పదంగా వాడారు. ఆయాచల - వృత్తి కలయిక ధనుర్బాణాలు, గండ్రగొడ్డలి, ముళ్ళ ఆటవిక జనులలో నేడూ ఉన్నాయి.

వివాహాలలో వడిబియ్యం, అరివేణి, ఉంగరాలు , పృథ్వీపూజ, అరుంధతీ దర్శనం అన్నీ పంట, వంశవ్యాప్తి సూచించేవి. కళింగలో గంగ (మహానది, వంశధార) , లాంగుల్య (నాగావళి), కులవర్తని, కోలువర్తని, వరాహవర్తని, వంశధార - పంట, వంశవ్యాప్తి సూచించేవి, ఆదిమ వ్యవసాయకుల్లో శబరులున్నారు. వీరిశాఖ చెంచువారు. చెంచు అర్ధం పంటకాపు. వశిష్టుని కామధేనువు శబల నుండి పుట్టిన వారిలో కాంభోజులున్నారు - వీరూ, శబరులూ ఆర్యులు కారు, వాయువ్యంలో ప్రసిద్ధులైన కాంభోజులను కౌటల్యుడు వార్తాశస్త్రోపజీవులన్నాడు.

జన, జాతి, స్థల నామాలు, ఇంటిపేరులలో కూడా తిండి. మకాం. చెట్లు. పంటలు పేర్లున్నాయి. కళింగలో చెట్లు పేరిట ఊర్లున్నాయి. ఆగ్నేయాసియాలో క్లింగ్. కోయింగ్. హోంగ్. తింగ్ తైలంగ్ శబ్దాలు కళింగనే సూచిస్తాయట. తూర్పుగోదావరిలో ఒకూరు కోరంగి: కంబోడియాకథల్లో నాగరాణి-ఇండియా ఆదివాసీ సంస్కృతి శంబర సంబధం మహిష విషాణము. మన్ఖ్మీర నాగరికత-ఏటాముడు పంటలట - భాషలో తెలుగు కన్నడ ఛాయలున్నవట.

హరప్పా ఐగ్వైదిక యవ్యనాటిక. గుజా నుండీ గుంటూరు వరకూ గుజా, శా, ప్రాబూర, ధాన్యకటక - పంటను సూచిస్తాయి. దంతపురనే ప్రాబూరు అన్నారట. కళింగనుండి పూర్వం ధాన్యం ఎగుమతి ఉండేదట, కళింగ, తిళింగ వగైరా ధాన్య సూచకమా? శిష్టుల భాషలలో పైపదాలు ధాన్యసూచకం కావు. తమి

ళంలో అర్సీ, కన్నడంలో అక్కీ వరి బియ్యము. కళింగలో గుమ్, గుమ్మ పదాలు పేద్యాన్ని సూచించేవి. వండిన జొన్నలూ కూడు, అన్నమే. ఆదిలా బాద గోండుల సస్యదేవి అన్నశిరారు వగైరా కథలున్నవి. రేణుక ధాన్యప్రసక్తి "గుడీ గుంపా" చూడుడు. అన్న (ము), అశన (ము) పోలిక పేర్ల దేవతలు ఇతర దేశాలలోనూ ఉన్నారు. 'అన్నం పరబ్రహ్మ' మన్నారు. ఆహారాన్వేషణ దశలో ఏరుకొన్నవీ, ఆది రైతులు పండించినవీ తృణ ధాన్యాలు. సింధు నాగరికులు తిన్నవి బియ్యం, పిమ్మట వారివి యవలు, ఇప్పుడు గోధుమలు. క్రీ.పూ. నాల్గవ శతాబ్దినాటికే మన దేశ ముఖ్యాహారం వరిబియ్యమన్నారు గ్రీకులు.

కళింగలో పంట - గుంపె (సజ్జ) లు. కొర్రలు, చోళ్ళు వరి - కాసనాల్లో 13 శతాబ్దాలనాటి తిండి ఆడ్లు, ఆళ్లు, ఆడ్ర, చిరు ధాన్యము. కళింగలో ఆంధ్ర, ఆడ్ర స్థలవాచకము. యవలు బార్లీ - ఐనా మూకుమ్మడిగా ధాన్యాలన్నిటినీ యవలన్నారేమో !

గోండుల గురువూ, నాగరికత నేర్పినదీ లింగాల్ - కల్ట్‌హీరో. గిరిజన శాఖా బేధాల్లో పేర్లు కరెంగ్, కొటెంగ్ వగైరా. తిర్లింగ్, తైలంగ్ పదాలు ఆది వాసీలవి. గిరిజన భాషలో కులింగ్ అంటే వడ్లట. హుయన్‌చాంగ్ కళింగను క (కు) లింగ్ - కి - యా అన్నాడు. మన పురాణాల్లో పేరుచివర అశ్వ ఉన్నవారు ఆర్యులైన పారసీకులు. వీరు ధాన్యాన్ని గురింజ్ అన్నారట. గురింజి, కంజి, గుంజి సంబంధం తెలియాలి. పారసీకులు వరిని గురింగ్ అంటే వారికి పూర్వం మెసపొటామియావారు కురంగ్ అన్నారట. కులింగ్, కురంగ్, గురింగ్ - వడ్లు. ఆడ్లు, ఆళ్ళు వడ్లు - వడ్లపంట ప్రాంతం కళింగ.

కళింగ.2

బౌద్ధుల లెఖను కళింగ రెండు రాజ్యాలు. పురాణేతిహాసాలలొ ఉన్నది. బౌద్ధులు బుద్ధునికన్నాప్రాచీనమన్నారు. పాణినీ, పతంజలీ పేరొక్కన్నారు. ధర్మసూత్ర కారులు ఈసడించారు - కాబట్టి కళింగ క్రీ.పూ. 6వ శతాబ్దానికి పూర్వపు దన వచ్చును.

"కళింగ జాతక" కథ - మచ్రి (పంజాబు) రాకుమారిని పెండ్లాడినవాడు చక్రివర్తి అవుతాడన్నారు జ్యోతిష్కులు. రాకుమారులు రాకతాకిడీ, రాకుమారి పారిపోయి అడవులలో దాగెను. అదే అడవిలో ఉన్న కళింగ రాకుమారునికి నదిలో కొట్టుకువచ్చిన పూచండ - సంధానకర్త. మచ్రి రాకుమారి చూమిడి చెట్టుపై నుండి పాడుచుండెను. భార్యా భర్తలైన వీరిద్దరూ ఖతియ (క్షత్రియ) లన్నారు బౌద్ధులు. మన ధర్మ సూత్రాలు ఋంగ పాలనా కాలాని వంటారు. హింమా ధర్మ సూత్రకారులు వ్రాత్యులు. సంస్కారహీనులు, పతితులు, పంక్తి బాహ్యులు వగైరాగా పేరొక్కన్నవారనేకులు బౌద్ధ సాహిత్యంలొ క్షత్రియులు. ఆభీరులు, సోగ్డాయి, శోద్రాయి, ఇయోనియా, బాక్టీరియా వారినీ శూద్రులన్నారు అలెగ్జాండర్ పూర్వపు యవనులను శూద్రి క్షత్రియ సంతానమన్నారు. "రామాయణము"న వైగైతీర మధురై (పాండ్య, తమిళనాడు) పౌరులు రాక్షసులు!

సుసి (శిశు) నాగులు, నందులు, మౌర్యుల నాడు కళింగ మగధ సామ్రాజ్యాంతర్భాగము. శిశు నాగులను వేశ్యా చిచ్ఛవీ సంతానమన్నారట. ధర్మ సూత్రకారుల జాబితాలో చిచవీలు వ్రాత్యులు. తల్లితరపున చిచ్ఛవీ సంబంధం గొప్పగా చెప్పుకున్న గుప్తచక్రవర్తులు వైదికధర్మ రక్షకులు! హూణులు ట్రయిబల్స్ - బహుశా బౌద్ధవినాశకుడు కాబట్టి మిహిరకులుని కీర్తించారు.

శిశునాగుల రాణిని వలలో వేసుకుని నందుడు మగధరాజయ్యెనట. నందులనూ శూద్రులన్నారు. మహాపద్మనందుని బందీలుగా ఉండి జాత్యుచిత సంస్కారాల్లేక క్షత్రియత్వం పోయి శూద్రుల మయ్యామనే తెలుగు కులాలు వాస్తవానికి కాకతీయుల నాడు వారివలె ప్రబలులైన దుష్టయులు - చతుర్ధాన్వయులు. ఈ నందుని క్షత్రబంధు, క్షత్రియాంతకుడన్నారు. క్షత్రియ రాజులను ఓడించిన వారనేకులు అపర పరశురాములైనారు. శిశునాగ రాణి కథలో విలోమపద్ధతి ఉన్నది.

నందునికే దాసి మురకూ పుట్టాడు మౌర్య చంద్రగుప్త (క్రీ. పూ. 322 – 298) అన్నారు - అనులోమ పద్ధతి.

నంద నానార్థాల్లో ఒకటి సుందర. బౌద్ధుల లెఖను మోదియ - మోదకర, మొరా (నెమి), మయూర) సాంకేతికులు. పిప్పలీవన మొరియలు శాక్యులట. నెమిళ్లు ఎక్కువగా ఉన్నతావట. మౌర్య చంద్రగుప్తుడు పిప్పలీవన రాకుమారుడు, నందుని వద్ద పెరిగెను. చంద్రగుప్తుడు నందవంశ నిర్మూలకుడు, తోడ్పడినది బ్రాహ్మణుడన్నది సాహిత్యము. మౌర్యులంతరించిన చాలా కాలానికి విశాఖదత్తు "ముద్రారాక్షసము"న చంద్రగుప్తుని వృషలఁ నందానామాన్వయ అన్నాడు. "మహాభారతము"న వృషలుడున్నాడు - అర్ధ శూద్రుడు, దుర్మార్గుడు. వరరుచి - యోగనంద కథలూ చూడుడు. మత సంప్రదాయ భేషజాల్లో ఇలాంటి కథలు పుట్టాయేమో. జైన కథలలో ప్రతిష్ఠానమున బ్రాహ్మణ కన్యకూ నాగరాజుకూ శాలివాహనుడు పుట్టాడన్నదీ ఇంతేనేమో.

చారిత్రకంగా కళింగ ప్రసక్తి మౌర్యచంద్రగుప్తుని నాటిది. మెగాస్తనీసు, పిమ్మట పాశ్చాత్య రచయితలు మూడు కళింగాలను పేర్కొన్నారు. ఒకటి కోస్తా, మరొకటి గంగానదిలో లంక. అశోకుని దండయాత్రా-ఉల్లూ ఒరిస్సాలో గుర్తించినంతలో అదే కళింగ అనలేము. తూర్పున పాలించిన అశోకుని కొడుకు సంతతిని ఇక్ష్వాకు లన్నారుఁ దక్షిణాపథాన్ని - దక్కన్ ఒకప్పుడు కర్ణాటకమన్నారు. కన్నడ భాషా ప్రసక్తికాదు. నల్లమట్టి, ప్రత్తివండే భూములు కర్ణాటకమైతే పోడు సాగు, వరిపొలాల భూములు కళింగ యేమో.

సింహబాహువు సింహపుర రాజధాని నిర్మించిన కళింగరాజు - ఇతడు సింహానికీ కళింగ రాకుమారికీ పుట్టాడట. వంగ వర్మాభిధానుల్లో విజయబాహు తల్లి పుట్టింటివారు సింహపురంవారు. ఈసింహపురం, మాఠరుల విజయ సింహపురమూ శ్రీకాకుళం జిల్లా సింగుపురమేమో. సింగుపురం కొండమీద హాటకేశ్వరుని గుడి చూడకపోవడం నా పొరపాటు.

మలేసియా, ఇండోనేసియా, శ్రీలంక కళింగ మధ్య రాకపోకలు ప్రాచీనము క్రీ.పూ. విజయుని సింహళయాత్ర కథ ఉంది. సింహళ జనులలో ఒకటి యక్ష జాతి బౌద్ధంలో యక్షులు తరుకోటరవాసులు. కళింగ - సింహళ రాజుల మధ్య

వైవాహిక బాంధవ్యాలుండెను. సింహళ రాజకన్యలు కలింగ రాణులు. సింహళ రాజు అపుత్రకుడైతే వారసుడు కలింగరాకుమారుడు.

సింహబాహు జన్మగాథ-నస్తన్య ప్రాణులైనా సింహం - స్త్రీ సంపర్కం సంతానం అసందర్భము. ఇందులో చరిత్రఉంటే - సింహం పరాక్రమ, రాజసికం సూచన. విజయం - కన్య, లక్ష్మి భార్యగా వర్ణించారు కవులు. సాతకర్ణుల నుండి విష్ణుకుండినుల వరకూ రాజులు సింహలాంఛనులు. ఆంధ్ర, ఆంధ్రభృత్యులు తామెవ్వరైనదీ చెప్పుకోలేదు. శప్తుడైన యక్షసాత సింహరూపాన సాకినసాతకర్ణి ఇక్ష్వాకు దీపకర్ణి దత్తపుత్రుడు. సాతవాహనులు వ్యవసాయాభివృద్ధి జేసారు. 'పృథ్వీ సింహీ' అన్నారు. సాతకర్ణులో, మాఠరులో, మరే సింహలాంఛనులో కలింగనేలుట గావచ్చును. సాతకర్ణి రాజ్యంపై దండెత్తిన మహామేఘవాహన ఖార వేల పేరులోనూ వంటఉంది.

అలహాబాద ప్రశస్తి - 'సర్వదక్షిణాపథ రాజగ్రహణ మోక్షానుగ్రహజనిత ప్రతాపోన్మిశ్ర మహాభాగ్యస్య' సముద్రగుప్తుడు (క్రీ.శ. 355–75) ఇతని దిగ్విజయం రాజ్యాలు కొన్ని కలింగవే కాని కలింగ అనలేదు. ప్రశస్తిలోలేని ఉత్కల కలింగ వగైరా "రఘువంశము"న ఉన్నాయి. కాళిదాసుగారి రఘు సముద్రగుప్తుడు వంగనుండి కపిశానది దాటి ఉత్కలాధిపతి దారిచూపగా కలింగపై దాడిచేసెను. కలింగరాజు మహేంద్రనాథుడు. కపిశాను కళైగా గుర్తించారు. ఈలెఖను ఉత్కళ కలింగ వేర్వేరు రాజ్యాలు. లంకలో కలింగ - గంగానది గంగకాదేమో!

మూతరీకుల అనంతశక్తి వర్మ. (క్రీ. శ. 365–94) పులిందసేనుని పారద్రోలిన కలింగరాజు. పులిందసేనుడు కొండలు అడవులలో తలదాచుకొని శత్రు నిర్మూలక సంతానంకై తపస్సు చేసెను. అతని వంశంవారు శిలాహార, శైలోద్భేది, శైలోద్భవులు కొన్నోధ రాజులు.

సముద్రగుప్తుని దిగ్విజయాత్ర పూర్వాపరకాలాల్లో పులిందసేనుడు కలింగ నాక్రమించి యుండునన్నారు. ఖారవేలుడు మగధనుండి జినవిగ్రహంతెచ్చిన కథ పోక - క్రీ.శ. 4-వ శతాబ్దంలో మగధనుండి దంతమును తెచ్చిన గుహశివుడూ, గుహసేనుడూ, పులిందసేనుడూ ఒకేవ్యక్తి లేక ఒకే కుటుంబంవారేమో.

యవనర క్త బాహు దండయాత్రనాడు భద్రతకై దంతమును సింహళంజేర్చిన కళింగ రాకుమారి. పురోకథ - గుహశివుని కొడుకు రాజుగా ఉన్నప్పుడు ఖీర ధరుడనే ఉత్తరాదిరాజు దండయాత్ర. గుహశివపుత్రిక హేమమాల (ఉజ్జయిని రాజు దంతకుమారుని భార్య) కృష్ణానది చేరి, ఓడయెక్కి దంతమును సింహళము జేర్చెను. నాటి సింహళరాజు కీర్తిశ్రీ మేఘవర్ణుడట (క్రీ.శ. 353–79). యవన క్త బాహు, ఖీరధర, సముద్రగుప్తుని కథలేనేమో.

మాతరులు క్రీ. శ. 350–430 మధ్య పిష్టపుర, సింహపుర, వర్ధమానపుర రాజధానుల నుండి కళింగనేలారు. వీరూ దేవరాష్ట్ర వాశిష్టి పుత్రుల కలహాలలో కళింగను శైలోద్భవ యశోభీత (క్రీ.శ. 475–95) గెల్చియుండునేమో.

కళింగ పొరుగు, ఎగువ, కొన్యోధ ఋషికుల్యా - మహానదీ మధ్యప్రాంత మయ్యుండును. శైలోద్భవులు క్రీ॥ శ॥ 350–650 మధ్య కొన్యోధరాజులు, కళింగ గాంగులనోడించి త్రికళింగాధిపతులమన్నారు. అశ్వమేధం చేసారు.

హస్తిభోజుని అజంతా శాసనం - కళింగ, దక్షిణకోసల హరినుని సామం తరాజ్యాలు. హరిసేనుడే (క్రీ॥శ॥ 487–510) కర్ణాటక గాంగులను కళింగరాజుల చేసెనన్నారు. ఇతడు హూణదండయాత్రల ఆపలేనందున సామంతులు స్వతం త్రించారన్నారు. హూణదండయాత్రల్లో వైజయంతీపుర కదంబ వైభవ పతనం, కళింగాన గాంగుల ప్రాబల్యమన్నారు. హరిసేనుని నాటి నలవంశ (స్కంధవర్మ) నందివర్ధనుల రాజ్యం కళింగకు (పొడాఘడశాసనం) వ్యాప్తమన్నారు. వీరు కర్ణాట కానికి తర్లారన్నారు కాని దేవపుర (రజ్జిం రాయపూర్) ఆధారాలబట్టి క్రీ॥ శ॥ 7–వ శతాబ్దం వరకూ దక్షిణ కోసలలో ఉన్నారు.

దక్షిణకోసలాధిపతులు శరభపురీశ్వరులు (రాయపూర్) శూలికులు. శూలిక, సళ్కి, సలుకి, శ్రీపర్వతీయులనాటి ఛళికి, దారపరాజునాటి సలుకి సంబంధాలు తెలియాలి. శూలికులు ఆంధ్రులకు సన్నిహితులనీ, కాదు కడజాతివారనే భిన్నాభి ప్రాయాలున్నాయి. కన్నడ సళ్కి శైతుల పనిముట్టని జ్ఞాపకము. శూలిక ప్ర వర రాజును గెల్చి పాండువంశ ధీవరదేవుడు దక్షిణ కోసలాధిపతి అయ్యాడు.

కాలచురులు క్రీ॥శ॥ 4–6 శతాబ్దాల మధ్య త్రైకూటక రాజులు. అశ్వమేధం చేసారు. పరితాపశీలుడు విష్ణుకుండిన ఇంద్రుని ఓడించుటలో (క్రీ॥శ॥ 530) గాంగ ఇంద్రవర్మకు తోడ్పడెను.

ఆదిలో కలింగ రాజులు నల, కదంబాదులు, కదంబులతోర్సి రాజని లొలి గాంగులు కలింగలాజులయ్యారన్నారు. కదంబులు మలిగాంగులనాడు వారి సామంతులు, బంధువులు, రాణకులు.

గాంగ – కదంబ శకపరిగణన క్రీ॥శ॥ 496 దట. శాసనాధార్యంగా గాంగుల్లో తొలిరాజు గుణామలకుల గగనతల సహస్ర రశ్మి, త్రికలింగాధిపతి ఇంద్రవర్మ (క్రీ॥శ॥ 515–37) ఇతని తండ్రి మణల్కడి మితవర్మ. సమకాలికుడు పృథ్వీమూలుని గోదావరిశాసనంలో గాంగ విష్ణుకుండిన ఇందుర్లపోరు అష్టదిగ్గజాల్లో కుముద – సుపర్తీకాల పోరుతో పోల్చాడు కవి. త్రైలోద్భవ విష్ణుకుండినులు మిత్రులు, గాంగ శత్రువులు. ఇంద్రవర్మ వేంగీశుని చేతిలో చెల్లిపోయాక గాంగ రాజెవరో తెలియదు.

హూణ మిహిరకులుని ఓడించిన (క్రీ॥శ॥ 520) యశోధర్మ (క్రీ॥శ॥ 510–35) సామంతరాజ్యం కలింగ. గాంగుల్లో శాసనాధార్యంగా రెండవ చివరి త్రికలింగాధిపతి మహాసామంతవర్మ (క్రీ॥శ॥ 560–5).

దక్షిణకోసల సోమ వంశీయుల్లో మహాశివగుప్త ధీవరదేవ (క్రీ॥శ॥ 545–55) మహాశివగుప్త బాలార్జున (క్రీ॥శ॥ 615–40) ప్రసిద్ధులు. గాంగులగెల్చి త్రికలింగాధిపతులమన్నారు, వీరు దక్షిణ కోసలలో రాజ్యభ్రష్టులై ఉత్కళజేరి కర, భౌమ కర వంశీయులుగా (క్రీ॥శ॥700–825) ఉత్కళనేలారు. వీరిపిమ్మట ఉత్కళాధీశులు (క్రీ॥శ॥ 825–1000) త్రైలోద్భవులట.

కొన్యోధ త్రైలోద్భవులూ గాంగులగెల్చి త్రికలింగాధిపతులమన్నారు. అశ్వమేధంచేసారు. కొంతకాలం కోసలగుప్తుల సామంతులు. సైన్యభీత ఇమ్మడి శ్రీనివాసవర్మ (క్రీ॥శ॥ 495–520) ఉత్కళ జయించెను. గాంగ ఇంద్రవర్మకు ఓడెను. త్రైలోద్భవ మధ్యమరాజ పుత్రిలమధ్య పోరు కోసల ధీవరదేవునికుపకరించినా (క్రీ॥శ॥ 550 లో) ధర్మరాజేగెల్చెను. మానభీత మహారాజాధిరాజు ధర్మరాజు

(క్రీ. శ. 554–85) గాంగ మహాసామంత వర్మ నోడించెను. సామంత వర్మ పిమ్మట కళింగ రాజెవరో తెలియదు. గాంగ హస్తివర్మ (క్రీ.శ. 570–80) బిరుదుల్లో 'గంగామలకుల ప్రతిష్టాత, రాజసింహ, రణఖీత' ఉన్నందున ఇతడు శైలోద్భవ నోడించిన సకల కళింగాధిపతి. పిమ్మటి రాజు ఇమ్మడి ఇంద్రవర్మ.

దక్షిణ కోసల బాలార్జున (క్రీ. శ. 615–40) కొన్యోధ ముమ్మడి మూధవ వర్మ (క్రీ.శ. 610–30) బద్ధశత్రువులు. ముమ్మడి మధ్యమదేవ (క్రీ.శ. 630–50) కోసల గుప్తుల రాజ్యభ్రష్టుల జేసెను. కాని ఇతని పిమ్మట కొన్యోధ దక్షిణ ఉత్తరభాగాలు కళింగ గాంగులు, ఉత్కళ కరవంశీయుల పాలయ్యెను.

కథకాదు - రాజులకు స్త్రీల నర్పించే ఆచారం ప్రాచీనము. అంగదేశ విప్రుడు కూతురు సుభద్రాంగిని మౌర్యబిందుసారుని (క్రీ॥శ॥ 296–68) కర్పించిన వైనమున్నది. "మహాభారతము"న మదిరాసక్తులైన మగువల జాబితాలో కళింగ స్త్రీలూ ఉన్నారు. ఉత్కళ, కళింగ, కొన్యోధ, దక్షిణ కోసల గౌడ లక్ష్మణ సేనుని సామంత రాజ్యాలు. ప్రతిపత్తు (పాడ్యమి) నాడు లక్ష్మణసేనునికి కళింగ స్త్రీల నర్పించేవారు. అతని శాసనాలలోనూ కళింగ భామినీ కామకేళీ విలాస ముందట.

అఖిల భారత ఇతిహాస పరిశోధక మహాసభలు భువనేశ్వర్‌లో జరిగిన సందర్భం - ఆహ్వానం - ఉపన్యసించలేను, రాలేనంటే వ్యాసం పంపమన్నారు. పంపాను - వాపస్ చేసిన వ్యాసంపై 'నోట్' వ్రాసారు. వంశధార - సాహుండా సంబంధంగా నా అభిప్రాయాన్ని సాహసం అన్నారు. కాని చారిత్రకంగా వారి సామా గుజాంజిల్లాలో చిన్ననది. సామకు వంశధార, సాహుండానికీ సంబంధం లేదు. శశాంక నరేంద్రుని గుజాం శాసనంబట్టి శైలోద్భవ రాజధాని సామప. నదీతీరానిదని వారికి గుర్తు లేదేమో. ఇటీవలివార్త - వనపురలో శైలోద్భవులనాటి జలేశ్వరా (శివా) లయం బైల్పడెను. వనపుర, గుహదేవ పాటక వగైరా ఒకటేనేమో.

శశాంకుని మరణానంతరం (క్రీ॥శ॥ 630–5) ఓఢ్ర, కళింగ, గౌడరాజులు హర్షుని సామంతులు. ఇతడు బౌద్ధుడుగా మారిన సౌరోపాసకుడు. దేవునిగా పూజింపబడెనట.

క్రీ॥శ॥ 7వ శతాబ్దం - చీనా యాత్రికుని ఓధ్ర - ఉత్క-శ (ఉత, పుతు, ఉచ), కొన్యోధ (కుంగ్ - యు - తొ); కళింగ వేర్వేరు - రెంటిమధ్యా కొన్యోధ ఉండెను. ఒక పిట్టకథను దండి "దశకుమారచరిత్ర" లో ఇరికించారు. ఆంధ్రా పతిని ఈసడించడం, తన ఏలిక పల్లవ నరసింహవర్మ బద్ధ శత్రుత్వం గాబట్టి అన్నారు. కర్దనుడనే కళింగరాజును సకుటుంబంగా ఆంధ్రాపతి బందీగా తెచ్చెను. ఆంధ్రాపతి కళింగరాకుమారి కనకలేఖను పెండ్లాడగోరెను; ఆమె భూతం పట్టి నట్లు నటించెను. భూత వైద్యునిగా ఆమె ప్రియుడు మంత్రిగుప్తునిరాక. మంత్ర గుప్తుడు మోసమున ఆంధ్రాపతిని చంపి అతని వేషంలో కర్దనాదుల విడిపించి కళింగకు పంపెను. ఇందులో చరిత్ర ఉంటే కళింగ గాంగుల దండయాత్ర - వేంగీ జయసింహ (క్రీ॥శ॥ 641–73) లేక అతని తమ్ముడు ఇంద్రరాజు (క్రీ॥శ॥ 673) మరణంగా ఊహించారు పరిశోధకులు.

క్రీ॥శ॥ 9-వ శతాబ్దంలో శైలోద్భవ రాకుమారి, కరవంశపురాణీ త్రిభువనదేవి వేంగీపాటక బ్రాహ్మణులకు దానాలిచ్చినట్లు, గుంజాం శాసనాలు తెలుగులో ఉన్నట్లు, ఆమె కూతురు దండిదేవి కూడా అలా చేసినట్లుందట.

వేంగీ గుణగ విజయాదిత్యుడు (క్రీ॥శ॥ 844–88) దహళ (చేది) రాజధాని అచలపుర ఎఫ్వంసకుడు. చేదిరాజు కోకళ్ల (కోకిల) దేవ సామంతుడు చక్రికూట హర్షనీ, కళింగరాజు నోడించి దశార్ణ్యరాజ్యం గెల్చిన చరిత్ర ఉన్నది. కోక లుడు రాష్ట్రికూట ఇమ్మడి కృష్ణున మామ.

తొలగాంగుల వైభవం క్రీ॥శ॥ 6-వ శతాబ్దంలో అంతరించినా మరో 600 సంవత్సరాలు వారు చిన్నరాజులుగా ఉన్నారు. శ్వేటక, దంతపురాలనుండి పాలించారు. గంగాన్వయ, గుణానామాన్వయులమన్న మరుగాంగులు క్రీ॥శ॥ 9వ శతాబ్దంలో ప్రబలురయ్యారు. వీరికి చేది, రాష్ట్రికూటుల తోడ్పాటుండెననే విషయం రత్నపుర ముమ్మడి రత్నదేవునినాటి శాసనాలూ ధృవపర్చును. నాటి కళింగరాజు కోకళ్ళదేవుని చిన్నకొడుకు, పుత్రసమానుడు, తుమ్మాణ (తుమన్. బిలాసపూర్) కూ రాజైనాడు. ఉత్క-లాధిపుని మథించి గాంగేయకోశం నింపినట్లుందట.

మరుగాంగుల్లో శాసనాధార్యంగా తొలిరాజు త్రికళింగాధివతి వజ్ర హస్త దేవ (క్రీ॥శ॥ 896–940) ఇతడు (ఇమ్మడి) గుణార్ణవ (క్రీ॥శ॥ 850–90?)

పుత్రుడు. ఈ గుణార్ణవుని పూర్వపు కళింగరాజు పంచమ దేవేంద్రవర్మ (క్రీ॥ శ॥ 830–50) మరిగాంగులకున్న సంబంధం తెలయదు. వజ్రహస్తుని పుత్రులు గుండమ (క్రీ॥శ॥ 940–3), కామార్ణవ (క్రీ॥శ॥ 943–78), విజయాదిత్య (క్రీ॥ శ॥ 978–81). పిమ్మటి కళింగరాజులు కామార్ణవ పుత్ర అనంతవర్మ దేవ అని యంకభీమ ఇమ్మడి వజ్రహస్త [క్రీ॥శ॥ 981–1015] అనియంకభీమని పుత్రులు ఇమ్మడి కామార్ణవ 6 నెలలు, గుండమ అనే ఆర్మడి దేవేంద్రవర్మ [క్రీ॥శ॥ 1017–9] పాలించాక ద్వైమాతర ముమ్మడి [మధు] కామార్ణవ [క్రీ॥శ॥ 1019–38] పాలించెను. పిమ్మటి రాజు ఇమ్మడి కామార్ణవపుత్ర త్రికళింగాధిపతి ఆర్మడి అనంతవర్మ దేవ ముమ్మడి వజ్రహస్త [క్రీ॥శ॥ 1038–70] వజ్రహస్త నంగమ్మ పుత్రుడు ఏతవ దేవేంద్రవర్మ రాజరాజదేవ [క్రీ॥శ॥ 1070–7], చోళరాజ సుందరీ పుత్రుడు ఏడవ అనంతవర్మ చోడగంగదేవ [క్రీ॥శ॥ 1078–1150] పాలించెను.

చిరకాలం నుండీ కళింగ గాంగుల రాజధానిగానున్న కళింగ నగరాన్నుండి చోడ గుంగు ఉత్కళ కలసిన విస్తృత రాజ్యపాలనా సౌలభ్యానికి కటకానికి [ఒరిస్సా] మారెను,

పిమ్మట గాంగరాజులు - చోడ గుంగు కస్తూరి కామోదినీ పుత్రుడు జటా చోడ, నాల్మడి కామార్ణవ ఇమ్మడి మధుకామార్ణవ [క్రీ॥శ॥ 1150–6]. చోడ గుంగు ఇందిరా పుత్రుడు రాఘవ [క్రీ॥శ॥ 1156–70]. చోడగుంగు చంద్రలేఖా పుత్రుడు ఇమ్మడి రాజరాజు [క్రీ॥శ॥ 1170–90]. పిమ్మటి రాజులు అనియంక భీమ (క్రీ॥శ॥ 1190–8), కొడుకు అనంతవర్మ ముమ్మడి రాజరాజు (క్రీ॥శ॥ 1198–1211), పుత్రుడు అనంగభీమ అనియంక భీమరౌత (క్రీ॥శ॥ 1211–45, కొడుకు నరసింహదేవ (క్రీ॥శ॥ 1245–64). పిమ్మట భీనుదేవ [క్రీ॥శ॥ 1264–79], ఇమ్మడి నరసింహదేవ [క్రీ॥శ॥ 1279–1306]. ఇతడే కెండుపట్న శాస నంలో [క్రీ॥శ॥ 1295] భూపగాంగులమన్నారు. పిమ్మటి గాంగరాజులు ఇమ్మడి భానుదేవ [క్రీ॥శ॥ 1306–27], ముమ్మడి నరసింహదేవ [క్రీ॥శ॥ 1327–53], ముమ్మడి భానుదేవ [క్రీ॥శ॥ 1353–78], నాల్మడి నరసింహ [క్రీ॥శ॥ 1378–1424], చివరిరాజు నాల్మడి భానుదేవ [క్రీ॥ శ॥ 1424–34]. ఈ భాను దేవు లలో ఒకడు నల్లవాడట.

ఈ లెఖను తొలిగాంగులు, మలిగాంగులు ఎక్కడా ఏ రాజవంశం పాలించనుతకాలం 937 సంవత్సరాలు కళింగ; కొన్యోధ ఉత్కళ కలసిన కళింగ రాజ్యమేలారు.

గాంగులు కళింగ గజపతులు. శైలోద్భవుల నాటినుండీ సాగరతీరం వారిని గౌడులనేవారట. గౌడ రాజధాని కర్ణ సువర్ణపుర [సోనేపూర్, ఒరిస్సా] కోస్తాలో లేదు. గౌడపదవి ప్రాంతీయాధికారం గూర్చి "మైలారదేవ" చూడుడు. కళింగలో గౌడ, గోపాలక, పాదగోప సైన్యాల్లో పదవీసూచకమట. నాల్మడి భానుదేవుని త్రోసిరాజు చేసిన సుప్రసిద్ధ గౌడ గజపతి, కుంభిరాజు కపిలేశ్వరుని [క్రీ॥ శ॥ 1435-67] గాంగుల పశువుల కాపరి [గోపాల], తక్కవ కులంవాడు, దత్తపుత్రుడనీ, నాల్మడి భానుదేవుడు అపుత్రకుడనే కథలున్నాయి. గుగ వంశీయుడే అన్నారు.

సరళా దాసుగారి ఉరియా "మహాభారతము"న కపిలేశ్వరుడే అర్జునుడట. ఒరియా భాషావికాసం గౌడగజపతుల నాడే ప్రభవించెనేమో. చోళ పరిపాలనా విధానాలు చోడగుంగు పాటిస్తే కపిలేశ్వరుడు మరింత కట్టుదిట్టం చేసాడట. "గుడీ గుంపా" చూడుడు. కపిలేశ్వరుని పిమ్మట పురుషోత్తమ గజపతి [క్రీ॥శ॥ 1468-97], ప్రతాపరుద్ర గజపతి [క్రీ॥శ॥ 1497-1538] పాలించారు. ఒడ్డిరాజులనే ప్రాచుర్యం గౌడ గజపతులనాటోదైయ్యుండును.

పిమ్మట కళింగ రాజులు భోయివంశంవారు. వీరిలో నరసింహదేవుని [కీ.శ. 1558] త్రోసిరాజన్న రాహుబలేంద్ర వీరముకుంద గజపతి తెలుగువాడట. ఇతడ్ని పరిమిన గోలొంకొండ కుతుబ్షాహీల వీరుడు 'పద్మనాయక విప్పర్ల రాజాధిరాజు మహారాజశ్రీ కమలయ్యంగారి పుత్రులు సర్వప్ప అశ్వారాయనింగారు'. ఖమ్మంజిల్లా అశ్వారావుపేట పేరు ఈబిరుదు సంబంధమే.

శ్రీకాకుళంలో గోలొంకొండ ఫౌజుదారు శేర్ మహ్మద్ఖాన్ [కీ. శ. 1652] పేరిటిది ఎచ్చెర్ల దగ్గరి శేర్మహ్మద్పురము ఇతనితో వచ్చిన పూసపాటి మాధవ వర్మ విజయనగర సంస్థాన వ్యవస్థాపకుడు; పెంకటగిరి వెలమ పెద్దరాయడు రాజాం పాలించగా కొడుకు లింగప్ప బొబ్బిలి సంస్థాపకుడట. శేర్ అర్థం పులి మహ్మద్ఖాన్ పేరిట బొబ్బిలి లింగప్ప నిర్మితం అంటారు. ఆదిలో బెబ్బులి

అంటారు. తెలుగు వారి నగల్లో బొబ్బిలి కాయ వృక్షసంబంధం - బొబ్బిలి - మహ్మదీయుల పాలనలో సుభాలు రాజమండ్రికూడా కళింగలో ఒక సుభా (రాష్ట్రం) పిమ్మట ఈస్టిండియా - బ్రిటిషు పాలనలో శిస్తు వసూళ్ళు ఏలంపాట కొత్తరకం రాజులూ, జమీందార్లు వగైరా.

ఈ లెఖను కళింగ అంటే ఉరియా ప్రాంతం, ఒరిస్సాయే కాదు. కళింగ మాది, మేమే కళింగులం అనే హక్కు ముఖ్యంగా ఆదివాసీలది.

•

•

•

(పేజీ 23 లో విజయాదిత్య బదులు వినయాదిత్యగా చదువగోరెదము.)

త్రికళింగ

కళింగ కన్నా త్రికళింగ ప్రాచీనమట. అది ఆదిపు జనావని. పూర్వోక్త రాజవంశాల చుట్టము. మెగాస్తనీసు తదితరులు పేర్కొన్న కళింగ, పుర్కొ కళింగ, పుదొకలింగ; ఉత్కల, తోసలి, కళింగ; ఉత్తర కళింగ, పుధ్య కళింగ, దక్షిణ కళింగ; మూడూ త్రికళింగ కాదు. ఖాదామి చాళుక్య కీర్తివర్మనాటి శాసనాలు అంగ, పుగధ కూడా త్రికళింగాంతర్భాగాలనిపిస్తాయట.

ప్లినీ పేర్కొన్న మొదొకళింగ (పుధ్య - పుధుకళింగ?) ప్రాచీనము, ప్రజలను త్రైలింగులు, త్రికళింగులనేవారు క్రీ॥శ॥ 2-వ శతాబ్దంలో చ॥ కళింగ రెండుగా చీలెనన్నారు.

శాసనాధార - తొలిగా త్రికళింగ అన్నది తొలి గాంగుల ఇంద్రవర్మ బిరుదు త్రికళింగాధిపతి. క్రీ॥శ॥ 6-9 శతాబ్దాలమధ్య తొలి గాంగులలో ఇద్దరు త్రికళింగాధిపతులు, మిగిలినవారు కళింగాధిపతులు. కాబట్టి కళింగ త్రికళింగ వేర్వేరు ప్రాంతాలు.

పు॥ గాంగుల్లో వజ్రిహస్తుని నాట నుండి అనేకులు త్రికళింగాధిపతులు. వీరినోడించినవారూ, ఆ యుద్ధాలలో గెల్చినవారి సైన్యాలలో ఉన్నవారూ త్రికళింగాధిపతుల పున్నారు. చివరికి త్రికళింగాధిపతి బిరుదు గాంగులకు అనువంశికమైనది. గుణగ విజయాదిత్యుడూ త్రికళింగాధిపతియే. అతడు గెల్చిన దశారణ్యరాజ్యంలోదే. త్రికళింగ.

బౌద్ధుల కళింగారణ్యా, ఒకనాటి శబర రాజ్యం, గోదావరీ - ఇంద్రావతీ పుష్య గోదావరీ - మహానదీపుధ్య గిరిజన ప్రాంతమున్నారు, దశారణ్య, ద్వాదశారణ్య రాజ్యంలోనివే దుంబక, పౌండ్రిక, శబర వగైరా ఆటవిక ప్రాంతాలు. అత్యులకు చేదివారు, శబరులు దగ్గరైనట్లుంది. జాతిపరంగా శబరులను మంగోలియా లక్షణాలున్నవారన్నారు. ఆసియా మైనర్‌నుండి వ్యాపించిన హిత్తీలు, ఆర్యులేనట, ఖత్తీ - క్షత్రియులు, బాబిలానియా రాజులు. పరిశోధకులు హిత్తీల్లో మంగోలు లక్షణాలున్నాయన్నారే! శబరులనే పాశ్చాత్యులు సవరి. సవరలన్నారు.

త్రికళింగలో సుఖ్యా, గౌరవాలు మూడు, శ్రీ లేవు. మూడు తావులూ, రాజ్యాంకాపు. ఇందర్రిపర్మ శాసను తిర్లింగీ తెలియాలి. గుజ్జా చిల్క-సర స్సును కీరసముద్రంగా గీర్వాణించారు. తిర్లింగిని త్రికళింగ చేశారా? త్రిలింగ కాకతీయులనాటిది. దక్షిరామ, శ్రీశైలం, కాళేశ్వరం, శివక్షేత్రాల మధ్య ప్రాం తం త్రిలింగ, తన్నవం తెలుగు అన్నారు. ఓరుగల్లు, అమరావతి, కళింగ మధ్య ప్రాంతం త్రిలింగ, త్రికళింగంకాదు. భాషాభిమానులు నూరేళ్ళనాడు ప్రచురించిన **Mannual of Administration: Madras Presidency** లో చూస్తే తెలుగు మాట్లాడే తావులు, మధ్యప్రదేశ్, ఒరిస్సా, తమిళనాడు, కర్ణాట కాలలో గుర్తించగలరు.

•

త్రికళింగ అటవి ప్రదేశము. లిపీ, వ్యాకరణం లేని భాషలు చాలా ఉన్నాయి. నిజాం హయాంలో గోండు భాషాపరిశోధన చేశారు. గిడుగు వారు శబర భాషా పరిశోధకులు. ఆదివాసీ సంక్షేమ శాఖ కార్యకర్తల నిమిత్తం నేడు ఆటవిక భాషాధ్యయనం చేస్తున్నారు.

•

కాళింగులలో పెద్ద, నాయకుడిని సాంతో, పాత్రో అన్నట్లే ఆది వాసీలలో నాయకుడు, కులపతి పుజి, గొమాంగో అక్కవపేనట. తింగ్, తైలంగ్ - తె లంగ్ దేవతా వాచకం కూడానట. దీన్ని పండితులు త్రికళింగ చేశారా? తెలగ, తెలుంగ, తెలుగు, పదాల తల్లి తింగ్, తిర్లింగ్, తైలంగ్ అయ్యుండునా? ఆంధ్రో ద్రావిడ భాషల మధ్య గొలుసు ఆటవిక భాషలన్నారు.

•

గాంగ త్రికళింగాధిపతుల రాజధానులు క్రీ॥శ॥ 1135 వరకూ శ్రీకాకుళం జిల్లాలోనే ఉండెను. కాని త్రికళింగ కోస్తాకాదు. కళింగరాజే తుమ్మాణరాజు కావడం వర్రిహస్తుని పరంగా ఆలోచిస్తే త్రికళింగ మధ్యప్రదేశ్ బిలాస్‌పూర్ వరకుండేమో! ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, మధ్యప్రదేశ్ మధ్య గిరిజనప్రాంతం. త్రికళింగ జనులు వాయువ్యోత్తరాల నుండి పారి వచ్చినవారి వారసు లేమో! పూర్వోక్తమైన విల్లంబులు, పరశు, ముసళి - మూడు దశలు - వృత్తులు నేడూ త్రికళింగ జనులలో ఉన్నాయి. వ్యవసాయం "రామాయణము" న ఉంది. గర్హింపస్తం చేసిన వాల్మీకి ఒకప్పుడు బోయ, కిరాతగా చెప్పారు. వాల్మీకి తండ్రి

ప్రాచేతస. ప్రాచేతసులు వృక్షక్షీయ కారకులట. చెట్లకు చేటు పోడు వ్యవసాయము. ప్రభుత్వమూ నిపుణులూ ఈ చేటు గుర్తించారు.

ఆదివాసీ ప్రాంతం - గోండు, కోయ, శబర, పుళింద, పౌండ్రిక వగైరా దండకారణ్య - దశారణ్య రాజ్యభాగం త్రికళింగ, "శ్రీ ముఖలింగేశ్వర క్షేత్ర మహాత్మ్యము" లో గోవిందకాననము. మొగలాయిలనాటి గోండ్వానా - గుండ(ధ) వన, చోడగుంగు వంశ గాథలో కంటకావర్తని, సముద్రగుప్తుని నాటి మహా కాంతారం - మధ్యప్రదేశ్ అమరకంటక శైలానుండి దిగువ ఒరిస్సా ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రాంతాలు - అంతా జార్ఖండ్.

•

సప్తకళింగ

కళింగ, త్రికళింగ, ఉత్కళ, ఓడ్ర‌తో పోలిస్తే అల్పాయుష్క – ఒక వెలుగు వెలిగి ఆరిపోయిన సప్తకళింగ. త్రికళింగ దశారణ్య రాజ్యాల్లోదే అనిపించే చక్రకూట, సక్కరకొట్టం, సామ్రాజ్యవాదులకు కీలక రాజ్యము. కొండలు అడవులు, వన్యమృగాల సహజ రక్షణగల బస్తరు ప్రాంతము. ఇచట ఏనుగులు, రత్నాలు, అటవీ సంపద కళింగనుండి ఎగుమతయ్యేవట. కాకిరాయి ఎగుమతికి ఏర్పడిన రైల్వేసౌకర్యం - నేడంతగా ఏనాడూ రహదారీ ప్రయాణ సౌకర్యాలు లేని ప్రాంతము.

ధారావర్ష పుత్ర సోమేశ్వరుడు క్రీ॥శ॥ 1068–98 మధ్య ప్రబలుడు. దాయాది అపహరించినదీ, పరిసరాలవీ. వజ్ర, లంజి, లెమ్నా, భద్రపట్టణ, రత్నాపుర, ఓడ్ర భాగాలు గెల్చి మేగీ రాజధానిని దహించిన 'రాజభూషణ, మహారాజాధిరాజ పరమేశ్వర, పరమ భట్టారక, ప్రతిగండభైరవ, సప్త కళింగాధిపతి' సోమేశ్వరుడు. సప్తకళింగ ఈ లెఖను ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్ భాగాలు.

రత్నాపుర శాసనం (క్రీ॥శ॥ 1114) కోసలాధిపతి జాయుల్ల దేవునికి ఓడి మరణించిన సోమేశ్వరుడితడేనట. ఈ చక్రకూట నాగవంశీయులలో చివరిరాజు సోమేశ్వర పుత్ర కన్నరదేవుడట.

ఉడ్ర - ఉత్కళ

ఉత్కళ, ఉత్తర కళింగ, ఉడ్ర ఒకటే - కాదు. వేర్వేరు అనే వాదాలున్నాయి. ఇవి కళింగ, త్రికళింగ అంత ప్రాచీనంకావు. ఉత్కల, ఉడ్ర ఉత్తర కళింగ ఒకటే అనడానికున్న ఆధారాలు ఒరిస్సాయే కళింగ, అది ఉరియా భాషాప్రాంత మనడానికి లేవు. కాళిదాసునాటి ఉత్కళ ఉత్తర ఒరిస్సా. వరాహమిహిరు (క్రీ॥శ॥ 6-వ శతాబ్దం) ని నాడు ఉత్కళా కళింగా వేర్వేరు రాజ్యాలు. పిమ్మటా యువాన్‌ఛాంగ్ నాడూ గౌడరాజులనాడూ కళింగ, కొన్యోధ, ఉత్కళ వేర్వేరు రాజ్యాలు. ఉత్కళ కర్ణసువర్ణపురానికి నైఋతిలో ఉందన్నందున పురీ-కటకం ప్రాంతము. కేసరి వంశీలనాడు ఉత్కళా కొన్యోధా కలసిపోయాయి, ఈ కలసిపోయిన రాజ్యం, కళింగా చోడగంగునాటి కళింగ రాజ్యము. కాకతీయుల నాటివరకూ మహేంద్రగిరివరకూ కళింగ. కర్ణసువర్ణపురం (సోనేపూరు, ఒరిస్సాలో ఉంది. లక్ష్మణసేనునినాడూ, మహా శివగుప్తుని సోనేపూరు శాసనంలో ఉత్కళ, కొన్యోధ, కళింగ వేర్వేరు.

పాల వంశీలనాడు భగల్పూర్ శాసనంతో జయపాలునికి వెఱచి 'ఉత్కళనామాధీశుడు' రాజధాని నుండి పారిపోయినట్లుందట. బాదల్ శాసనంలో దేవపాలుడు ఉత్కళ విధ్వంసకుడు, కరవంశీ గాంగుల నాటి ఉత్కళ ప్రశస్తి గౌడ గజపతులనాడు పతాక స్థాయికి చేరెను. కపిలేశ్వరుని గంగ వంశీయుడన్నారు.

"మహాభారతము" జాబితాల్లో ఉడ్ర, ఉత్కళ, మేకల, ఆంధ్ర, కళింగ ఉన్నందున ఇరుగుపొరుగు వారు, వ్యాప్త్యులు. రాష్ట్రికూట తదితర శాసనాలలో ఉడ్ర, ఒడ్డక, ఒడ్డార, ఓఢ్ర, ఓఢ్రకులున్నారు. గాంగ నరసింహదేవుని భువనేశ్వర శాసనం (ఏకామ్రక్షేత్ర) ఉత్కళ విషయ పురీ-కటక్ ప్రాంతాలకే చెల్లును. నరేంద్రభంజదేవుని ఆదిపూర్ శాసనంబట్టి ఓఢ్ర చిన్నరాజ్యం ప్రాచీమీ విస్తృతమైనది. పురీ జగన్నాథాలయపు కవిలెకట్టలు "మాదలాపాంజి" లో రాజుల వంశవృక్షాలు వగైరా సత్యయుగం నాటినుండీ ఉన్నాయట. కలియుగంలో ఆర్యేతేండ్లనాటి చరిత్ర్ తెలియదు. "మాదలాపాంజి" లో గౌడ గజపతుల పూర్వ విషయాలు, చోడగంగు పూర్వ విషయాలు నమ్మదగినవా?

పురాణేతిహాసాల్లో ప్రక్షిప్తాలు చాలా ఉన్నాయట. పదవుల్లో వున్నవాళ్లో, నాయకుల్లో కొందరు నేడూ ప్రచారానికీ, ముందిపై మచ్చుముందుగా గుడీ మతా న్నాశ్రయిస్తున్నారు. కాబట్టి భావిలో మరిన్ని ప్రక్షిప్తాలు, కొత్త పురాణాలు పుట్ట వచ్చును. దేవుడూ, మతం పేరిటి దుర్వినియోగం, ముది ముంచికేవ్వడినవి, దుర్వి నియోగమగుట ఎప్పుడూవున్నదే. "స్కాంధ, బ్రహ్మాండ" పురాణాలలో ఉత్కల. "బ్రహ్మపురాణం" లో విరజా మండలస్థ పుణ్య క్షేత్రాలు - విరజా (జాజిపుర); శ్రీ, శంఖ, పురుషోత్తమ (పురీ జగన్నాథ); అర్క (కోణార్క); పద్మ (భువనే శ్వర); ఉత్కళలో పుణ్య క్షేత్రాలు - కాబట్టి ఉత్కళ పురీ-కటక్ ప్రాంతము. ఓఢ్రులు ఋషికుల్యా - కంసవతీ మధ్యవారనే పరిశోధకాభిప్రాయం ప్రాచీనత గాక ఒరిస్సాను• సూచించును. క్రీ॥శ॥ 7-వ శతాబ్దం పిమ్మటి తాంత్రిక సాహి త్యంలో కూడా కళింగలో ఓఢ్ర పురీ కటక్ ప్రాంతమట.

ఖుర్దా ప్రాంతాన హిందువులు లోకువగా చూచే జాతి ఉందట, వారు తమ తావున్న ఎక్కడనుండో వచ్చిన ఉరియా రాజులు ఆక్రమించారంటారట. వీరే అసలు ఓడులట. బ్రాహ్మణేనది దిగువ ప్రాంతపు హిందువుల్లో వ్యవసాయం, పశుపోషణ హీన వృత్తులట. ఖుర్దా ఓడులు చెఱకు పండిస్తారట, పశు పాలకు లట. తిండీ, వృత్తులబట్టి అంతస్తులు ఏనాటినుండో ఉన్నాయి. తెలుగుస్త్రీలు, కాళింగస్త్రీలు మంగళసూత్రం, నల్లపూసలకిచ్చే ప్రాముఖ్యత బెంగాలీస్త్రీలు ఇనుప కంకణానికిచ్చినట్లే ఓడు స్త్రీలు సుమంగళిగా ఉన్నంత కాలం ఇత్తడి కంకణం తీయరట. ఓడుల్లో వింత ఆచారాలున్నాయట. వట్టివేరు చాపమీద అన్నం రాశి పోసి చుట్టూ కూర్చున్నవారంతా తలో పిడికెడైనా తినాలట. ఓడులలో నాలుగు తరగతులు - దహికలశవారు పశు పోషకులు, పాలుపెరుగు అమ్మేదరు. పెండా కలశవారి ఆహారం జావ కాబట్టి రైతాంగం, శ్రామిక వర్గం వీరవారు. సూకర లచాలు పందుల పెంచుతారట. బెనతియాలు వట్టివేరు దుబ్బులలో నివసిస్తారట. వీరంతా ఒడ, ఒడచాశ వారట.

ఓఢ్ర - ఉ(ఒ)రియా భాష. ఉత్కళ శబ్దంలో ఉరియా వినిపించదు. ఓఢ్ర బెంగాలీవలె ప్రాదేశికం, భాషా వాచకము. కాగా ఈ రెండు భాషలలో ఏపీ,

ఉచ్చారణలలో వలెనే ఆచార వ్యవహారాలలో పోలికలున్నాయి. ఇరుగుపొరుగు వారు. ఐతే బెంగాలీలు ఉరియావారిని సమాన ఫాయిలో చూడరట.

పురాణేతిహాసాలు హీనులున్నంతలో నేడు పోయేదేమీ లేదు. ఇసంతా 'సాహెబుగారి గోకులాష్టమి' వలు. ఆర్యులు పంజాబు వచ్చేటప్పటికే నాటి ఆది వాసీల కన్న అనాగరికులు, బర్బరులు, ద్రాగుభోతులు వగైరా. వారివన్నీ పుణికి పుచ్చుకొని మార్పులు, చేర్పులు చేసిన పూజార్ల ప్రభావం అందరిమీదా ముద్ర వేసింది. కొన్ని కులాలవారు కులంతో 'బ్రాహ్మణ' చేర్చారు. తూర్పున బ్రాహ్మణ బీజులమని చెప్పుకోడం ఒకప్పుడు గొప్పట, పూజార్లనగానే బ్రాహ్మణ్యమనుకుంటారు. వేదార్యుల పిమ్మటివారు ఆదివాసీలకు సన్నిహితులై వారిఆచార వ్యవహారాలూ జీర్ణించుకున్నారట.

ఉత్కల శబ్ద వ్యుత్పత్తి ఉత్తర కళింగ సంబంధం భాషా పరిశోధకులు చెప్పారి. ఉత్కళలో సంస్కృత మెప్పుడు ప్రవేసించెను? సంస్కృతంలో ఉత్కల అంటే పిట్టలు బట్టేవాడట. దేశవ్యాప్తంగా సంస్కృతముంది - అలానే పిట్టలు కొట్టేవారు దేశవ్యాప్తంగా ఉన్నారు. ఒక్క ఉత్కలకే వర్తించనేల? కోస్తా ఉత్తర భాగం అర్ధంలో ఉత్తరకూల ఉత్కల కావచ్చును. తూర్పు కోస్తా దక్షిణ భాగం చోర (శ) మండల, కోరమాండల్ సంస్కృతమా?

ఓడ్రులూ, ఉత్కరులూ సుదేష్టా పుత్రులు కారు. పరిశోధకులు ఉత్కల వ్యుత్పత్తి ఉద్ + కోల = ఉత్కోల అన్నారు. ఈ పదం వృత్తి పరం శ్రామిక జీవనం—బరువు మోయుట సూచించేదట.

బౌద్ధ సాహిత్యంలో కోల శబ్దానికి కావాల్సినంత కథ ఉంది. ఇతే వీరూ వాస్తవ్యులు, ఆదివాసీలు. కోల, కోలియా వారు బౌద్ధంలో క్షత్రియులు,

ఒక్కాక (ఇక్ష్వాకు) రాకుమారి కుష్టురోగి. అడవిలో వదిలేశారు. కోల అనే ఋషి రోగ నివారణ చేసెను. వీరి సంతానం కోలియావారు. కోల చెట్టు క్రింద-తొర్రలో నివసించారు కాబట్టి కోలియులని మరోకథ కాశీరాజు రాముడు కుష్టురోగి విక్తిలో అరణ్యవాసము. అక్కడ తిన్న ఆకులు, పండ్లుతో రోగ నివారణ. అడవిలో ఒక్కాక రాకుమారికి అదే చికిత్సతో కుష్టు నివారణ. అడవిలో కోలచెట్లు తొలగించి నిర్మించిన నగరం కోలనగరము. వీరిద్దరి సంతానం

కోలియులు. మేనరికం పోలికలలో శాక్య కన్యలు కోలీయుల భార్యలు. బుద్ధుని తల్లి మాయాదేవి కోలియా కన్యట.

బ్రాహ్మణ్యంతో పోలిస్తే తరులకూ నరులకున్న సంబంధం బౌద్ధంలో ఎక్కువగా కనిపిస్తుంది. ఆదివాసీల జీవితాలలో చెట్లకు చాలా ప్రాముఖ్యత ఉంది. ఆదిమ వ్యవసాయకులు నాగులు బౌద్ధంలో మానవాతీత శక్తి లున్న వారుట.

రోహిణీ నదీ జలాలు పొలాలకు పెట్టుకోడంలో శాక్య కోలియాల మధ్య తగాదా - బట్టలు ఉతుక్కోడంలో శాక్య కోలియా స్త్రీల తగాదా - శాక్యులు కోలియావారిని చెట్టు తొర్రిలలో నివసించిన వారని హేళన చేసారు. కోలియులు శాక్యుల ఏకోదర దాంపత్యాచారాన్ని హేళన చేసారు.

బౌద్ధ సాహిత్యంలో ఏకోదర దాంపత్య గాథలు చాలా ఉన్నాయి. ఆదివాసీలలో నేడూ కొన్ని ప్రాంతాలలో ఈ అచారం ఉందిట. కేరళ మలప్పురం అడవులలో జనులు - ఆగ్నే యాసియా దీవులలో ఆదిమ జనుల గూర్చిన పత్రికా వార్తలు. మన పవిత్ర సాహిత్యంలో ఆడా మొగా కవల పిల్లలు పుట్టడం, దంపతులవడం లేకపోలేదు. ఇలాటివన్నీ రానున్నసంపుటంలో వివరిస్తాను. యమీ యమ సంవాదంలో ఈ ఆచారం స్ఫురిస్తుంది. ధర్మ రాజు (యమ) మాన్పించాడు. జైనులీ ఆచారాన్ని నిరసించారట. ఏటివచ్చ పోల్లాట కథ బట్టి కోలియావారూ నిరసించారనాలి.

చెట్టు సాంకేతికం - దేవక - పవిత్రం ఒక్క కదంబులదే గాదు. వృక్ష మూలాల్లో ధ్యానం చేసిన బౌద్ధులు యతులు తమ కోటర వాసులనడం ఆదీవాసీ ఆచారమే. ఒరిస్సా ఏకానశీదేవి, రాజస్థాన్ వారుణీదేవి, మధ్యప్రదేశ్ ఆదివాసీల నమ్మకాలు శిష్టుల ఓషధీమాత - చాలా ఉంది.

బౌద్ధుల పిప్పలీ (కోల) వనం ఉత్కళ, ఓడ్ర, ఒరిస్సాలది గాదు. కాని కోల (రావి) చెట్లు అంతటా ఉన్నాయి. ఎక్కడబడితే అక్కడ మొలుస్తవి. బహుశా బౌద్ధులకు పవిత్రమనేమో కొందరి రావిచెట్టుపై బ్రహ్మరాక్షసి కథ - కాని కొందరు రావి భాగ్యదాయనీ అన్నారు. ఆరోగ్య దాయని. కోల (రేగు) చెట్లూ అంతటా ఉన్నవే. కళింగలో బ్రాహ్మణ్యంకన్న బౌద్ధం ముందు కాలు పెట్టి

నందున ఈ వృక్ష పావిత్ర్యం బౌద్ధులనుండి గ్రహించారనుకోనక్కరలేదు. చెట్టు సంబంధం అంతకన్నా ప్రాచీనము.

ఆదిలాబాద ఆదివాసీలలో కొలమ వారున్నారు. వీరి దేవుడు కుంతీపుత్ర ద్రౌపదీ భర్తగా మారిపోయిన భీముడు. చెంచి భీమన్న, వాన, వాయుదేవుడు– ఇప్పవెట్టు. నేపాల్‌లో పంట (వాన–వాయు) దేవుడు భీముడు "మహాభారత" భీముడు వాయునందనుడు. వాయునందన మారుతి బెంగాల్‌లో సస్యరక్షకుడు. కొలమవారు పూజార్లు, గురువులు, తెలంగాణాలో మన్నెవారు. ఈ పోడుసాగు వారు తెలుగుకు దగ్గరి చుట్టాలు. కాగా వీరి ఊర్ల పేర్లూ చెట్లే. కలవర, కళ ఖాదులీ కుదురువారా? కళింగ ఆదిమజాతుల్లో దోంబుల్లో ఒడియా వారున్నారట. ఒరిస్సా గొప్పదనం అందరూ ఆచరించదగినది సుమారు 8 శతాబ్దాల నుండీ సర్వ సమానత్వం – పురీ జగన్నాధక్షేత్ర ప్రశస్తి. భక్తిలో శృంగార రసం – జయదేవుని కవిత. పొరుగు రాజ్యాలకు మహ్మదీయుల ముప్పులేకుండ (కొంతకాలం) జేసినదీ ఒరిస్సాయే.

జైనసాహిత్యంలో వర్తక విహారుల సందర్భంగా పేర్కొనబడిన బాదరి కులు సార్థవాహుల సామానులు మోసే కూలీలు. ఆటవికులు దోంబులశాఖల్లో ఒకటి ఒడియాయట. సార్థవాహ చరిత్రలో ఉత్కలనికూలములంటే గట్లు దాటి పారేనీరు. ఒరిస్సాలో ప్రవహించి ఒరిస్సా కోస్తాలో సాగర సంగమం చేసే నదులు–ముఖ్యంగా ఉత్తర ఒరిస్సాలో వైతరణీ, బ్రాహ్మణీ, మహానదులు– వరదలేమో? వ్యుత్పత్తి ఉత్కల–బాహరిక శ్రామికవర్గము. • ఈ సంబంధాలు పరిశోధనీయము. పూర్వం వృత్తిపరంగా సామాజిక వర్గీకరణ – అంతస్తులేర్పడ్డాయి. హీనసిప్పాని (వృత్తి) వారిని తక్కువగా జూచారు.

—*—

మహేంద్రగిరి

భూమిపై వాతావరణ, శీతోష్ణస్థితి, మానవుల మనుగడలో చెట్లకున్న ప్రాధాన్యం కొండలకుంది. కృతజ్ఞతా భావంలో కులగిరులన్నాడు. నరుడెక్కడైనా నివసించగలడు. అందుకు అడ్డంకులుగానున్నవేవైనా నాశనం చేయగలడు. గిరి ప్రాంతాల్లో ప్రకృతి పరంగా వ్యత్యాసాలు గిరిజనుల్లోనూ కనిపిస్తాయి. కొన్ని జాతువులు, పక్షులు, క్షుద్రజీవాలు పుట్టి పెరిగిన వాతావరణంలేని చోట్ల మైదానాలలో, సాగరతీరాలలో బ్రతకలేవు. కాళిదాసు-దండి నుండి కాకతీయుల వరకూ కళింగరాజులు మహేంద్రనాధులు-కళింగకు కొండగుర్తు మహేంద్రగిరి. ఇదే ముందసాకొండ, అదే కళింగ అనే ముద్ర ఉన్నది. కులగిరులతో ఒకటి మహేంద్రగిరి వాస్తవానికి తూర్పు కనుములలో ఒక భాగము. పడమటి కనుములు తూర్పు కనుములకన్న రెట్టింపు ఎత్తు, ఒకే పంక్తి, సహ్యాద్రి ఐనా అక్కడక్కడ పేర్లు వేరు. అక్కడి ప్రకృతీ, పంటలు వేరు. తూర్పు కనుములు ముందసానుండి ముదురై వరకూ ఉన్నా ఒకే పంక్తిగా లేవు. తూర్పు కనుములను గుంజాం, తిరునల్వేలిలో మాత్రమే మహేంద్రగిరి అన్నారు. మధ్యలో పేర్లు శ్రీపర్వత, పుష్పగిరి, వేంకటాద్రి, తిరుమల, అరుణాచల, ఋషభగిరి వగైరా. గోదావరినుండి గుంజాం వరకూ మలయగిరి (మలయ). పరశురాముడు, తపస్సు చేసింది, ఆంజనేయుడు లంకకు ఎగిరిన చోటూ మహేంద్రగిరి మాదేనని తగవక్కర్లేదు.

•

తొలిగాంగుల దేవుడు గోకర్ణేశ్వరుడు మహేంద్రా చలవాసి. చోడగంగు వంశగాథలలో కామార్ణవుడీ మహేంద్రాచలవాసి కృపచే కళింగరాజయ్యాడు. చోడగంగునాటి దేవుడు మధూకేశ్వరుడు. గోకర్ణ అర్ధాలలో కొండకోన, అటవిక రాజ్యం, కోస్తా వగైరా ఉన్నాయి. పడమటి కనుములు-కోస్తా-నార్త్ కనరా జిల్లా గోకర్ణేశ్వరునిపీ తూర్పున ఒరిస్సా బ్రాహ్మణీ నదీతీరపు గోకర్ణేశ్వరుని వివరాలు రాబట్టలేకపోయాను. ఉర్లాం శాసనకర్త హస్తివర్మ 'సర్వార్తు సుఖ రమణీయాద్విజయ కళింగ నగరాత్సకల భువన నిర్మాణైక సూత్రధారస్య గోఖర్ణస్వామి' అన్నాడు.

క్షేత్ర మహాత్మ్యం, స్థలపురాణం అంటూన్నది ముఖలింగ (ఒకనాటి కళింగ నగరి రాజధాని) యే సత్య, త్రేతా, ద్వాపర, కలియుగాలలో గోకర్ణ, జయంతీ క్షేత్రం. ఆ యుగాలలో దేవుడు గోకర్ణేశ్వర, జయంతీశ్వర, మధుకేశ్వర, ముఖ లింగేశ్వరుడంటున్నారు. చారిత్రికంగా గౌడగజపతులనాడు కూడ ముఖలింగం దేవుడు మధూకేశ్వరుడు. శాసనాలలో ముఖలింగేశ్వర లేడు.

తూర్పుకనుమలలో శ్రీకాకుళం జిల్లాలో మధూకేశ్వరుడున్నాడు - పొరుగు గుఱ్ఱాంలో మహేంద్రగిరి (ముందసా) ఉంది కాబట్టి ఆ కొండలన్నీ మహేంద్ర గిరిపే. గోకర్ణస్వామి మందసావద్ద లేడు. హస్తిపర్వ శాసనంబట్టి కళింగ నగర(?) దేవుడు. కులోత్తుంగ చోళసైన్యాలు మహేంద్రగిరిపై నిల్పిన జయ స్తంభం శిధిలమైందట. ముందసా కొండమీద క్రీ॥శ॥ 9-వ శతాబ్దపు భీమాలయం ఉందట. గుడిలో అర్చామూర్తి లేదట. ధర్మరాజు గుడి పెద్దదీ, లింగం చిన్నదీనట. కుంతి గుడిలో ప్రతిమ రెండు చేతులలో పద్మపాణీయట. ఆదిలో బౌద్ధ క్షేత్రమయ్యుండును. చూడగుగునాటి శాసనం (క్రీ॥శ॥ 1123) ఒకటుందట. అర్సవల్లి దేవునికి దీపదాన శాసనము.



సవరణ :— 21 వ పేజీలో బిందుసారుని కాలము
క్రీ.పూ. 296–68 గా చదువ గోరెదము.

కళింగ గంగూ : ఖబడ్దార్ కవీ

ఆచార్యులూ వారి ఆగ్రహానుగ్రహాలూ ఏనాటినుండో కథలుగా జీవిస్తున్నాయి. రాజానుగ్రహానికీ, ఆస్థానంలో పదవికీ వారి కక్షలూ ఉన్నాయి. కవి చేయి పడని రాజుల శాసనాలుండవు. నేటి ప్రచార, వినోద, వ్యాపార తదితర సాహిత్యంలోనూ కవిచేయి ఉంది. కాని నాటి వారికున్న 'అలౌకిక శక్తులు, మహాత్మ్యాలూ' నేటివారికి లేవు.

కపులు, మేధావులు, భావుకులు - సూర్యరశ్మి సోకనివి గూడా వారి సృజన్నయనాలకు కనిపిస్తాయి. అవమానం, అపకారం, ఆశాభంగం సందర్భాలలో శాపాలు, విముక్తి మార్గాల కథలున్నాయి. శపించేహక్కు ఋషులది అన్నట్లు వ్యాసారు కపులు. శతాబ్దాలనుండీ పాఠ్యంగా ఉన్న సాహిత్యం ఇచ్చిన ప్రాచీన కపులకు కనీసం నన్నయనాటి వరకూ శాపానుగ్రహ శక్తులీయలేదు పిమ్మటివారు.

కళాకారులకు కాస్త అహం స్వాభావికము. అది లేనిదే వారి సృష్టి రాణించదు. ఊహాలోకాన ఉంటారు. వారి స్వభావం మొలలు వ్యాధి, రక్తపు పోటు రోగుల మనస్తత్వం, పశువారి ప్రవృత్తి. వారికోపం క్షణికము.

సాహిత్యంలో రాజకీయ, చారిత్రక సంఘటనలు శాతవాహనుల నాటికే ఉన్నాయి. "మృచ్ఛకటి" చూడుడు. అవమాన భరితుడైన గుణాఢ్యుడు తన కవితను కాల్చివేసాడేగాని రాజును శపించలేదు.

'రొయ్యకు లేవా బారెడు మీసలు', 'చూపరానిదే చూపెన్' బాపతు కవితకూ ఖబడ్దార్ కవితకూ బాంధవ్యం ఆర్థిక విషయము. పోషకులు వం శాన్నీ, ప్రేయసులనూ, తమ్మూ కీర్తించమనడం - 'తొంటచెయ్యి' చూపడం-రస జ్ఞతలేని పాఠక, ప్రేక్షక, శ్రోతల ముందు కళాకారుని సృష్టి 'బూడిద పోసిన పన్నీరు'. పెడితే పెళ్ళి...., రాపుస్వస్తి రావణస్వస్తి - భజన, దుష్ప్రచారం లిఖిత వాగ్రూపాలలో కారణం అపసరాలు, పరిస్థితుల ప్రభావము. అనేకుల తిట్లు దీవనలు తథాస్తుకాలేదు. పూర్వులలో యథావాక్కుల వారికూడా తిట్టు కవిత్వం అబ్బలేదు.

వేములవాడ భీమకవి దక్షారామ భీమేశ్వర వరప్రసాదుడు. అతడేమన్నా తథాస్తు అయ్యేది. తథాస్తు దేవతలుంటారు చెడు తలంపులు వద్దనే నీతికాదు. అమోఘ వాక్శుద్ధి గలవాడు. భీమేశ్వరార్చక పుత్రుడు. బ్రతికుండగా వర మీయని వేల్పు పూజారి పోయాక వితంతువుకు సుతునిచ్చాడు, వితంతుపుత్రు డని సాటి విప్రుల హేళన, వెలి - వాళ్ళను బాగా ఏడ్పించాడట కవి.

రాజ కళింగ గుంగును అర్థించబోగా 'సందడి కార్య్యం' లో ఉండి ఇప్పుడు కావన్నాట్ట. అవమానంగా భావించి కవి '.....ముప్పదిరెండు దినంబులావలన్ జామున కర్థముందతని సంపద శత్రుల జేరు గావుతన్....' అన్నాడు. రాజ్య భ్రష్టుడైన గుగు తిరిపె మెత్తుట - చీకటి - కాలుజారి గోతిలో పడెను. దివ్వెకై వాపోవడం విని కవి ఎవరు నీవంటే 'భీమకవి చేసిన జోగి' నన్నాడు. తన అమోఘ వాక్శుద్ధికి సంబరపడి, జాలితో 'వేయి గజంబులుండ, పదివేల తురంగములుండ నాజిలో రాయల గెల్చి సజ్జనగరంబున బట్టము కట్టుకో' మన్నాడు. గంగు అవన్నీ అక్కర్లేకుండగానే 'రాజూ పెడాలెనూ సభనూ' వతుగా రాజ సభలో ప్రవేశించి శత్రువధ చేసాడు.

భీమకవి గూర్చి సంశోధకులు సాహిత్య మంథనం చేశారు. పద్యంలో తెలుంగాధీశ ను కళింగాధీశ గా మార్చారన్నారు. సజ్జనగరం తూర్పుగోదావరిలో ఉందన్నారు. రాజ కళింగ గంగు అనంతవర్మ చోడగంగదేవ (క్రీ॥శ॥ 1078–1150) అన్నారు. అతని రాజధాని చక్రకూట మన్నారు. వేంగిపై తిరుగుబాటు చేయగా కోన పోతరాజాతడ్ని శిక్షించి త్రికళింగాధిపతి బిరుదాంచితుడై నాడన్నారు. పోతరాజు అన్న కళింగనేలాడన్నారు. కులోత్తుంగ చోళుడు వేంగిలో ఎవరినీ నమ్మక రాజ ప్రతినిధులను తరచు మార్చేవాడన్నారు. జయం గొంతాన్ ఇతని ఆస్థానకవి అన్నారు.

చాటువులు చప్ప భీమకవివన్న ద్వర్థీ, లక్షణగ్రంథం అలభ్యమట. రేచన అనే వైశ్యునివద్ద డబ్బు తీసుకొని అతని పేరిట " కవిజనాశ్రయ " వ్రాసాట్ట. పోటీ లేకుండా నన్నయగారి లక్షణగ్రంథాన్ని గోదావరిలో వేయించాట్ట. పద్యాల బట్టి మూడు శతాబ్దాల మధ్యవాడై - చివరికి క్రీ॥శ॥ 1100–1125 నాటి వానిగా నిర్ణయించారు.

సరగోను, మోశే, కర్ణుడు, క్రీస్తు, సీత, ద్రౌపది, తదితరులపేకుల జాత కాలు - నదిలో కొట్టుకవచ్చెను. నదీ తీరాన లభించెను. తల్లి కన్య, యజ్ఞ కుండోద్భవ, అయోనిజ వగైరా కథలున్నాయి. వీర్లో ఎవరూ వితంతు సంతా నం కాదు. పవిత్రీతకు గంగానది పెట్టింది పేరు కాబట్టి 'గంగా భాగీరథీ సమా నురాలైన' స్త్రీకి పుట్టడమో, భర్త పోయాక ప్రసవించిందో. కైవుల్లో, విదేశీ యులలో కూడా తమ ఇష్టదైవాలకు పుట్టామనీ, ఆ దైవాల పుత్రిలమనీ, (వర ప్రసాదులు) చెప్పుకున్న వైనముంది. (దేవపుత్ర)

సమీప కాలపు సంగతి - వెలనాటి చోడుల ధనధపుర దేవుని కృపచే కైంక ర్యమైన సొక్కమ్మ సంతానవతి - కొడుకుల్దరూ వీరులు, కూతురు ధనదపురా ధీశుని భోగపత్ని. వాల్మీకి "రామాయణము" నకు పోటీ లేకుండా ఆంజనేయుని "మహానాటక" సముద్రంలో పారవేయించాట్ట. "కవిజనాశ్రయ" కర్త ఇమ్మడి గోకర్ణ దేవ (క్రీ॥శ॥ 1120–50) అనే వైన మున్నది. ఈ చోళ వాడి రాజు వాదించ్రి చూడామణి జినాచార్య శిష్యుడు.

భీమకవి వంటూన్నవీ - ప్రిపథమంగా శ్రీనాథుడాతడ్ని పేకొన్నందునా క్రీ॥శ॥ 15-వ శతాబ్దం పూర్వుడు. రాజమండ్రి రెడ్డి రాజును ఆశ్రయింప వచ్చి 'వచియింతు వేములవాడ భీమన భంగి ఉద్దండలీల' అన్నాడు, శ్రీనాథుడు. కాళి దాసు, తెనాలిరామ వలెనే శ్రీనాథుని గూర్చి కథలున్నాయి. రాజమండ్రిలో గాడిచలను మీరుకూడా కపులు కాదుగదా అన్నాట్ట. అనేకులతో పోలిస్తే గొప్ప చెప్పుకోడానికి శ్రీనాథుడు అర్హుడు.

సాహిత్యంలో భీమేశ్వరుడు దక్షారామ, వేములవాడ, (కరీంనగర్ జిల్లా) దేవుడు. కాని వేములవాడలో భీమేశ్వరుడు లేడు. చాళుక్య భీముని (క్రీ॥శ॥ 892–918) నాడు పంచారామాలు వెలసాయి. అతని పేరిటి దేవుడు భీమేశ్వరుడు. శ్రీనాథునకు ఆ ఊరు, ప్రజలు, దేవుడు సుపరిచయులు. దక్షారామ పాతపేరు పెనుగాకిరేమి. దక్షయజ్ఞ కథకు ముడిపెట్టి దక్షారామ అన్నారట. దక్షారామ అనే పేరు క్రీ॥శ॥ 12-వ శతాబ్దం పూర్వం లేదట. భీమకవి క్రీ॥శ॥ 1100–1125 నాటివాడైతే నాటికది దక్షారామ అనబడిన దాఖలాలున్నవా?

కవి యోగదృష్టి గలవాడో, రాజు సైనికబలం ఎరిగినవాడో, ద్వ్యర్థి, లాక్షణిక గ్రంథకర్త, స్టాటస్టేషియన్, జోస్యం తెలిసిన వాడనిపించే కవి, ఇప్పుడు కాదన్నంతలో దూర్వాసుడైపోయాడా? వేంగిలో పోషించే వారు కరువైనారా? 'అలౌకికశక్తుల' ని నమ్మేవారున్నారు. వాచీలు, పతకాలు, ఉంగరాలు వగైరా పుట్టుకొస్తున్నాయి గదా. అంతటి అమోఘ వాక్శుద్ధి గలవారికి రాజాశ్రయం దేనికి?

వర్తమానంలో ఎవరిస్తైనా ఎక్కడైనా, ఎప్పుడైనా దర్శించడం పాత్రికేయులకు సులువు. ఐనా సమయా సమయాలు పాటించడం, రమ్మనేవరకు ఆగడం ఉంది. పూర్వం కవులకీ పట్టింపు లేదేమో! పత్రికలు, పబ్లిషర్సు, సినిమా, రేడియో, ప్రచారశాఖ, ప్రభుత్వ సహాయమున్న సంస్థలు, చందాలుపసూలు చేసి 50:50 సన్మాన సంఘాలు లేని రోజుల్లో రాజులందరూ మెచ్చాలనే పతికట్టు ఉందేమో!

ఇంద్రజాల, గారడీ, మోళీ, హిప్నటిజం, మెస్మరిజం వగైరా గుప్త విద్య అధ్యయనం - హిప్నాటిజం ఈజిప్టు కథ, "బృహత్కథ" నుండి "కాశీ మజిలీకథ" - సినిమా కథల వరకూ అలౌకిక శక్తుల మోజు ఉంది. మంత్రిలకు చింతకాయలు తాలవట. పద్యం చెప్పడంతో కవుల అవుసరాలు తీరడానికి తాడి కూలడం, ముళ్ళు రాల్చడం, నీరింకిపోవడం, పందిరిగుంజచిగుర్చడం!— పద్యంతో ఆకలి దప్పులు తీరవా? డబ్బుందా? పద్యంతో ఇవన్నీ చేయడం ఎంత సంభవమో రాజ్యభ్రష్టుని చేయడం, పదస్థుని చేయడం అంత సంభవము.

రాజ కళింగ గంగు చోడగంగైతే అతడు క్రీ.శ. 1078–98 మధ్య విపత్కర పరిస్థితుల్లో ఉన్నాడు. తాత, తండ్రులనాటి వేంగీ-కళింగ విరోధాలానాడు లేవు. క్రీ. శ. 1112–4 మధ్య ఆపద కల్గెను. మరో అనంతవర్మ (క్రీ.శ.1198–1211) కూ ఆపద కల్గెను. ఈ సందర్భాల్లో వారిని ఆదుకొన్నది భీమేశ్వర భక్తులు.

కళింగ గాంగుల్లో ఎవరి రాజధాని చక్రకూటం కాదు. చోడగంగు రాజధాని క్రీ.శ. 1078–1135 మధ్య నగరి పిమ్మట కటకము. విశాఖ, శ్రీకాకుళా జిల్లాల్లో సజ (గంటి), కొత్తర, చోళ్ళ పైకగును. సజ్జనగరం లేదు. రాజుల

పట్టాభిషేకాలు సాధారణంగా తమ రాజధానులలో, కులదైవాల సమక్షాన జరిగేవి. తూర్పుగోదావరి సజ్జనగరం చోడగంగ రాజ్యానిది కాదు. ప్రవాస రాజరికం అనుకుంటే అది జననాథపురాన్నో, దక్షారామలోనే జరగాలి. ఈ రెండూ సజ్జ నగరం కావు.

వేయి ఏనుగులు, వదివేల గుర్రాలున్న రాజు మరో ప్రయత్నం చేస్తాడు. అవమానంలో నెత్తినపిడుగు, భూమిచీ వగైరా కవిత్వముంది. మాజీ సంస్థానాధిపతులలో అత్మహత్య-తిరిపెమెత్తడు. మిత్రరాజ్యంలో తిరిపి మెత్తడం అసందర్భము.

ప్రజాస్వామికంలో పదవున్నవారికే గాదు, ఉద్యోగులకూడా 'స్వామి భక్తిపరాయణు'లన్నారు. పగటి వేషగానిగా వెళ్ళి చంపితే ఆ రాజు సభలో మంత్రి సేనానీ పరివారం మిన్నకున్నారా?

చోడగంగు తండ్రి రాజరాజు, కులోత్తుంగుని పినతండ్రి వీరవిజయాదిత్యుడు కలసి చోళ సైన్యాన్నెదిరించారేగాని మిత్రులు కారు. ఇద్దరూ క్రీ.శ. 1076 లోమరణించారు. "గుడీ గుంపా" చూడుడు. చోడగంగు వెంటనే రాజు కాలేదు. కులోత్తుంగుని కొడుకు ముమ్మడి చోడదేవ (క్రీ.శ. 1076-8) వేంగి నేలెను. చోడగంగు సహాయార్థం చేసిన యుద్ధంలో ముమ్మడిచోడ, మహామం డలేశ్వర వెలనాటి గోంకరాజు, ముమ్మడి భీమ పాల్గొన్నారు. ముమ్మడి భీముడు యోధాన యోధుడైన వీరవిజయాదిత్యుని వద్ద పెరిగాడు. చోడగంగు విలోభి దంతపుర దేవేంద్రవర్మ. దేవేంద్రవర్మ మిత్రులు కుబూట విమలా దిత్య, నిప్ప కళింగాధిపతి. ఓడినది దేవేంద్రవర్మ. కులోత్తుంగుని మరో కొడుకు వీరచోడ (క్రీ.శ. 1078-84) వేంగినేలెను. ఇతడిఅన్న చోడగంగుదేవ (క్రీ.శ. 1084-9) వేంగినేలెను. ఇతడూ, దండనాయక గోంకరాజూ కళింగ యుద్ధంలో మరణించారని పరిశోధకాభిప్రాయము. వీరచోడుడు మరోసారి (క్రీ.శ. 1089-94) వేంగినేలెను. కృష్ణాల్ శాసనంబట్టి సోమేశ్వరుడు ఇతడ్ని ఓడించి, చంపి, జననాథపురాన్ని కాల్చెను. చోడగంగ తండ్రినాటి దండనా యకుడూ, ఇతని మహాప్రధానియైన వసపతి పత్ని పద్మావతి దక్షారామలో ఉండుట చోడగంగు సహాయపర్చుటగా భావించారు. ముఖలింగం శాసనం

బట్టి చోడగంగు కళింగలో ఉన్నాడు. కులోత్తుంగ - అర్మడి విక్రమాదిత్యుల నిత్య యుద్ధాలు, సోమేశ్వరుని తిరుగుబాటు, చోడగంగుకు సహాయం, వేంగిలో అశాంతి, చేతికందివచ్చిన ఇద్దరు కొడుకులు మరణం - కులోత్తుంగుడు గోంక రాజు కొడుకు వెలనాటి రాజేంద్ర చోడుని (క్రీ.శ. 1094–1106) దత్తపుత్రునిగా స్వీకరించెను. పెద్ద సైన్యంతో కరుణాకర పల్లవరాయని పంపెను. వెలనాటి రాజేంద్రుడు వేంగీ - చోళ సమస్త సేనానిగా దండయాత్ర. జననాథపురాన్ని ముట్టడించిన శత్రువుల ఓడించి వారి రాజధానుల వరకు వెంట దరిమాడు, సోమేశ్వరుని చిత్తుగా ఓడించెను. కుబూట విమలాదిత్యుని శిక్షించెను. దేవేంద్ర వర్మనోడించి చంపి దంతపురాన్ని కాచ్చివేసెను.

వెలనాటి రాజేంద్రుని భీమునిగా వర్ణించారు. ఇతనితో ఉన్నవారు కరుణాకర పల్లవరాయ; కళింగ గజ సాహిణి దండనాయక రాజరాజు బ్రహ్మ మహారాజు; దంతపుర విధ్వంసక, త్రికళింగాధిపతి, అనియంక భీమ బిరుదాంకితుడు, దుర్జయ వంశ నాదెండ్ల మహామండలేశ్వర ఇమ్మడి మండరాజు. కోనకందవాటి మహామండలేశ్వర ఇమ్మడి పోతరాజును రాజేంద్రచోడుడు వేంగీంద్రుని చేసెను. చోడగంగు కుటుంబపు బిడ్డలు మండరాజుకుండడ భ్రమింపజేయును. ఈ యుద్ధంలో ఓడినది సప్తకళింగాధిపతి, చోడగంగు రాజ్యమాక్రమించిన దేవేంద్ర వర్మ - చోడగంగు కాడు.

కళింగ రాజోద్యోగులు మిత్రులుగా వేంగిలోడున్నారు. కళింగ గజసాహిణి రాజరాజ బ్రహ్మమహాధిరాజు (క్రీ.శ. 1112–3), సేనాని చోడగంగతిలక బ్రహ్మ మహారాజు (క్రీ.శ. 1112–3), సంధి విగ్రహి మహా మాండలిక దేవ (క్రీ.శ. 1116–7) దక్షిణాపథంలో ఉన్నారు. సమీప కాలపు చోడగంగు అపర పత్తనదేవు విజయము.

దత్తపుత్ర మరణానంతరం చక్రవర్తి వేంగికి వచ్చి రాజప్రతినిధిగా కోన రాజేంద్రచోడుని (క్రీ.శ, 1107–10) నియమించెను. మండలేశ్వరులు కొందరు హర్షించలేదు. పరాంతక దేవ (క్రీ.శ. 1111–8) వేంగినేల తండ్రి మరణించగా విక్రమ చోళ యను పేర (క్రీ.శ. 1118–35, చాళుక్య - చోళ చక్రవర్తి అయ్యెను. ఇతని కాలాన కళ్యాణీ చాళుక్య సైన్యాలు వేంగిలో కొన్నిపర్యాంతాలపాలించెను.

విక్రమాదిత్యుడు మరణించినా (క్రీ. శ. 1126) మరో పది సంత్సరాల వరకూ వేంగిలో అశాంతి. వెలనాడు - పాకనాడు మహామండలేశ్వర ఇమ్మడిగోంకరాజు, స్వామిభక్త పరాయణులైన మరికొందరూ కర్ణాటక సైన్యాలు, వారికి తోడ్పడిన తెలుగు వారితో పోరాడారు. గోంకరాజు శాసనాలలో కర్ణాట, లాట, కుంతల, కటక, త్రికళింగ, ఆంధ్ర జయించుట, కర్ణాటకుల నోడించుట, రత్నదేవు నోడించుటలో చోడగంగుకు తోడ్పడుట, కర్ణాటకులకు తోడ్పడిన తెలుగు వారి నోడించుటే –

ఇమ్మడి కులోత్తుంగుడు (క్రీ. శ. 1135–46) ఇమ్మడి గోంకరాజును వేంగీశ్వరుని చేయగా ఇమ్మడి రాజరాజు (క్రీ. శ. 1146–73) పూర్తిగా అతనిపై ఆధారపడెను. వీరందరూ చోడగంగు సమకాలికులు.

చక్రవర్తి కులోత్తుంగుని శాసనాల్లేవట. నిత్య యుద్ధాల్లో గడపిన వీరుడు విశ్రాంతిలో సంగీత ప్రియుడట. ఒక బౌద్ధ క్షేత్రానికి దానం. సూర్యాలయ నిర్మాత. కావ్య కన్యకల పొందలేదు. జయంగొండాన్ ఇతని ఆస్థాన కవికాడు. కాని కులోత్తుంగుని చరిత్ర "కళింగాత్తుపరణి" లోనే ఉంది.

"కళింగాత్తుపరణి" కరుణాకర పల్లవరాయని ప్రశస్తి, కవి అతని కాశ్రితుడు. కవికి ఉత్తర వేంగి, కళింగ, ఉత్తర కళింగ, ఉత్కలం సప్త కళింగ అన్ని కళింగయే. ఈ ప్రశస్తిలో తిరుగుబాటు సంఘటన - తమరాజు కప్పం కట్ట మానినందునే ఈ దండయాత్ర అని ప్రజలు వాపోయారు. వారి అపజయ మెరుగని రాజు అభయునికే (కులోత్తుంగ) గాక అతని సైన్యాలకూడా భయ పడాలా అన్నట్టి.

కప్పం కట్టని రాజు, అపజయమెరుగని రాజు చోడగంగు కాడు. వేయి గజములతో చివరిసారి తన రాజధానిలో ఎదిరించిన సప్త కళింగాధిపతి. చాటువులో పేర్కొన్న రాయలెవరు? ఈ దండయాత్రకు పూర్వం ఒకసారి దాడిచేసి పెళ్ళిన కరుణాకర పల్లవ రాయడైతే - రాజ కళింగ గంగు దంతపుర వమ్మ కావాలి,

వేంగివారివే కాదు చోడగంగు శాసనాలు కూడా వేంగికి విరోధి అని భర్త్సించ జేసే వున్నాయి. క్రీ. శ. 16-వ శతాబ్దపు "సాదలాపాంజి" ఉత్క-

లాధిపతి సువర్ణకేసరిపై కోపించిన మాండలిక బిహాంపతి కర్ణాట రాజును (చోడ గంగు) ను పేర్కొరేపించి ఉత్కళ జయింప చేసెనన్నది. చోడగంగు శాసనాలలో ఉత్కళాధిపతికి తోడ్పడినట్లు, ఉత్కళ తన రాజ్యభాగ మైనట్లూ ఉంది. చోడ గంగు పూర్వాపర ఉత్తర దిశలతో విజయుడై వచ్చినట్లు (క్రీ.శ. 1136 శ్రీ కూర్మాం) శాసనం ఉండి. ఇందులో వాస్తవం ఉత్కళరాజ్యం అతని రాజ్యాం తర్భాగమగుట, రత్నదేవుని ఓటమి, వేంగిలో తిష్టవేసిన కర్ణాటకుల పారద్రోలుట.

చోడగంగునాడు మహేంద్రగిరి వరకూ వేంగీరాజ్యము. వేంగి వారికి విరోధి కాడు. ఏమ్మట గాంగరాజుల్లో అనియంకభీమ పుత్ర అనంతవర్మ ముమ్మడి రాజరాజు (క్రీ.శ. 1198–1211) నాడు కళింగలో అశాంతి. సామంత మాండలిక నరసింహుని తిరుగుబాటు. నాటి వేంగీశ్వరుడు పృథ్వీశ్వరుడనే వెల నాటి ముమ్మడి రాజేంద్రచోళుడు (క్రీ.శ. 1185–1210). వేంగిలో కుట్రి లుండెను. పృథ్వీశ్వరుని మంత్రి కొటవి వెన్నయామాత్యుని బిరుదులు 'కళింగ దేశ నిర్ధూమధామ, 'వీరఘొట్ట విభాల' కళింగ విరోధం కాదు. అనంతవర్మ రాజరాజుకు సహాయంకా కళింగ దండయాత్ర. పృథ్వీశ్వరుని కోశాధ్యక్షుడు (క్రీ.శ. 1205 శ్రీకూర్మం శాసనం) అనంతామాత్యుడా ప్రాంతాన ఉండెను. నరసింహుని తిరుగుబాటు పూర్తిగా అణచక రాజధానికి రావడం గొప్ప పొర పాటన్నారు పరిశోధకులు.

తెలుగు చోడులూ, పల్నాటివారూ కర్ణాటకులకు తోడ్పడ్డారు. ఏమ్మటి కాలం - కాకతి రుద్రదేవుడు వేంగి జయింప వచ్చాడు. కాని వెలనాటివీరుడు వస్తున్నాడని విని పారిపోయాడనే వైనం ఉంది. గణపతి - పృథ్వీశ్వరుల నాటికి పరిస్థితి మారెను. నెల్లూరు, ఒంగోలు, గుంటూరు ప్రాంతాల వారి తోడ్పాటు, బాంధవ్యాలతో గణపతి దండయాత్ర. ఎదిరించడానికి కళింగ నుండి హుటాహుటిని వచ్చిన పృథ్వీశ్వరుడు గణపతి దేవుని కోడి, మరణించెను. కాకతీయ సైన్యాలు నరసింహుని ఓడించి చంపుటే సేనానుల బిరుదు 'వైరి గోభూమ ఘరట్ట'. ఆ దాటిలో జాయపసేనాని, రాజపనాయకుడూ ఉన్నారు.

క్రీ.శ. 1078–1210 వరకూ వేంగీ కళింగాలు మిత్రరాజ్యాలు. వేంగీ వారు గాంగులను ఆదుకున్నారు. గాంగులపై ఆగ్రహించిన వారు. అనుగ్ర

హించినవారూ (ఓడించిన పిమ్మట ఆ వంశీయుడే రాజు చేయుట), చోడగంగుకు తోడ్పడినవారూ, పదస్తుని చేసినవారూ దక్షారామ భీమేశ్వర భక్తులు-వేంగీవారు. తూర్పు చాళుక్యుల్లో, వారి మండలేశ్వరుల్లో రాజభీమ, విరుదాంకభీమ, కలియుగ / అపరభీమ, భీమనపేరిటి వారనేకులున్నారు. గుణగ విజయాదిత్యుని పోరిక, బాంధవ్యం చెప్పుకొన్న చోడత్రినయన జటాచోడ భీముడు (క్రీ.శ. 973-1012) చాళుక్యరాజ్యమపహరించెను. ఇతడు కళింగనుండి కాంచీపురం వరకూ అరివీరభయంకరుడు. శక్తివర్మ చోళరాజు సహాయంతో జటాచోడు నోడించెను. నాటి వేంగి వీరుల్లో ఏకవీర ఒకడుండెను. శక్తివర్మ తమ్ముడు విమలాదిత్యుడూ కళింగ కథా ఉంది. విమలాదిత్యుని పత్నులు చోళరాజకన్య కుందవ్వ, జటాచోడుని మూతురు-జటాచోడుని దౌహిత్రుడే వీరవిజయాదిత్యుడు. విమలాదిత్యుని కొడుకుల కలహాల్లో కళింగ గాంగుల ప్రమేయం ఉంది.

భీమకవిగారి రాజకళింగ గంగ క్రీ.శ. 10-11 శతాబ్దాలనాటి గాంగరాజా? చోడగంగా? ముమ్మడి రాజరాజా? సోమేశ్వరుడా? దంతపుర - దేవేంద్రవర్మా? భీమకవి భీమకవి చాటువుల్లో ఏఱువ (మైలము) భీముని ప్రసక్తి ఉన్నందున క్రీ.శ. 13వ శతాబ్దం వాడైతే రాజ కళింగ గుగు చోడగుగు కాడు.

ఖబర్దార్ కవిత్వం వీరశైవంలో మొలకెత్తినేమో - "బసవ పురాణము" "గుడీ గుంపా" చూడుడు. బ్రాహ్మణ్యం మిరియాలు నూరినా మరామ్మతు చేసింది ఒకనాటి బౌద్ధము. చతుర్వర్ణ విభజనా ఫలితాలు - కులతత్వానికి గొడ్డుపెట్టు వీరశైవము. ఐనా వీరూ కొందరికి (జంగంవారు) ప్రివిలేజస్ ఇచ్చారు. జైన బ్రాహ్మణ్యాలకు సింహస్వప్నమయ్యారు. సర్వసమానత్వానికి బాట వేసారు. అల్ప-జనపు అంతస్తు పెంచారు. వీరశైవం కాకతీయులకు అచ్చి వచ్చింది - వెలనాటివారికి బెడిసి కొట్టింది. రాజులు రాజకీయాలు తారుమారు చేయడంలో బ్రాహ్మణ్యాన్ని మించిపోయింది.

దక్షారామ భీమేశ్వరార్చకుడు భీమన కొడుకు పల్లికార్జున పండితారాధ్య. పండితయ్య, బసవన్ననాటి మతవైషమ్యాల వైనం చూడుడు. వెలనాటి ఇమ్మటి కులోత్తుంగ రాజేంద్రచోడుని (క్రీ.శ. 1161-82) నాటి పండితయ్య, శిష్యుల ఆగడాల వైనమున్నది - ఖబర్దార్ కవిత్వం వీరశైవం నుండి పుట్టిందో, శ్రీ నాథుడే ఇన్వెంట్ చేసాడో చెప్పండి.

నగరం

పట్నం - ఎగుమతి దిగుమతి - రేవును సూచిస్తే నగరకం, అడవి దగ్గర ఊరు. నకరం, నగరం, నగరి వైశ్య ధర్మాసనా కేందర్శిం, రాజధానే గాక దేవ శాలున్న తావు. ఊరు పేరులో పల్లి, బల్లి వగైరా ఉంటే గతంలో జైన, బౌద్ధ సంబంధము, పల్లు ఆధ్యాత్మిక చింతన, విద్యాంసులు శోత్రియుల తావు. గుడ, గూడెం ఆదివాసీలు, పామరజనావాసము. కటకం రాజధాన్ని సూచిస్తుంది ఖేట (క) గా నదీతీరాన వర్తకులు గోదాం వగైరా ఏర్పాటూ చెప్తుంది. కొండ చేరువ ఊరు హుండా - ఇవన్నీ కళింగలో ఉన్నాయి.

కళింగ చక్రవర్తి ఖారవేలుని రాజధాని ముఖలింగ - నగరి కజక మున్న వారున్నారు. అతని రాజధానికి ఒక నదినుండి కాలువద్వారా నీటిసరఫరా ఏర్పాటుండేవన్నారు కాబట్టి ముఖలింగం కాదు. హాథీగుంఫా శాసనం - అతడు గాడిదలతో దున్నించి పునరావాస యోగ్యం చేసిన పిథుడ శ్రీకాకుళం నాగావళీ తీరాన గుర్తించారు. పిథుడ, పిథుడక, పృథూదక - టాలమీ పేర్కొన్న పితుండ్రి కోస్తాలో గోదావరీ - మహానదుల మధ్య ప్రాంతానిదన్నారు. ఒక పిథుండ, పృథుండ, పెద్దగుడ్డుపల్లి - గుంటుపల్లి గూర్చి ది హిందు, "ఖారతి" "గుడీగుంపా" లో వ్రాశాను. గుడ్డుపల్లి మరో అర్థం ఉందనిపిస్తుంది. గుడులున్న తావు, వాటి ప్రాధాన్యత బట్టి గుడులపల్లి, గుడ్లపల్లి, గుడ్డుపల్లి, గుళ్ళపల్లి పిథుడ - పృథూదక అన్నారు కాబట్టి సాగర తీరాని దనాలి. పశ్చిమ గోదావరి గుంటపల్లిలో ఖారవేలుడు దున్నించే అవకాశం లేదు. పృథూదక లాంగుల్యా తీరానిదీ అనుకొన్నట్లే కళింగ పట్నమో మరో సాగరతీరపుదో అనవచ్చును. •

జైనుల కళింగ నగరం కళింగ రాజధాని కాంచనపురమేదో తెలియదు. దంతపురమే కాంచనపురమన్నారు కొందరు. బౌద్ధులు కళింగ రెండు రాజ్యాల్లో పేర్కొన్నవీ, అశోకుని నాటివీ ఒరిస్సా, మధ్య ప్రదేశ్‌వి. దంతపుర ఖ్యాతి చాలా ఉంది. దంత పురాలెన్ని? ఇదీ గాంగుల దంతపుర ఒకటేనా?

సింహపురాలు ఒరిస్సాలో కూడా ఉన్నాయి. సింహబాహు కళింగ రాజధాని సింహపురం - కొడుకు విజయబాహు దుష్టుడైనందున బహిష్కరించగా అతడు సింహళం వెళ్ళాడని, అక్కడ యక్షిణిని పెండ్లాడెననే కథ వుంది. ఈ రేవు

కళింగపట్నం కావచ్చును. నౌకా వాణిజ్య చరిత్రలో కన్యాకుమారి (తమిళనాడు) నుండి తామ్రలిప్తి (బెంగాల్) వరకూ తూర్పు కోస్తాలో చాలా రేవు లుండెను. శ్రీకాకుళం సింగపురమైతే కావచ్చును. మారరుల విజయ సింహపురం మాత్రం సింగుపురమే. వారి మరో కళింగ రాజధాని విజయ వర్ధమాన పుర విశాఖ జిల్లాలో గుర్తించారు.

పూర్వం రాజ్యం బట్టి రాజధాని పేరూ ఉండేది. ఐతే అవన్నీ ఒకటి కాదు. ఉదాహరణకు వేంగీరాజ్యం - రాజధానులన్నీ వేంగీపురాలే - కాని సాలంకాయనులనాటి నుండి చాళుక్యుల వరకూ వేంగీ పురాల్నీ ఒకటికాదు. వేంగీ రాజధానులు పెచ్చవాడ, బెజ్జవాడ, విజయవాడ (కృష్ణా); విజయ వేంగిపుర (పెద వేగి దిబ్బలు). విజయా లెంచలూర (బెందులూరు దిబ్బలు) పశ్చిమ గోదావరిలో. తూర్పు గోదావరిలో వేంగీ రాజధానులు పిఠాపురం, రాజమహేంద్రవర, జననాథ పురాలు.

గాంగులనాటి కళింగ నగరాలు చూడా వేర్వేరు. సాహిత్యంలో దుడకుడు కుంభవతి నుండి కళింగ నేలెను. ఋషుల శాపం వలన నశించెను. నలకేరునికీ ఇదే పాటు. కుంభవతి కుంభికోట - ఈ పేరు మధ్య ప్రదేశ్‌లోనూ ఉంది. కళింగ రాజొకని దుష్కృత్యాల వలన (బ్రాహ్మణులో, ముండీ బ్రాహ్మణులో (బౌద్ధ సన్యాసులు) శపించగా మట్టి, రాళ్ళ వర్షం కురిసి పాడైన కళింగ నగరం కథ పోలిక దండకునికుంది. ఈ పాడైనది దంతపుర మన్నారు, ఖారవేలుడు పునరావాస యోగ్యం చేసినడిదా?

పరిశోధకులు దంతపురాన్ని గోదావరీ - మహానదుల మధ్య గాలించారు. బుద్ధుని దంతమును నిక్షిప్తం చేయగా కళింగ రాజధాని దంతపురమైనదట. హేమ మాల కథలో కళింగ రాజధాని బౌద్ధ క్షేత్రము. దండగుల, దంతకుర దంత పుర ఒకటే నన్నారు. మరి బౌద్ధ సాహిత్యం దంతపుర బుద్ధునికన్న పురాతన మన్నదటనే:

ఆముదాలవలస చేరువలో దంతహుండా దిబ్బలు - ఏదోకోట - బౌద్ధక్షేత్ర (చూ. "గుడీగుంపా") శిథిలాలు? - శ్రీకృష్ణునిచే నిహతుడైన దంతవక్త్రునికోట అంటున్నారు. నాగార్జునకొండ శాసనం ప్రకారం దంతపురమన్నారు. గుంజాం

దంతపుర, పాలూర, ధాన్యకటక, శాలిహుండా - ధాన్యపరంగా ఆలోచిస్తే బుద్ధుని దంత పర్సిస్తి రాదు. ఓ దంతపుర బౌద్ధ క్షేత్రం శ్రీకాకుళానిది కాదు. బౌద్ధ క్షేత్రం వాణిజ్య కేందర్సం, కోస్తాలో ఉంది కాబట్టి అదే దంతపురమనే వాధమూ ఉంది. పురీ దగ్గరే ఆ దంతపుర సముదర్సం పాలైనదంటారు. పురీ దంతపుర మైతే పిమ్మటి కాలాన దంతపురి అనబడ లేదే: చీనా యాత్రికుని నాటికది చ-ి-తా-రో (చరితర్సిపురి). ఛాంగ్ కళింగ రాజధాని పేరు చెప్పలేదు. కు-లి-తాల్ రేవునుండి చూస్తే స్థూపం కనుపించదన్నారు. కులితాల్ కళింగపట్నమైతే కనిపించేది. సాలిహుండా - తూర్పుకోస్తా - కళింగ రేవుబూ - స్తూపాలూ ఇదే అని చెప్పలేము. దంతపుర అసలుపేరు దంతకురఅట - కళింగ ఏనుగులకు పర్సిసిద్ధి - కళింగనుండి ఏనుగు దంతాల వర్తకం కూడా ఉండేది. వాణిజ్య వ్యవస్థలో దంతకార (గిల్డ్) వృత్తి సంఘాలుండేవి. ఈ దంతి ఏనుగు. ఈ లెఖను దంతపుర సుబంధం బుద్ధుని దంతం, ధాన్యం, ఏనుగు ఏదైనా కావచ్చును.

శాసనాధారంగా ఇందర్సివర్మ రాజధాని విజయదంతపుర. అతడు 'అమర పురీ ప్రతిస్పర్ధి' అనగా దేవేందుర్సిని అలకాపురి రాజుల రాజధానీ పొగడ్త పోలిక గావచ్చును, అమరపురాధీశులైన విష్ణుకుండిను నోడించుటా కావచ్చును.

కళింగ కథ - శాపం మరేదో కారణాన రాజధాని వీడి అడవిలో నూతన రాజధాని నిర్మించిన రాజధానీ, రాజూ ఏదో? ఎవరో? మహా సామంత వర్మ రాజధాని సౌమ్యవన జయశ్రీ నివాస అన్నాడే గాని దంతపురమనలేదు, హస్తి వర్మ ఏ కారణాన దంతపురం వదలి విజయ కళింగ నగరి నిర్మించాడో తెలియదు. కాని ఈ రెండూ ఒకటే గావచ్చును. సర్వార్థ సుఖ రమణీయకత సాగర తీరానికి పచ్చని చెట్లతో ఎత్తైన తావుకే వర్తిస్తుంది.

ముమ్మడి ఇందర్సివర్మ రాజధాని కళింగనగరం. ఛాంగ్ నాటిది సాగర తీరానిదిగా గుర్తించారు, దంతపుర మనలేదు. కోస్తాలో - సాగర తీరాన, నదీ తీరాన చాలా తావులలో ఏది కళింగ నగరం? ఛాంగ్ వివరణలో కళింగ నగరం చేరువలో బౌద్ధ పర్సితిపులున్నాయి. సాలిహుండాతో కొండవెనుక ఊర్లో నదీ తీరాన్నే పురావస్తు శాఖవారు పర్సితిపుల కనుగొన్నారు. పాశ్చాత్య రచనల్లో పురనీ సాగర సంగమ స్థలాన కార్తికేయ భాపం కళింగపట్నం కావాలి. నేటి కళింగ

పట్నం దగ్గరే ఒక కళింగ రాజధాని సముద్రం పాలైనట్లు పరిశోధకాభిప్రాయము. ఇంద్రవర్మ పెక్కరి, శ్రీకాకుళ శాసనపు 'స్వస్తిశ్రీ జలధి జల తరంగ కరపల్ల వాలింగిత సకల కళింగావనీ తల తిలకాయ మానాద్విజయ కళింగ నగర' ఏది? జలధి నది కాదు కాబట్టి ఈ రాజధాని సాగర తీరానిది.

దంతపురం శాపకారణంగా పాడు బడినదేనాడో తెలియదు. కాని క్రీ.శ. 1098 లో చాళుక్య - చోళ సైన్యాలు నేలమట్టం చేసిన దంతపుర (గాంగ కటక) చరిత్ర. దంతహుండా దిబ్బలు శాపకారణపు దంతపురమో, క్రీ.శ. 1098 నాటి దంతపురమో తెలియదు. ముందసా కొండయే మహేంద్రగిరి అంటే సైన్యాలు నేలమట్టం చేసిన దంతపుర వేరొక చోటివగును.

కళింగనగర - దంతపురం సుదూరంకావని పరిశోధకాభిప్రాయము. దంత పుర కోస్తాలో ఉండేది కాబట్టి ఈ కళింగనగరం ముఖలింగం గాక మరొకటవాలి. శాపం - నేలమట్టం ఐన దంతపుర ఒకటే అంటే ఎప్పుడు పునరుద్ధరించారనే ప్రశ్న. దంతపుర మొకటి బౌద్ధ క్షేత్రము. గోదావరీ - ఋషికుల్యా నదుల మధ్య కోస్తాలో ఎన్ని బౌద్ధ క్షేత్రాలుండెనో తెలియదు.

ఎలమంచిలి - సర్వసిద్ధి ప్రాంతాలలో. అనకాపల్లి చేరువలో, విజయనగరం చేరువలో శిధిలాలు. విశాఖ దగ్గర తొట్టి కొండ క్షేత్ర శిధిలాలు ఇటీవలి పత్రికా వార్త. సాగర తీరంలో భీమునిపట్నం కొంత మీది హిందూ క్షేత్రం ఒక నాటి బౌద్ధక్షేత్రము కావచ్చును. యువాన్ ఛాంగ్ కు కనిపించిన స్థూపం సాంహుండా నిద్దైతే ఆ రేవు కళింగపట్నం - అతని లెఖను ఈక్షేత్రానికి ఉత్తరంలో మరో బౌద్ధక్షేత్రం - ఈ మరో బౌద్ధక్షేత్రం ముఖలింగం, దాని కుత్తరంలో సిద్ధాంతకం కావచ్చును, ఒరిస్సా క్షేత్రాలకూ వర్తించును, శ్రీకూర్మం, సీమాచలం (సింహాచలం - విరహణగిరి) కూడా ఒకనాటి బౌద్ధ క్షేత్రాలనిపించును, ఇలా ఎన్ని ఉన్నవో తెలియదు.

మన గాంగుల నాటి గుంగాపుల కులస్తుల గాంగ కటక (దంతపుర) గాక మరో కళింగ రాజధాని శ్వేటక - శ్వేతక. మన గాంగులలో వజ్రహస్త దేవుని నాడు ముఖలింగం (కళింగ నగర), దంతపుర రెండూ అతని రాజధానులే - రెండుచోట్లనుండీ శాసనాలు వేసారు. ఈ లెఖను ఒక రాజధాని కోస్తా, మరొ

కటి అడవి–కొండ ప్రాంతానిది. గాంగ కటకం క్రీ.శ. 1098 లో నేల మట్ట మైనది. క్రీ.శ. 12–వ శతాబ్దంవరకూ కళింగ రాజధాని శ్చేటక గుంగామలకుల ఇంద్రవర్మ, జయదేవవర్మ పేర్కొన్నారట. శ్చేటకాధీశులు ప్రశస్తిలో నంద గిరినాధ, కోశాపెళపురాలు చెప్పుకున్నారు. ఈ పేరిటవి కర్ణాటకానా ఉండెను. చోడగంగు క్రీ.శ. 12–వ శతాబ్దపు వంశగాథలలోనూ ఉన్నాయి. సోంపేట తాలూకా చీకటి ఈ శ్చేటకమని పరిశోధకాభిప్రాయము.

'విజయ కళింగ నగరాత్....గోకర్ణస్వామి' అనడం వలన దంతపుర వాసీ కాడు. గోకర్ణస్వామీ, మధూకేశ్వరుడూ ఒకరైతే ముందసా కొండ గాక ముఖ లింగ – నగరి కటకమే హస్తివర్మనాటి విజయ కళింగ నగరమనాది. మరి గాం గుల రాజధాని నగరి, నకరు, కళింగావని నగరి, త్రికళింగావని నగరి, చోడగం గు అభిషిక్తుడైన తావు – రాజధానీ నేటి ముఖలింగ – నగరి కటక కుగ్రామాలు. ఐతే హస్తివర్మ ఈ విజయ కళింగ నగరి వదలి రోహణంకిలో ఏ కారణాన యశోభీతేశ్వర ప్రతిష్ట చేసాడో తెలియదు.

ముఖలింగ నగరి కటక రాజధానిగా ప్రప్రథముగా గిడుగువారు గుర్తిం చారు. పడమటి కనుమలు – వంశధారా తీరాన ఉన్న ఈ రాజధాని కూడా 'సర్వర్తు సుఖ రమణీయక'మే. సామంతవర్మ, హస్తివర్మల రాజధాని ముఖ లింగమే ఐతే క్రీ.శ. 6–12 శతాబ్దాలమధ్య రాజధాని – ఆర్కి–యాలజీ, జియాలజీ శాఖవారు చెప్పదగిన తావులు చాలా ఉన్నాయి.

ఐతే ముఖలింగం క్రీ.శ. 6వ శతాబ్దం పూర్వం కూడా ఉందనే వైనం పురావస్తు శాఖవారు గుర్తించారు. గుడి చెనుక నదీ తీరాన సాతవాహనులనాటి శిధిలాలు కనుగొన్నారు. ఆయా కాలాల్లో పేర్లేవో తెలియకపోయినా ముఖలిం గం రెండు వేలేండ్లనుండీ జనవాసంగా ఉందనాది. ముఖలింగంలో ఉన్న దేవుని అర్చామూర్తి మాత్రం అంతకన్న బహు పురాతనము.

సవరణ: అభిప్రాయాలు – పేజి V : పూనామూర్తిగారిది 'గుడీ గుంపా' గూర్చి 'మైలారదేవ' ది కాదు.

గంగా - వంశ - నదీ

పాశ్చాత్యులు పేర్కొన్న గుంగారిడీ కళింగులే కళింగ గాంగులని కొందరి నమ్మకము. ఈ లెఖను కళింగ గాంగులు గంగా తీరస్తులు. గుగానది ఉత్తరప్రదేశ్ గాంగుల రాజ్యంలో లేదు. కాబట్టి గాంగుల గుంగ వేరునది. వివిధ కాలాల్లో కళింగరాజ్య విస్తీర్ణంబట్టి జూచినా గాంగుల గుంగ గుగానది అనిపించదు.

•

వాయువ్యోత్తరాల నుండి మధ్య దేశానీకీ, పరిసరాలకూ ప్రజల వలసలున్నాయి. కళింగ గాంగులు గుంగాతీరస్తులు కారు కర్ణాటకులనేందుకు ఆధారాలెక్కువున్నాయి. ఐనా స్థానికులేమో అనే సందేహమూ ఉంది.

కళింగలో కన్న పూర్వమే కర్ణాటకమున కదంబ గాంగులున్నారు. కర్ణాటక గాంగులు జాహ్నవేయులు. వీరి జన్మస్థానం రాయలసీమ గంగ పేరూరనే వారున్నారు. కర్ణాటక గాంగులు జైనులు, పద్మావతీ భక్తులు, కాణ్వాయను (గోత్ర) లు, సూర్య వంశీయులు. వారి వంశోత్పత్తికథ – రాణి గుగాస్నానానంతరం గర్భవతి - ఆ కారణాన పుట్టినవాడు జాహ్నవేయుడు - వంశకర్త తలకాడు (గుంగవాడి) జాహ్నవేయులు కళింగ గంగాపుల కులస్తులకు సమీపకాలీనులు. కాని పేర్లు తదితర పోలికల్లేవు.

వైజయంతీ - కుంతల కదంబులు సుప్రసిద్ధులు - వీరితో పోల్చితే కళింగ కదంబులకు చెప్పదగ్గ చరిత్ర లేదు. కుంతల కదంబులు కదంబ (కడిమి) వృక్ష సాంకేతికులు. మయూరశర్మ వీనా మిగతవారందరూ వర్మాభిధానులు. వీరిని కొందరు బ్రాహ్మణులు, క్షత్రియులన్నట్లే ఈ రెండు వర్ణాలవారుకారు, చతుర్థాన్వయులన్నారు, కొందరు. గుప్త - వాకాటక తదితర రాజ కుటుంబాల బాధవ్యం కారణంగా వీరికి బంధువుల రాజ్యాలలో సంబంధం ఉందంటే కుంతలనుండి కళింగ వచ్చారంటే అసంబద్ధమనిపించదు. పున్నాట - పన్నాట జాహ్నవేయులు కళింగానికి రావడం వివరాలు తెలియాలి. కర్ణాటకాన కదంబ జాహ్నవేయులు బంధువులు కాబట్టి జట్టుగా కళింగ చేరారా?

కళింగ గుగాపుల కులస్తుల వర్ణం, గోత్రం, పూర్వస్థులు వగైరా తెలియదు - దావగ్నిహోత్ర విష్ణుని గోత్రం విష్ణువృద్ధ - వాకాటకులదీ అదే - కాబట్టి

బ్రాహ్మణులన్నారు కొందరు. త్రికళింగాధిపతి ఇంద్రవర్మ సమ కాలికుడైన పృథ్వీమూలుడు (గోదావరీశాసనం) 'ద్విజాతాన్వయ పయోధి సంభూత సితరశ్మి' అన్నాడు కాబట్టి, ఉపనయ సంస్కారమున్న ద్విజుల్లో విప్రులనే సాధారణంగా ద్విజులన్నందున గుంగామల కులస్తులు బ్రాహ్మణులు, పూర్వం వర్మ అంటే క్షత్రియుడూ, ఆయుధోపజీవీ, రాజూ కాని బ్రాహ్మణులలో వర్మ, శర్మాభిధానులున్నారు. ఇప్పుడూ ఉత్తర భారతంలో వర్మాభిధానులైన బ్రాహ్మణులున్నారు. వర్మ - వ్రాత్యక్షత్రియ సంబంధం అంటారు.

సాతవాహనులు తామెవరైనదీ చెప్పుకోలేదు. పరిశోధకులు కొందరు బ్రాహ్మణ చతుర్వర్ణీకరణలో గుర్తించలేదు, కొందరు బ్రాహ్మణులన్నారు. ప్రతిష్టానపురం బ్రాహ్మణకన్య - నాగరాజు కథబట్టి కొందరు ఆర్యనాగ మిశ్ర జాతి అన్నారు. గుంగామల కులస్తుల సమకాలీనులు విష్ణు కుండినులు తామే వప్పంవారో చెప్పుకోలేదు. కాని భలానీవారికన్న ఉత్తములమన్నారు. వరాహ మిహిరుని బృహత్సంహిత నిర్మిత ఆర్చామూర్తి ప్రతిష్టాపన సందర్భం గోకర్ణేశ్వరుడు ఇప్పచెట్టు సంబంధమైతే గుంగామలకులంవారు బ్రాహ్మణులు. కాని ఇప్ప చెట్టు ఆదివాసీ గాథలలో పరమ పవిత్రము. గుంగామల కులంవారు గంగవంటి పవిత్రమైన కులం అనడం సందేహానికి తావిచ్చినది. గంగ పవిత్రత గుంగామల కులస్తులకన్న ప్రాచీనము. శౌచ గాంగేయ, వాడుక ఉండనే ఉంది. ఇంద్రవర్మ తండ్రిపేరులో మణల్కుడి ఉన్నందున కొందరు తమిళ ప్రాంతీయులన్నారు. కుడి, గుడి పేరుచివర ఉన్నా ఊర్లు తెలుగు నాటా ఉన్నాయి. కర్ణాటకాన తుంగభద్రా తీరాన ఒకూరు మణల్కూరు.

•

కళింగలో కదంబులు గుంగామల కులస్తులకన్న పూర్వపు రాజులన్నారు. గంగానాగవ్యయుల నామంతగా వీరి పూర్వ చరిత్ర తెలియదు. వాకాటక సామ్రాజ్య విచ్ఛిత్తి - హరిసేనుని రాజకీయ దురంధరత పేర్కొన్నారు. హూణ దండయాత్రలనాడు కళింగ ప్రాంతాల జేరారేమో తెలియదు. గంగామలకుల కదంబ సంబంధాలూ తెలియవు కాని గాంగశక పరిగణన (క్రీ॥శ॥ 496) గాంగ - కదంబ, గాంగేయ కదంబ - 'గంగాకదంబ వంశ ప్రవర్ధమాన విజయ రాజ్య' (2) 'గంగవంశ ప్రవర్ధమాన విజయరాజ్య సంవత్సర' వాడినారు,

మిగాంగుల గంగామలకుల అనకుండా గంగాన్వయ, గంగా నామాన్వయులమన్న కారణంగాని, ఇమ్మడి నరసింహదేవ ఈ మూడూ వదలి రూపగాంగులమన్న కారణంగాని తెలియదు. అందరూ ఒకే కుదుటి వారుకున్నట్లే వేర్వేరేమో అనే సందేహానికీ తావున్నది.

గుగాన్వయులనాడు వారికీ కదంబులకున్న సాధర్మ్యం, కదంబులు సాముతు (రేణుక) లు బాగా తెలుస్తుంది. రాణక ధర్మఖేడి (సింహపుర శాసనం క్రీ॥శ॥ 11-వ శతాబ్దం) గుగాన్వయులమన్న రాజులలో ఒకనిని గుగామల కుల స్తుతన్నాడు. చోడగుగు సమకాలిక, సమీపకాలపు శ్వేతక (ఇంద్రవర్మ, జయదేవవర్మ), దంతపుర (దేవేంద్రవర్మ) గుగామలకులస్తులమున్నారు. గుగాన్వయులకు సామంతులూ, శత్రువులు. శ్వేతకాధిపతులు ప్రశస్తిలో 'నందగిరినాథ, కువళాశపుర....' చెప్పుకున్నారు. వీటిని చోడగుగూ చెప్పుకున్నాడు. గుగాన్వయులు గోత్ర (ఆత్రేయ), వంశ (చంద్ర) చెప్పుకున్నారు. క్షత్రియులుగా పరిగణింప బడినారు. శ్రీ భీమేశం సంపాదించిన ముఖలింగ రాగి పతాలో (శక 999) చోడ గంగ తాత ముమ్మడి వజ్రిహస్తుని శాసనాలలో ఉన్న వంశ వృక్షమే వుంది. చోడగుగు ప్రసిద్ధుడైన పిమ్మట శాసనాలలో వంశ వ్యుత్పత్తీ వంశ వృక్షానికి చిలవలు, పలవలు చేర్చాడు. దక్షిణాపథంలో క్రీ॥శ॥ 10–11 శతాబ్దాలలో రాజుల వంశ వృక్షాలు-వంశోత్పత్తి గూర్చిన వింతలు చాలాఉన్నాయి. అంతకుముందు శతాబ్దంలో పాతరాజు వంశాలు ప్రోసిరాజులు కావడం కొత్తవారి గొప్ప చాటించడం - తెలుగునాట సంఘటన - వేంగీ చాళుక్య విమలాదిత్యుడు-పిమ్మట చోడగుడు వంశప్రశస్తీ కీర్తించారు. ఆ కథ కామార్ణవుడు పైత్యక రాజ్యం పితతండ్రికి వదలి తమ్ములతో కర్ణాటకం వదలి దారిలో రాజులటడిస్తూ కళింగ జేరెను. కళింగమున బలాదిత్య/శబరాదిత్య నోడించి మహేంద్రాచలవాసి గోకర్ణస్వామి కృపచే కళింగ రాజైనాడు. గంగాదేవి (నది) ప్రసాదించినవాడు వంశ కర్త.

ఈ కథలో చరిత్ర ఉంటే చోడగుగు సమ / సమీపకాలాన పిన తండ్రికి రాజ్యం వదలి వేరు రాజ్యం సంపాదించుకున్న వారున్నారు. కులోత్తుంగ చోళ చక్రవర్తి ఒకడు. కామార్ణవుని పినతండ్రి ఎవరో కామార్ణవునికి ఓడిన వారెవరో

తెలియదు. కాని కర్ణాటకాన్నుండి వచ్చారని సూటిగా చెప్పాడు. పూర్వుల్లో వైదుంబ బాంధవ్యం చెప్పాడు. వైదుంబులు రాయలసీమ ప్రాంతీయులు. శ్వేత కాధిపతులు చెప్పుకున్న నందగిరినాధ, కోలాహలపుర; చోడగంగు నందగిరి, కోలాహల కర్ణాటకాన్నే సూచించును. కళింగ ఒకప్పుడు నందరాజుల రాజ్యం, కళింగలో నందశబ్దమున్న ఊర్లు లేకపోలేదు.

•

కర్ణాటక గాంగ చాళుక్య శాసనాలలో కోళాళపుర, కోళూరు, నంద గిరినాధ, పద్మావతీలబ్ధవర .... వగైరా ఉన్నాయి. క్రీ॥శ॥ 10-వ శతాబ్దంలో వైదుంబులు కువళాలపురవరాధీశ్వరులు. వైదుంబులూ, జాహ్నవేయులూ ఒకే కుదుటివారని కొందరి నమ్మకము. కళింగలో వైదుంబులకన్య గుంగాన్వయ రాణి. ఈ కోలాహల – కువళాళ కొల్లేపాక (కొలనుపాక, నల్గొండ జిల్లా) కాదు కర్ణాటక కోలారు అన్నారు. పద్మావతీ జాహ్నవేయుల దేవత. కోలారు రేణుకా క్షేత్రము - స్థలపురాణం - కోల అనే పశువులకాపరి హలధరుడైనందున (వ్యవ సాయం) కోలాహల అనబడెనట. కోలాహల రాల లేక రేగుకర్ర నాగలిని సూచి స్తుందా? వంశధారాప్రాంతం కోలవర్తని జుటవృత్తు లిక్కడా ఉన్నాయి. చోడ గంగు చెప్పిన మారసింహుడు క్రీ॥శ॥ 10-వ శతాబ్దపు గంగవాడి చారిత్రికవీరుడు. చోడగంగు వంశకథనంలో చాలాపేర్లూ, గలగాన్వయుల పేర్లూ, గోత్రం జాహ్న వేయులలో కనిపించవు. కాని జాహ్నవేయ, గుంగాన్వయుల వంశ పురుషులకు గుంగానదీ సంబంధం ఉంది.

కర్ణాటకం నుండి వచ్చారనడాని కితర ఆధారాలూ చెప్పారు పరిశోధకులు, పోలికలు దేవుడు గోకర్ణేశ్వరుడు. గుంగవాడి పన్నాట పున్నాట, తలక్కాడ (తాళ వనపుర), జయంతి, పలాశ వగైరా క్షేత్ర నామాలు పోలికలు - కళింగలో తాల్చేరు, జయంతి, పలాస వగైరా - శ్రీకాకుళంలో నివగాం (కదంబ), గార, బొబ్బిలి. సాలూరు వగైరా కూడా చెట్ల పేర్లు.

గుప్త, వాకాటకుల రాజ్యాంతర్భాగం కళింగ - ఈ రాజ ఎంతాల బంధు వులు వైజయంతీ కదంబులు. కళింగ దక్షిణాపథ రాజ్యాల్లో ఒకటి. దక్షిణా పథంలో రాజులైన విష్ణు కుండినులు, చాళుక్యులు, రాష్ట్రికూటులు వగైరా క్రీ॥ శ॥ 6–12 శతాబ్దాల మధ్య కళింగకపరిచుతులు కారు. కళింగ గాంగుల

మూలస్తాన్ కర్ణాటక మనడానికివ్వ్ ఆధారాలే-కర్ణాటకులు కారు, స్థానికులన డానికీ ఆధారాలుండవచ్చును. కర్ణాటకమున గాంగులు ఓడిపోవడం (క్రీ॥ శ॥ 5-వ శతాబ్ద్యాంత కాలము) కదంబ మృగేశవర్మ బిరుదులు 'తుంగ గంగకులోత్పాదీ' సూచిస్తాయి. కాని గంగామల కులస్తుల్లో కర్ణాటక ఛాయలు కాన్పించవు. కాగా గంగామల కులమన్నారు. తర్వాత కొన్ని శతాబ్దాల పిమ్మట కళింగ గాంగుల పేర్లలో కర్ణాటక యలు కనబడుతున్నాయి. బహు పురాతన కాలంనుండీ వలస పోయిన జనులు కొత్త తావులలో తమ పూర్వస్థానాల పేర్లే వాడారు. ఉదాహరణకు ఇండో యూరపియన్ ఆర్యులు ఇండియా - ఎరాన్ (ఆర్యావన) పోలికలున్నాయి. కాని ఇవే పోలికలు ఆసియా మైనర్ (అనటా లియా-టర్కీ-) వీరూ హిత్తీ (కాత్య-ఖితీయ), మిత్తణీ (మితాన్నివరుణ), కాశ్య లలో ఉన్నవే - నిజామాబాద, గుంటూరు, కృష్ణా జిల్లాలలో ఊర్లపేర్లు పశ్చిమ గోదావరిలో ఉన్నాయి.

బౌద్ధ, బ్రాహ్మణ్యాలలో అశ్వ ఘోష, కాళిదాసాది కవులు తరు లతా గుల్మాల గూర్చి వ్రాసారు. బౌద్ధుల క్షేత్ర నామాలలో చాలా తరు లతా గుల్మా లున్నాయి. వీరికి పూర్వ, చరిత్ర పూర్వపు జనులకు జనోపయుక్తమైన చెట్లు పవిత్ర, సాంకేతిక, క్షేత్ర నామాలుగా ఉన్నాయి. ఈ ఒరవడిలో ఉద్భటాల ప్రాసక్తి గల రాజవంశాలనేకమున్నాయి. సాతవాహనుల శాకవాహన (శాతకర్ణి) శుంగుల అత్తిచెట్టు, కదంబుల కడిమిచెట్టు - చాలా ఉన్నాయి. పలాశ (మోదుగ) బ్రాహ్మణ్యంలో పవిత్ర- ఆ పేరిటి జనులు ఇతర దేశాలలో ఉన్నారే. పలాసి ఊరు బంగ్లాదేశ్‌లో ఉన్నదే - పలాసిగ, తాల్చేరు, కరంజ వగైరా చెట్ల పేర్లు ఒరిస్సాలో ఉన్నాయి.

గుణాఢ్యుడూ, శ్వేతకాధీశ్వర గుణాఢులకుల ఇంద్రవర్మ, జయదేవవర్మ వృషభ లాంచనులైతే, దంతపుర దేవేంద్రవర్మ మత్స్యలాంఛనుడు. చోడగుణ కటకానికి రాజధాని మార్చకముందు వీరంతా శైవులే. శివుడు నందివాహనుడు, మీననాథుడు - సింధు ముద్రలపై చేపలు నక్షత్ర సూచనట. శివుడూ పోలిన వృషభ చిహ్నాలున్నవారూ, త్రిశూల ద్విశూలపాణులూ, ఆబోతు, గండుమీనూ ఉర్వరతంత్ర సుబంధు విశ్వ వ్యాప్తంగా ఉండేది. మన మత్స్యావతారగాథ

పోరాక జలప్రళయం, నాగరికతలో మీనగాథలు (ఇయా) ఇతర దేశాల్లో ఉన్నాయి మాడుగుల మత్స్యవంశీయులు చేపలు తినరు - రొయ్య లెస్సైనా తింటారు.

కళింగలో అనంత నామధేయులు వాసిష్ఠీపుత్రులు గాంగుల పూర్వరాజులు కళింగ గాంగుల ఇంద్ర, వజ్ర, దేవేంద్ర, అనంత పేర్లు జాహ్నవేయుల్లో లేవు - గుండమ (గుణార్ణవ) పేరిటివారు కళింగ, కర్ణాటకాలలో ఉండిరి. బహు పురాతన కాలంనుండీ దండయాత్రిలూ - విజయాలు రాజ్యస్థాపనలు చేసినవారి గూర్చి చర్చిస్తే తేలేది - సుమెరియనుల నాటినుండీ ఈ విజేతలు పార్వతేయులు- దక్షిణాపథ రాజులలో అనేకులు పార్వతేయులు.

గుగాపుల కులస్తుల చరిత్ర వివరాలు కన్న గుగానామావ్యయుల గూర్చిన ఆధారాలెక్కువున్నాయి. గుగాన్వయులలో వజ్రినే నాల్గడి దేవేంద్ర వర్మగా గుర్తించారు. పిమ్మట ఇద్దరు తర్వాతి రాజు పంచమ దేవేంద్రవర్మ (క్రీ॥శ॥ 83 -5) పిమ్మట ఇమ్మడి గుణార్ణవ (గుణ మహార్ణవ) పేరు కర్ణాటక గుండమ పోలిక. ఈ గుణార్ణవ (క్రీ॥ శ॥ 850-890) పిమ్మటి వజ్రిహస్త (క్రీ॥ శ॥ 89 -94) నాటినుంటీ వివరాలున్నాయి.

పొరుగు వారితో బలమైన రాజ్యాల వారి బెదురు లేకుండా వైవాహిక బాంధవ్యాల రాజనీతి బుద్ధుని నాటినుండీ ఉంది. యుద్ధాలు చేసి గెల్చి రాజులు తమ ఆధిపత్యం అంగీకరిస్తే ఓడిపోయిన రాజకుటుంబ సభ్యునో, బంధువునో రాజు చేయడం రివాజు. తన విశ్వాసపాత్రిని, బంధువు , సామంతుని రాజు చేసేవారు. ఓడిపోయిన వారి బిరుదు నిశానీలనూ, గెల్చినవారు వాడారు. గెల్చిన వాడే పాలించాడు. ప్రజాస్వామ్యం ప్రజలతో పోలిస్తే రాజులనాడే రాజభక్తి ప్రభుత్వాని కణకువగా ఉండడం గుర్తించ వచ్చును. కొత్తరాజు పాతరాజు కుటుంబంతో వైవాహిక బాంధవ్యం కల్పించుకోడమూ, పాతరాజు కన్న మిన్న అనేంత ప్రజా విశ్వాసం చూరగొనేట్లు ప్రవర్తించడం కద్దు. ఇందుకు రాజ పురోహితులు, గురువులు తోడ్పడేవారు. అదంతా పరిపాలనలో రాజనీతి.

జాహ్నవేయుల, గుగాన్వయుల రాజ్యంలో గంగానది లేదు. ఉత్తర ప్రదేశ్‌లో ఉంది. వేదార్యులు పిమ్మటి వారూ పంజాబు దాటి వచ్చాక పూర్వం నిషేధించుకున్న వ్రాత్య దేశాన్నే ఆర్యావర్తం చేసుకున్నారు. కృషి వాణిజ్యాల

వారికి సన్నిహితులైనారు. చిరకాలం నుండీ ఐహికాముష్మికాలలో గంగానదికి ప్రాధాన్యత ఉంది. సప్తగంగలో ఒకదాని పేరూ, గంగానది తొమ్మిది పేరులలో ఒకటీ సీతా కాబట్టి ప్రాధాన్యత ఊహింపవచ్చును. మరణాసన్నులనోట గంగాజలం పోయడం, గంగలో, గంగాతీరాన మరణించడం సరాసరి పుణ్యలోక సిద్ధిగా భావించారు. "మహాభారత" వీరుల వంశగాథలో మాత్రం గంగ కథ మరో ఆచారాన్ని సూచిస్తుంది. పవిత్ర సాహిత్యంలో కప్పదాట్లు, గోవు మీది పిల్లి బాపతుగా శాపకారణం అంటూ కథలున్నాయి. అష్ట వసువులు – శాపం – కన్న ఏడుగురికి గంగార్పణం చేయడం ఉర్వర తంతర్ర బాపతు జీవనదికి నరబలి ఆచారమయ్యుండునా? వేదార్యులు హింసాహారులైనా ఈబలులు లేవు. అశ్వమేధం గూర్చి రానున్న సంపుటిలో వివరిస్తాను.

గంగానదికి ప్రాంతీయనామాలు ఉన్నాయి. గంగానది కాని ఇతర నదుల పేర్లు చివర గంగ ఉంది. కాలుష్యానికిరవైన నదులలో గంగానది ముఖ్యము. గంగాజలం ప్రత్యేకత నిలవ చేసినా పాడవదు. ఆయా ప్రాంతాల ఖనిజ లవణాదుల కలుపుకొన్న నదులు, వాపీ కూప తటాకాల నీరు అనేక దేశాలలో ఔషధ తుల్యంగా వాడుచున్నారు. వీటన్నిటికీ జన విశ్వాసాలలో, పవిత్ర సాహిత్యంలో ప్రాముఖ్యత ఉంది. గంగానదికి అంత ప్రశస్తీ ఉంది. చక్రవర్తిత్వ సూచకంగా గంగా యమునలున్నాయి.

"సుమతిశతక" కర్త 'ఎప్పుడు నెడతెగక పారు నేఱు' – ప్రాణికోటికుపకరించేదీ, పానయోగ్యమైనదీ, నిత్యనైమిత్తికాలలో అవసరమైనదీ, సాగు (సృష్టి) కుపయుక్తమైన నీటి వసరులు – జీవనదులు – నక్షత్రాల గూర్చినన్ని కథలూ, మహాత్మ్యాలూ నదులకున్నాయి. జీవనదులు, అలా ఉపయుక్తమైన నూతులు వగైరా నీటిని గంగ అన్నారు. భూగర్భ జలాన్ని పాతాళగంగ అన్నారు. నదులూ నక్షత్రాలూ – తల్లిభావన – కాబట్టేనేమో కామసూత్రకారులు నదీ నక్షత్రాల పేరిట కన్యల పెండ్లిళ్ళరాచన్నారు. ఒక ప్రాంతానికీ మరొక ప్రాంతానికీ వాణిజ్యం తదితర ప్రయాణ సంబంధాలలో పూర్వం నదీ ప్రయోజనాలు ఎక్కువ. మెట్టదారి వర్తక మార్గాలు కూడా నదీతీరంగా ఉండేవి.

సృష్టి, వంశవ్యాప్తిలో నదీ ప్రాధాన్యత బహు పురాతన కాలాన్నే గుర్తించారు. ఈజిప్టు, బాబిలానియా గాథలూ చూడండి. స్త్రీ పురుష సంపర్కం – సంతానోత్పత్తి కథలు సుమెరియన్‌ల నాటికే నదీ సంబంధంగా ఉన్నాయి. సప్తసప్త ప్రాణులలో సృష్టి చేసే ధాతువులూ దక్కివాలే - సుమెరువారి 'హృదయజలం'-వాన - దేవుని వీర్యం, నది అమ్మవారి మూత్రం వగైరా నమ్మకాలు.

జీవనోపాధికి నీటిపై ఆధారపడే వారిలో పడవలు నడిపేవారు. చేపలు పట్టేవారికి నీటి వనరులు గుడ్డ - తెలుగాణాలో గంగా పుత్రులని ఒక కులముపున్నది. కోస్తాలో జాలరివారు పండితులు నదుల భర్తగా చెప్పిన సముద్రాన్ని గుడ్డ అంటారు. వాన, నీటి వనరుల సందర్భంగా అమ్మవార్లూ, దేవుళ్ళూ విశ్వవ్యాప్తంగా ఉన్నారు.

జాహ్నవేయులూ, గుడ్డాన్వయులూ నీటపై ఆధారపడిన జీవనోపాధి గలవారు కాదు. కాని కావేరీ, వంశధారా ప్రాంతీయులు. కావేరి గూర్చిన కథలూ ఉన్నాయి. గుడ్డాన్వయులనాడు నౌకా-వాణిజ్యం అభివృద్ధిలో ఉండేమో! గుడ్డ పవిత్రతకు కొండగుర్తు కాబట్టి గంగపేరు వాడారేమో! పవిత్ర సాహిత్యంలో మహనీయులు వీర్యం నీట పడుట, తద్భవులైన ఋషులు - గాథలు ఉన్నాయి. జాహ్నవేయుల రాణి గుడ్డలో స్నానం చేసి గర్భిణి అనది. నీరు - స్త్రీ గర్భధారణ నమ్మకం బహు పురాతనము. ఆదిలాబాద గోండుల నమ్మకం అలాంటిదే.

కళింగలో గుడ్డ ఏది? ఒరిస్సా కోస్తాకో సముద్రంలో కలుస్తున్న నదులు సువర్ణరేఖ బీహారు, బెంగాలు, ఒరిస్సాలకీ చెందినది. వైతరిణీ, బ్రాహ్మణీ నదులకు పుణ్యనదులనే ప్రశస్తి ఉంది. మహానదికి ఇతర పేర్లతోపాటు గంగ అనే పేరున్నది. ఇది మధ్యప్రదేశ్, ఒరిస్సాలది. రెండు రాష్ట్రాల్లో బహు ప్రయోజనకారి. ఋషికుల్య - దివ ఆంధ్రప్రదేశ్ కోస్తాలో సముద్రంచేరే నదులు - వంశధార, నాగావళీ ఒరిస్సా నుంచి ప్రవహిస్తున్నాయి. మధ్యప్రదేశ్ ఆంధ్రప్రదేశ్ లకు చెందినది గోదావరి. నదీ ప్రవాహ గతులు మారుతుంటాయి.

హస్తినాపురాన బరాముడు (పంటదేపుడు) నాగలితో నీరు పారించిన కథ నాగావళి (లాంగలీ, లాంగల్య) కిచ్చారు. శాసనాలలో, సాహిత్యంలో శ్రీనాథునినాడుకూడ గోదావరి గుడ్డ అనబడే గంగ అంతటి పవిత్రమైనదిగా పరిగణిం

చారు. వడ్డాది పాపయ్యగారి వంశధారా రూపకల్పన - స్త్రీ, చేరువనో రెండు వెదుళ్ళు. ఈ ధారలో ఎంశ వెదురని జన విశ్వాసము. వంశధరయో వంశ ధారయో గాని అంతా వెదురు సంబంధం చెప్పారు. ఒరిస్సా కొండలలో వెదురు నుండి పుట్టిందనీ, ఒరియోలో బంసో అంటే వెదురనీ, కాబట్టి వంశధార అనీ, ఉపనది మహేంద్రి తనయ ముందసా (మహేంద్రిగిరి) కొండల్లో పుట్టిందనీ శ్రీ భీమేశం వ్రాసిన జాబులో ఉంది.

వెదురు నుండి నది పుట్టడం అసంభవము. వెదురు పొదలు - కీచకాటవి జన్మస్థానం గావచ్చును. వంశృక్షం అనే వాడుక వెదురునుండి ఏర్పడినదై య్యుండును. వెదుర వంశవ్యాప్తికి పర్యిసిద్ధము. ఎదిగినవాటి నరికివేస్తున్నా పిలకలు చాలా మొలుస్తాయి. పొదలు అడవిలా వ్యాపిస్తాయి. వంశ వృక్షం భావం శాఖోప శాఖలున్న చెట్టుగా చెప్పడం లేకపోలేదు. ఒరియా, ఓఢ్ర్దిదేశము అనే పేరిటికన్న పురాతనం వెదురు. వంశ - ఒరియా శబ్దం కాదు. మురళి వంశీ- పిల్లనగోవీ, ధనుర్బాణాలూ గిరిజనుల కతి పవిత్ర్మూ, ప్ర్రితికరము. వెదురు వేయి లాభాలనే ప్ర్రాధమిక పాఠశాలలలో పాఠమున్నది.

గాంగుల శాసనాల్లో వంశధారనే గంగ పుణ్యసలిల అన్నారు. వంశం గుంగ - వారి నది గుంగ - గాంగ వంశధారా సంబంధాలు తెలియ దగినవే. వంశ ధారా పరీవాహక ప్ర్రాంతాన్ని కులవంతని, కులవర్తని, కోలువర్తని, వరాహ వర్తనీ అన్నారు. గంగాముల కులస్తులు, గంగాన్వయుల పాలనా చరిత్ర్ వంశ ధారా ప్ర్రాంతాన్నుండే ప్రారంభము. వంశధార ఆదివాసీల ప్ర్రాంతానిది. దీనికి పూర్వనామం మదని యట - ఆ పేరెప్పుడు మారెనో తెలియదు. కాని గాంగుల నాటనుండీ వంశధార యనబడుచున్నది. ఈ నది బట్టి గాంగుల వంశనామ మేర్పడెనా ?

ఆర్య భాష, దేవభాష అనే సంస్కృతం ఒకనాటి ఒకరి సమీప జనుల భాషల సంస్కరణా ఫలితం అను కుంటాను. సుమెరియన్ పూజార్లు విద్య అందరి కందుబాటు గాకుండా స్వప్ర్రయోజనాలకు గుప్తం చేసినంత కన్న "ఘాటు గా" పూర్వం బ్ర్రాహ్మణ్యం విద్య (వేదం) గుప్తం చేయడంలో దారుణాలూ చేసా

రనిపించక పోదు. ముప్ఫయ్యారు శతాబ్దాల పూర్వం సంకలనం చేసిన విద్య-వేదం ఈనాడు ప్రమాణం - పడికట్టు అనేవారు చాలామంది ఉన్నారు. ప్రతి దానికీ ఏమీ తెలియని నాబోటి వాడుకూడ వేదాలలో ఉంది. వేదం వప్పుడు వగయిరా అంటున్నారు. ఒక వ్యాపార ప్రకటన వేదాల నాడు చేసిన హోమాలలో ఉపయోగించిన వస్తువులతో మా అగరువత్తుల (ధూపం) ఉత్పత్తి. మాత్రికా రాకా శబ్దాలు దేవభాష - సంస్కృత శబ్దాలు కావట - అంతకు పూర్వపు వారి భాషలో మాత్రికలు, నక్షత్రాలు, రాకాచందర్ అనుట. ఆదివాసీ భాషలో గంగ నది పేరు కాదు, గుంగ అంటే నది, సినో బర్మీ భాషలో నదినే గుంగ అంటారట.

ముఖలింగ రాగిపత్రాలు

శ్రీ పంచాది భీమేశం పశువుల కాపరి నుండి రాగి పత్రాలు సేకరించినట్లు, దస్త్రాన్ని వ్రాసారు. రానక్కర్లేదు అది చోడగంగు శాసనం అయ్యుంటుందని వ్రాసాను. మండ నరసింహంగారు పరిష్కరించారు. నేనూహించినట్లే అది చోడగంగు శాసనము.

•

1. ఓం స్వస్తిశ్రీ మతాఖిల భువన వినుత నయవినయ దయాదాన దా
2. క్షిణ్య సత్యశౌచ శౌర్యధైర్యాది గుణరత్న పవిత్రికాణా మూత్రేయ గో
3. త్రాణాం విమల విచారాచారా పుణ్యసలిల ప్రక్షాలిత కలికాల కల్మ
4. ష మషీణాం మహేంద్రాచల శిఖర ప్రతిష్టితస్యస చరా
5. చర గురోః సకల భువన నిర్మాణైక సూత్రధారస్య శశాంక
6. చూడామణేర్భగవతో గోకర్ణస్వామినః ప్రసాదాత్సమసాదితైక శంఖ
7. భేరీ పంచమహాశబ్ద ధవలచ్ఛత్ర హేమచామర వర వృషభ లాంచన స
8. మజ్వల సామ్రాజ్య మహిమ్నాపనేక సమర సంఘట్టన సముపలబ్ధి
1. విజయలక్ష్మీ సమాలింగితోత్తుంగ భుజదండ మండితానాం త్రికళింగ
మహా భూభాఃగా
2. ంగా నామాన్వయ మలంకరిష్ణో రివ విక్రమాక్రాంత ధరామండలస్య గు
3. ణ మహోర్జవ మహారాజస్య పుత్రః శ్రీ వజ్రహస్త దేవశ్చతు శ్చ
త్వారింశత
4. మబ్దకాన్ క్షితి రక్షితే తస్య తనయో గుండమహారాజా వర్ష త్రయః త
5. దనుజః కామార్జవ దేవః పంచత్రింశద్వర్షాణి తస్యాత్మజో
6. వినయాదిత్య సమాస్త్రీస్రః తతః కామార్జవతనయో వజ్రహస్త (స్తో)
7 యో మదగజవనీ పతిఃస్రశ్చ్యో దన్మద గంధలుబ్ధ మధుప వ్యాతీధ
గవాంగ
గత గంధాన్ గజాన్ సహస్ర మర్ధభృం సమరాత్ పంచత్రిం
8. శత మబ్దకాన్ తతః తత్పుత్ర సూనుః కామార్జవ దేవోర్ధ సమా
9. త తత్తనుజో గుండమహీపతి స్త్రీణి వర్షాణి తదనుతస్య ద్వైమా
1. తురో మధుకామార్జవ దేవః ఏకోనవింశతి వర్షాణి తత్తస్య కామ
2. ర్ణవాద్వైదుంబాన్వయ సముద్భవాయాంవినయమహాదేవ్యాంజాతశ్రీవజ్రహస్త

3. దేవో యౌదితః పతంత మతి భీషణ మశనిం శస్త్రాభి జఘాన సత్ర
4. యత్రి ంశత మబ్దకానవ నిమపాలయత్ తతస్తుత స్యాత్మభవో రిపు
5. మర్దనస్య రాజరాజ క్షితిపః క్షితిం సమాః ఆరక్షినష్టా వరు
6. (ష) ణాలయంబరాన్నిధిర్గుణాన్నిపాల సన్నిభాం తతో రాజేంద్ర
7. చోలస్య తనయా రాజ్యసుందరీ రాజ్ఞి స్యాగ్రమహిషీ సతీసుత మ
8. సూయతః శాకాబ్దేనం దంధ్ర గ్రహ ంి గణతే కుంభ సంస్థే దినేశే
9. శుక్ల పక్షే తృతీయా యుజి రవిజ దినే రేవతీ భ్యాన్మ (న్న) యుగ్మే లగ్నే గ
1. ంగాన్వయాంబుజ వని (నా) దినకృద్విశ్వ విశ్వంభరాయా శ్చక్రం సంరక్షితు
2. ం సద్గుణ నిధి రధి పశ్చోక గుంగోభిషక్తః కళింగ నగరాత్ప్ర
3. రమమాహేశ్వర పరమ భట్టారక మహారాజాధిరాజ త్రికలింగా
4. ధిపతి శ్రీమదనంతవర్మ చోడగంగదేవ కుశలీ
5. సమస్తామాత్య ప్రముఖ జన పదాన్సమా హూయ సమాజ్ఞా
6. పయతి విదిత మస్తు భవతాం। జా స్తిశ్రీ కుచకుంభ చుంబ
7. కశీనా వ్యాకృష్ట రోమోద్గమ వ్యాజానంగ నిశిత చాపిక
8. గణం ధర్మోపదేయం హరః తన్నాభిః కమలయ భవతి
1. మలంఘితా విధానా యతో లోకేవ్యాత్త నిమిత్త కృత్యారచవాద్విస్తారంస్థి స్తా
2. రేణుః తస్యే భగవతి నగరపురవాటికా సన్నిపాత పత్రిక
3. లింగాభిషిక్త గుణానామన్వయ రాజ్యాధి దేవతా ప్రవి
4. మంతేం। పరాహ వక్తవ్యే విషమే హోవాము నామగ్రామస్థ
5. జల స్థల సర్వకర బాధా వివర్జితం సర్వపాభ్యంత
6. రమా చంద్రార్క ప్రతిష్టమ్యాతా త్రోరాత్మనశ్చ పుణ్య యశోభి వృద్ధయే
7. వియద్భగనాంబర శశిగణితేషు శకవత్సరేషు పురాద్వ్యా త్తే కర్మయా
8. దత్తస్తా ఖూ పరిపాలకః పరిపాలయతి
1. హోవానకు నాగోపప్రమాను షుద్ది / తూర్పున పాంతుతాయి అటుముండ పొ
2. ంతలు / అటుకొంత తాయి / అకవీ కొంత యొద్ద పాంతు తా
3. యి / చకిణాన పిల్లి అబి దోన మావిన్నీ యాక పాంతు తాయి
4. అకవీ తుమ్మమ్రాని యాక్క పాంతుతాయి / నైరుతి ది
5. సన గొగ్గో తాబ్లా / పకపురి తిం గోర్జి కాలువా

6. యయ్యమున గొట్టె కాలువ / ఉత్తరమదోవ మణిమా
7. నూ / అటముంక మావిడి అటుమ్ల పొలము యోది
8. రావిమ్రాంకు / అట గొల్ల గంది / అటతీత కొన్డ / శఃఈ
9. శాన దిశ పాంతుఱాయి తోపుస పాంతుఱాయా
1. అట పాంతుఱాయి.—●—

చోడగంగు కీ॥శ॥ 1078 లో బాల్యంలోనే రాజైన సమీప కాలంలో జారీ చేసిన దాన శాసనము - ఈ శాసనం బట్టి గుణమహార్ణవ మహారాజు కొడుకు (1) త్రికళింగాధిపతి వజ్రిహస్తదేవ 44 సంవత్సరాలు పాలించెను. ఇతని కొడుకు (2) గుంటమరాజు మూడేళ్ళు పాలించెను. ఇతని తమ్ముడు (3) కామార్ణవుడు 35 ఏళ్ళు పాలించెను. నాల్గవరాజు వినయాదిత్యుడు మూడేళ్ళు పాలించాక కామార్ణవుని కొమకు (5) వజ్రిహస్త (ఇమ్మడి) 35 ఏండ్లు పాలించాడు. ఇతని కొడుకు (6) కామార్ణవ (ఇమ్మడి) ఆరు మాసాలే రాజు. పిమ్మట (7) తమ్ముడు గుంట మహీప మూడేళ్లు పాలించాడు. ఎనిమిదవరాజు ఇమ్మడి వజ్రిహస్తుకి మరో భార్యకు పుట్టిన మధు (ముమ్మడి) కామార్ణవుడు 19 సంవత్సరాలు పాలించెను. పిమ్మట 9వ రాజు వజ్రిహస్త (ముమ్మడి) దేవ 30 సంవత్సరాలు పాలించెను. ఇతని తం డండ్రిలు వైదుంబరాజకన్య వినయమహాదేవీ ఇమ్మడి కామార్ణవులు. ముమ్మడి వజ్రిహస్తుని కొడుకు రాజరాజు 10-వ రాజు ఎనిమిదేళ్లు పాలించాడు, ఈ రాజరాజుకూ రాజేంద్రచోళుని కూతురు రాజసుందరికీ పుట్టిన అనంతవర్మ చోడ గుగదేవ దాన శాసనకర్త - గుణమహార్ణవుని గూర్చిన చరిత్ర లేదు కాబట్టి చారిత్రికాధారాలలో గుంగానామాన్వయులలో తొలిరాజు వజ్రిహస్తదేవ -

చోడగును పిమ్మటి కాలపు శాసనాలలో పలవలు పెట్టిన వంశవృక్షంలో గంగానామాన్వయులలో మొదటి కళింగరాజు కామార్ణవుడు. ముఖంగ పతాలో తొలిరాజు వజ్రిహస్తుని రెండవ కొడుకు కామార్ణవుడు.

సవరణ : 52-వ పేజీలో రాణక బదులు రేణక పొరపాటు
55-వ పేజీలో క్రీ.శ. 830-50 బదులు 83-50 పొరపాటు
55-వ పేజీలో క్రీ.శ. 890-940 బదులు 89-94 పొరపాటు

ముఖలింగం

శ్రీకాకుళం వెళ్ళినప్పుడల్లా పూడిపెద్ది లింగన్నగారు ఆ జిల్లా చారిత్రక స్థలాల గూర్చి చెప్పేవారు. చూచి నూతనాంశాల ప్రకటించమనేవారు. ఇంగ్లీషు తెలుగు పత్రికల్లో ప్రకటించాను. విశాఖపట్నం గొడేవారి గూర్చిన పరిశీలనలో వారి కుకీతమిచ్చిన కాకరపర్తి కృష్ణమూర్తిశాస్త్రిగారి "శ్రీ ముఖలింగేశ్వర మహాత్మ్యము" చూచాను. ఆ కథ "స్కాందపురాణము"లో ఉందట.

శ్రీశైలం నుండి కాశీకి (ఒంటరిగా) పోతున్న చిత్తి (జంగమస్త్రీ, శివదీక్షా పరురాలు) కళింగారణ్యంలో దారి తప్పింది. చిత్రి కంఠగ్రీవ అనే శబరనాయకుని ఆతిథ్యము. చివరికామె అతని రెండో భార్య. వాకిట వున్న ఇప్పచెట్టు క్రింద రాలే పూలు వారిద్దరికి ఉపాధిగా కొమ్మలు ఏర్పాటు. ముఖలింగం చేరువనుండే సుముఖపురంలో ఇప్పపూలు అమ్మేవారు. కొమ్మలు వాటాలు మార్చినా చిత్తికి బంగారుపూలు, పెద్దామెకు సాదాపూలు దొరకేవి. పూలు కారణంగా మితిమీరిన సవతుల కయ్యము. కారణం ఇప్పచెట్టు అని శబరనాయకుడు చెట్టు కొట్టివేయబోయెను. చెట్టు నుండి శివుడు రౌద్రంగా కనిపించగా తేజస్సు భరించలేక చిత్రకంఠుడు మూర్ఛపోయాడు. సపత్ని కారణంగా భర్తమరణించెనుకొని శబరి స్వజనుల ప్రేరేపించెను. వారు చంపబోగా చిత్తి శివుని ప్రార్థించెను. శివుడు ప్రత్యక్షమయ్యెను. శబరులందరూ శాపవిముక్తులై గంధర్వ రూపాల తమ నెలవులకేగిరి. శివుడు సవత్ వారికై అచట వెలసెను. ముఖలింగేశ్వరుడనబడెను. శాపకారణము - హిమాలయమున వామదేవ ఋషి చేస్తున్న యజ్ఞం చూడ వచ్చిన గంధర్వులు అచటి శబరకాంతల కానించారు. ఋషి కోపించి వారిని కళింగమున శబరులుగా పుట్టమని శపించెను.

మధుకేశ్వరాలయానికి ఎదురుగా పర్శహరీపై నున్న శిల్పాన్ని ఈ సంఘటనగా - శబర నాయకుని మస్తక వృషిచ్ఛేదనోద్యుక్తతగా చూపడం, కొందరు పరిశోధకులు నమ్మడం జరిగింది. స్థల పురాణం వగైరా - లింగానికి ముఖమున్నది కాబట్టి ముఖలింగేశ్వరుడు. సత్య, త్రేతా, ద్వాపర యుగాలలో జయంతీశ్వర, గోకర్ణేశ్వర, మధుకేశ్వరుడనబడి స్వర్ణ, రజత, తామ్రమూర్తి, కలియుగమున ముఖలింగేశ్వరుడు శిలామూర్తి. విష్ణువర్ధన గజపతికి కలలో కని

పించిన బంగారు పిట్ట చెట్టు క్రింద పుట్టలో దూరెను, రాజు పుట్ట త్రవ్వించగా స్వయంభువు లింగాకృతిని లభించెను. ప్రతిష్టించి గుడి కట్టించెను. తీర్థ, క్షేత్రాలలో మంకుణబుషి, స్వప్నేశ్వరుడు, సూర్యాదులున్నారు. కుబ్జ విష్ణువర్ధనుడు (క్రీ॥శ॥ 7-వ శతాబ్దం) పునరుద్ధరించెను.

గంగానామాన్వయుబూ• పిమ్మటి వారూ గజపతులు. వేంగీ చాళుక్యులు విష్ణువర్ధనులు. కుబ్జ విష్ణువర్ధనుని కళింగ దండయాత్ర వైనమున్నది. ఇతని పిమ్మటా చాళుక్య దండయాత్ర లుండెను. గుడి శాసనాలలో చోడగుగు నాటినుండీ ఎక్కువగా ఉన్నవి. మధు కేశ్వరుని కితోధిక ప్రాచుర్యం ఇచ్చినదీ ఇతని శాసనాలే•- కాగా ఇతడు వేంగీ మిత్రుడు. కపిలేశ్వర గజపతినాటి శాసనాబూ ఉన్నాయి. ఇతడు వేంగీ ప్రాంతాల కేగాక. చోడగుగు సమకాలికుడు వేంగీశ్వర వీరచోడుని దాన శాసనమున్నది. గుగాన్వయులు కటకం నుండి పాలించినప్పుడు శ్రీహర్మాం ప్రాంతాలలో సామంతులుగా నున్న తూర్పు చాళుక్యులున్నారు. శ్రీహర్మాం గుడి శాసనాలలో చాళుక్యులున్నారు. సింహాచల గుడి శాసనాలలో మానవ్య గోత్ర శ్రీ విష్ణువర్ధన మహారాజ సర్వ లోకాశ్రయ చక్రవర్తి జగేశ్వర మహాపాత్రి ఉన్నాడు. మరో సర్వ లోకాశ్రయ శ్రీ విష్ణువర్ధన మహారాజులైన ఎలమంచి చోడగుగ ఉన్నాడు. 'విష్ణువర్ధన గజపతి' వీరిలో ఎవరైనా గావచ్చును. మధుకేశ్వరుని కత్యధిక ప్రాధాన్యం ఇచ్చిన చోడగుగే 'విష్ణువర్ధన గజపతి' కావచ్చును. శివుని తొ ఱ్ఱ భావం రుద్రి - రుద్రుడే దేశవ్యాప్తంగా పూజించారు. కళింగలో బౌద్ధ, జైనాల నాడున్న హిందూమతం దేవుడూ రుద్రుడే. కళింగనుండే లకులీశ పాశుపతం వ్యాపించినచంటారు.

ముఖలింగమూర్తికి ముఖం లేదు. శాసనాలలో శాస్త్రీయంగా స్వయంభువు కాబట్టి పుట్టకథ కల్పన కావచ్చును. ఎవరూ ప్రతిష్టించినది కాదు. మధుక వృక్ష సంబంధం తొలిగా వ్యాప్తి చేసినది చోడగుగు - కాని ఇతని శాసనాలలో శబర ప్రసక్తి లేదు. ఏ శాసనంలో కూడా క్షేత్ర నామం ముఖలింగం, దేవుని పేరు ముఖలింగేశ్వరుడని లేదు. ఇప్ప చెట్టు గిరిజన సంబంధం బట్టి, గిరిజన ప్రాంతం కాబట్టి శబర ప్రసక్తి వచ్చియుండును. మధుక - మధ్యకళింగ, మధో కళింగ, మధు కళింగ - ఇప్పచెట్ల ప్రాంతం కాబట్టి మధుకవృక్ష ప్రసక్తి వచ్చి

యుండును. ఇమ్మడి రాజరాజు (క్రీ.శ. 1170-90) సేనాని, భావమరదీ, సూరాదేవి సోదరుడూ స్వప్నేశ్వరుడు. అనంగ (అనియంక) (ముమ్మడి) భీముని (క్రీ. శ. 1211-38) తల్లి, అనంతవర్మ ముమ్మడి రాజరాజు భార్య, చాళుక్య రాజకన్య మంకుణ. పూర్వోక్త భీముని (అనంగ భీమరౌతు) మంత్రి వామదేవుడు. రాజు లలో భానుదేవులున్నారు. పరిసరాలలో గిరిజనా వాసాలున్నాయి. వారి పల్లెలను సమతు అంటారు. శివ క్షేత్రాలను వారణాసి, శ్రీశైలాలకు ముడిపెట్టిన కథలు చాలా ఉన్నాయి. మల్లారి, మైలారు దేవుని తెలంగాణాలో మల్లికార్జుని చేయ డమూ, శ్రీశైలంతో ముడిపెట్టడం ఎరుగుదును.

ముఖలింగానికి ఆముదాలవలస, పెక్కిలి, తిలారు రైల్వే స్టేషన్‌లనుండీ, శ్రీకాకుళంనుండీ, ఇతరంగాను బస్సుసౌకర్యాలున్నాయి. దేశీ విదేశీ పరిశోధకు లెరిగిన క్షేత్రం - ఇరవయ్యేళ్ళ నాడొక సారీ మరో సారీ వెళ్ళినా అక్కడ 2, 4 గంటల మాత్రమే వున్నాను. శ్రీకాకుళం - ముఖలింగం బస్సు ప్రయాణంలో జల్మారు నుండీ శిధిల శిల్పాలు, ప్రతిమా శకలాలు కనిపిస్తాయి. ఒమూరులో ప్రతిమలు చెట్టు మానులో ఇరుక్కున్నాయి. రెంటి మధ్యా మైలు ఉండవచ్చును - నేటి నగరి కటక - ముఖలింగ గ్రామాలు ఒకనాటి కళింగ రాజ ధానీ, వాణిజ్య కేంద్రము. ఉన్నవన్నీ పూరిళ్ళే - కాస్త తీర్చి దిద్ది నట్లున్న పూరిళ్ళు ఓడ్రులవి.

ముఖలింగం ఊరిముందు కనిపించేది పశ్చిమాభి ముఖంగా ఉన్న సోమే శ్వరాలయము ఏనాటిదో తెలియదు. సోమేశ్వరుడు నల్లని లింగమూర్తి. ఈ గుడి గోడల్నే చూడదగిన శిల్పాలతో నిండి ఉన్నాయి. ఈ గుడి గూర్చిన శాసనా ల్లేవు. కాని వాస్తు నిర్మాణ శిల్పాలబట్టి క్రీ.శ. 850-900 మధ్య కాలానిదన్నారు అంటే గుంగాముల కులంవారి ప్రాముఖ్యత తగ్గి, గంగావ్వయుల ఆధిక్యతా ప్రారంభ కాలము.

ఊర్లో క్రిక్కిరిసిన పూరిళ్ళ మధ్య చెప్పదగ్గ శిల్పం కనిపించని అనియంక భీమేశ్వరాలయం ప్రాగ్ముఖంగా ఉంది. గణేశ, మహిషమర్దనీలువ్వారు. గర్భ గుడి లోతుగా ఉన్నది (పాతాళ) బైటి గోడలమీద దక్షిణామూర్తి, బ్రహ్మ, నరసింహులున్నారు. గుడి శాసనాలలో పురాతనం చోడగంగు నాటివైనా ఎక్కు-

వగా ఉన్నవి గజపతుల నాటివట. అనంతవర్మ వజ్రహస్తుని తాత అనియంక భీమ వజ్రహస్త పేరిట దేవుడు కాబట్టి క్రీ.శ. 10 శతాబ్దం చివరి పాదం క్రీ.శ. 11వ శతాబ్దం ప్రథమపాధం మధ్య కాలానివన్నారు పరిశోధకులు.

ఈ రెంటికన్న పురాతనమూ, చూడి తీరాల్సినదీ ముఖలింగాలయమంటున్న మధుకేశ్వరాలయము. ఈ ఊరుకు పేరిచ్చిన గుడి ముందు పూర్వం ఏదోఏజు పారిందనే ఆనవాళ్ళు, ఇసుకపుంత, రాజవీధి ఉన్నది. ఈ వీధి చివర ఓడ్రుల ఇళ్లున్నవి. అక్కడివో వేరెక్కడివో తెచ్చిపెట్టారో గుడి ముందు సింహం - పేరొక శిలా ఫలకంపై నున్నది కిరాతార్జు య గాధ అన్నారు కాని నాకా కధ కనిపించలేదు. ఈ పలక మీద ఉన్నది ఏదో చారిత్రిక సంఘటన సూచిస్తుంది. వీరుడు / రాజు ఉన్నాడు. పాచం కర్రిచ వ్యక్తి ఓడిసవాడయ్యుండును. వీరుని వెనుక చామరగ్రాహి ఉన్నది. కంటికీ, కెమేరాకూ అస్పష్టం - పాడైనది.

గుడి చతుర్లింగతో భద్రమండ - పంచాయతన సంప్రదాయ - ఈ పద్ధతి ఆదిలో బౌద్ధులదట - హిందూ క్షేత్రాలలో పంచాయతన పద్ధతి క్రీ.శ. 8వ శతాబ్దం పూర్వమున్నదట. తమిళనాడులో ఈ పద్ధతి విష్టాలయాలూ ఉన్నా యట. మధ్యనున్నది మధూకేశ్వరాలయము. నాల్గు మూలల్లో నాల్గూ గాక ఉత్తర ప్రాకారానికి మరో చిరుదేవళమున్నది.

సింహద్వారం - ద్వారపాలురు స్త్రీలు, ఒకామె చతుర్భుజ. ప్రాకారాని కంటియున్న ఈ ద్వారం లోపల మరొకటి సున్నంపూత ఉన్నప్పుడివే అస్పష్ట శిల్పాలున్నాయి • ముఖులు శ్రద్ధగా చూడలేదు. తర్వాత కనిపించే నుది ఆది నుండీ ఈక్కడిదో, తెచ్చిపెట్టినదో తెలియదు. ఇక్కడే ఉన్న మరోడాంట్లో చారిత్రికాంశాలు సూచించే శిల్పాలున్నాయి.

ఆగ్నేయాలయం ఇంద్రాలయమట. ఈ గుడి గోడమీద బొమ్మలలో ఆయుధపాణులైన స్త్రీ, పురుషులున్నారు. సప్తాశ్వరధి సూర్యుడున్నాడు. ద్వార శిల్పం చూడవగినదే. పశ్చిమాభిముఖంగా ఉన్నది.

నైఋతిలో ఉన్నగుడి అగ్నిదట. ఈ గుడి తూర్పు ద్వారంపై ఆలిం గనామూర్తి ఉన్నాడు. ఉత్తరం గోడపై జంటల్లో వేణుపాణి శిల్పమున్నది.

వాయువ్యంలో తూర్పు ముఖంగా ఉన్న గుడి యమునిదట. ఈ గుడి ద్వారశిల్పం ఆయుధపాణులు, గజారూఢులైన స్త్రీ, పురుషుల యుద్ధం ఏదో చారిత్రక సంఘటన అనిపించును. శిఖి వాహనుడు, త్రిపాదమూర్తి శివ-శిల్పము చూడదగినదే.

ఉత్తరం గోడకంటియున్న చిరుదేవళం పశ్చిమాభిముఖంగా ఉన్నది. తోరణ శిల్పం సప్తమాతృకలు - గజలక్ష్మి. గుడిలో అష్టభుజామూర్తి చూడదగిన ప్రతిమ - కుడ్య శిల్పం బగళా ఉన్నది. ఈశాన్యంలో ఉన్నగుడి పశ్చిమాభిముఖంగా ఉన్నది వరుణునిదట సింహాలు, నరసింహుడున్నారు.

ఆగ్నేయ, వాయువ్యాల్లో గుడులకన్న శిల్ప సౌందర్యం ఈశాన్య, నైఋతిలలో ఉన్నవాట్లోలేదు. దక్షిణంవైపు గోడదరి జేర్చియున్న భూమిస్పర్శ బుద్ధప్రతిమలో ముకుపార్ పద్ధతి తల - పేరెక్కడిదో తెచ్చిపెట్టారు. పేరెక్కడివో తెచ్చిపెట్టినవి వాగ్దేవి, భూవరాహ, గరుడారూఢ విష్ణు మధుకేశ్వరాలయంలో ఉన్నాయి.

మధుకేశ్వరాలయం - ఉత్తరం నుండి గాలి వెల్తురు వచ్చేట్లు జాలున్నది. తూర్పు ద్వారంగాక దక్షిణ ద్వారం నిష్క్రమణకుపయోగించేవారేమో - మధుకేశ్వరాలయం బైటిగోడలు ప్రతిమా శిల్పాలతో నిండియుండుటేకాదు సోమేశ్వరాలయ కుడ్యశిల్పంకన్న మిన్నగా ఉన్నాయి.

మధుకేశ్వరాలయం - తూర్పు - ముఖద్వార శిల్పం చూచితీరాలి. ద్వార తోరణ శిల్పం మూడు వరుసలలో గజయూథం, మృగయా వినోదం (బైతోత్సవం), రాజ సభలలో మల్లవిద్యా ప్రదర్శనం మలచారు. ద్వారపార్శ్వాలలో మిథునం ఒక కుమారసంభవ కథ - మరోవైపు యువతి - మానవమనో వర్ణనాలు. గంగా యమునలున్నారు. మహిషమర్దని - అసురుడు మహిష శీర్ష మున్న వీరుడు మామళ్ళపుర శిల్పానికి చేరువ - సోమేశ్వరాలయ శిల్పానికి విభిన్నము. ద్వారపాలకుడు హుందాగా ఉన్నాడు - ప్రక్కనే తల్లీ బిడ్డా ఉన్నారు.

దక్షిణ గోడపై సభాపతి నటరాజు, దక్షిణద్వార శిల్పం కూడా చూడదగినది. తోరణ శిల్పం శివపార్వతుల పాచికలాట ఎల్లోరా రాష్టకూట శిల్పానికి చేరువ. ఉత్తరం గోడపైనున్న శిల్పాలలో ఇంద్రుడూ ఉన్నాడు.

మధూకేశ్వరాలయ శిల్పం గూర్చి చోడగంగు ఒక కొర్ని (క్రీ.శ. 1112) శాసనంలో వర్ణన '.... మధుకేశ ఇత్యరచయత్రా సావమభ్రమ్ విహం / యమ్ ద్వారోర్ధ్వ విచిత్ర పత్రలతికాన్ శ్చిత్రాణి వాపశ్యతామ్ సౌధాయన్యంబర వర్తి నామ్ హృది భవేన్నానమ్ విమానారుచిః

అత్యుక్తి అనిపించదు. ఈ వర్ణన మాతృక సారనాధ కుమారీ విహారా నిదా: దేశంలో ఉన్న దేవాలయ ద్వార శిల్పాలలో ఇంత ఆకర్షణీయంగా ఉన్నది లేదనీ, దీనికిదేసాటి అన్నారు పరిశోధకులు.

గుడికి వచ్చినవారికి తిరిగి పోయేప్పుడు ఎదురుగా గోడపైనున్న శిలా శిల్ప ఫలకాలు కనిపిస్తాయి. శబరనాయకుని మధూక వృక్షచ్ఛేదనవ అనే కథ ఈ శిల్పంతో లేదు. చెట్టున్నది. ఇప్పు చెట్టేనేమో ఆకులు పొడవుగా ఉన్నాయి. రెండు కాయలున్నాయి. ఇప్పకాయలు నేమూకలేదు. చెట్టువగ్గర పుస్తకాల దొంతర పీఠమున్నది. పీఠంపైనున్న వ్యక్తి గురువో, ఆచార్యుడో ఏదో ఉపదేశిస్తున్నట్లు, ఆశీర్వదిస్తున్నట్లున్నది. ఈతని చెనుక శిష్యులు, విన రేవ్యక్తి ఉన్నారు - కుడిపైపున ఆయుధపాణులైన గిరిజనులు, పూలు పండ్లు తెచ్చిన స్త్రీలు నిలచిఉన్నారు. ఆచార్యుని ముందు ఆయుధపాణియైన వీరుడు (రాజు) వినమ్రుడుగా సాష్టాంగపడి యున్నాడు. చెట్టు నటికే యత్నం కని పించదు. చెట్టు కొట్టేందుకుపయోగించే తంగి (పరశు) గాని అందుకుపయో గించేదిగాని కాదీతని ఆయుధము.

చోడగంగు శాసనాలలోనే క్రొంగా మధుకేశ్వర వివరాలున్నాయి. వాటిలో శబర ప్రసక్తిలేదు. మధుక వృక్షమున్నది. ఏ కారణాన ఎప్పుడు ఎవరీ సవరగాధ ప్రారంభించారో తెలియదు.

ఈ పలక ప్రక్కనే ద్వారంపై అష్టభుజ మృగవాహనీ ఉన్నది. ప్రక్కనే హరపార్వతి అనంతరతి శిల్పమున్నది. ఇందులోనూ బైట సింహంలో గుప్త సంప్రదాయమున్నది. శిల్పాలకో పద్మాలు, పద్మ పాణులు చాలా ఉన్నాయి. ఈ నిర్మాణాల్నె ఒకరాజు నాటివనిపించవు. అలాగే శిల్పం పలుసంప్రదాయాలదనిపించును.

మధుకేశ్వరాలయానికి ఈశాన్యంలో రత్నగిరి కొంచమున్నది. ఒక రత్న గిరి ఒరిస్సాలో వజ్రయాన బౌద్ధక్షేత్రంగా ఉండేది. కొంచమీద క్షేత్రపాలకుడు మాధవ / పద్మనాభుడున్నాడట - చూడకపోవుట నా పొరపాటు. శయన భంగిమో, తిరుపతి గోవిందరాజస్వామి పోలికో, అనంత పద్మనాభుడో, బుద్ధ నిర్యాణమో తెలియదు. శైవంలో గూడా పూర్వం ఇలాంటివున్నట్లు చదివిన జ్ఞాపకము.

శ్రీ భీమేశం సందేహాలలో ఒకటి - ముఖలింగంలో పూర్వం శాక్తేయ ముండేదట - క్రాంతిక బౌద్ధం ఒకప్పుడు కళింగలో వ్యాప్తము. శాక్తేయమనే సందేహానికాకారణం - సాధారణంగా ద్వార పార్శ్వాలలో పురుషులుంటే ఇక్కడ ద్వారపాలికలున్నారు. మధుకేశ్వరాలయంలో అర్చామూర్తి పెనుక చెట్టుకుబెల్లం వండే పెసం వుటిదున్నదట - ఒకప్పుడు హింసాత్మకారాధన సాధ్యజనీనము. ముఖలింగంలో ఆ ఛాయలు లేవు.

ఆయుధ ప్రాణులైన స్త్రీలు, ద్వారపాలికలు నాకు పేరు కారణం కని పిస్తుంది. మౌర్య - శాతవాహన - గుప్త యుగాలలో పారసీక, గ్రీకు, శక, కుశాణ, హూణ విదేశీయులు మన దేశానికపరిచితులుకారు. అనేకులు బౌద్ధ, శైవ, సౌర, వైష్ణవులైనారు. భారతీయాచారాలు పాటించారు. దైవాలు, శిల్పం వగైరా కలసిపోయాయి. విదేశీ వాణిజ్యం వృద్ధి చెందినది. రాజులు విదేశీ మద్యం, మగువల స్వీకరించేవారు. విదేశీయుల ఆచారాలూ పాటించారు. ఆలాంటివే రాజుకు విసరేవారు, తాంబూలం ఇచ్చేవారు, స్నానం చేయించేవారు అంగరక్షకులు - అంతఃపుర రక్షకులు వగైరా స్త్రీలు - ఈ శ్లోకలు "విక్రమోర్వశీయం" లోనూ ఉన్నాయి. మన దేశంలో కూడా దేవుడు రాజు, రాజు దైవాంశ సంభూతుడు - చక్రవర్తి మహారాజుల కన్న మిన్నగా ఉపచారాలు దైవాల పరం చేసారు. భాగ్యవంతులు - రాజాధి రాజుల కున్న ఉపచారాలన్నీ దేవుడి గుడిలో ఉండేవి. గుడిలో దేవుని ఆస్థి బంగారం, పెండి, రత్నాలు అపారంగా ఉండేవి. ఆలయాన్నాశ్రయించి జీవించినవారిదొకప్పుడు కీలకమైన వర్గము. అధిక రాబడి పథకాలూ వేసారు. ఆలయం ఆస్తులు ఆశ్రితులూ కైంకర్యం చేసారు. విదేశీయులూ కొల్లగొట్టారు.


మధుకేశ్వరుని పెళ్ళి, పవ్వళింపు సేవ వగైరా ఉన్నదో లేదోగాని ఒక ప్పుడు రాజోచితమైన సేవలుండేవి. అవి పెళ్ళి, పవ్వళింపు సేవలు మాత్రం కావు. ముఖలింగ - నగరి కటకాలు ఆరు శతాబ్దాలు కళింగ రాజధాని. రెండు గ్రామాలలో పరిశోధనీయమైన దిబ్బలు, శకలాలు ఉన్నాయి. కళింగ గాంగుల కన్న ప్రాచీన క్షేత్రమనిపించింది. ఆదిలో బౌద్ధక్షేత్రమనే సందేహం కల్గింది. తర్వాత శ్రీ భీమేశం జాబులు సందేహాన్ని బలపర్చాయి. పెద్ద ఇటికిబూ, ప్రతిమా శిల్ప శకలాలూ, దుర్గవనిపించేవి బైల్పడ్డాయన్నారు. మరో జాబులో పురావస్తు శాఖవారి తవ్వకాలలో బౌద్ధ క్షేత్రం బైల్పడిందనీ, ఒక నాణెంపై విల్లు, యజ్ఞాశ్వమున్నాయన్నారు. నా సందేహం తీరినది. కేంద్ర పురాస్తు శాఖ (హైదరాబాద) వారి జాబు బట్టి అది సాతవాహనులనాటిది.

చోడగంగు రాజధానిని కటకానికిమార్చి ఉత్కళాధిపతి యనబడక పూర్వమే గంగా సామాన్యయుల కళింగ, త్రికళింగ రాజ్యం ఒరిస్సా భాగాలకూ వర్తితము. కళింగ, త్రికళింగ ప్రాంతాలలో మౌర్య యుగం - చరిత్ర పూర్వ యుగానికి చెందిన నూతన శిలాయుగ ప్రాంతాలున్నట్లు చదివిన జ్ఞాపకము. కొన్ని నేటి మధ్యప్రదేశ్‌వి. మధుకేశ్వర మూర్తి చరిత్ర పూర్వకాలపు బహుప్రాచీనకాలపు దనే నా నమ్మకము. నేపుల్స్ గూర్చిన బొమ్మలూ అవీ చూచానేగాని నాకేమీ తెలియదు. నేపుల్స్‌నూచి చావపునే సామెత. లలిత కళోపాసకులేగాదు అందరూ ముఖలింగంలో సోమేశ్వర, మధుకేశ్వరాలయ శిల్పం చూచి 'తరించ' మంటాను.


•

•

సవరణ : ముఖలింగ రాగిపటా 61వ పేజీలో హరిః బదులు హరః అచ్చుతప్పు.




No. 1




No. 2




No. 3



No. 4




No. 5




No 6




No. 7



No 8




No. 9




No. 10




No. 11



No. 12



No. 14




No. 13

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
Acc. No.
1116 7




No. 15




No. 16


ЛЕНИНГРАДСКИЙ ОРДЕНА ЛЕНИНА ГОСУДАРСТВЕННЫЙ УНИВЕРСИТЕТ




No. 17



No 18




No. 19



No. 20




No. 21




No. 22




No. 23




No. 24




No 25




No. 27




No. 26




No. 26




No. 27




No. 28



No. 31




No. 30




No. 29




No. 32




No. 33




No. 34




No. 37




No. 36




No. 35




No. 40




No. 39




No. 38




No 41




No. 43



No. 42



No. 44



No. 45

వారాహి మధుకేశ్వరపత్ని?

ప్రపంచ తెలుగు మహాసభా సారధులు ఎరుగరో, ప్రాంతీయ ప్రజా ప్రతినిధులూ, మంత్రులూ మరచారో గాని ఈ సభలలో తెలుగునాటి రాజులు కళింగ గాంగుల ప్రసక్తి లేదు. ఈ సభల సందర్భంగా వార్తలూ, వ్యాసాలూ చూచాను. గాంగుల గూర్చి ఒకే ఒక వ్యాసకర్త పది పంక్తులు వ్రాసెను. అందులో మధుకేశ్వరాలయపు ఉత్తర ప్రాకారాని కంటీయున్న చిరు దేవళంలో ఉన్నది వారాహీ అనీ, ఆమె మధుకేశ్వరుని దేవి అని ఉంది.

ముఖలింగం వెళ్ళినపుడు శ్రద్ధ చేయలేదు. అప్పుడెవరూ ఆమె వారాహీ అని కాని, దేవుని భార్య అనిగాని చెప్పలేదు. శ్రీ భీమేశం మహాసరస్వతీగా సుదేహించారు. మహా సరస్వతీ లక్షణాలు .... ఘంట శూల శంఖాని ఖంఖ ముసలే చక్రం ధనుస్సాయకం హస్తాబ్జైదధతీమ్ .... కొన్ని ఉన్నాయి, కొన్నిలేవు.

పరిశోధకులు, క్షేత్ర గాథలు, మహాత్మ్యం, శాసనాలు ఏవీ, ఎవరూ వారాహీ మధుకేశ్వర పత్నీ అనలేదు. దీనికి ముఖలింగ-, దేవునికి ముఖలింగేశ్వరుడు అని పేర్లిచ్చిన వంటిదే కావచ్చు ఈ పత్నీ ప్రసక్తి.

ఈ దేవీ రూపం లీలగా గుర్తు - పద్మ పీఠంపై సుఖాసీన, సుందరి, దగ్గరో సింహం, పులో శాల్తీ ఉన్నాయి. అభయ హస్త, సందేహ నివృత్తికి "శాకత" (ఏప్రియల్ 1976) లో వ్రాసాను. ఎవరూ బదులు వ్రాయలేదు. సందేహనివృత్తికి ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుకు పంపిన ప్రశ్నావళికి శ్రీ నారాయణ రావు జవాబు —

పండితులు రాజరాజేశ్వరీ అంటున్నారట. అనేకులు కిరాత వారాహీ అంటున్నారట. ఒడిలో బిడ్డలేదు, మహిష చిహ్నం లేదు, కోరలు లేవు, సప్త మాతృకలలో వారాహీ పోలికలు లేవన్నారు. అష్టభుజ - ఎడమ చేతులలో త్రిశూల, విల్లు, గంట, డాలు: కుడిచేతులలో ఖడ్గం, చక్రం, శక్తి ఉన్నాయి. కుడి యువపున హస్తము చాచి యున్నదన్నారు. (అభయ)

శ్రీ భీమేశం జవాబు - భువనేశ్వర్ నుండి వచ్చిన పారాశర, భారద్వాజ గోత్రాల కళింగ బ్రాహ్మణులు అర్చకులు. అమ్మవారిపేరు వారాహీ. పద్మాసని. కుడిచేతులలో బాణము, ఖడ్గము, చక్రము, అభయముద్ర ఎడమభాగమున

విల్లు, త్రిశూలము, డాలు, గంట ఉన్నవన్నారు. సింహంపై కాలు మోపియున్న దన్నారు. నాల్గు చేతులున్న పద్మాసనం గల ఒక స్త్రీమూర్తి ఉన్నదన్నారు. ముఖ మునకు రెండువైపుల పద్మములు చెక్కబడి యున్నవన్నారు. శిరస్సు పెనుక ప్రక్క చక్రాకారం గల ఒక పెలుతురుకు (ప్రకాశం) గుర్తుగా చెక్కబడి యున్నదన్నారు.

శీర్షంకు పెనుక నున్నది ప్రభావళి శిరశ్చక్రం అని అర్థమైనది. మొత్తం అంతా చూడనిదే ఏమీ ఆలోచించలేను. ఇవి రాజరాజేశ్వరీ, వారాహీ, కిరాత వారాహీ లక్షణాలా? తెలసినవారు వ్రాయాలి. దేవీ మూర్తులలో రాజరాజేశ్వరి కున్న ప్రాముఖ్యత బట్టి అన్నారో, కళింగ గాంగులలో రాజరాజు పేరు ఎరిగిన వారన్నారో తెలియదు. రాజరాజేశ్వరి చతుర్భుజ అనీ, చేతిలో చెఱకుగడ ఉం టుందనీ గుర్తు.

చక్రం అంటున్నది అక్షమాల అనుకుంటున్నాను. శ్రీ భీమేశం, డా॥ పుస్తానయ్యగారు పంపిన ఫొటోలలో ఈ దేవీమూర్తి స్పష్టంగా లేదు. అక్షమాల చక్రం కొనవ్రేళ్ళపై ఉన్నట్లు మలచిన శిల్పం ఉంది. చక్రం అనుకొంటున్నదీ నేను అక్షమాల అనుకొంటున్నదీ దేవి చేతిలో కడియం పట్టుకున్నట్లుంది. జప మాల చేతిలో జారినట్లు, కడియం పట్టుకున్నట్లు శిల్పం ముఖాంగంలో లేక పో లేదు. ఇది అక్షమాల.

చతుర్లింగతో భద్రిమండలి - పంచాయతన సంప్రదాయం బౌద్ధ నిర్మా ణాల నుండి వచ్చిందంటారు. క్రీ॥శ॥ 8-వ శతాబ్దినాటికే హిందూ క్షేత్రాలలో పంచాయతన పద్ధతి ఉందట. పంచాయతనం శైవక్షేత్రాలవని కొందరి యభి మతము. తమిళనాడులో విష్ణ్వాలయాలకూ పంచాయతనమున్నదట. విష్ణు అష్ట శక్తుల స్త్రీ మూర్తులే - శ్రీ, భూ, సరస్వతి, ప్రీతి, కీర్తి, శాంతి, తుష్టి, పుష్టి - వీరందరూ అష్ట భుజా మూర్తులే - ఐతే పై రెండు చేతుల్లో సౌర పద్మాలైన పద్మాలు, దిగువ రెండు చేతులు అభయ వరద ముద్ర.

చోడగంగు క్రీ॥శ॥ 1135 ప్రాంతాలలో రాజధానిని కటకమునకు మార్చిన పిమ్మట కాలం నుండీ గాంగులు పరమ వైష్ణవుల మన్నప్పటికి మధుకేశ్వరాల యానికి విష్ణు అష్టశక్తి సంబంధం లేదు, ఉండదు.

మధ్య పెద్ద గుడిలో దేవుడుంటే ఉత్తరం గోడ గుడిలో దేవత, మధ్య గుడిలో దేవత ఉంటే ఉత్తరం గుడిలో పురుష ప్రతిమ నిల్పుట సాధారణా చారము. ఉత్తరం గోడ గుడిలో ఉన్న పశ్చిమ మధ్య పెద్ద గుడిలో ఉన్న దేవుడు/దేవి కి పార్శ్వ / పరివార / పరిచారికా దైవాలనడం, క్షేత్రపాల / పాలక దైవాలనడం పరిపాటి. ఒకొప్పుడు ఆలుమగల కీయడం మానవ నైజము.

అతి పురాతనమైన గోపాలుర దైవాలు పురుషులు. ఈమ్మటి కర్షకుల దైవాలు స్త్రీలు. రెండు వృత్తులవారి కలయికతో ఆ దైవాలు ఆలుమగలైనట్లు పరిశోధకాభిప్రాయము.

శైవాగమాల లెఖను శివాలయం ఉత్తరం గోడ గుడిలో దేవి దుర్గ అంటారు. మహాత్మ్యంలో శ్రీశైల సంబంధం ఉంది. మధుకేశ్వరాలయ శిల్ప, నిర్మాణ తదితరాల పోలికలలో భువనేశ్వర్ ప్రమేయము పేర్కొనేవారు గమనించాలి. మధూకేశ్వరాలయం గోడగుడిలో ఉన్నది దుర్గ అకుకున్నా ఉత్తరాన ఉంది. భువనేశ్వర్‌లో త్రిభువనేశ్వరుని దేవి భగవతి నైఋతిలో ఉందట!

హిందూ దేవాలయాలు, వాటి భాగాలూ మసీదులుగా మారిన చరిత్ర ఉన్నది. బౌద్ధ క్షేత్రాలు హిందూ క్షేత్రాలుగా మారుటలో మార్పులూ చేర్పులూ చేసారే గాని మహ్మదీయులులా నాశనం చేయలేదు. ముఖలింగం రత్నగిరి కొండ వివరాలు తెలియవు. రత్న, జైన, బౌద్ధాల్లో ఉంది. ఒరిస్సాలో ఉన్న రత్నగిరి ఒకనాటి బౌద్ధ క్షేత్రం వజ్రయాన పంథాకు ప్రసిద్ధము. ముఖలింగం పూర్వం శాక్తేయం అని శ్రీ భీమేశం సందేహము. అనేక మతాల్లో వలెనే బౌద్ధం పతనం - వజ్రయాన, త్రాంత్రిక, మహాసుఖవాదం మహానదీ ప్రాంతీయం శాక్తేయంగా మారిన వైనముందట. ఏకామ్ర (భువనేశ్వర్) క్షేత్రగాథలలో విష్ణుని క్షేత్రపాలకుని జేసిన వైనమున్నదట.

శ్రీ భీమేశం పేకరించిన రాగిపత్రాలో జాస్తి శ్రీ హరి - కాస్తశ్యంగారం రంగరించినా అదిస్తుతి. వైష్ణం, శాక్తేయం కాదు. శ్రీ - సిరి విష్ణుభార్య అనబడక పూర్వం ఊర్వితంత్ర - భాగ్యదాత, శ్యంగార దేవత వగైరా - చారిత్రకంగారాజులందరూ మతప్రమేయం గాకున్నా లక్ష్మీస్తవంచేసారు. ఈ ముఖలింగ శాసనంలో చోడగంగు '....భగవతి నగరపురవాటికా....గంగాన్వయ రాజ్యాధి

దేవతా....' అన్నాడు. చోడగంగ నాటి రాజులు, పూర్వరాజులు కొలికి, చండికా తదితర దేవతలు రాజ్యరక్షకులు అన్నట్లే - పోలిక.

కళింగ రాజ్యంలో భగవతి ఆలయాలు చాలా ఉన్నాయి, తుఱ్ఱిదినాటి చండ నాయకుడూ, చోడగంగనాటి ప్రధానీ, వనపతి శాసనం - దీర్ఘాసిలో భగవతి, వివ రాలు కోరగా ఈదులవల్స పాఠకుని జవాబు. దీర్ఘాసి మెట్టమీద ఒక రాతిమీద గ్రామస్తులు కులమత భేధం లేకుండా 'వరదపాశము' అనే వంటకముచేసి సహ పంక్తిని తింటారు. పలనాటి బ్రహ్మనాయని 'చాపకూడు' స్మరించునది, శ్రీ నాథుని పల్నాటి స్త్రీలు వర్ణన (పెలమువారు) ఎంతటివారైనా రాట్నం వడికెదరు - పోలిక నవ్వన్నపేట తాలూకా పోల్నాటి పెలము స్త్రీల్లో ఉందన్నాదేగాని నాకూ వచ్చిన సమాచారం చెప్పలేదు. ఆ 'వరదపాశం' ఏ దినుసులతో వండెదరనే ప్రశ్నకు సమాధానం లేదు. శ్రీకాకుళం ప్రాంతాలగూర్చి సందేహ నివృత్తికి వ్రాసిన ఉత్తరాలకు నన్నెరిగిన మిత్రులు, అధికారులనుండి కూడా జవాబుల్లేవు.

శ్రీభీమేశం వ్రాసిన తలపెనుక చక్రం - ప్రభావళీ, ప్రభామండల, శిర శ్చక్రం - సింధునాగరికతా శిథిలాల్లో తదితరంగా పురావస్తుశాఖవారికి లభించిన శక లాలలో దేవి / దేవుడు పార్శ్వాల్లో చెట్లు/ పశుపతిహరప్పరాతన శిల్పమంటారు. ఈ పార్శ్వాల్లోపే కిమ్మటి కాలపు శిల్పంలో కొమ్ములనే భావమున్నది. తలపై కొమ్ములు సౌరం అని కొందరంటే కొందరు చాంద్రం అన్నారు. సుమెరియన్ శిథిలాలలో శృంగశీర్షున్నారు. సింధు శిథిలాలలో శృంగశీర్షుని ఫణి, పశుపతి, రుద్ర - శివపూర్వ రూపం, యోగపురుష అన్నారు. ఇతర దేశాలలో పురావస్తు శాఖవారి సేకరణలలో హిబ్రూ ధర్మసూత్రకారుడనే మోశే (Moses) శృంగ శీర్షుడు. గ్రీకుల దేవాతిదేవుడు ధ్యుయశ్పితృ (రోమన్ జ్యూపిటర్ Zeus) కూడా శృంగశీర్షుడు. యూదులు శతధానికసించిన కనానీయుల దేవుడూ వృషభ (శృంగ) శీర్షుడు. జ్యేష్టాదేవి కొడుకూ వృషభశీర్షుడు. ఈజిప్టు మహాదేవి ఈసి గోశృంగిణీ - టర్కీ పార్శ్వాలలో (బూసి) అంటే - అచటి ఆవు 'కోసు' మన దేవీస్తవంలో అమ్మవారు గోపాలినీ గోశృంగిణీ వగైరా. కొందరీ కొమ్ములలో చాంద్ర (నెలవంక) మూ చెప్పారు. అంతరిక్షం ఆవు భావం ఏదైనా భూ సంబంధం ఆవుకెక్కువ ఉంది. వ్యావసాయకంగా చాలా ఉంది.

గో వృషభ ప్రమేయం ఐహికాముష్మికాల్లో చాలా ఉన్నది. వివిధ దేశాల శిల్ప సాహిత్యాలలో కొమ్ములున్న జంతువులు — ఏకశృంగి, కారెనుము, మేక, పొట్టేలూ ఉన్నవి. ఖగోళ పరిశీలనలో ఏనాడో ఊహించిన రాసుల రూపాలు రెండు కొమ్ములున్నవే. నక్షత్రపతి మేషశీర్షం కథ ఉన్నది. ఏకచంతుని చేతిలో దంతముున్నది. గుగా తీరాన నందిపాద, శృంగి, నందికేశ్వర వగైరాలున్నారు. విష్ణుకుండిన, పల్లవ శిల్పంలో శృంగశీర్షులున్నారు. సుమేరు, బాబిలన్ దేవుళ్ళకూ కొమ్ములున్నవి. శృంగ శిరస్త్రికాలున్న వీరులు, రాజులు చారిత్రికము. సింధు శిధిలాలలో వీరుడు రెండు పులులతో పోరాడుట, గిల్గమేశ పోలిక చెప్పారు. సింధు శిథిలాలలో ఎద్దు లేక ఎనుముతో పోరాడి నట్లున్న ముద్రిక లభించినట్లు జ్ఞాపకము. క్రీటు శిధిలాలలో బుల్‌ఫైట్ ఉన్నది.

శృంగ శీర్షాలు పురాతన జన సంబంధమున్నారు. ఇందులో పంట పర్సక్తి లేకపోలేదు. పూర్వం గడ్డం నాయక, ఆచార్య, రాజు - దేవాంశ సంభూతుడు వగైరా నమ్మకము. ఈజిప్టు శిల్పంలో గడ్డం - గడ్డం లేనివారు నకిలీగడ్డం తగిలించిన ఆచారముండెను. గడ్డం పుంభావము, ద్వ్యంగ/అర్ధనారీశ్వర భావంలో అమ్మవార్లకూ గడ్డం పెట్టిన వైనమున్నది.

ఐహికంగా అగ్ని, సూర్య, చంద్ర, వాయువు (వాన) పార్థివన్యతా పర్యాయోజనాలున్నాయి. కొందరు కొమ్ములూ కోరలూ రాక్షసులకు, ప్రేత/అధోలోకాధిపతులకు; దేవతల విరోధులకు పెట్టారు. పూర్వం ఇందుర్ని కన్ను మిన్నగా చూచుర్ని పూజలుండేవి. స్త్రీలెక్కువగా పాల్గొనేవారు. చంద్ర సంబంధంలో అమావాస్య భయం, అశుభం కాని పార్శ్వమి, షోడశీ స్పర్శత్యేకత యిచ్చారు. చంద్రుడు స్త్రీల సోదరుడు, భాగ్యదాత లక్ష్మీసోదరుడు - కొన్ని దేశాలకో చంగ్రిగ్రహం స్త్రీ. చంద్ర సంబంధమే - నెలవంక - అమ్మవార్ల రూప కల్పనల్లో ఫాలాన నెలవంక, దంష్ట్రాలు లేదా చేతిలో చంద్రహాసమనే ప్రతిరోధ కాధిపార్థియమున్నది. చంద్ర సంబంధమున్న దేవతలలో కార్పణ్యమూ ఉన్నది. నెలవంక నమ్మకాలు పంట సంబంధంగా పోతు/పురుషుల కొమ్ములైనవా?

అగ్ని వర్ణాల వారికి అలాంజనం ఆటవికులు - అడవి దున్న కొమ్ముల తలపాగా ధరించిన పురుషులు వాద్యాలతో నృత్యం చేయడం అస్సాం (నాగజాతి)

నుండి ఆంధ్ర ప్రదేశ్ వరకున్న ఆచారము. ఆదిమ వ్యవసాయం ఆటవికుల నుండి వ్యాపించుట కాపనలేము. ఈ నృత్యం ఆనందోత్సాహ ప్రకటన-అదిలో వివాహ సందర్భపు ఆచారమట. ఋగ్వేద - ఆర్యుల అగ్ని ఇంచుకే గాదు ఇతర దేశాలలో వాన, పంట దేవుళ్ళకు వృషభ సంబంధమున్నది. బసవన్న ములో నిష్ణాతులనూ, చాలా గొప్పవాడు భావం నేడూ కొమ్ములు తిరిగిన - కొమ్ములొచ్చాయా అనడం పరిపాటి. ఈజిప్టు శిల్పంలో దేవి శరీరాంక చూడామణి భావం మూర్తి తలపై కొమ్ములు - గోశృంగిజీ. ఈ కొమ్ముల భావం తొలిరూపం మూర్తి పార్శ్వాల్లో చెట్టు లేక గుబ్రగొడ్డు అన్నారు. నెలవంక, శృంగ, పరశు, పాపపాల భావమే పిమ్మటి శిల్పకళ్పనే వరిశోభకాభిప్రాయ మున్నది.

బౌద్ధ శిల్పంలో దేశ వ్యాప్తంగా తలపెనుక ప్రభావళి ఉన్న ప్రతిమలు వున్నాయి. దక్షిణ కోసలాధిపతులు శరభ - పాండు (సోమ) రాజుల నాటి నిర్మాణాల్లో బౌద్ధ, వైష్ణవ ప్రతిమలవా ప్రభావళి ఉన్నది. మధుకేశ్వరుని పెనుక పెద్ద పెనుపంటిదున్నదట - ఇది శిరశ్చక్ర భావమేమో - ఉత్తరం గోకర్ణంలో అమ్మవారికి ప్రభావళి ఉన్నది. మధుకేశ్వరాలయ ప్రాకారంపై ఆశీర్వదిస్తున్న ఆచార్యునికీ శిరశ్చక్రమున్నది.

దేవళికలో దేవి మహాంబుజ పీఠా, పార్శ్వాలలో పద్మాలున్నాయి - పద్మపాణి కాదు. పద్మినీ, పద్మస్థితా, పద్మవర్ణా, పద్మసంభవా, పద్మాక్షీ, పద్మోద్భవ, పద్మాసనా, సరోజనిలయా, పద్మప్రియా - శ్రీ - ఈమె వేదార్యులదేవత కాదు. పద్మం ఉన్నంతనే లక్ష్మి అనడం పరిపాటి. సైలు నాగరికత వారికి పద్మ ప్రశస్తియమున్నది? ఈశి అర్చనలో పద్మాలుండెను. సింధు నాగరికత వారికి పద్మం ప్రాధాన్యము. హరప్పా ముద్రికలపై తలక్రిందులుగా ఉన్న స్త్రీ నాభి నుండి పద్మం పేర్లాడిన భావాన్నే పిమ్మటి ఆర్యులు అదితీ, పృథ్వీ, శ్రీమా అన్నారుట. బహు పురాతన కాలాన్నుండీ పద్మం మాయ, జీవ-సృష్టి చిహ్నము. పురా దేశాన పద్మం అన్ని మతాలలో ఉన్నది. బౌద్ధ, శాక్తేయ తాంత్రిక, సౌరంలో ఎక్కువగా మలచారు. పద్మం, గంధం, ఆకులు, కాడలు స్త్రీ పరంగా కవిత చాలా ఉన్నది. హృదయాన్ని కమలం అన్నారు. స్త్రీ

మర్మాంగ నిహ్నాంగా (సృజన) నూ చెప్పారు. తామర పూ దళాల సంఖ్యకూ ప్రత్యేకత కల్పించారు. చేరరాజ్యం (కేరళ) ముసిరి (క్రొంగనూరు)కి ఈజిప్టుతో వాణిజ్య సంబంధాలుండేవట. ముసిరి ప్రాంతాల రైతులు పొలాలలో తామర పూవులుపేసి సాగుచేసే ఆచారం ఇతోధికమైన పంట కోరడమే. అదే పద్మియె ఋషి. విష్ణు అష్టశక్తులూ, భార్యలు పద్మపాణులు, నీలోత్పల పాణులు - ఎర్రతామర ప్రశస్తి ఎక్కువ. ఇలపై నీరూ, జీవకోటి సృష్టి - పునర్జన్మ నమ్మకాలలో రక్తం గూర్చిన నమ్మకాలు. ఆదిమ జనులలో రక్తవర్ణం శుభకరము. విష్ణు (ఆకాశం) పత్నిగా పరిగణించక పూర్వం లక్ష్మి (భూమి) వంటదేవత, శృంగార ప్రసక్తి. పూర్వం వర్షం కురిపించమని క్షమా దేవిని ప్రార్థించే వారట. భూమి-చంద్ర సంబంధం కథలూ, చక్కలున్నాయి. చంద్రునికి కలవపూలు, సూర్యునికి తామరపూలు - సూర్యుడు పద్మపాణి, పద్మ బాంధవుడు - సూర్యరశ్మి సృష్టి ప్రయోజనాలు అందరెరిగినవే - సూర్యుడే విష్ణు. విష్ణుర్యోనీ అన్నారు. విష్ణు, శ్రీ రూపగాథ మోహిని.

బౌద్ధ శిల్పంలో పీఠాలు, కాలిపీటలేగాదు, పార్శ్వాల్లో కాడతో ఉన్న పద్మాలున్నాయి. సాంచీస్తూపా ప్రతిమా శిల్పం అలానే ఉన్నది. బౌద్ధావ్యులు హింసకులు కారు. కాని ఇతోధిక ఉత్పత్తికి సాధనాలు - దారి చూపారు బ్రాహ్మణులూ వ్యవసాయదార్లు కారు కాని తమ అగ్రహారాలలో వ్యవసాయాభివృద్ధి చేయించారు. బౌద్ధతారకు పద్మ ప్రమేయం చాలా ఉండట. ఆమె పేర్లలో సిత - సీతా ఒకటి. సితా సాగుకనువైన భూమి, సాగులోఉన్న భూమి ఒకప్పుడు రాజు స్వంత భూమి. అసితా, అహల్యా సాగుచేయని భూమి.

సిరిమాదేవి యక్షిణి - తోపుబా, పొలాలు సంబంధమున్న భాగ్య దేవత లక్ష్మి - మహామాతలు. లక్ష్మి పద్మంవలె జలజ - పోలిక ఇతర దేశాలలో అఫ్రోదితి (అఫ్రియంతి) వీనస్. అఫ్రోదితి సముద్రం (నీరు)లో కొట్టుకవచ్చి గట్టుమీద కాలు పెట్టేటప్పటికి స్పర్శతో భూమిపై మొలకలొచ్చాయనే గ్రీకు గాథలున్నవి.

ఇంద్రసభలో మేజువాణిచేసే అప్సరసల పేర్లు కొన్ని సూత్రకలకున్నవి ఇంద్రుడు అప్సరస గంధర్వులకు జలప్రమేయమున్నది. నదుల్నీ పర్వతాల

నుండి ప్రవహించినవే - మాతలందరూ గిరిజ, పర్వత వాసులే. రేణుక, రేవ తీలకు జల సంబంధమున్నది. అలంపూరు రేణుక కబంధమూర్తిని పోలే ఈరాన్ అనాహిత కూడా జలాధిష్టానదేవి కబంధలుగాకున్నా అలంపూరు రేణుక వలె పూర్ణాంగ ప్రదర్శన శిల్పం ఇతర దేశాలలోనూ ఉంది. అఫ్రోదితి కూడా అలా చూపబడింది అప్సు నీరు. మనకు నరనారాయణుల కథలు-

భాగ్యదాత సిరికి మరోపంథా - రూపంగావచ్చును అలక్ష్మి - జ్యేష్టా దరిద్ర దేవత అన్నారు. పామరుల తిట్లలో అసిరమ్మ రామెయేనేమో - కాని జ్యేష్ట మహామాతలవలె కృష్ణాంగి - దుబ్బు పెదవులు, పెద్ద పాయిండ్లు, రుధిరా సక్త, ద్విభుజ, పద్మపాణి, వాయస లాంఛనీ, ప్రలంబ పాదాసన. పార్శ్వాలలో కొడుకు సూచీముద్ర, దండపాణి, వృషభశీర్షుడు, రూతురు సుందరి. జ్యేష్ట కొన్నిచోట్ల ఏకవీర, పెద్దమ్మవలె రక్తవస్త్ర. కుర్చీమీద కూర్చున్నట్లు (ప్రలంబ పాదాసన) బుద్ధ ప్రతిమలున్నాయి. టర్కీ కెబెలె ఆసీన భంగిమ పోలిక - ప్రలంబ పాదాసన విదేశీ సంప్రదాయము. నిఋతి ఈమె మరోరూపు - అష్ట భుజా, సింహలాంఛనీ - రావిచెట్టు పవిత్రమట. చేతిలో పద్మం, కంకులు, చేరువ సింహంవలెనే నంది ప్రతీక సంబంధం - లక్ష్మి, దుర్గ పోలిన శిల్పం భారతీయులైన విదేశీయుల నాణాలలోనూ ఉన్నపట. అలానే కాకి - మరో దేశం దేవదేవుని దూత. నౌకావాణిజ్యంలో కాకి ప్రయోజనం లేకపోలేదు. మన నమ్మకాలలో కాకి మనుష్యులు వారి పిత్ర (ప్రేత) దేవతలకూ ముఖ్య మూత.

పృథ్వీతంత్రలో కొమ్ములు లేకపోయినా కోరలున్న కుక్క, పంది, సింహం, పాములున్నాయి. ఇండో - యూరోపియన్ జాతులు కావ్యసాధనను ఒక యుద్ధంలో విజయంగా భావించడం శిల్ప సాహిత్యాలలో కనిపిస్తుంది. పూర్వులు ఆముష్మికం జేసిన సంఘటనలనేకం ఐహిక విషయాలనిపించును. ఆముష్మికంగా విశ్వసింపజేసిన గాథలలో అమ్మవార్లు సాధించిన వనేకము ఐహికము. అమ్మతల్లులు అసంఖ్యాకంగా ఉన్నారు. మాతల ప్రపంచంలో తోపుడా, పొలాడా, పంట వగైరా ఉన్నాయి. లతా, పత్ర, పుష్ప, ఫలాలు - స్త్రీ శరీర వర్ణన ఉండనే ఉన్నది. సృష్టి, స్థితి, లయకారక విశ్వాసాలలో మాతలు, శక్తులు అతి పురాతన దేవతలు. ఇతర దేశాలతో పోలిస్తే

మన దేశాన వీరు తల్లులు, శిలపతులు, కన్యలు. ఐనా దేవీస్తవంలో రతి పీర్తిక్యా వగైరా కామ శృంగార ప్రసక్తి ఉంది. కారణం తాంత్రికారాధన అనే అభిప్రాయమున్నది.

వేదార్యుల ఉష - వారి దేవుళ్ళకు భార్యలున్నా స్త్రీ ప్రాధాన్యత లేదు. వారు పితృప్రాధాన్యులు. అదితీ, పృశ్నీ వగైరా పిమ్మటి దేవతలు. సింధునాగరికతా జనుల్లో అమ్మలున్నారు. పిమ్మటి వైదికుల భూమ్యాకాశ దేవతలలో దితి, దను, సింహి, ప్రథ, విశ్వ, వినత, కపిల, కద్రూ వగైరా ఉన్నారు. సృష్టి చేసిన ప్రజాపతులు పత్నుల పేర్లలో పైపేర్లున్నాయి. నక్షత్రాల గూర్చిన నమ్మకాలు మాతృకల్లో ఏడుగురు, ఎనమండ్రు ముఖ్యులు. యోగినీలు 64 రు కాని ఎనమండ్రు ముఖ్యులు. వీరిపేర్లే కొన్ని మాతృకలకున్నాయి.

షణ్మాతలు స్కంధ పర్శిమేయం దేవసేనానిని సాకిన కృత్తికల గూర్చిన ఊహాగాథలు కావచ్చును. కృత్తికలు ఆర్యులనే నమ్మకం కాని పరిశోధకుల లెఖకు అంతకన్న ఎక్కువ నక్షత్రాలు - మన సూర్యునికన్న అనేక రెట్లు ప్రచండోష్ణమున్నవట - పాప్లాలు పోగొట్టే పంచకన్యలున్నారు. ఈ కన్యలు గాథలలో గృహిణులు, తల్లులు - అహల్య, సీత, మండోదరి, తార, ద్రౌపది. యోగినీలలో కొందరు - ఘంటాలీ, తాకినీ, ఫణీంద్రీ, వైష్ణవీ, భీషణీ, దర్ప హారీ, జాహ్నవీ, ఉత్తాలా, ఋక్షమాల, గాంధారీ - వీరిని క్రీ.శ. 11వ శతాబ్దపు చేది హైహయులు (మధ్యప్రదేశ్) పేర్కొన్నారట. బగళా, తార, మాతంగీ - హిందూ, శాక్తేయ, తాంత్రిక దేవతలన్నారు. మహామాతలు వ్యాధి కారకులు, రోగ నివారకులు - సుందరులు, భయంకరులు, పుట్టించేవారు, గిట్టించేవారు - విషహారాధిష్ఠాన మాతలలో గాంధారీ, మాతంగీ ఉన్నారు, హేమాద్రి (క్రీ.శ. 13వ శతాబ్దం) నాటివారిలో పావనా, జ్యేష్ఠా, రౌద్రీ, కాళీ, కాలవికర్ణీ, బలవి కర్ణీ, బలప్రమథనీ, సర్వభూతదమనీ, మనోన్మణీ ఉన్నారు. వీరు రక్తవర్ణా, పద్మకపాలపాణులు. తోపులా, పొలాల దేవతలు, యక్షిణీ, పృథ్వీతంత్రవారు అనేక మతాలలో కలసిపోయారు. బౌద్ధుల హారీతీ (అభిరతి) అవిలో మాతా దేవియట.

శక్తిపీఠాల సంఖ్య, పేర్లువలె మాతృకల పేర్లూ, వరుస సంఖ్యా ఒకే విధంగా లేవు. ఉత్తరం గోడ గుడిమీద సప్తమాతృకల పుష్య గజలక్ష్మి ఉన్నట్లు జ్ఞాపకము. స్వస్తిక చిహ్నాలవలె గజలక్ష్మి శుభకరం, జయప్రదం అనే విశ్వాసం పురాతనము. ఐతే గజలక్ష్మి భావం బుద్ధుని తల్లి మాయాదేవి నుండి సంక్రమించెనని పరిశోధకాభిప్రాయము. బ్రాహ్మణ్యం బౌద్ధంనుండి స్వీకరించి మార్పుజేసినవనేకమున్నవట. మాయాదేవిని మాతాదేవిని చేసారేమో ఆ అమ్మవార్లు దిగంబరులు - శిల్పంలో ఇంచుమించు మాయాదేవీ అంతే.

సప్తమాతృకలు సుమెరువారి శక్తులు వీరు, గ్రహాలు 7 సూర్యరథాశ్వాలు (వారాలు) 7 కాని శిల్పంలో విభిన్నంగా ఉన్నాయి. అగ్ని సప్తజిహ్వా - 7 పేర్లూ అమ్మవార్లకున్నాయి. ఖగోళ జ్ఞానుల ఉత్తరాకాశాన నక్షత్ర మండలం ఋషులు 7 పురాతన మహామాత టర్కీ- కెబెలీ, ఈజిప్టు హాథ్‌హోర్ రూపాలూ 7 సింగోవ్భవ 7, బాబిలాన్, అస్సీరియా ఆయుధాధిష్టాన దైవాలు 7 - పృథ్వీ సప్త భుజంగ పరిపేష్టితా - సప్తసింధవ - రక్షణ భావం గుడి గోడల మీద 7 ఎర్రని నిలువు చారలు. సప్త మాతృకల సంతానార్థులు పూజించేవారు. ఈ శిష్ట జనారాధ్యులు 7 రమ్మలు, అక్కలు, కన్యలూ పామరులనూ న్నారు. ఆటవికుల భాగ్యం - అన్నలచ్మి, ధనలచ్మి, దీపలచ్మి, జలక్రీలచ్మి, భూయిలచ్మి మాల్‌లచ్మి, సామిలచ్మి, - మాతృకల నమ్మకాలలో ఐహికం నీరు, నిప్పు, భూమి, సేద్యం, వంశవ్యాప్తి - ప్రగతి ఉన్నట్లుంది. ఐతే మాతలూ మాతృ కలూ వేర్వేరట. అంధకాసుర వధ వగైరా సందర్భాలలో మహామాత నుండీ పుట్టారట మాతృకలు. అంధకాసురవధ "గుడీ గుంపాలో" చర్చించాను. ఆదిలో అంతా చీకటి, నీరు - అందుండి భూమి - సృష్టినాథ ఇతర దేవాలలో పోలికలున్నవి. పార్వతి అవతారాలు అన్నట్లే ఆయా దేవుళ్ళ శక్తులన్నారు. బ్రాహ్మీ, మహేశ్వరీ, కౌమారీ, వైష్ణవీ, వారాహీ, మహేంద్రీ, చాముండా విడి గానూ పూజింపబడినారు. చాముండ బహుళాపిణి. మాతృకల పదవ మధ్యలో బ్రాహ్మీ ఉంటే రక్షకా, చాముండా ఉంటే సర్వతోముఖాభివృద్ధి అని నమ్మ కము. ఈ పేర్లు కొన్ని యోగనీలయున్నవి.

సప్తమాతృకలలో చాముండాను తొలగించి నారసింహీని వైష్ణవులు చేర్చారనడం సరికాదు. నరుని నాగరికతా దశలు - పరిణామ వాదం దశావతారాలు- నాల్గవది నరసింహావతారము. చేరువనో సింహముంటే దుర్గ, అనుజం పరిపాటైనది. కాని అనేక దేశాలలో జగజ్జననీలు సింహాసనులు. ఒకనాటి ఉర్వరతంత్రిలో సింహమున్నది. సింహవాహన ఒక కళింగరాజు. ముఖలింగం ఉత్తరం గోడగుడిలో అష్టభుజామూర్తి, చేరువ చతుర్భుజామూర్తి, ప్రాకారశిల్పం, మధుకేశ్వరాలయ కుడ్యశిల్పం మహిషమర్దనీ సింహాసనీలు. ఒక ఉగాదిసంచిక "ఆంధ్రపత్రిక"లో దేవీమృగవాహనీ సచిత్రవ్యాసం ప్రకటించాను. సింహం విదేశీ సంప్రదాయమంటారు. హరప్పా శిధిలాలలో సింహమున్నది. బహుపురాతన కాలాన వ్యవసాయకదేశాలు అనబడిన అనటోలియా (టర్కీ) దేవితో, కన్నాన్ (ఇజ్రాయేలు) పురావస్తు సేకరణలలో సింహమున్నది. సునదేశాన దుర్గగాక మరికొందరు మహిషమర్దనీలున్నారు. బౌద్ధ - అశోక శిల్పంలో హరప్పా ఆబోతు, గుర్రం, చేపలు, సింహం ఉన్నవి. ఉర్వితంత్ర చిహ్నాలు. హరప్పాకన్న పురాతన జనపదాల స్మృతులనే లోథాల్ ప్రవ్యకాల్లో పురావస్తు శాఖవారికి లభించిన మహాయోని రూపం లింగాకారం - సన్నికల్లు లేక రుబ్బురోలు పాత్రం మాతృభావం, శిశు సంరక్షణ భావం తెలుగునాటా ఉన్నదే -

ఆదిమ వ్యవసాయ పద్ధతులు అభివృద్ధి పథం - ఉత్తరాది నాగరీ సాగకు మార్చడం బౌద్ధ యుగం - అశోకుని నాడారంభము. ఆ పథకాన్ని గుప్తయుగంలో సాధించారనే చరిత్ర ఉన్నది. వరాహ, నరసింహ, మహిషమర్దనీ శిల్పం గుప్తయుగంలో ఇతోధికంగా వ్యాప్తియైన వైనమున్నది. నారసింహ రూపం సింహశీర్ష మానవుడు - ఆదిలో సింహం పంజా (చేతులు) లున్న నరుడు - సింహబాహు. మధుకేశ్వరాలయ కుడ్యశిల్పం పల్లవ మహిషానురుమూ మహిష శీర్ష మానవుడు. ఇతర దేశాల్లో (శిల్పం) వృషభవధ పోలికే మహిష వధ. సింహాలున్న ఇస్తారు ఆయుధం ఎద్దు శరీరంలో దిగబడినట్లు పోలిక వర్ణన, శిల్పం - మన పౌరాణిక మహిషవధ - యూరేసియా శిల్పంలో సూర్య (మిత్ర, మిహిర) దేవుడూ వృషభాన్ని వధించాడు. ఇతర దేశాలలో సింహ - వృషభ పోరాటం ఉర్వర తంత్ర సంబంధంగా ఉన్నది. వానదేవుడు సింగరిని సింహశీర్షుడు, కార్య బహ్ వృజధిష్ఠానదేవి ఆకాశర దేవుడు, భూదేవి. ఎజిప్టు కదేశ సింహ

వాహన - పద్మనాగపాణి. అస్టాబ్రీ, నగ్గా, నన (నన్నై యా) దేవీలూ సింహలాంఛనీలే. అమ్మవార్ల రథాలు లాగినవి సింహాలు.

జ్యోతిర్వేదుల లెఖను సింహరాశ్యధిపతి రవి - సూర్యరశ్మి సృజనశక్తి. సింహం ఋతుపరంగా వేసవి - పిమ్మటిదే వర్షఋతువు. దుర్గ, విష్ణు త్రిగుణాత్మక రూపాలు మూడు తలలలో ఒకటి సింహశీర్షము.

సుమెరు గాథలు - గిల్గమేశు నోడించ దేవతలు సృష్టించిన ఎంకిడు నరనంది. ఎంకిడులో మార్పు తెచ్చినది స్త్రీలు. ఎంకిడు గిల్గమేశ మిత్రుడై లోకోపకారానికి చేసిన సాహసాలు - వృషభవధ. సుమెరులు సింధునాగరికత జనుల వలె ఆహారోత్పాదకులు. ఎంకిడు స్త్రీ యాకర్షణలో లోకోపకారం పోషక మనఋష్యశృంగుడు. క్రీటు నాగరికతా గాథల్లో వృషభశీర్షుడైన అతిబలుని (మినోటర్) గుహలో గ్రీకు వీరుడు స్త్రీ సహాయంతో వధించుట - మహిష వృత్రవధ పోషకలు క్షామం, అతివృష్టి, వరదముంపు, అనావృష్టి సంబంధం నీరు - నారు - యుద్ధం, విజయాలు. నరుని నాగరికతా పథల సూచన. ప్రళయం పిమ్మట పునస్సృష్టి గాథ సుమెరులది బహుథా వాప్తమయ్యేను. యూదుల నోవా - దశావతారాలలో మత్స్యావతారగాథ. మలోడేశం జలాధిష్టాన దేవుడు ఇయా గాథ ప్రాణిపుట్టుక సముద్రం (నీరు) నుండి అనే శాస్త్రీయ నిర్ణయం - పార్శ్వ రూప జీవనాలలో మార్పులూ ఈ కథలలో ఊహించవచ్చును. హిబ్రూ ధర్మసూత్రికారుడనే వారి నాయకుడు (మోషె) మోశే నీటిదగ్గర లభించెను. సూర్యాంశ కర్ణుడు నీటిలో కొట్టుకవచ్చెను. గ్రీకువీరుడు పెర్సీయుస్ నీటిలో కొట్టుకురాగా జాలరి కాపాడి సాకెను. అక్కాడ్‌రాజు సరగోన్ అలా కొట్టుకురాగా రైతు (అక్కి) కాపాడాడు. వాసుదేవ జలసంబంధం - సద్యోజాత భూసంబంధం అని జ్ఞాపకము. సుదేష్ణా నియోగం - దీర్ఘతమసలో జలయాన సంబంధం జూచారు పరిశోధకులు.

ఆత్మ - పునర్జన్మ - సృష్టి నమ్మకాల కథలలో వధలూ, బలులూ, యజ్ఞాలూ, తంత్రపరతంత్ర పద్ధతియలే - ఋతుక్రమానుగతమైన పద్ధతిలో మార్పులు గూర్చిన కథలలో ఒకటి - శీతకాలం ఆకులు రాలిపోయిన చెట్లు మరణం - రేణుకా వైధవ్యం గూర్చి "గుడిగుంపా" లో చర్చించాను. వసంతం పునర్జన్మ.

పాములు, జలసత్వాలు - డ్రేగన్ జల సంబంధం - రక్షక దైవాలు, అతివృష్టి అనావృష్టి కారకులు వగైరా నమ్మకాలు. ఐజ్జిని నాగదేవి కింగు రాక్షస వధకు తోడ్పడెను. అంధకాసుర రక్తంనుండి సృష్టి - కింగు రక్తం పోలిక. అనాత్ సింహవాహని పోలికలు గ్రీకు అథెనా, పెర్సియన్ అనాహిత మిత్తణీ (మిత్రవరుణ-ఆర్య) మహాదేవితో రెండు సింహాలు. వీరి శిల్పం (క్రీ.పూ. 1375) లో రాజు వృషభాన్నోడించినట్లుంటట. ఈ రాజు పేరు సౌస రత - సౌసత్ర. దశరథ పేరు పోలికలు ఇతర దేశాల్లో ఉన్నవి. సెమిటిక్ భాషలో సుసు అర్థం అసువ ఆర్యుల అశ్వయట. మిత్తణీ రాజు గుర్రాలు లాగే రథం గల వాడూ, సుఖుడూ గావచ్చును. ఆర్యులు మరికొన్ని జాతులకు అశ్వం పవిత్రము. మగధ రాజుల్లో సుసు (నాగ), శిశునాగ ఉన్నారు.

ఇతర దేశాలలో పాతాళేశ్వరులనేకులను సింహ శీర్షులుగా మలచారు. కొందరిని పాములవలె దుష్ట శక్తులుగా భావించారు. జనన - మరణాల నమ్మకాలలో నల్లవారు స్త్రీ - పురుష సింహశీర్షులున్నారు. అగ్నిపరంగానూ అలా ఊహించారు. సింహాచలం దేవుడు వరాహ నరసింహమూర్తి. సస్య - రక్షణ ప్రమేయమున్న ఆంజనేయుని తండ్రిపేరు కేసరి. ఈజిప్టులో పురాతన రక్షా చిహ్నం జూలు ఉన్నకోతి (బబూన్).

మరోదేశపు శిల్పంలో వృషభం - జ్యోతిర్వేదుల ద్వాదశరాసులలో కొన్ని తేలు, పీత వగైరా దాన్ని పీడించడం, వృషభ పురుషాంగాల పీడించడం ఉర్వీ తంత్రమేనట. ఈజిప్టు, ఈరాన్, నంది శరీరాన్నుండి మొలకెత్తడం, మధుర మ్యూజియంలో దేవీమూర్తి భుజాలనుండి చెట్లు మొలవడం, మరోదేశంలో వీరుని భుజాలనుండి పాములు రావడం, అలంపూరు రేణుక భుజాలపై ఆకులు మొండెంపై పదమ్ం - ఆమె మర్మాంగ ప్రదర్శన, శ్రీఫోదితీ మర్మాంగ ప్రదర్శన, ఉర్వీతంత్రమే - సృష్టి సూచన - ఈజిప్టు నందికి స్త్రీలు లాంఛనప్రాయంగా తమ మర్మాంగాలు చూపుట ("బైబుల్" వివరాల్ని చూడుడు) అశ్వమేథంలో రాణి గుర్రం ప్రక్కలో పడుకొని దుప్పటి కప్పుకోడం - ఈ సందర్భంలో సంభాషణలు - "మోక్షకుండమ్" లో చర్చిస్తాను - ఫెర్టిటీ కల్ట్ ఆచారాలు. తాళపత్ర కర్ణాభరణం మాంగల్యంవలె సుపుంగీ సూచన - అంటే వంశవ్యాప్తి -

అక్కాద్ అప్స సంస్కృతంలో అపస్ బాబిలానియా గాథలలో జల దైవం అప్స కర్కాసత్వ (తాయిమాత) నోడించుట గిల్గమేశ హంబబి పై విజయము. వేదార్యుల ఇంద్రుని వృత్రవధ - అనకట్ట పగులగొట్టడము. మెసపొటామియా గాథలలో కుర్ కర్కాజలసత్వం - రాక్షసుడేసి దాన్ని అణచడం - కరకట్ట వేయడము. ఇంద్రుని (పాకశాసన) వత్రపు కుయవ అనావృష్టి సూచన. పురాతన కృషివలులలో ఒకరైన కనానీయుల (ఇజ్రాయేలు) ఆలే యన్ బాల్ కర్కాసత్వాన్నోడించుట అనావృష్టి సంబంధము. ఇతడూ మేఘ వాహనుడే. మెసపొటామియా తాయిమాత పోలిక హిత్తీ (ఇర్య ఖత్తీ షత్రియ) యులు ఇల్లుయంకస్. ఇంద్రుడు దస్యు నముచి తల తెగవేసిన కథ పోలిక హిత్తీలదేవుడు తేషుబ్ (కేశవ) ఇల్లుయంకస్ వధ. యూదుల మిక ఎల్ (మైకేల్) కర్కాసత్వం క్రైస్తవుల కథా ఇదే కృష్ణ కాళీయమర్దన. బాబిలానియా తమ్ముజ్ వంట దేవుడు. బాదామి చాళుక్య శిల్పం మహిషమర్దని కారెనుము లోకవట్టుకోడం పోలిన శిల్పం పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండ మహిషమర్దని అదే పోలిక బాబిలానియాదేవి వృషభవధ. అసుర్బనిపాల్ నాటి శిల్పంలో వృషభోర్ధ్వ మీధర్ం కర్కాసత్వగాధ ఉర్వీతంత్రము.

వాన, వాయుదేవుళ్ళతో నందులూ శూలాలు, పిడుగు (వజ్రాయుధ) లున్నవి. వంట సంబంధంగా సింహాలున్నవి. ఇస్తారు తదితర మాతాదేవిల పోలిక అక్కాత్, హెరా, ఫ్రిజియన్ (కార్గవ) కెబెలీతో సింహాలున్నాయి. భూదేవి వాహనం సింహము. భూదేవి బాపాల్లో సింహం ఒకటి. పృథ్వీసింహాసనాన్నాడు. మారుతి సీతాన్వేషణ గాథలో సముద్రం (జలం) లో ఉన్నది సింహిక. యక్షినాగుల పని సింహం రక్షణ దైవమైనది. ఈజిప్టు ఆర్కిటెక్ మహాబాపు సైలనదీ వరద దేవుడు ఈ సింహశీర్షుడు. కార్నాక్ దేవి సెఖనెంట్ సింహముఖి మోకాలివద్ద కొడుకు నెఫార్సిటిమ్. ఈజిప్టు మృగవాహిని చేతులలో పద్మం, ధాన్యం కంకులున్నవట.

క్రీస్తు జగజ్జనని ర్హియా (దేవి) ఫ్రిజియన్ (కార్గవ) ల ఇనా - సైప్రస్‌లో జలజ - సింహలాంఛనాలు. ఫ్రిజీ/బ్యుగీ (కార్గవు) ల దివ్వైమీద సింహలాంఛని అదితి పోలికలో అగ్గిస్తిస్ భయంకరి. ఈ ఫ్రిజీ/బ్యుగీ (కార్గవు) తే

హత్తిల నాశనం జేసారట. ఈ భార్గవులకు గో వృషభాలు పవిత్రమట. హత్తియులు ఇనుము - ఉపయోగమెరిగినవారు. దిండిమునే యే పెన్సినస్ ఉభయలింగ (అర్ధనారీశ్వర) - అర్ధనారీశ్వర రూపకల్పనలో ఇతర దేశాలలో స్త్రీ మూర్తికి గడ్డం పెట్టారు. జనన - మరణాలకు సంబంధించిన ఈజిప్టు నకర్ తల అనుబిస్ లో ఉభయలింగ భావమున్నది. మనకు మృగాల చిహ్నాలు దేవీ మూర్తులున్నారు.

సింహం రానురాను అధికారం, ప్రతాపం, రాజరికం, వగైరా చిహ్నమైనది. రాజులనేకులు సింహ లాంఛనులు. వీరు లనేకులు సింహ - సింగులు. సాతవాహన - శాకవాహన - రాజధాని ధాన్యకటక వగైరాదిట్టి దక్షిణ భారతంలో సాగుకు ఉత్తమ సాధనాలుపయోగించినారనిపించును. సాతవాహన, ఇక్ష్వాకు, విష్ణుకుండినులు సింహలాంచనులు. వీరి కథలో ఉత్తరాది నాగలి కృషి వ్యాప్తి సూచన ఉన్నది. దక్కన్‌లో పూర్వం కారెనుము కృషివల సంబంధం పంథా దైవంగా ఆరాధింపబడెనట. ఎనుటోతుకు వాన, బురద ప్రీతి. శంబరాసురుడు మహిషధ్వజుడట. బహు పురాతన కాలంనుండి వ్యవసాయంలో ఉన్నదీ 'ఇనుప ఎద్దే'. శివుడుగా మారిపోయిన హైలారు (ఖండోబా) కూడా ఒకప్పుడు కల్ హీరో. పశుపాలక కృషివల సంబంధము పంట సంబంధంలో యుద్ధాలు విజయాలు గాథలువంటివి జంతువులు మచ్చిక చేయుటలోనూ ఉన్నవి. హెన పొటామియావారి మురళీ గ్రీసు గాథల్లో ఆర్ఫియస్, మన మురళీకృష్ణ గిరిజనులలో విల్లుకున్నంత పవిత్రత మురళికున్నది. వేదసాహిత్యంలో కాలంతీరిన వారిని తనలోకానికి ఆకర్షించడానికి యముడు వేణువూదుట ఉన్నదట. వెదురు వేదకాలం పూర్వానిది. పూర్వం గ్రీసులకు ప్రతి, వెదురు, విద్యం వింత వస్తువులట.

సెరిఫుమనులలో చాముండా, మహాలక్ష్మి, గణేశాదులున్నారు. మహిషమర్దని పలుదేవతల అంశయన్నారు. మహిషుని జన్మగాథలో నిప్పు నీరూ ఉన్నవి. శివునిపై కాళీనర్తనభావం మహిషమర్దనీ భావం ఒకటేనంటారు.

ఉత్తరం గోడపటిలో దేవి, ఆ గుడిగూటిలో బగళా, ప్రాకారంపై సింహవాహనీ, కుడ్యశిల్పంలో మహిషమర్దనీ అష్టభుజామూర్తులు. అష్టభుజా

మూర్తులనేకులున్నారు. మహాకాళీ - వీరలక్ష్మి అభయ, వరదముద్రా, అక్షమాలా గదా పద్మపానపాత్రి పాశాంకుశ పాణి. పానపాత్ర కపాలం పూర్వరూపం అగ్ని (దీపపాత్ర). అక్షమాలా బహుశా చక్రఖండా పూర్వరూపం మహా మాత కడియం మేఖలా కట్యాభరణం సృష్టి అనంత భావము కావచ్చును. తాంత్రికబౌద్ధినీ అష్టభుజా, • సింహలాంఛనీ, హింసాత్మకారాధనయట. ఖడ్గఖేటక పాణి, చేరువ నల్గురు కన్యలుందురట.

ఊహా రూపకల్పనలో ఎక్కువ తలలు మహామేధ భావం గావచ్చును. బహుభుజాలు అతిబలసూచన గావచ్చును. దశకంఠుని కథలో ఉచ్ఛస్థాయి కంఠధ్వని, చాముండ శబ్దం సంస్కృతం కాదు ఆటవిక భాష అంటారు. ఈమె ప్రేత సంస్థా, బక్కచిక్కిన శరీరం, భయంకరి కాని మాహామాతల పోలికల్లో సుందరి కూడానట. తాంత్రిక బౌద్ధాలలో భయంకర రూపాలు, ముండమాలినీలున్నారు. బగళా చాముండ మరో రూపమేమో. "మహాభారత" కృష్ణ సోదరి కృష్ణ (ద్రౌపది) మహిషమర్దనీ, భయంకరీ - దుర్గ. తాంత్రికం కలసిపోయిన హైందవంలో భయంకర మూర్తులేర్పడెనంటారు. బ్రాహ్మణులు నేర్చిన తంత్ర తథాగాలూ, మాజిక్, వగైరా ఆదిమజాతి పూజార్లవట. ఆది మజనారాధ్యలలో, వర్గ (టోటెం) సాంకేతిక రూపాలలో వ్యక్తా వ్యక్త, అసేం పూర్ణ భయంకర మూర్తులున్నవట.

• చేజెర్ల కపోతీశ్వరాలయంగా మారిన బౌద్ధక్షేత్రంలో ఆరాధ్యమూర్తి - స్వ శరీరంనుండి మాంసం దానంచేసిన శిబికథగా కబంధ రూపమట. పురీ జగ న్నాథాలయంతో మూర్తి కాలుచేతులు అసంపూర్ణము కథ ఉన్నది. "గుడీ గుంపా"లో తల లేవీ, తలమాత్రమే ఉన్న అర్చామూర్తులు, ఇతర దేశా లలో పోలికలూ చర్చించాను.

మధుకేశ్వరాలయ ప్రాకారంపై శివపార్వతి అనంతరతి శిల్పమున్నది. అనేక దేవాలయాలలో అశ్లీలకరమైన బొమ్మలు ఉన్న కారణం "మోక్షకు న్టమ్"లో చర్చిస్తాను. సృష్టి అనంత భావంలో అనంతరతి శిల్పం అనుకుంటాను. తాంత్రిక బౌద్ధ శాక్తేయం కానిచోట్లా ఈ శిల్పం ఉన్నది. అర్ధనారీశ్వర భావం కూడానేమో బీజ - పురుష + క్షేత్ర - ప్రకృతి, ఆక్టబ్రహ్మం వగైరా

అంతటా ఉన్నది. ఇతర దేశాలలోనూ పోలికలున్నవి. ఈశిల్పం ఉభయలింగ - యోని లింగ - సృష్టి భావం గావచ్చును. ఈప్రకృతీపురుష (వంశవ్యాప్తి) భావం తాంత్రిక బౌద్ధంలో వజ్రవారాహీ + ధర్మపాల; ప్రజ్ఞా + ఉపాయ; చీనా యిన్ + యాన్; మధ్యప్రదేశ్ డోక్రి + డోక్రా ఇతరంగా చాలా ఉన్నట్లుంది. కలింగ మహాసుఖవాద బౌద్ధంలో స్త్రీ పురుష ఆలింగనా మూర్తి కల్పనా వేరుగాచర్చించాలి.

ఉత్తరంగోడ గుడిమీద వారాహీకి లక్షణాలన్నీ స్పష్టంగా ఉన్నాయి. అందరితో కలసి ఉన్నా, విడిగా ఉన్నా వారాహీ లక్షణాలు పొట్ట, పెద్దపాలిండ్లు వరాహవదన లేదా సూకర దంష్ట్రి లేదా వరాహలాంఛనీ, కృష్ణాంగి, మహిష లాంఛనీ (వాహనీ) మాతలందరికున్నట్లే ఒడిలో బిడ్డ. పృథ్వీతంత్ర చిహ్నం బహుపురాతనము. ఇతర దేశాల్లో ఉమ్మా, ఉమ్మి, ఒమ్మా మన ఉమ ఒడిలో బిడ్డ. ఈజిప్టు ఈశి కొడుకు, తనిత్ కొడుకూ, క్రైస్తవుల కన్యమేరీమాత ఏసుక్రీస్తు వగైరా

ఇజ్రాయేలు పురావస్తు సేకరణల్లో పంట దేవతలు నారసింహీ, వారాహీ బిడ్డతల్లి రూపాలున్నవి. సృష్టి, వంశవ్యాప్తి భావం సుమెరు జగజ్జననీ త్రిగుణాత్మక రూపాలలో ఒకటి పందితల. పోలిక మన దుర్గ, విష్ణు శీర్షాలు. బౌద్ధ మరీచీ త్రిశీర్షాలలో ఒకటి వరాహానిది. ఆమె రథం లాగేవీ సప్తసూకరాలు. సౌరం ఉన్నది. ఈజిప్టు, ఈరాక్, సిరియా పురాతన మహామాతలందరికీ పంది ప్రమేయమున్నది. పృథ్వపరంగా బాబిలానియా ఇర్ సీ తు, ఈజిప్టు ఈశికే ఉన్నది.

భూమాతకు పంది ప్రియం, పవిత్రమనే నమ్మకాలలో యూరేసియన్ దేశాలలో విత్తుకాలాన, కోతలకాలాన పందిని బలి ఇచ్చేవారట. ఈజిప్టు ఆసైర్ (ఆశీస్) కు ఏటా పందుల బలి ఉండేవట. ఆయన భార్య ఈశిని చిరకాలం వరాహ రూపాన పూజించారు. ఈమె భక్తులు సమాధులలో పంది బిళ్లలనూ, పంది బొమ్మలను (రక్ష) ఉంచేవారట. చంద్రాధిష్టాన దైవాలకూ పందిబలి ఉండేది. మెసపొటామియా చంద్రదేవి నన్నార్‌కు పంది సంబంధముండెను. క్రీటు దీవిలో పందిని సస్యశక్తిగా పూజించేవారు. గ్రీకు దీమీతర్‌కు పంది పవిత్రము. ఈమె జాతర శరవృతుపుర్ ఫెస్మోఫోరియా స్త్రీల పండగ

పందుల బలి ఇచ్చేవారు. భూమి అధికోత్పత్తి, స్త్రీలు సంతానం కోరడం ఈ పండగ ప్రయోజనము. దేవికి పిండితో చేసిన లింగాలు, పాములు నైవేద్యం పెట్టేవారు. ఈమె గుహావాసి అని గుహలలోనికి పందులు పిండివంటలు విసిరేవారట గుహలలో పాములకవి ఆహారం కావాలని.

పృథ్వీమాతలైన గైయా, ర్హియాలకూ పందిపవిత్రము. సైప్రస్ దీవిలో అఫ్రొడైట్ (అదితి)కి పంది పవిత్రము. పోషణపూజలు. హిబ్రూల పూజలలో పంది రక్తానికి ప్రత్యేకత ఉండేది. సున రేణుకా (పల్లకదే బెలగన్న తల్లి) భక్తురాండ్రి సోదె చెప్పేవాళ్ళ శిక్షణలో పందిరక్తం ప్రసక్తి ఉన్నది.

యూరోపు దేశాలలో పంది సస్యరూపిణి కొన్ని ఋతువులలో పేటాడే వారు. జర్మనీలో కోతల కాలాన ఉర్వీతంత్ర కార్యక్రమాలల్లో పందిప్రసక్తి ఉన్నది. దేవమాత అడవిపంది రూపిణి పూజ. అడవిపంది చిహ్నం (తాయత్తు) ధరించిన యుద్ధాలలో జయం, కార్యసిద్ధి అనే నమ్మకము. బాల్టిక్ సముద్రతీరానా అదే విశ్వాసము. ఈజిప్టులో పంది తాయత్తులూ, రక్షాకవచాలు, లింగ రక్షలూ ఉండేవి. పందిపూజ ఫినీషులు వ్యాప్తిజేసారట. స్కాండినేవియాలోనూ పంది పవిత్రము. అర్చకులు రాజులు వరాహప్రమేయమున్న ఫ్రియ్యా (ఋక్ష) దేవీ వంశజులమనేవారట. ఈమె వరాహలాంఛని. పంది గుర్తును కెల్ట్‌లు, ట్యూటన్‌లూ ధరించేవారట.

మన హారతీ, కౌశికీలు మాతాదేవీలు పోలిక కౌశికి సింహలాంఛనీ కదంబులూ హారీతి పుత్రులమన్నారు. చాణక్య ప్రశస్తి '....హారీతీ పుత్రాణాం కౌశికీ వత్సప్రసూత లబ్ధి రాజ్యానాం మాతృగణ పరిపాలితానాం స్వామి మహాసేన పదానుధ్యతానాం భగవన్నారాయణ ప్రసాద సమాసాదిత వర వరాహ లాంఛన్ క్షణక్షణ....' అన్నారు. కాకతీయులు, కొండవీటి రెడ్లూ, విజయనగర చక్రవర్తులూ వరాహ లాంఛనులే.

బిహార్, బెంగాల్ రాష్ట్రాలలో కాళీమాతకు పంది పవిత్రము. పందిని పశువులచే కుమ్మించి చంపడం పండుగ గోక్రీడా (గాయ్‌చండా) - తమిళనాడులో పందిని పీకవరకు భూమిలో పూడ్చి పశువులతో తొక్కించి చంపడం మహా రాష్ట్రాలోకూడా పశువ్యాధి నివారణోపాయమనే నమ్మకము.

రాజస్థాన్ రసపుత్రులు వసంతంలో పార్వతీదేవీ ప్రీత్యర్థం అడవిపందిని వేటాడిచంపి మాంసం విందు భోజనము ఆచారము. ఈ ఆచారం గిరిజనులలోనేగాదు, విశాఖపట్నం జమీందార్లలోనూ ఉండేది. మధుకేశ్వరాలయ శిల్పంలో ఈ వేట ఉన్నది.

"శతపథ బ్రాహ్మణమ్"లో అడవిపంది గో ప్రసక్తి ఉన్నదట. జన విశ్వాసాలలో కలరా రోగాలు కల్పించే సీతలాదేవి కోపోపశమనానికి పందిబలి. మహూచి అమ్మవారు రేణుక - మరియమ్మకూ పంది ప్రమేయమున్నది. భూమాత ఉత్పాదకశక్తి పెరగాలని మధ్యప్రదేశ్‌లో పందిబలి ఆచారము.

ఆర్కెఫే, తమ్ముజ దేవుళ్ళకూ వరాహ రూపముండెను. బాబిలన్‌లో ఉగాదినాడు పాతాళేశ్వర ప్రీత్యర్థం పందిబలి ఉండేదట. భృగుపత్ని దానవి పాలోమిని పులోమరాక్షసుడు ఎత్తుకుపోతుంటే ఆమె ప్రసవించెనేమో పుట్టిన చ్యవనుని తీక్ష్ణదృష్టికి వరాహరూపి రాక్షసుడు మాడిపోయాట్ట.

సీతారామ, లక్ష్మీవిష్ణు పోలినవారు ఆకాశ భూదైవాలు. రావణ సీతాపహరణ, కొన్నాళ్లు లంకావాసం పోలిన పంటకథలు ఇతరదేశాల్లోనూ ఉన్నవి. ఇస్తార్, దీమాతర్, ఆమెకూతురు / అవతారం అనే పెర్సిఫోని (కోరి / పోరి) అధోలోకయాన గాథలు - భూమిలో విత్తులు - భూమిపై పంట పెర్సిఫోనీని ప్లుటో అపహరించాడు. ఫలితం భూమిపై పంటలు లేవు. ఆమె కై తల్లి (భూమాత) అన్వేషణ చివరికి రాజీ పెర్సిఫోనీ సంవత్సరంలో కొంతకాలం ప్లుటోవద్ద, కొంతకాలం భూమిపైనా ఉండే ఏర్పాటు. వామనునిచే పాతాళానికి పంపబడిన బలిచక్రవర్తి ఏటా ఒకసారి భూమిపైకి వచ్చేకథ ఉన్నది.

గ్రీకు దేవదేవుడు డ్యుయస్ (జూపిటర్, బీజదాత) సోదరి, భార్యయైన దేమాతర పురో సోదరుడు పోసిడన్ (జలదేవుడు - వరుణ) బలాత్కరింపబోగా ఆమె అశ్వరూపియై ఫిగేలియా గుహలో దాక్కుందట. ఇదీ పంట కథే. ఈమె ఉత్సవాల్లో స్త్రీలు ఒకసారి గోతిలో దిగిరావడం అచారం మెగరా. సుమెరియన్ గాథలలో గుహలో దూరిరావడం భావం మన గోగర్భం ఆ మూస వేకావచ్చును. మెగరా ఆచారమే హిబ్రూల మెఘురా, ఆరబ్బుల మఘురా నమ్మకము. అగ్నిగుండాలు తొక్కే ఉర్వీతంత్రి కార్యకలాపం పోలిక గుహ,

భూగర్భం, తల్లి గర్భకోశం గూర్చిన విశ్వాసాలు - చనిపోయినవారిని పెద్దజాడీలలో ఉంచి ఖననంచేసే పురాతనాచారం - పేత్రిత సంస్కారం గుహలలో నిర్వర్తించడం - దైవాలూ, దైవాంశ సంభూతులూ అధో / పేత్రితలోకయానం - సుమెరు గిల్గమేషుని అన్వేషణ మరణం, పునర్జన్మ నమ్మకాలు - ఏసుక్రీస్తును సిలువనుండి దింపి దాచినది గుహలోనే భూమిపై ప్రాకృతికంగా చెట్లు చేమలలో కనిపించే ఋతుపరమైన మార్పులు.

ఈరాన్ గాథలలో దేవుని అవతారాలు విష్ణుకన్న ఎక్కువ. ముప్పయ్యేళ్ళపూర్వం "ఆంధ్రపత్రిక" సచిత్రవార పత్రికలో ఏమి వ్రాసానో జ్ఞాపకం లేదు. ఆ 'కటింగ్' కూడా లేదు. దశావతారాలు పరిణామ వాదం గూర్చి నేవ్రాసినది ఇన్‌స్పయిర్ చేసినట్లు ఇటీవల మిత్రులు జాబు. ఒకటి మాత్రం నమ్ముతున్నాను. అవతారాలలో మానవుని మనుగడ గాథ ఊహ్యము.

ఇతరదేశాలలో అదోనీశ, అత్తిశ విష్ణు - కృష్ణపోలిన దేవుళ్లు. అథీశ భక్తులు దేవునికి పవిత్రం కాబట్టి పందిని తినరు. సిరియన్, ఫ్రిగియన్ (భార్గవ) లకు పంది పవిత్రము కాబట్టి తినరు, బలి ఇవ్వరు. కొందరు దేవునికిష్టం కాబట్టి బలియిచ్చేవారు. అదోనీశకు పంది రూపం - బలీ ఉన్నది. మనకు విష్ణు అవతారాలలో మూడవది యజ్ఞవరాహం, ఆదివరాహం, యజ్ఞపురుష, యజ్ఞేశ్వర, యజ్ఞభవ. "ఋగ్వేదము"లో రుద్రినీ వరాహరూపి అనుందట. "అథర్వణము"లో పృథ్వీ వరాహ అనుందట. తూర్పుదీవులలో తాత (సూర్య) ఉపులెరో, అవ్వ (భూమి) ఉపునుస - ఒక చెట్టు ఆకులు మార్చే దినాలలో సూర్యుడు భూమిని సారవంతం జేయుననే నమ్మకముతో పందుల బలి ఉండేది.

పందిని భూదార అన్నారు. పందులు బురగరిచిన భూములలో విత్తి పెదురు చీపురుతో ఊడ్చడం ఆదిమ వ్యవసాయంలో ఒక పద్ధతి. పోడు వ్యవసాయం పద్ధతులలో భూమిపై చెట్లూ చెడారం కాల్చివేసి చిన్ని చిన్ని గుంటలు పొడిచి విత్తడం కొన్నాళ్లు సాగుచేసి ఆ భూమిని వదలి పేరుపోట అదే పని చేయడం, కొన్నేళ్ళు పోయాక మళ్ళీ ఆ మొదటిచోట పనిచేయడము నాగలి ఉపయోగం - శయారు తెలియని వారి పద్ధతి - కర్షకు

రాతి / లోహం / గట్టి పొన్ను తగిలించి దానితో గుంటలు పెట్టడం - ఈ కర్రలో మార్పులూ జరిగాయి. గుంటలుపెట్టే కర్ర కొణికె. గిరిజనుల్లో వ్యవసాయం పురుషులు చేస్తున్నా భూమి దున్ని మిగతా పనులు స్త్రీలకు అప్పగిస్తున్న వారింకా ఉన్నారు.

"శతపథ బ్రాహ్మణము" నాటికి వరాహం విష్ణు అవతారం కాదట నీరు, వాన, మబ్బు, సస్యసంబంధం దప్ప విష్ణుప్రసక్తి లేదట. హిరణ్యాక్షుడు భూమిని తస్కరించి నీట దాగాడట. విష్ణు (సూర్య) వరాహ రూపాన వాడ్ని వధించి భూమినుద్ధరించాడట. ఈజిప్టులోనూ సృష్టికర్త సూర్యుడు ర(వి). ఈయన నీటనుండి భూమినుద్ధరించిన అవతారం పేరు నున్.

మధుకేశ్వరాలయ శిల్పంలో వరహావతారమున్నది. గుడి శాసనాలలో (క్రీ.శ. 8వ శతాబ్దం) మహావరాహ ప్రసక్తి ఉన్నది. ఎక్కడివో తెలియనివి తెచ్చిపెట్టినవనిపించే ప్రతిమలున్నవి - వాగ్దేవి, గరుడారూఢ విష్ణు, వరహావతారం - రెండిటి పోలికలు రాయ్‌పూర్ శిల్పం అనిపించును. మధ్యప్రదేశ్ గుహలు క్రీ.శ. 5వ శతాబ్దానివనే మహావరాహమూర్తి - గొప్పగా మలచారు. పాదాలవద్ద అంజలిబద్ధుడైన నాగరాజు (ఆదిశేష) ఉన్నాడు. ఇతరత్రా శిల్పం సముద్రంనుండి ఆదివరాహంతో వస్తున్న ఆదిశేష, లింగోద్భవ విష్ణు వరాహ రూపాన అధో భాగాన్వేషణ - పరిటసూచన. వరాహ, ఆదివరాహ, భూవరాహ మూర్తుల ఆలయాలు పరిమితమంటారు. వరాహమూర్తి ద్విభుజ, చతుర్భుజ వరాహశీర్ష మానవరూపము.

ఇతోధికంగా వంశవ్యాప్తిచేసే స్థావర జంగమ జీవాల్ని వైశ్యాలకు పవిత్రం, ప్రీతి, వారి రూపభేదాలుగా చెప్పారు. పృథ్వితంత్ర - తెలివి, ఉపాయం, వంశవాప్తిలో పుది ఎలుకకు తీసికట్టు. మరో పంటదేవుని (గణేశ) వాహనం, అతని తల్లికీ అదే లాంఛనం - తణుకు తాబూకా ముదపాక ఎల్లరమ్మ మూషిక లాంఛని. సస్యనాశనం తదితర వస్తు నాశనం చేస్తున్న ఎలుకల బెడద - మానవుడు చేస్తున్న, చేసిన ప్రయత్నాల వమ్ముచేస్తున్న వజ్రిదంష్ట్రి - పత్రికావార్తలున్నాయి. సస్యరక్షణకు క్రిమికీటక సంహారానికి పొలాల్లో మందులు వేస్తున్నారు. చచ్చినవాటిలో కప్పలు, చేపలు, వైతులకు తోడ్పడే పాములూ

ఉంటున్నవేగాని ఎలుకలు కనిపించవు. ఎలుకల సహజవైరి పాము, పిల్లీ-పిల్లితల దేవీ ఉన్నది. పూర్వం ఈజిప్టులో మార్జాల శీర్షాదేవిని పూజించేవారు. ఈ పుస్తక ప్రచురణకు తెచ్చిన ప్రింటింగ్ పేపర్ కొట్టివేస్తున్నవని పొరుగింటివారి బోను పెట్టిన రాత్రి (మేల్కొని చూస్తుండగా) మూడుసార్లు చిక్కాయి దూరంగా తీసుకువెళ్ళి వదిలాను. మర్నాటినుండి ఒక్క ఎలుక కూడా బోనులో చిక్కలేదు. మూషిక చిహ్నమున్న దైవాలు కోపించిన సస్యనాశనమగునని పూజించారో, ప్రజాసనతంత్రగా భావించారోగాని రాజస్థాన్‌లో ఎలుకలనేమీ చేయరట. బికనీర్ రాజుల కులదేవత కర్ణీమాత ఒకప్పుడు జీవించినామె పిమ్మట దేవత అయినదట. ఈమెనూ మాతృకలలో చేర్చారట - కిరీటధారిణీ, మహిషమర్దని, కపాల త్రిశూలపాణీ, కృష్ణాంగి, కాబట్టి పృథ్వీతంత్రదేవి అని పించును. కాని ఈమె గుడిలో అసంఖ్యాకంగా ఎలుకలున్నవట ఆమెకు పవిత్రం కాబట్టి వాటికెవరూ హానిచేయరట.

పండితులు, పామరులు, కొందరు పరిశోధకులు ముఖలింగం సంగతులకు భువనేశ్వరానికి ముడిపెట్టారు. ముఖలింగం దేవళిక గోడపైనున్న వారాహీ, భువనేశ్వర్ వారాహీ (యమి) లక్షణాలన్నీ సరిగ్గా ఉన్నాయి. కాని ఈ వారాహీ లక్షణాలు దేవళికలో ఉన్న మహా పద్మసంస్థాకు లేవు. వారాహీ దక్షిణ దిక్పాలకీ, రక్షకి, కృష్ణాంగీ, పీనపయోధరీ, పీనోదరీ, మహిషలాంఛనీ, ప్రాణాధిష్టానదేవి - ఒడిలోబిడ్డ మాత కొండగుర్తు -

అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటీ, నాభిగయా, వైతరణీ తీరానఉన్న (ఒరిస్సా) జాజిపూరు (యజ్ఞపుర) విరజాక్షేత్రము యువాన్‌ఛాంగ్‌నాటి ఉత్కల రాజధాని. పురాణాల్లో ఓఢ్ర, ఉత్కల క్షేత్రప్రశంసలున్నాయట - కాని ఆ భాగాలు క్రీ.శ. 9-12 శతాబ్దాలనాటివన్నారు. క్షేత్రదేవీ, పీఠశక్తి విరజ (సతి, భగవతి) పార్వతిగా మారిన ప్రతిమ ఫణిమండనయట. పురావస్తు శాఖవారీ క్షేత్రాన రెండు నిలువులున్న ప్రతిమల కనుగొన్నారు. గుప్త సంప్రదాయపు ప్రతిమలు బోధిసత్వ వజ్రపాణీ, వారాహీ, చాముండా, ఇంద్రాణీ, గణేశ వగైరా. ఇచటి వారాహీ సుఖాసనీ, చతుర్భుజా, మహిషలాంఛనీయట. తాంత్రిక బౌద్ధక్షేత్రాలు శక్తిపీఠాలుగా మారాయనే పరిశోధకాభిప్రాయం - విరజాక్షేత్రం

గాకపూర్వం జాజపురం బౌద్ధక్షేత్రము. దక్షిణ కోసల పాండు / సోమ వంశీ యులే పిమ్మటి కాలాన కర / భౌమకర / కేసరి వంశీయులనబడినట్లూ, కళింగ ప్రాంతాలనేలిన చరిత్ర ఉన్నదిట. కళింగ భౌమకర రాజులు ఆదిలో సౌగతులు సోమ వంశీయులు దక్షిణ కోసలాధిపతులుగా ఉన్నప్పుడు బౌద్ధ విష్ణు దేవాయ తనాల నిర్మించిన చరిత్ర ఉన్నది. విరజాక్షేత్ర చాముండా ప్రతిష్టాత వసతా దేవియట.

•

వారాహీ యమాంశ హేమాద్రి (క్రీ.శ. 13వ శతాబ్దం) యమ్యాఅన్నాడు. "క్రీడాభిరామ" రేణుక (ఏకవీర) కొడుకు క్షత్రియలోక సంహారకుడు. హలా యుధుని పత్ని రేవతి పృథ్వీతంత్ర సంబంధం "గుడీగుంపా"లో చర్చించాను. యమీ యమ సంవాదం ఎవరికి తోచిన అర్థాలు వారు చెప్పుకున్నారు. అతి పురాతనమైన ఏకోదర దాంపత్యం లైంగిక (సామాజిక) సంస్కరణ చేసింది యముడు. ఇతడు అధో / ప్రేతలోకాధిపతిలందరివలె నల్లవాడు, మహిషలాం ఛనుడు ధర్మరాజు - సమవర్తి నరుని నాగరికత గాథాసూచన. గ్రీకు గాథలలో నరులకు నిప్పు ఇచ్చి నాగరికులజేసినవాడు దేవతల విరోధి అయ్యాడు. ఆ భావాలేగావచ్చును పిమ్మటివారు యముని మరో కోణంలో చూపారు. ముఖ లింగం యమేశ్వరాలయం - క్రీ.శ. 2వ శతాబ్దం నుండీ యమాలయాలున్నవట.

•

ఈరాన్ యిను భూమిలో అంతర్వాహిని నీరు. పడమర కోస్తా (అప రాంత) మహారాష్ట్రలో పురాతన బౌద్ధ క్షేత్రాలు (లయన, లేణ, గుంఫా) గుహలున్నవి. వెలూరకా (కార్లా) క్షేత్రాన రక్షకదేవత అన్నట్లు ఏకవీర గుడి ఉన్నది. ధ్వజస్తంభం వల్లభీ మైత్రకులనాటిది. నీటి (సముద్రంపై) ఆధారపడే కోలీలదేవత. మరో బౌద్ధ క్షేత్రం బెడ్సా విహారము. ఇచటి ఏకవీర రక్త (సభకర) వర్ణ, సుందరి, యమాయి అన్నారు. వారాహీ లక్షణాలుకాని అలంపూరు, గోలకొండ, సవవత్తి, మాహురి రేణుకా లక్షణాలే యమాయికిలేవు తెలంగాణా ప్రాంతాల బౌద్ధ శిధిలాలవద్ద గూడా రేణుక ఉన్నది. ఈ అమ్మ వార్లు ఆదిలో నుహామాతలు (బౌద్ధులహారీతీ) బౌద్ధక్షేత్ర నిర్మాణాల పూర్వం ఆయా స్థలాలలో దేవతలు, బౌద్ధులనాడు హింసాత్మకారాధనలు నశించాయి, బౌద్ధ క్షేత్రాలు నశించాక వీరి యారాధనలు జానపదంగా పునరుద్ధరింపబడెనని

పరిశోధకాభిప్రాయము. రాజగృహ బౌద్ధగాథలలో శిశుహంతకి హారీతిని బుద్ధుడు శిశురక్షికిని చేసిన వైనమున్నది.

వారాహీ సాధారణముగా చతుర్భుజ, వరాహవదన లేక సూకర దంష్ట్రి/ లాంఛని, మహిషవాహని. ఎక్కువ వంశవ్యాప్తిచేసే రకం, బహుళార్థ ప్రయో జనాలున్న చెట్లు ఈ అమ్మవార్లకు పవిత్రము. రేణుకా; తమిళనాడు భవానీ, మరియమ్మలకు వేప; చేర (కేరళ) భగవతికి పనస, వైష్ణవీ, జ్యేష్టా, అలక్ష్మీ లకు రావి; చాముండా (షష్టీదేవి)కు మర్రి; కౌమారికి ఉదుంబర, ఇంద్రాణికి కల్పద్రుమ వలె వారాహీకి కరంజ (కానుగ) పృక్షం పవిత్రము. హరప్పా వారికి రావి, వేప పవిత్రము. పవిత్ర సాహిత్యంలో ఏప్పలాదులు రావి చిగుళ్లు తినేవారట. రాజస్థాన్ బుందీరాజుల కులదేవత ఆశాపూర్ణ రావిచెట్టు సంబంధం - దిగుబరి వందనీయాకూ అదే సంబంధం. మహామాతల పోలికలు వృక్షగ్రివాసీలు, యక్షీలకున్నవి. వైష్ణవంలో వటపత్రశాయి, బౌద్ధంలో రవి, మద్ది (సాల) ఆదిదంపతులు శాకంబరి, వనశంకర -

వేర్వేరు గుణ నామరూపాల అమ్మవార్లందరూ యోగమాయలో ఉన్నారు నారాయణీ, త్రిభువనేశ్వరీ, కీర్తి, సంధ్యా, రాత్రి, పత్రిభా, నిద్రా, కాలరాత్రి, ఆర్యా, కాత్యాయనీ, దేవీ, కౌశికీ, బ్రహ్మచారిణీ, జననీ, సిద్ధసేవ్యా అగ్ని చారీ, మహాబలా, జయా, విజయా, పుష్టి, స్మృష్టి, క్షమా, దయా, జ్యేష్టా, యమస్వభగినీ, నీలకౌశేయవాసినీ, బహురూపా, విరూపా, అనేకవిధచారిణీ, విరూపాక్షీ, విశాలాక్షీ, పర్వతాగ్రేష్టు ధరేష్టు, నదీషచ గుహానాచ వాసస్థ్యా, మహాదేవీ, వనేషు పవనేషు, వగైరా. శబర బర్బర పులిందులు పూజించిన మయూర పించధ్వజినీ - కుక్కుట, గవి, సింహ, వ్యాఘ్రిస్సమాకులా, ఘంటా నినాద బహుళా. వింధ్యవాసిని. త్రిశూల పట్టిసధరా, సూర్యచంద్రి పతాకినీ, నవమీ, కృష్ణ పక్షస్య - శుక్లస్యైకాదశీ - భగినీ బలదేవస్యం, రజనీ కలహ ప్రియా, నందగోపసుతా, సురామాంగ బలప్రియా, లక్ష్మీరూపిణీ, సావిత్రి, కన్యా - ప్రమదల సౌభాగ్యం, కన్యల బ్రహ్మచర్యం, మోహినీ వగైరా. మహామాత, జగజ్జననీగా ఇతరదేశాలలో కొలువబడిన అమ్మవార్లనేకులకీ లక్షణాలున్నాయి.

మహామాతలు నమ్మకాలు, పూజలు మధ్యధరా సముద్ర ప్రాంతాన్నుండీ వ్యాపించాయనే పరిశోధకాభిప్రాయమున్నది. సీత పోలికలు ఇతరదేశాలలో ఉన్నా "ఋగ్వేదము" బట్టి భారతీయం - నాగేటిచాలు దేవత సీత, ఇంద్రుని పత్నియట రామ ప్రసక్తి లేదు. వేదార్యులు ఆదిలో కృషీవలురు కాదనేవారున్నట్లే కృషీ వలురు వారి సస్యాధిష్టానదేవి సీత అనే భావమున్నదట. ఆ పంట (సీత) రక్షకుడు రామ / బలరాముడట. ఈ దేవీలగూర్చి మరికొంత "మోక్షకుండమ్"లో చర్చించగలను.

మన నృసింహపోలిన గాథలు ఇతరదేశాల్లో ఉండేవి. సౌరదేవుడు. బాబిలానియా మహామారి (రోగ) దేవుడు నేర్గల్ అజేయుడు, మహాపరాక్రమ వంతుడట. శత్రు సంహారకుడు - ప్రేతలోకదేవుడు. పిమ్మటి కాలాన స్థల దైవం - కుత శ్మశానం - ఈయనే రణదైవం, కిరాత, పాతాళాధిపతి. పాతాళదేవి అళ్ళతు లేక ఎర్శికిగల్ ఇతనిని సంహరింప యత్నించి విఫలయై తనూ తనరాజ్యాన్ని అర్పించుకున్నదట. కుష్ వద్ద ఈ దేవుని రూపం నరసింహ - ఊర్ధ్వ అధోలోకాల సూర్యుడు. రాత్రి పగలు, జనన - మరణ - పునర్జన్మ గూర్చిన విశ్వాసాలనిపించును.

హేమాద్రి యమ్యా కపాల చండపాణీ, జగజ్జనని. వారాహీ బేధాలు - చండనాథ వారాహీ అష్టభుజా, స్వప్నపద్మ సంస్థా ఈ రెండూ ముఖంగం ప్రతిమకున్నవి. కాని పార్శ్వన దండం, ఇతర లక్షణాల్లేవు. స్వప్న వారాహీ చతుర్భుజా, వరాహవదనా లేక సూకరదంష్ట్రి, అశ్వలాంఛ. క్షుద్ధ వారాహీ చతుర్భుజా, వరాహదంష్ట్రి. బౌద్ధవారాహీ భత్తారీ శాక్తేయ వారాహీని పోలునట. బౌద్ధ మరీచీ పరివారంలో ఒకామె భ(వ)ర్తలీయట. తాంత్రిక బౌద్ధంలో భయంకారాకారాలేకాదు త్రిశూల పాణుల్లా, సింహవాహనులూ, ముండ మాలినీలు, ప్రేతాసనీలున్నారు. వజ్రవారాహీ దిగంబరీ, కామినీ - తలవిరబోసు కొని రెండు శవాలపై నృత్యం - కపాలపాణీ, చేరువనొక భక్తురాలు. నేపాల వారాహీ రక్తవర్ణ, రుధిరాసక్త దిగంబరి, త్రిలోచనీ ప్రత్యాలీఢపాద, ముండ మాలినీ, ఖట్వాంగ / వజ్రపాణియట.

చండిక, చాముండా, దుర్గా ఆటవిక దేవతలన్నారు. "హరివంశ" వివరణలో ఆటవిక జనారాధ్య మయూరంఛధ్వజనీ. పుళింద, బర్బర (అనాగరిక), శబర దేవతలు ఆప్యా దుర్గ, త్వరితా, వింధ్యవాసినీ అన్నారు. పర్ణశవలీ / శబరీ ఒకామె ఉన్నది. ఆకులు ఆహారం జేసుకొన్నది అపర్ణా అన్నారు. సిగ్గు దాపరికానికి చర్మం, నారపట్టలు, బట్టలు వాడినట్లే నేటికీ ఆకులు మొల చుట్టూ ఆచ్ఛాదనగల గిరిజనులున్నారు - పర్ణశబరీ. అపర్ణ దిగంబరి?

ఉత్తరం గోడగుడిలో ఉన్నామె ఆయుధపాణి అయినా సౌమ్య, సుందరి, సింహలాంఛనీ, మహాంబుజస్థితా, పార్శ్వాల్లో పద్మాలు, తలపెనుక ప్రభావళీ ఉన్నామె వారాహీ, కిరాత వారాహీ, రాజరాజేశ్వరీయా? ఖాలినీకున్న రౌద్రం ఈ అష్టభుజాదేవిలో లేదు. వరాహవక్త్రనీ ప్రాంతం కాబట్టి వారాహీయా? గిరిజన ప్రాంతం కాబట్టి కిరాత (?) వారాహీయా? గోకర్ణస్వామీ - మధూకేశ్వరుడూ రుద్ర - శివభావం పెల్లడించారు. రుద్రునితో భార్య ఉండదట. శివుని శక్తులు తొమ్మిదట. శివుని యోగశక్తి లింగపీఠము. యోనిలింగ - సృష్టి సాంకేతిక రూపము, అనంత మైథునభావము. శివుని భోగశక్తి లింగపార్శ్వాన నిలచిఉంటే ద్విభుజ, ఆసీనయైతే చతుర్భుజ - శివుని వీరశక్తి వేరుగా మరో గుడిలో ఉంటుంది. మధూకేశ్వర - శివుడు కాబట్టి ఈమె వీరశక్తి కావాలి. పురావస్తుశాఖ వారీమెను పార్వతి అనుట ఆ విధంగా సరైనదే - దుర్గ శివుని పత్ని అష్టభుజా మూర్తి, సింహలాంఛనియే. అష్టాదశ పీఠాల్లో ఒకటి ఉజ్జయని అచటి వారాహీ వివరాలు నాకందుబాటుగాలేదు. ఏదో గిరిజనారాధ్యమూర్తిని మధూకేశ్వరుని జేసారనే సందేహం - శివాలయంగా మారిన బౌద్ధ క్షేత్రమా - సందేహ నివృత్తి కాలేదు. వజ్రయాన బౌద్ధంలో ఘంటా త్రిశూలపాణుల్లేక పోలేదు. ఈ దేవళికలో ఉన్నామె శివశక్తి, (పార్వతి)గా మారిన బౌద్ధప్రతిమ అయ్యుండునా? ముఖలింగం పూర్వం బౌద్ధక్షేత్రమనే విషయం పురావస్తుశాఖవారు త్రవ్వారు - మధూకేశ్వరాయం దక్షిణ ప్రాకారం వద్దనున్న బుద్ధప్రతిమ ఎక్కడిది? ఆలయం కెదురుగా ప్రహారీపైనున్న శిలాఫలకం - శబరనాయకుడు చెట్టు కొట్టే యత్నం అంటున్న శిల్పంలో పరిశోధకులు బౌద్ధం చూచారే - మధూకేశ్వరాలయంలో దక్షిణం గోడ చేరువలో నిల్పిన తెల్లరాయి సరస్వతి ఎక్కడిది?

ఈ శిల్పంలో బౌద్ధఛాయ లెందుకున్నాయి? ఉత్తరం గుడిలో ఉన్నామె ప్రజ్ఞా పారమిత మరో రూపమా? అపరాజితా దేవియా? అన్నీ సందేహాలే -

ఈ శీర్షికలో అసందర్భ, అప్రస్తుత, 'అధిక ప్రసంగం' చేసాను. కాని ఈ విషయాలు ఉపకరించకపోవు. "మైలారదేవ, గుడీగుంపా" పాఠకులకీ "కళింగదేవ" సుబోధకం గావచ్చును. ఈ పుస్తకం భిద్రం చేయండి. "కళింగదేవ" పాఠకులకు నాల్గో సంపుటి "మోక్షకుడ్డమ్" మరింత సుబోధకమగును.

ముఖపత్ర చిత్రం - అక్షరాలలో నెలవంక, పాములు, త్రిశూలం కొమ్ములు శైవమత చిహ్నాలు కావని పాఠకులు గుర్తించాకనుకుంటాను.

సవరణ ; పేజి 38లో గాడిదలు కొండవీడువిగా చదువగోరెదము

గోకర్ణ - మధూకేశ్వర

త్రికళింగ - విశాఖ, శ్రీకాకుళం పొరుగు ఒరిస్సా, మధ్యప్రదేశ్ కొన్ని జిల్లాలు కలసిన ఆటవిక ప్రాంతం - దశారణ్యక రాజ్యాలలో ఒకటి - అవపా దడపా కళింగ అనీ (శాసనాలు) అన్నారు. ఆగ్నేయాసియా క్మైంగ్, క్మైన్, కోఇంగ్, హోఇంగ్, హోలింగ్, తైలంగ్ వాచ్యాలే ప్రాంతీయులే గావచ్చును. శ్రీవిజయ (సుమత్రా) రాజుల వంశం పేరు పోలికబట్టి కొన్యోధ కైలోద్భవు లనూ సూచించును.

జన జీవనాభ్యుదయానికి పునాదులు వేసిన సాతవాహనులు కళింగరాజులు కారు. కాని వారి నాటి సంస్కృతీ నాగరికతా రీతులు కళింగను ప్రభావితం జేయుట పరిశోధకులు గుర్తించారు. కేంద్ర పురావస్తుశాఖ (హైదరాబాద) వారు మధుకేశ్వరాలయం ఎనుక నదీతీరాన ప్రవ్వకాలలో సాతవాహన నాణెం కనుగొ న్నారు. సాంహుండా గూర్చిన జనవాణిలో సాతవాహన ప్రసక్తి ఉన్నది. కళింగాధిపతి ఖారవేలుని పూర్వాపరాలు తెలియవు. ఖారవేలుని దండయాత్రలలో దక్షిణాన ధాన్యకటక, ఉత్తరాన డిమిత్రియస్ (మగధ) వగైరా శాసనస్తము. సాతవాహన కళింగ దండయాత్ర చరిత్ర. కుశాను శాఖ ముండులు కొంత కాలం కళింగ భాగాలనేలారట. సాతవాహన సామంతులలో మహారధులు ముండ, మురుండ, ముండీయులున్నారట. ఈ ప్రాంతీయ భాషలలో ముండారీ లున్నారు. కళింగ భాగాలు విజయపురి మాతరీపుత్ర వీరపురుషదత్తుని ఏలు బడిలో ఉండెనట్ట - ఇమ్మటి కళింగరాజులు పిష్టపుర / విజయ సింహపుర మాత రీకుల / వాసిష్టీపుత్రులు. వీరినాటనుండీ కళింగలో అనంత(వర్మ) నామధేయు లున్నారు.

కేంద్రప్రభుత్వం శక్తివంతంగా ఉండాలంటే రాష్ట్రాలు సక్రమం గావాలనే నేటి ఉత్పత్తి ఉపాధిపథకాలు - అంతటా ప్రభుత్వపరం - మౌర్యులు అసం పూర్ణం చేసినవన్నీ కేంద్ర - సామంత ప్రజాపరంగా సాధించినది గుప్తయుగము. జన జీవనాభ్యుదయం సామ్రాజ్యమందంతటా సాధించిన గుప్తుల పరిపాలనా కాలం స్వర్ణయుగము - కొందరనుకొన్న పైదికమత పునరుద్ధరణ స్వర్ణయుగం - గుప్తులు బౌద్ధ వినాశకులు కారు. కళింగజన బహుముఖ వికాసం స్వర్ణయుగా

నిది. కర్ణాటక నాగ (వాకాటక) హరిసేనుని నాటి విదేశీ (హూణ) దండ యాత్ర - సామంతులనేకులు స్వతంత్రులైనారు. కళింగ గాంగులలో తొలి త్రికళింగాధిపతి ఇంద్రవర్మ. గంగామలకుల, గంగాన్వయుల నాడు వారినో డించి త్రికళింగాధిపతులమన్నవారిలో దక్షిణ కోసల సోమవంశీయులు, కొన్యోధ శైలోద్భవులు, వేంగి చాళుక్యులు, చేది కాలచురులున్నారు. కళింగ అధిరాజులలో యశోవర్మ, లక్ష్మణసేన - శశాంక నరేంద్రగుప్త, పుష్యభూతి వంశ శ్రీహర్ష ఉన్నారు. కోసల శరభపురీయులు భౌమకర వంశీయులు, సోమ వంశీయులు అందరూ. ప్రసిద్ధ నిర్మాతలు - అనేకులు పరమ మాహే శ్వరులు, కొందరు సౌరులు, పరమ సౌగతులు, శాక్తేయులు.

గాంగుల రాజధానులు దంతపుర, కళింగ నగర, శ్వేతకా శ్రీకాకుళం, పరిసరాలలో ఉండెను. శ్వేతకనుండి ఏలిన గాంగ జయవర్మ, భూపేంద్రవర్మ అనంతవర్మ, పృథ్వీవర్మ, ఇంద్రవర్మ, దానార్ణవ, సామంతవర్మ శాసనాలు పెద (బడా) ఖిమిడి, చిన్న (సన్న) ఖిమిడి, విషమగిరి, గంజాం, నళినాక్షపుర తది తర ప్రాంతాలలో లభించెను. తొలిగాంగుల శాసనాలు కొన్యోధ, ఉత్కల (ఒరిస్సా) ప్రాంతాలలో, మలిగాంగులవి విస్తృతంగా లభించెను. కొన్యోధ శైలో ద్భవ ఇమ్మడి మధ్యమరాజు శాసనం పెక్కిలి (శ్రీకాకుళం)లో లభించెను. ముమ్మడి మధ్యమరాజు కోసల గుప్తుల రాజ్యభ్రష్టుల జేసెను. కొన్యోధ, ఉత్కల, ఓఢ్ర ప్రాంతాలలో మరికొన్ని రాజువంశాలు ఖుల్క, నుద, భంజ - వగైరా.

మారంజమూరు శాసనంలో క్రీ.శ. 11వ శతాబ్ది మధ్యకాలంలో ఏదో ఉపద్రవం సంభవించగా చండీహారుని (ఇమ్మడి యయాతి అనే ముమ్మడి మహా శివగుప్త క్రీ.శ. 936-70) కళింగ, కొన్యోధ, ఉత్కల (ఒరిస్సా) కోసల (మధ్యప్రదేశ్) వారు రాజుగా ఎక్కుకొన్నారట. ఇతడు త్రికళింగ జయించె నట - ఇతడు శాసనంలో .... 'కళింగ కొంగోదోత్కలక కోసల స్వయం వరః' ప్రసిద్ధుడట. క్రీ.శ. 11వ శతాబ్దంలో గూర్జర, పారమార, ప్రతీహార, చాండెల, పాలవంశీయులు విజృంభణలు - త్రికళింగ ఇమ్మడి యుద్ధమల్లు (క్రీ.శ. 927-34) వేంగీ - ఇతనికి తోడ్పడిన రాష్ట్రకూట నాల్మడి గోవిందుని ఓటమి, మరణం

(క్రీ.శ. 933-4), ఇతని సామంతమిత్రులలో కర్ణాటక కళింగ గాంగులు, నోలంబాదులు - ఇమ్మడి యుద్ధమల్లు, అతనిక తోబుట్టువారిపై వేంగీ ఇమ్మడి చాళుక్య భీముని విజయం - నాటి త్రికళింగ రాజులు తొలివజ్రహస్త - పుత్రులు,

ఈ రాజులందరిలో స్తంభాకారాన్ని పూజించిన (స్తంభేశ్వరీ) వారు శుష్క, భంజ వంశీయులు. వివరంగా ఈ రాజులందరిలో కళింగ గాంగులు మాత్రమే దేవుని గోకర్ణస్వామి, మధుకేశ్వరుడన్నారు. కళింగ గాంగులు, వారి సామంతులలో పేరుచివర ఆర్ణవ ఉన్నవారు - కర్ణాటక గంగాదత్త, జాహ్నవేయ, పశ్చిమ గాంగుల్లో ఆర్ణవుల్లేరు. కళింగ గాంగులలో ఆర్ణవ సాగరతీరాన్ని సూచించునేమో. కనరాజిల్లా గోకర్ణదేవుని, ఉత్కల గోకర్ణుని వివరాలు రాబట్టలేకపోయాను. ఉత్కలగోకర్ణస్వామి మూలస్థాన్ ముఖలింగ నగరి కటకమేనేమో.

ప్రతిష్టలు, నిర్మాణాలు స్మారక చిహ్నాలు, కృతజ్ఞతా, విజయ సూచకాలు. రాజులు తమరాజ్యాల్లో, అధిరాజులు సామంతుల రాజ్యాల్లో, మిత్ర రాజులచే గుడులు కట్టించిన చరిత్ర ఉన్నది. ముఖలింగం ఒకప్పుడు గాంగుల రాజధాని కాబట్టి గాంగ నిర్మాణము - కాని ఎవరు, ఏనాడు నిర్మించినదీ తెలియదు. కళింగ గాంగులు క్రీ.శ. 11వ శతాబ్దం పూర్వం ఎవరికేమయ్యేవరో, ఎవరేకుటుంబమో తెలియదు. పర్లాఖిమిడి శాసనకర్త ఇమ్మడి సత్యవర్మను పిమ్మటి చీడివలస శాసనకర్త మహారాధిరాజ పరమేశ్వర పంచమ దేవేంద్రవర్మ పేర్కొనలేదు. చీడివలస శాసనకర్త పూర్వులు మూడు తరాలవారు వజ్రి, మారసింహ, భూపేంద్రవర్మ. చోడగంగు ప్రబలుడైన పిమ్మట దీర్ఘికరించిన శాసనాలలో వజ్రి, మారసింహ ఉన్నారు. ఈ శాసనాలలో కోలాహలుడు - గుంగానది ఇచ్చిన పుత్రుడు - పిమ్మట కొన్ని తరాలవాడు కామార్ణవుడు. ఈ కామార్ణవుడు పైతృకాన్ని (గుంగవాడి రాజ్యం) పినతండ్రికి వదలి దానిలో రాజుల ఓడిస్తూ కళింగలో బలాదిత్య / శబరాదిత్యునోడించి గోకర్ణస్వామి కృపచే కళింగ రాజయ్యెను. తమ్ములు దానార్ణవుడు యువరాజు; గుణార్ణవ. మారసింహ, వజ్రి అంబవాడి విషయ, సోదామండల, కంటకావర్తనీ పాలించారు. కామార్ణవుని రాజధాని దంతపురము.

గంగవాడి ప్రసిద్ధవీరుడు (క్రీ.శ. 10వ శతాబ్దం) ఇమ్మడి మారసింహ రాష్ట్రికూట సామంతుడు. కులోత్తుంగ చోళుడు పైతృకాన్ని పినతండ్రికి వదలి చోళచక్రవర్తి అయ్యేను. సమకాలిక, సమీపకాలిక విషయాలు 'కట్టగట్టి' తన పూర్వుల కాపాదించుకున్నాడా? రాజు దేవుడు, దేవుని సమానులనిపించిన ఆచార్యులే వంశవృక్షాలు 'పెంచారు'.

తొలి త్రికళింగాధిపతి దంతపుర ఇంద్రవర్మ దేవుని గోకర్ణస్వామి అనలేదు. ఏమ్మటి మూడోరాజు అనంతవర్మపుత్ర దేవేంద్రవర్మ కళింగ నగరవాసి దేవుడు గోకర్ణస్వామి. తదాదిగా అందరూ గోకర్ణస్వామిని పేర్కొన్నారు. కొందరు గోకర్ణస్వామి కళింగవాసి అన్నారు. గోకర్ణస్వామి ఉన్న దంతపుర, కళింగ నగరం ఒకటా? వేర్వేరా? దంతపురాలు ఎన్ని? గోకర్ణస్వామీ మధుకేశ్వరుడూ ఒకరా? వేర్వేరా? సింహళ బుద్ధ ఘోష దర్శించిన, యువాన్‌చాంగ్ పేర్కొన్న కళింగ రాజధానీ ఒకటా? వేర్వేరా? హస్తివర్మ దేవుడు గోకర్ణస్వామి కళింగ నగరవాసి. క్రీ. శ. 7-9 శతాబ్దాలమధ్య సంత బొమ్మాళి శాసనకర్త నందవర్మ, చీడివలస శాసనకర్త దేవేంద్రవర్మల గోకర్ణస్వామి కళింగ నగరవాసి. పర్లీ, అచ్యుతాపుర శాసనకర్త ఇంద్రవర్మల గోకర్ణస్వామి దంతపురవాసి. చోడగంగు ముఖలింగ పటా (క్రీ. శ. 1178) '....పుణ్యస్థల.... మహేంద్రాచల•శిఖర ....గోకర్ణస్వామి....' అన్నందున వంశధారా తీరాన ఉన్న ముఖలింగు దేవుడు మధుకేశ్వరుడే గోకర్ణస్వామి అనీ ఇదే మహేంద్రచలమనాలి. ఇతని తాత ఆత్రేయగోత్రం చెప్పుకున్న ముమ్మడి వజ్రహస్తుని శాసనాలు కళింగనగర, దంతపురాలనుంచి వెల్వడినవి.

దంతపుర కోస్తా రేవు వాణిజ్య కేంద్రము, ధాన్యం ఎగుమతిచేసే ప్రాంతాలూరు. వంశధార ఎడమగట్టున కళింగపట్నం చేరువలో ఒక కళింగనగర సాగర గర్భాన చేరినట్లు పరిశోధకాభిప్రాయము. ఇంద్రవర్మ• శ్రీకాకుళం శాసనం 'జరధితర....' కళింగ నగరి ఇదా మరొకటా? జలధి సముద్రం - నదికాదు. దంతహుండా దిబ్బలు మరో కళింగ నగర (గాంగకటక)ము. ప్రాంతాల ధాన్య ప్రాసక్తి దంతపురానిది - ఐనా గంజాం (ఒరిస్సా)కు, సారిహుండాకూ వర్తించును. జైనుల కాంచనపుర, కళింగభుక్తి రాజధాని దంతపురంగా భావించారు. ఏనీ

నాటి దంత(త) గుల, (దంతకుర) నదీతీరానిదట. చోడగంగు మధుకేశ్వరాలయ శాసనాల్లో భూజల మార్గాల నష్టపడిన వర్తకులు, వారిపై ఆధారపడిన వారికై రాజధానిలో చేసిన ఏర్పాట్లబట్టి, ముఖలింగం శాసనాలలో నకరు వగైరాబట్టి, ఖేటక అర్థాలలో (నగరి కటకం) వర్తకులకై రేవువద్ద గోదాము; మధుకామార్ణవుని నాటినుండీ వైశ్యాగ్రహారాలు - నేటి ముఖలింగ నగరికటకం నాటి రాజధాని ఎగుమతి దిగుమతుల వ్యాపార కేంద్రము.

యువాన్‌ఛాంగ్ నాడు ఉడ్ర, కొన్యోధ, కళింగ పేర్వేరు - కళింగలో 10 సంఘారామాలు, 100 దేవాలయాలున్నవన్నాడు. నాటి రాజధాని దక్షిణ ప్రాకారంవద్ద అశోకస్తంభం, దానికుత్తరంగా కొండమీద శిలాస్తూపం ఉన్నదన్నాడు. కులితాల్ రేవుకు కనిపించే కొండమీది స్తూపం, అదొక ప్రత్యేక బుద్ధుని నిర్యాణస్థలము, బౌద్ధప్రతిమలు - నాటి కళింగరాజు ముమ్మడి ఇంద్ర వర్మ అన్నారు. నేటి కళింగపట్నం సముద్రతీరానికి సాలిహుండా శిథిలాలు కనిపించును. సాలిహుండా ఊర్లో బౌద్ధప్రతిమలు పురావస్తుశాఖ కనుగొనెను. ఇది మంగాంగులనాటి ముంతపట్టు, సాలిపండాము. సాలిహుండాకుత్తరంగా ఉన్న ముఖలింగంలో కేంద్ర పురావస్తుశాఖ (హైదరాబాద) బౌద్ధశిథిలాల కనుగొన్నారు. ఐతే ముఖలింగంకు ఉత్తరంగా మరొకటుండెనట.

కదంబులు కళింగలో గాంగుల పూర్వపురా లన్నారు. శాసనాలలో మంగాంగుల నాటివారు. గంగాన్వయులమన్న మంగులను ధర్మఖేడి, మరో సామంతుడు ద్వారపరాజు గంగామల కులస్తులన్నారు. ధర్మఖేడి తండ్రి భీమఖేడి, తాత రాణక శ్రీనియోక్తవుడు. ధర్మఖేడి (జయంతి పురవాసి, మహేంద్రాధిపతి) సింహపుర శాసనంతో '....కళింగ నగరాధి వాసకాత్ మహేంద్రాచలామల కనకశిఖర ప్రతిష్టితస్య సకలచరా చరః గురోఃసకల భువన నిర్మాణైక సూత్రధారస్య శశాంక చూడామణిర్భగవతో గోకరస్వామి' కాబట్టి గోకర్ణస్వామి, మధుకేశ్వరునివలె శివుడు. ధర్మఖేడి కొడుకు ఉదయాదిత్యుడు కళింగ రాజధాని దంతపురమన్నాడట.

తొలి, మలిగాంగుల పేర్లలో ఆర్ణవ కదంబులనూ, (గుడిశాసన క్రీ. శ. 1206 గభీరార్ణవ) ఉన్నది. స్థలపురాణాలు, మహాత్మ్యాలలో గోకర్ణస్వామి, కదంబుల

జయంతీశ్వరుడు, మలిగాంగుల గోకర్ణస్వామి, మధుకేశ్వర ఒకరే - శ్వేతక గాం గులు; మలిగాంగలు, కదంబులతో ఆరణ్యకమైన చీకటి (తిమిర, తమాల); ఇప్పచెట్టు (మధుక), కడిమి (కదంబ) చెట్ల సంబంధం ఉన్నది.

మధుకేశ్వరాలయ శాసనాల్లో జయంతీశ్వర, గోకర్ణస్వామి అనిగాని, అది దంతపురమనే పైనము లేదు. క్షేత్రినామం గోకర్ణ, గుడి శాసనాల్లో, తది తరంగా ఊరు. దేవుని పేర్లు - (1) కులవంతనియ నకరున వీటి మధుకేశ్వర దేవర (2) మధుకేస్వర (3) గాంగ విశ్వేశండగు మధుకేశ్వర దేవర (4) నగరే మధుకేశ్వరాయ (5) గోకర్ణే శ్రీ మన్మధుకేశ్వరాయ (6) కాలింగావని నగరే శ్రీ మన్మధుకేశ్వరాయ (7) త్రికళింగావని నగరే శ్రీ మన్మధుకేశ్వరాయ (8) న గరే కలింగ దేవే స్వయంభువే మధుకేశ్వరాయ (9) కలింగ మండలమైన కుల వంతనియ నకరమున వీటి మధుకేశ్వర (11) కళింగ నగరాత్ .... త్రికళింగ దేవర (11) సప్తగ్రామ ముద్దరప గుగ్గ కజుత శ్రీ మధుకేశ్వర (12) నివ గ్రామ....సురగణ గురవే శ్రీ మధుకేశ్వరాయ (13) విక్రమపుర్రంధ మధుకే శాయ (14) గాంగ విశ్వేశ్వర మధుకేశ్వర త్రికలింగ దేవర (15) నాగర భూ షాయ మధుకేశ్వర. సింహాచలం గుడి శాసనాలలో కలింగ దండపాటి, పరీక్ష, మహాపాత్ర, సుధుకేశ్వర సంధి విగ్రహి ఉన్నాడు. కాబట్టి దంతపుర ముఖ లింగం కాదు.

పై శాసనాల బట్టి (వంశధార) నదీతీరాన గల ముఖలింగం పేర్లు నకరు, నకరము, నగరి, కలింగా / త్రికలింగావని నగరి, కలింగనగర, నివగ్రామ, విక్రమపుర్రంధపుర, గోకర్ణము. ఈ గుడి క్రీ.శ. 11-వ శతాబ్దినాటివను కొ న్న కారణాలు అప్పటికి తెలిసిన శాసనాలలో పురాతనమైనవి ముమ్మడి వజ్ర హస్తుని నాటివి. దీపదానాలు చేసిన రాణులు పృథ్వీమహాదేవి (క్రీ.శ. 1058) అనంగ (నంగమ్మ) దేవి, బెణియములు; కాలపనాయకుని పెండ్లాము రేకమ, మధు రియసేనాని భార్య గుంకమ నాయకి క్రీ.శ. 1068) - వీరేగాదు కేంద్రపురావస్తు శాసనశాఖ (మైసూరు) వారిటీవల సేకరించిన మధుకేశ్వరాలయ శాసనాలు క్రీ.శ. 11-15 శతాబ్దాల మధ్యవాటిలోగూడా అజసి ఎరకమ్మ, తలారెడ్డి పోతయ, పాలకోళ చోళరాజు కొడుకు, లోకమ్మ, ఎట్టంరాజు, సోమయ అందరూ మధు

కేశ్వరుడన్నారు. మధుకేశ్వరాలయం ఇంత కన్నా పూర్వపు దనే సందేహం "భారతి" (ఏప్రియల్ 1974) వ్యాసంలో కూడా సూచించాను.

ముమ్మడి వజ్రిహస్తుని పినతండ్రి మధు (ముమ్మడి) కామార్ణవుని పేరులో మధు బట్టి ఇతడే నిర్మాత అనుకున్నారు. అతని నాటికా గుడి ఉన్నది. మధుకామార్ణవునికన్న పూర్వపుదని చోడగంగ కొన్ని శాసనం (క్రీ.శ. 1112) లో దేవుని కాపేరు వచ్చిన కారణం కూడా ఉన్నది. '.... ద్వితీయకామార్ణవః పంచాశవ్వర్షాన్ మహీమండల మండయత్ । తస్య తిరస్కృత త్రివిష్టపమ్ నగరన్నామ పురమాసీత్॥ తస్మిన్సోపి మధూక వృక్షిజననాదీశ్య లింగాకృతేః కృత్యాఖ్యామ్ మధుకేశ..' కాబట్టి ఇమ్మడి కామార్ణవుని (ముమ్మడి వజ్రిహస్తునితండ్రి) నాటికి (క్రీ. శ. 1015) ఉన్నది. ఈ శాసనంలో ఇమ్మడి కామార్ణవుని తండ్రి దానార్ణవ ఇమ్మడి వజ్రిహస్తుని మరో పేరు కావాలి. ఈ శాసనంలో ఇమ్మడి కామార్ణవుని పాలనాకాలం 'పంచాశవ్వర్షాన్', ముఖలింగం పఠాలో 'అర్ధసమాంత' రెండవదే సరైనదిగా పరిశోధక నిర్ణయము. మైసూరువారి ఇటీవల సేకరణాలలో క్రీ.శ. 10-వ శతాబ్ది తొలి కామార్ణవుని నాటిదనుకున్న శాసనం పేర్కొన్న వారిలో దానార్ణవ ఇమ్మట గుణార్ణవ, పుత్రిత్రియంలో పెద్దవాళ్లు దేవేంద్రివర్మ, కామార్ణవులు. దీన్ని బట్టి గుణార్ణవుడే తొలి వజ్రిహస్తుడనీ, ఈ వజ్రిహస్తుని పూర్వుడు గుణమహార్ణవ మహారాజే దానార్ణవుడనీ, దేవేంద్రివర్మ కామార్ణవ మరొకడు తొలివజ్రిహస్తుని పుత్రులు గుండమ కామార్ణవ, వినయాదిత్యులు కావాలి.

•

కళింగనగరనే మరొకచోటల నివ, నగర, సప్తగ్రామ వగైరా అన్నారు. నివ (కవుబ) గాం పేరిట శ్రీకాకుళం జిల్లాలో మరో గ్రామం కూడా వున్నది. పేగీ చాళుక్య గుణగ విజయాదిత్యునికోడిన కళింగరాజు తొలి వజ్రిహస్తుని తండ్రి గుణమహార్ణవ మహారాజని పర్లాకిమిడి శాసనకర్త సత్యవర్మ అభిప్రాయము. సమీపకాలపు కళింగరాజు చీడివలస శాసనకర్త దేవేంద్రివర్మ. మారంజమూరు శాసనపు చండీహారుని (క్రీ.శ. 935-70) త్రికళింగవిజయం తాత్కాలికమనిపించును. చండీహారుని నాటి త్రికళింగరాజులు తొలి వజ్రిహస్తుడు, పుత్రులు గుండమ (క్రీ. శ. 940-3), కామార్ణవ, (క్రీ. శ.

913-78). చోడగంగు గంగవాడి నుండి వచ్చి శబరాదిత్య నోడించి కళింగ రాజైనాడని చెప్పుకున్న కామార్ణవుడీ కామార్ణవుడైతే శబరాదిత్యుడు ముమ్మడి మహా శివ గుప్తయసనా? తుమ్మాన ప్రభువు. కోకళ్ళదేవుని పుత్రి సమానుడు, ఉత్కళాధిపుని మథించి గాంగేయ బొక్కసం నించిన కళింగరాజు తొలి వజ్రి హస్తుడా? దక్షిణకోసలలో కోకళ్ళ దేవుడు రాష్ట్రికూట ఇమ్మడి కృష్ణ (క్రీ. శ. 877–12) ని మామ.

మధుకేశ్వరాలయ నిర్మాణం - పరిశోధకులనేకులు గాంగుల తొలి నిర్మాణాలలో ఒకటన్నారే గాని ఏనాటిదో, ఎవరి కాలానిదో చెప్పలేదు. తొలిగాంగులలో కొన్యోధరాజు నోడించి హస్తివర్మ కట్టించిన రణభీతోదాలయ వివరాలు ఎరిగినవారు మధుకేశ్వరాలయంతో పోల్చగలరు. పరిశోధకులు పోలికలు చూపటలో ఒరిస్సాన్ ఆర్ట్ వగైరా సంబంధాలు చూచారు. కళింగ సంప్రదాయ మనుట సమంజసము. వాస్తు ప్రతిమా శిల్ప సంప్రదాయాల గూర్చి ప్రాయోగికనర్హుడను. వాస్తు ప్రతిమా శిల్ప నిర్మాణాలలో 'కురుపృద్ధులు' బౌద్ధ సన్యాసులు. గుంటూరు జిల్లా క్షేత్రాలు శిరోధార్యమైనవి. చిరకాలం బౌద్ధక్షేత్రాలు ఇతర రాజ్యాలు, దేశాల కళాకారుల కళాశాలలు.

•

ఈ సంప్రదాయాన్ని వేంగీ/అమరావతి శిల్పం అన్నారు. దీనికి మార్పులు, చేర్పులుతో సంపన్నం చేసిన ప్రాహ్మణ్యానిది పల్లవ శిల్పం అన్నారు. మౌర్యులనాటి నిర్మాణాలలో వైదేశిక ముందన్నట్లే అమరావతిలో అస్సిరియన్ (ఈరాక్) ఛాయలున్నవన్నారు. పూర్వం మన దేశంలో యవన, శక, పహ్లవ, కుషానాదులనేకులు భారతీయులైనారు. భారతీయ సంస్కృతినీ [illegible] కులది గాంధార శిల్పం, కుషానులది మధుర శిల్పం అన్నారు. అమరావతీ మధురా సంప్రదాయాల మేలు కలయిక గుప్త సంప్రదాయమని పరిశోధకాభిప్రాయము. ఒరిస్సాన్ ఆర్ట్ ప్రత్యేకత అరటి పువ్వువంటి ఆలయాలు, గుమ్మడి (ఉసిరి) కాయవంటి శిఖరాలు, కండ బొమ్మి కనిపించని ప్రతిమా శిల్పం అయితే ఈ పోలికలు ఇతర ప్రాంతాల్లో లేవా? నే సేకరించిన ఫోటోలు కళింగప్రాంతం ఒరిస్సావీ వేరుపుటలో చూచి చెప్పండి.

NAVARLA MEMORIAL LIBRARY V.R. NAGAR D.P.L. Acc. No.

మధుకేశ్వరాలయ శాసనాలలో గోకర్ణే మధుకేశ్వర ఉన్నది. ముఖలింగం గోకర్ణక్షేత్రము. గోకర్ణస్వామి, గోకర్ణ క్షేత్రస్వామి మధుకేశ్వరుడొకరే. గోకర్ణ అర్థాలు - కణుజు, మనుబోతు, అరణ్య జంతువులు; అరణ్య రాజ్యం; కొండకోన; ఓడకొయ్య. ఇవీ మక్కా/మధు కళింగా మహేంద్రాచల ముఖలింగానికి వర్తించును. గోకర్ణ (క్షేత్ర) స్వామి, మధుకేశ్వర అనీవయ్య, కొండయ్య, వనశంకర, పాదపేశ్వర వగైరా - శివపరము. వృక్ష ప్రసక్తి జైనబౌద్ధాలలోనూ ఉన్నది. ఆదిలో బౌద్ధుల ఆరాధ్యమూర్తి పాదాలు, పాదకాలు.

కవుల భావాలు నవరస భరితం - జనసామాన్యానికి అర్థంకావు. కవితకు రూపకల్పన - అనేకులకర్థం అయ్యేట్లు తీర్చి దిద్ది, కన్నులపండుగ చేసినది కాసె వారు. ఆ కాలం గుప్తుల స్వర్ణయుగము. పూజార్లు, పౌరోహిత్యం చేసేవారు, కర్మకాండల వృత్తి చేసుకున్న వారిని సాటి బ్రాహ్మణులు సమాన భాయిలో చూడరు. కవులు మేధావులు - వారి కవితకు రూపకల్పన చేసిన కళాకారులకు కవుల పంక్తిలో పీట వేయరు. వాస్తు ప్రతిమాశిల్పకారులు కవులు + సాంకేతిక విద్యా నిపుణులు. కవుల పెన్నిధులకై (రాజులు, ధనవంతులు) అన్వేషణ సంచారం - కళాకారులు వర్తక (మోడల్) లకై క్షేత్ర సంచారము. ఆలయనిర్మాణ సందర్భంగా ఒక రాజ్యంలో శిల్పకారులను పరోరాజ్యంవారు రప్పించుకున్న చరిత్ర ఉన్నది.

శాసనాద్యాధారాలు లేనప్పుడు పరిశోధకులు ఇతర ప్రాంతాలలో పోలికలు పెదకుట సహజం, పరిపాటి. ఒరిస్సాన్ ఆర్ట్, భువనేశ్వర సంప్రదాయం అనకుండా నిస్పాక్షికంగా పరిశోధకు లొకరు (భువనేశ్వర్‌లో వివిధ కాలాల నాటివి) భువనేశ్వర్ పరశురామేశ్వర, శిశిరేశ్వరాలయ సంప్రదాయాలతో పోల్చారు. అవి భౌమకర వంశీయులనాటి వన్నారు. వీరి పాలనారంభకాలం క్రీ.శ. 751 అన్నారు. ఆ లెఖను ప్రతిమాశిల్పాని పోలికలలో మధుకేశ్వరాలయం క్రీ.శ. 750–800 మధ్యకాలానిదన్నారు. బాదామీ చాళుక్య ఛాయలున్నవన్నారు. నిస్పాక్షికం, భేషయిన నిర్ణయము. చోడగంగు శాసనంలో మధుకేశ్వరాలయం ఆకాశాన్నంటినట్లు చెప్పినా తాళ ప్రమాణము. ఆ కాలపు ఆలయాలు కళింగ, ఇతర ప్రాంతాలలో గూడా (క్రీ.శ. 8వ శతాబ్దం పూర్వం) సుహోన్నతాలు కావని పరిశోధకాభిప్రాయము.

మధుకేశ్వరాలయం క్రీ.శ. 750-800 మధ్యకాలానిదన్నారు. మైసూరు పురావస్తుశాఖవారు ఇటీవల సేకరించిన ఆ గుడి శాసనాల్లో శకలాలు - క్రీ. శ. 7వ శతాబ్దానివిగా భావించారు. ఇవెలా గుడిలో చేరాయి? వేరొక శిధిలాలయానివీ గుడిలో అతికినారా? క్రీ.శ. 7వ శతాబ్దపు శాసన శకలాలు మధుకేశ్వరాలయనివే ఐతే పరమేశ్వర, శివేశ్వరాలయాలకన్న పురాతనమనాలి. తొలిగాంగులనాటి కొన్యోధ శైలోద్భవులూ ప్రసిద్ధ శివాలయ నిర్మాతలు. ఇటీవల వనపురలో బైల్పడిన జలేశ్వరాలయ వార్తచూచి వివరాలు కోరాను. డా॥ నాథ్ పెళ్ళిపోయాక భువనేశ్వర్ ప్రోసిన జాబులకు జవాబులు లేవు. ఈ జలేశ్వరాలయ వివరాలెరిగినవారు మధుకేశ్వరాలయంతో పడికట్టిన నూతనాంశాలు లభించునేమో!

మధుకేశ్వరాలయ నిర్మాతలు, కాలంగూర్చి ప్రోసే అర్హత నాకు లేదు. దండి మహాకవి (క్రీ.శ. 7వ శతాబ్దం) పేర్కొన్న కళింగరాజు కర్దము(న) ధర్మలింగేశ్వర శాసనకర్త ఇమ్మడి అనంతవర్మ (క్రీ.శ. 650-71) వేంగీ చాళుక్యరాజు నోడించిన విజయచిహ్నం మధుకేశ్వరాలయం? ఏమ్మటి కళింగగాంగ రాజులూ, క్రీ.శ. 8వ శతాబ్దంవారూ నందివర్మ, దేవేంద్రవర్మ, రాజేంద్రవర్మ, అలమంద శాసనకర్త మమ్మడి అనంతవర్మ, నాల్మడి దేవేంద్రవర్మ, ఇమ్మడి రాజేంద్రవర్మ, పర్లాఖిమిడి శాసనకర్త సత్యవర్మ - వీరెవరైనా ఇతర్రా నిర్మించిన ఆలయాలున్న, ఆ వివరాలెరిగినవారు మధుకేశ్వరాలయ పోలికలు చూడగలరు.

మైసూరు శాసనవిభాగవారి సేకరణ క్రీ.శ. 7-10 శతాబ్దాలవి శకలాలై నందున వివరాలు తెలియవు. క్రీ.శ. 7వ శతాబ్దం నాటిదిగా భావించిన శాసన శకలాల్లో వీరోజ మాణిక్య ఎవరు? క్రీ.శ. 7-8 శతాబ్దాలవిగా భావించిన శకలాల్లో వంగ్రవ విషయ నేటి బెంగాల్ ప్రాంతము. శ్రీకాకుళంజిల్లా (త్రికళింగ) గుడిలో శాసన శకలాలు బెంగాల్ (వంగ్ర) ప్రాంతాన్ని పేర్కొనడం బట్టి క్రీ.శ. 7-8 శతాబ్దాలనాటి చరిత్ర తెలిసినవారు ప్రాయదగినది. క్రీ. శ. 7-10 శతాబ్దాలనాటి ఈ శకలాలలో క్షేత్రనామం, దేవునిపేరూ లభించి ఉంటే పరిశోధకుల పాలిట 'పెన్నిధి' అయేది.

తొలిగాంగుల నోడించి త్రికళింగాధిపతులమున్నవారు కొన్యోధ శైలో ద్భవులు, కోసల సోమవంశీయులు. అందరూ ఆరణ్యకులే విశ్వామిత్ర సంతతి, వాత్సీత్యులు ఐనా ప్రసిద్ధ నిర్మాతలు.

మధ్యప్రదేశ్ (దక్షిణ కోసల) లో క్రీ. పూ. 6 క్రీ. శ. 13 శతాబ్దాలనాటి క్షేత్రాలు, శిధిలాలున్నవట.• శరభపురీయుల రాజ్యం కళింగ భాగాలకు వర్తించెనట. శరభపురంనేటి మల్హార్ / మల్లాలగా గుర్తించారు. వీరినాటివీ, వీరిని జయించి దక్షిణ కోసలాధిపతులలైన సోమవంశీయులనాటి ఆలయాలు రాయపూర్ ప్రాంతాలలో ఉన్నవి. కోసల గుప్తులు కొందరికి బౌద్ధులు కాని పరిశోధకులు శివ, విష్ణాలయా• సంబంధం గుర్తించారు. మహాశివగుప్త బాలార్జునిని తల్లి చాలా గుడులు కట్టించెనన్నారు.

మధుకేశ్వరాలయాన బాదామి ఛాయలున్నవన్నారు. మహామల్ల (బి)పురం మహిషమర్దని పోలికలు మధుకేశ్వరాలయ కుడ్యశిల్పం దేవిలో లేవా? గుప్త సంప్రదాయమున్నది. మధ్యప్రదేశ్‌లో గుప్త సంప్రదాయపు గుడులున్నవట. పోతే మధుకేశ్వరాలయ శిల్పం స్త్రీ పురుషుల ఆభరణాలంకారాలు పోలికలు ఒరిస్సాలోనూ, మధ్యప్రదేశ్‌లోనూ ఉన్నవి.

గంగావ్యయుల నాటినుండీ గోకర్ణక్షేత్ర స్వామి మధుకేశ్వరుడు - ముమ్మడి వజ్రహస్తునినాటి ఆలయశాసనాలు. పొరుగు రాజునెవరినో ఓడించి, లేదా స్వతంత్రులై మళిగాంగులు గోకర్ణక్షేత్రస్వామిని మధూకేశ్వరుడన్నాడా? — ఎవరా రాజు?

సవరణ : 126 పేజీలో పాదకాలు అచ్చుతప్పు - పాదపాలుగా చదువగోరెదము.

కళిఙ్గదేవ

స్థూప, చైత్య, మేరు - పర్వత చిహ్నాలనీ, పర్వతం భూమి, భూమాత రూపంఅనీ, భూదేవి చలనశక్తి పాము అనే విశ్వాసాలున్నవి. చైత్యారాధన - పర్వత పూజ సంబంధం కృష్ణగోవర్ధనధారిలో గుర్తించారు. ఫ్రిజియన్ (భార్గవు) ల మహామాత అగ్డిస్తి (అదితి) శిలా రూపిణి. ఆకాశం నుండిన శిల అనేభావం లిడియా వారివట. ఆకాశం నుండి పడిన రాయి పోయిన కథ మాతాపురాణం రేణుకా సంబంధంగానూ ఉన్నది. భూదేవి పర్వతాగ్రవాసిని - బాబిలానియా వారు భూ (మహా) మాతను ఏ - కుర్ అన్నారు. గుడి, కీటం ఆకారాలు పోలిక పర్వత శిఖరము. మాతాదేవిని చాంద్రపరంగానూ పూజించారు. వైదిక సాహిత్యం నది, నీరు, చెట్లు పర్వత ప్రమేయం పేర్కొన్నదట. తాంత్రికంలో కామకళాశక్తి రూపం ఊర్ధ్వత్రికోణం - పైన రెండు సున్నలు, పైన ఒక సున్నా- ఈచిహ్నం స్తూపాకారానికి ప్రాతిపదిక అన్నారు. అదే ఆకారం గుడి. పండిత పామర విశ్వాసాలలో నగ నాగనిలయం కాబట్టి నాగ (పాము) ఆదిశక్తి అన్నారు. రెండు పర్వత శిఖరాలు - రెండు స్తంభాలు మాతాదేవి ఆసనం అని సైప్రస్ వారి నమ్మకము. పురాతన నాణెములపై స్తంభ - స్థూప చిహ్నాలు సౌరమనే వాదము లేకపోలేదు - ఈసౌర చిహ్నం - స్తంభం - మహామాత భక్త రూపంగా భావించే వారు. మన దేశాన శాసనాలలో భక్తుల స్తంభ, స్తూప నిర్మాణ - దానాలున్నవి. ఏకశిలా స్తంభం - ధ్వజం ఖచితంగా సౌరారాధన అన్నారు. స్థాణు - స్తంభ ప్రసక్తి శివునికీ ఉన్నది. వైదిక సాహిత్యంలో అద్రి (పర్వతం) - సన్నికల్లు పౌత్రం - స్తుతి సంతానదాత, భాగ్యదాయిని, లయకారిణి - బలరాముని సంబంధంగా ముసలం ఉత్పత్తి సూచన - యాదవకుల వినాశన గాథకూ ముసల ప్రసక్తి ఉన్నది. పురావస్తుశాఖ వారికి లోథాల్ సేకరణలలో లభించిన మాతాదేవి రూపం సన్నికల్లు పౌత్రము పోలిక. గార్భిణి, ఉబ్బాఖల - పొత్కొం శిశురక్షణ సంబంధమున్నది. శిశువు ఉయ్యాల, మంచంపై లేనప్పుడు శిశువు స్థానంలో పొత్కొం ఉంచడం తెలుగునాట స్త్రీల ఆచారాల్లో ఉన్నది. వధూవరులు - సన్నికల్లు స్పర్శ ఉండనే ఉన్నది. సృష్టి - వంశవ్యాప్తి సంబంధం నమ్మకమట - అదే యోనిలింగ భావం అన్నారు. చీనావారి లింగరూపం రోకలిబండ. బండలు, పొత్కొలు, స్తంభాలు ఇవన్నీ జీవచిహ్నాలు. కొందరికివి దేవుళ్ళయితే మరి కొందరికి అమ్మవార్లు.

స్థాణు, స్తంభ విశ్వాసం వంటిదే అమ్మవారి రూపం చెట్టు. బాబిలోనియా ముద్రికలపై జీవవృక్షం - పార్శ్వాలలో ఆసీనులైయున్న వారిమధ్య నిటారుగా నిలచిన పాముున్నదట. ఈ లెఖను పర్వతం, పాము, స్తంభంవలె చెట్టుకూడా సృష్టి చిహ్నము. హిబ్రూలు తోట, అస్సీరియనులు తదితరుల వృక్షపూజలు ద్విలింగ భావం - విడివిడిగా దేవి, దేవుడు. ఫినీషులు, కనానీయులూ చెట్లు పూజించారు. అనేక దేశాలలో, మతాలలో దేవీ దేవులను పర్వతాలపైన, వృక్షమూలాన పూజించిన చరిత్ర - నేటికీ అదే ఆచారం అంతటా ఉన్నది. అరేబియా మాతాదేవి అల్ ఉజ్జా రూపం ఆరాముట. మక్కాలో అర్ధామూర్తి (కాబా) స్థాణువు.

పర్వత శిఖరాల పోలికలలో నిటారుగా ఉన్నవీ, ఎత్తైన చెట్లు - తుమ్మ చెట్లువంటివీ కొన్ని దేశాలలో పవిత్రము. అమ్మవార్లు చెట్లక్రింద ఉన్నట్లు, మూడు చెట్లు - పురాతనాచారం నేడూ ఉన్నది. సృష్టి - కృషి సంబంధం దేవీ దేవులకు చెట్లు పవిత్రము - వారి రూపాలు - గిరిజుల దేవదేవుడు ఓక్ చెట్టు - దేవి దేవమాత రూపాలలో ఒకటి స్తంభం - స్థాణువు. ఈజి, లక్ష్మి వంటి వారితో పూలు, కంకులు - ఈజిప్టు ఈజికీ భూదేవికీ అత్తి, రావి చెట్లు పవిత్రము. ఇతర దేశాలలో కూడా కొబ్బరి, తాడి, ఈత, ఖర్జూర పోక వంటి చెట్లు పవిత్రము.

పర్వత చలన శక్తి పాము నమ్మకం పోలిక పాదపశక్తి పాము. బెంగాల్ నాగమాత మనసాదేవి పూజలలో కుంకంబొట్లు పెట్టిన కుండలు చెట్లక్రింద పెట్టడం రక్త - నరబలి పరిత్యాగమ్నాయం అంటారు.

జన విశ్వాసాలలో విశ్వవ్యాప్తంగా చెట్లు, పాములు ద్రవసంబంధం నేటికీ గుడులూ, నాగబంధాలూ చెట్లక్రిందా, తోటలలో ఉన్నాయి. సృష్టి - వంశవ్యాప్తి కృషిపరంగా ద్రావిడులు తిరుహలసాణులు, శకాంక చూడామణులు, ఫణిముండనులు అదే భాష వారితో - వారి శరీరాలతో మొక్కలు. అలంపూరు రేణుక భుజాలపై ఆకులు, మధుర మీనాక్షమ్మలో మూర్తి భుజాలపై మొక్కలు - ఈజిప్టు మహోక్షనిత్ దేవి తలపై మొక్కలు. అరేబియా ఆచారం ఖర్జూరపు చెట్టుకు స్త్రీ దుస్తులు, ఆభరణాలు తగిలించి పూజ. మన ఇలాదేవి చేతులు,

ముఖంలో ఆకులు, రెమ్మలు - ఇళాదేవినీ సరస్వతీ అన్నారు. ఋంగ, కుశానుల నాడు అమ్మవారి శీర్షాలంకారాలు ఆకులు - చెవి పోగులలో ఆకులు - తమిళనాడు స్త్రీల చెవికమ్మలలో తాటాకు. తాళపత్రధారణ వితంతువులకు నిషిద్ధము. నేడూ స్త్రీ ఆభరణాలలో ఆకులు, కాయలు, పువ్వులు పోలికలు.

శ్రీఫల - బిల్వ - మారేడు, ఈత, పోక, ఖర్జూరపుచెట్లు, పనసచెట్లు వగైరా అమ్మవారికి ప్రీతి - వైదిక సాహిత్యంలో ఓషధీ - వనస్పతీస్తుతి - "అథర్వణమ్"లో అరుంధతి యే ఓషధి - ఓషధులు ఆకాశదేవుడు భూదేవి సంతానం- సుమెరు గాథలలో భూ - జలదైవాల సంతు అదే పోలిక.

అరేబియా, ఈజిప్టులలో చెట్లు పవిత్రం ఈజిప్టు దేవదీపుడు చెట్టునుండి పుట్టెను. మరికొన్ని దేశాలలో పోలిక గాథలున్నవి. సంతానార్థుల వృక్షపూజ అశ్వత్థ ప్రదక్షిణలున్నవి. చెట్లకు పెండ్లి ఆచారలున్నవి. ఓషధులు తల్లులు, అమ్మవార్లను నదీ పర్వతాలతో కలిపి స్తుతించుట పవిత్ర సాహిత్యంలో ఉన్నది. సంతానార్థులు చెట్లకు బలి ఇచ్చే ఆచారం 'సుహిత'ల నాటికున్నదట. హరప్ప శిధిలాల్లో నగ్నస్త్రీ గర్భంనుండి మొక్కలు - (పద్మనాభ) - భూమాత గూర్చిన నమ్మకము. గుప్తయుగపు శిల్పంలో అమ్మవార్ల కంఠాలనుండి మొక్కలు మొలచుట అదే పోలిక - వీటన్నికికీ క్షేత్రం, యోని, తల్లి భూమి అనే భావము. ఐతే ఆకాశ దేవుళ్ల (వాన - సూర్యరశ్మి) సందర్భంగానూ ఈపోలికలున్నవి. వేదయుగం కన్న పురాతన కాలాన ఆకాశ పితృదేవుడు సూర్య - శివ: రవి - రుద్ర. ఆకాశదేవుడే పర్జన్య, పుషువ, వృషా, హరిహయ, ప్రాచీనబర్హి - పర్జన్య వరుణ - వాన (బీజం) భూమి (యోని, క్షేత్రం) పై మొలకలెత్తుట - ప్రకృతి సహజమైన ఈ సంఘటన యే వావి వరుసలు, దాంపత్యం వగైరా నమ్మకము - మన పవిత్ర సాహిత్యంలోనే గాదు, ఈజిప్టు ఇతర దేశాలలోనూ మాతుర్దిధిషు, శ్వశుర్జార దేవుళ్లు - వావి వరుసలు - విశ్వాసాలు సూచించేది భూసంబంధం - పశుపాలకదశ, దక్ష - అదితి, శివ -పార్వతి వగైరా.

అసత్ (ప్రకృతి) నుండి సత్ (సృష్టి) నమ్మకం ఇతర దేశాలలోనూ ఉన్నది. అలానే స్వయంభూ, స్వయంగర్భ, స్వయంప్రసూత, సద్యోగర్భ నమ్మకాలున్నవి. మన అంధకాసురవధ ఆదిశక్తి పోలిక ఈజిప్టు సు (నున్) ఆమె సంతానం -

అదితీ అష్టపుత్రా పోలిక. కొన్ని దేశాలలో అమ్మవార్లు ఆకాశదేవిలు, దేవుళ్ళు భూదేవులుగా ఉన్నారు. మన నేశంలో అమ్మవార్లు భూ సంబంధం కాని దేవుళ్ళు చేసిన పనులూచేసారు. కొందరు కామరూపిణులు. ఇతర దేశాలలో అమ్మవార్లు స్త్రీలు, పురుష రూపాలూ ఉండెను. అమ్మవార్లు పేరిటి పురుషులు, దేవుళ్ళ పేరిటి స్త్రీలున్నారు. వేడి (ఆకాశం - సూర్యరశ్మి), తడి (భూమిపై నీరుమట్టి) సంయోగ కారణంగా సృష్టి - ఈభావాన్ని బూతుగా, పవిత్రంగా రకరకాలుగా కథలూ, కల్పనామూర్తులు - "గుడీ గుంపా" లో కొంత వ్రాసాను. "మోక్షకుణ్డమ్" లో విపులీకరించ గలను.

వృక్షపూజ చెట్టుక్రింద రాయి - శాక్తేయం, దుర్గా పూజ, మాతాదేవి అనుకున్నట్లే పితృ భావమూ ప్రకటించారు. ఐతే ఈ పితృ భావంలో రాళ్లు మాతృ భావం శిలలకన్న పెద్దవీ, నిటారైనవీ, స్తంభాలూనట. బౌద్ధయుగంలో యక్షిదులు, తత్పూర్వం ఓషధిలు తరు కోటవాసులు అన్నట్లే ఆదిములో చెట్లపై ఉండే కందిరీగలు, తేనెటీగలు వంటివికూడా వృక్ష శక్తులనే నమ్మకము. ఈకీటకాలు ఇతర దేశాలలో చాంద్రి ఆర్టెమిస్, భూమి డీమాతర్, ననయా రూపాలు, వారికి పవిత్రం అనే నమ్మకము. పవిత్ర సాహిత్యంలో భూమినే మధుమక్షికా, భ్రామరీ అన్నారట. దుర్గ మరోపేరు భ్రమరీ - శ్రీశైలందేవుని దేవి భ్రమరాంబ వృక్ష సంతానవ్యాప్తి (పుష్పోది) కీటక ప్రయోజనాలు. ఓషధీ - మధుమతీ - చెట్టు మాధ్వీ. వనస్పతి మధుమాన్ చెట్లపై కీడు, మేలుచేసే శక్తులు - ప్రేత నిలయం భావాలకు అర్థాలు చెప్పవచ్చును. ఆధునిక హేతువాదులు కొందలు హేళనమాని గతకాలపు నమ్మకాల కొణాలు వెదకాలేగాని బూతులనడం సరికాదు. యజ్ఞాల్లో మధు, ఘృత, సోమ, పురోడాశ - ముఖ్యమట. సుమెరియనులు వంటకం (పురోడాశ), ఆసవం (సోమ), తేనె, వెన్న, తైలం వాడేవారట. సునాసీరు (ఇంద్ర) నకు 'తైపు' చేయడానికి యవాశిర మధువు అర్పిస్తే ఈజప్టులో యవసారా పోసేవారట. తేనె బ్రహ్మచారులకు నిషిద్ధం - అమ్మవార్లకు పవిత్రం - పైవస్తువుల్నీ పశువులు, పంటనుండి సేకరించినవే.

ఆకాశ దేవుని చలనశక్తి సూర్యుడు భూభర్తగా భావింపబడెను. సూర్యునికీ నమ్మకాలలోనే గాక ప్రాకృతికంగా వృక్ష సంబంధం ఉన్నది. సూర్యరశ్మి - వేడి

సృష్టికర్త. ఆదిమజాతి (ఆస్ట్రో ఆసియాటిక్) నమ్మకాలలో సూర్యుడు ఆకాశ నేతర్రిము. వైదిక క పర్రిజాపతీ, ఈజిప్టు సౌరదేవుడు క. ఈజిప్టు దైవాలు, పర్రిభువుల కిటాలపై ఫణి చిహ్నం సూర్యుని జ్వాలానేతర్రి భావం - అంబక త్రయ్యంబక - ఫాలనేతర్రి - శివ. రేణుకకు, దక్షునకు, గజాననునికీ తలలు అతికిన కథపోలిక ఈజిప్టుదేవి ఈశికి గోశీర్షం అతుకుట - ఈజిప్టు శిబు (శివ) వృషభరూపుని భార్య హథోర్ గోరూపిణి - వీరి కొడుకు సౌరదేవుడు. సౌరారాధనలలో - పారసీక మిత్రారాధనలలో పాములుండెను. గ్రీకుల అగథోదీమన్ సర్పరూపి - మెక్సికోలో సూర్యునికి నరబలి ఉండేది - పాములవలె మెలికలు - వంకర్లుపోయిన పనిముట్లుతో గొంతుబిగించేవారట. డూర్యిఓన్స్ ఆరాధనలు హింసాత్మకమట. అమ్మవార్లకూ సూర్యునికీ మత్స్య సంబంధం ఒకనమ్మకము. సూర్యునీ మహామాతగా పూజించి నరబలి ఇచ్చేవారు. మహామాత పుంభావం అగ్ని, సూర్య, యమ. మొదలగువారు. అదితి ఆకాశభావంలో ఆమెయే సూర్యుడనే నమ్మకము. అరేబియా మహామాత సూర్య - జపాన్ సూర్య మహామాత అమాతెరసుకు నరబలి ఉండేది. సిరియన్ మహాదేవి సౌరం - వైదిక అదితి అంతేనట. దుర్గ వైరోచనీ సూర్య / అగ్నిపుత్రి. రహుమారీదుర్గ సూర్య వలయ (బింబ) మధ్యస్థ - శాక్తేయ మాతాదేవి అదే భావనలో పర్రిభాదేవి. శివ అర్ధనారీశ్వర, ఇతర దేశాలలో మహామాతలు స్త్రీ పుంభావ మూర్తులు - వైష్ణవంలో విష్ణుపాదాలు - ఎడమ పాదంపై స్త్రీపరమైన నెలవంక, కలశం, త్రికోణం విల్లు. గోష్పాదం, మత్స్యం, శంఖం - కుడిపాదంపై పుంభావపు అష్టకోణ, స్వస్తిక, చతుర్ర్ది, చక్ర్ర్ది, ధాన్య, అంకుశ, పతాక, వజ్ర్ర్ది జంబు - చిహ్నాలలో నిలుపుగీత ఒకటి. సృష్టి - వంశవ్యాప్తి, పృథ్వీతంత్ర్ర్ది - ప్రాకృతికమైన అశక్తి పూజ అతిపురాతన మతము - అదే సౌర, వైదాలలో ఉన్నది. రవిచంద్రులను స్త్రీలుగా, దంపతులుగానూ భావించారు. గిరిజన విశ్వాసాల పోలిక.

నరుని నాగరికతా గాథలో ఆహారాన్వేషణదశ (నాగులో, ఆరణ్యకులు) - పురాతను పాము, చెట్లు పర్రిసక్తి. ఆదిలాబాద ఆరణ్యకుల నాగోబాజాతర సుప్రసిద్ధము. అశ్వమేధం శ్లోకాలలో నరుని తరుశాఖావాసమున్నది. చెట్లకర్రింద కాపురాలు నేడూ ఉన్నవి. చెట్టు రక్షణోగాదు చెట్లపైకెక్కి దూరదర్శన, మారణ క్ర్రియలూ అనుకూలమైనది. సృష్టి - వంశవ్యాప్తికి పెట్టింది పేరు చెట్టు - చరాచర

ప్రాణులకు బహుళ ప్రయోజనకారి చెట్టు – పవిత్రత – ఒకనాటి మానవుని కృతజ్ఞత.

బుద్ధి రాజవంశ కులదేవత, ఒకరాణిని రక్షించిన ఆశాపూర్ణదేవి రావిచెట్టు నుండి 'పుట్టెను'. బౌద్ధులనాటి తరుకోటర నివాసభావం నేడూ అరణ్యకులలో ఉన్నది. వారుణీదేవి కదంబ తరుకోటరవాసిని. పురీ (ఒరిస్సా) ఏకాదశీదేవి కోటరవాసిని. ఆటవిక జాతులలో డైవాలు, శక్తులు తరుకోటరవాసులనే నమ్మకమున్నది. కడిమిచెట్లు నరులకనేక విధాల ప్రయోజనకరము. కదంబుబ (దేవక) సాంకేతిక – పవిత్రవృక్షం – హరిప్రియా. హలిప్రియుడు రైతు. జీవచిహ్నంగా వృక్షనిత పృథ్వీతంత్ర – అధికోత్పత్తి – రక్షణ భావాలలో బహువురా తన ఆరాధ్యమూర్తి సంబంధం ఉన్నది. ఆహారోత్పత్తి కృషి స్త్రీ ప్రాధాన్యత నశించినా, బ్రాహ్మణ్యం కర్తృ, వర్తక, తంతు తధాంగాలు – కర్మకాండ పెంచినా పొలంలో నిలువురాట నిల్చి పూజించే ఆచారమున్నది. వివాహపేదిక – చెట్టు కొమ్మతెచ్చి నిల్పే ఆచారం – రెండూ పృథ్వీతంత్ర విశ్వాసాలే. స్తంభాలు, లింగాలు, దీర్ఘమేఢ్రుని దిష్టిబొమ్మలు – శిష్టుల ఇంద్రధ్వజోత్థాపన, ఆదిలాబాద గోండుల గడకర్ర, లంబసింగి ప్రాంతాలలో పెదురుగడ అమ్మవారు, ఓరుగల్లు సమ్మక్క, విజయనగరం పైడితల్లి జాతరలో ఎత్తైనకర్రా, గజపతినగరం సిడిమాను – ఇవన్నీ ఆదిమజనాచారాలు – అధికోత్పత్తి, ఇతోధిక రక్షణకోరే విశ్వాసాలు. హింసాత్మకారాధనలుండేవి.

జనజీవన గాథలలో వృక్షపర్యవేయం చాలా ఉన్నది. హిందూ పవిత్ర సాహిత్యంలో కొన్నిచెట్లకే ప్రాధాన్యత. సింధు శిధిలాలలో రావి ఆకులున్నవి. తాంత్రికంలో రావిచెట్టు బృహద్బ్రహ్మాలయమట – ఆచెట్టుకిందే శివుడు. అమ్మ వార్ల సంబంధం ఉన్నట్లే ఊర్ధ్వమూల రావి విష్ణురూపం అన్నారు. విష్ణు అశ్వత్థ, శివ వట, బ్రహ్మ పలాశ అన్నారు. విష్ణు వటపత్రశాయి. అశ్వత్థ భాగ్యదాయి సంసారవృక్షం అంటూనే బ్రహ్మరాక్షసునికి ముడిపెట్టారు. ఔషధ – చికిత్సగుణాలున్న ఖదిర (చంద్ర), విభీతక (తాంద్ర) పెంచరాపన్నారు. తాళవృక్షయా అన్నాపేగాని ఉపయోగాలలో 'కల్పవృక్షము'. పలాశ (కింశుక, మోదుగ) పేరిటి వాళ్ళయ్యిందురు. పెలాస్జియన్స్. కంటికింపైన పూలు – సమిధలుగా ఉపయో

గించినందునే మో పర్శస్తం, శివునికి పవిత్రం అన్నారు. ఉదుంబర (మేడి) పర్శస్తం అన్నారు. నవదంపతుల భుజాలపై కాది.

ముఖలింగ - నగరికటకం త్రికళింగాంతర్భాగం - గోకర్ణ క్షేత్రం మధు కళింగ, మహేంద్రాచలం - ఇచట మధుకేశ్వరుడు ఇప్పచెట్టునుండి పుట్టినట్లు చోడ గంగు శాసనము. క్షేత్ర మహాత్మ్యంలో ఇప్పచెట్టుతో బాటు శబరు లున్నారు. గుడి ఎదుటి గోడపై నున్న శిల్పాన్ని ఇప్పచెట్టు పడగొట్టుచున్న సవర నాయకుని కథగా భావించారు.

తొలి గాంగులనాటి వరాహ మిహిరాచార్యుని వివరణ - ప్రతిష్ట చేసేవారు వాడదగిన దారువులు - బ్రాహ్మణులు దేవదారు, చందన, శమి, మధుక; క్షత్రియులు అరిష్ట, అశ్వత్థ. ఖదిర, బిల్వ; వైశ్యులు జీవక, ఖదిర, సింధుక, స్యందన; శూద్రులు తిందుక, కేసర, సర్జ, అర్జున, ఆమ్ర, సాల. తొలిగాంగులు బ్రాహ్మణులన్న పరిశోధకులకీ విషయం గుర్తు లేవనుకుంటాను. తొలగాంగులు (గోకర్ణస్వామి) ప్రతిష్టించారనే ఆధారాల్లేవు. కాగా శాసనాలలో - మహాత్మ్యం లో మధుకేశ్వరుడు స్వయంభువు. కాబట్టి ఎవరూ ప్రతిష్టించలేదు. క్రీ॥ శ॥ 10-వ శతాబ్దం - మారంజమూరు శాసనం - ఆ ప్రాంతాలలో యుద్ధాలు. క్రీ. శ. 11-వ శతాబ్దంలో చేది యశఃకర్ణదేవుని దండయాత్ర - ఆ కాలానిదే గుడిలో శాసనం (క్రీ॥శ॥ 1058) మధుకేశ్వరుడన్నది. పూర్వ శాసనాలలో దేవుని పేరు తెలియనందున ముమ్మడి వజ్రిహస్తదేవ పాలన ఇరవయ్యేట గోకర్ణ స్వామిని మధుకేశ్వరుడన్నారా?

మధుకేశ్వరుని ఆకారం తొరగ్రిగల మాను. చెట్టు బెరడు పోయినచోట ఆ విధంగా ఉండుట రహదార్ల ప్రక్కల్లో చెట్లు - చూడుడు. ఈమాను ఇప్ప చెట్టుదో - కాదో చెప్పలేము. డా॥ కోశాంబి వ్రాసిన జాబులలో ఇదే పోలిక స్థాణుపులు ఆరిఘర్ - కోశాం ఇనాం రహదారితో ఉన్నట్లు, క్రోటాడులుగా జనులుపయోగించినట్లు, పురావస్తుశాఖవారు సురక్షితం జేసినట్లున్నది. మధుకేశ్వర మూర్తి శిలాకాఠిన్యమొందిన మాన్సిను అనిపించును. భూమిలో బొగ్గు కొన్ని శతాబ్దాలకు వజ్రంగా మారినట్లే మానులు శిలాకాఠిన్యం పొందటం పరిశోధకు లెరుగుదురు. ఈ మూర్తి పైభాగం (తల) లింగం, వట్టువ వగైరా కాదు. అర్చ

కులొకప్పుడు పేచీ పడి పాడు చేశారంటారు. అలంపూరు బాదామీ చాళుక్యుల నాటి బ్రహ్మేశ్వరాలయంలో లింగం కథ - పరుశవేదికై అలా చేసారంటారు. వజ్రియాన బౌద్ధనాటి కథ ఉన్నది. కళింగలో ఈ తాంత్రిక సాధన క్రీ.శ. 8-వ శతాబ్దంలో ప్రారంభమట. ఇంద్రభూతి, సోదరి లక్ష్మీకర పిమ్మటివాడు విరూపాచార్య - శైవద్వేషి - మహాత్మ్యలు - త్రికళింగ రాజధాని (ముఖలింగం?) లో శివదూషణ సహించని రాజు బలవంతంగా అతనిచే ప్రొక్కించ జేయగా లింగం, ప్రతిమలూ - బీటలు - ముక్కలైనవట. ఆ రాజు పేరు ఇంద్ర. పూరీ జగన్నాధాలయ గాధ ఒకటున్నది. తాంత్రికాచార్యులలో జ్ఞానమిత్ర అచట అవమానింపబడిన కారణాన జగన్నాధుని కాలుచేతులు మాయమయ్యేనట. భువనేశ్వరంలో పురాతనం క్రీ.శ. 7-8 శతాబ్దాల మధ్యకాలానిదనుకునే పరశురామేశ్వరాలయంలో దేవుడు లింగం, స్థాణువు కాదట - చతుర్భుజుడు.

తరుకాండం పోలిన మధుకేశ్వరమూర్తి ఏదైనా బౌద్ధ శిధిలానిదా అనే సందేహానికి సమాధానం లభించదు. పెనుక పెనంవంటి దున్నదట - ఆరణ్యకుల బలిపీఠం అనలేము. ఆ పెనం గొడుగుభాగమా? ఈ గుడి ఉత్తర ప్రాకారపు అష్టభుజాదేవి, గుడియెదుట గోడమీద శిల్పం బౌద్ధమనిపించును.

ఈ గుడిపెనుక నదీతీరాన సాతవాహనులనాటి శిధిలాలు పురావస్తుశాఖవారు కనుగొన్నారు. బహుపురాతనాచారం - రాజధాని నదీతీరాన ఉండుట, అదే పత్తక కేంద్రమైన వైనం వున్నది. ఆ కోటకు తూర్పున శిలాస్తంభం నిల్పేవారట, పూజించేవారట. ఆ స్తంభం శిధిలం కాగా మిగిలినదా మధుకేశ్వరమూర్తి? డా॥ రాయప్రోలు సుబ్రహ్మణ్యంగారు కూడా ఇది జయ/యూపస్తంభం కాదు, శిలాకాన్యత పొందిన తరుకాండం అన్నారు.

గ్రాంథస్తులు 'ముఖం' అనేది బెరడు లేనిచోటు కాబట్టి ఈ అర్చామూర్తి శిలా కాఠిన్యమొందిన తరు కాండం అనక తప్పదు. తొర్ర, బెరడు లేనిచోట అతి పురాతనమైన ఉభయలింగ - అర్ధనారీశ్వర భావమా? ప్రకృతి + పురుష; యోని + లింగ చిహ్నం అయ్యుండునా? చూడో కన్నా?

మధుక జనకాదీశ్య - మధుకేశ్వర అన్న చోడగంగు కన్న బహు పురా

తన కాలానిది మధుకేశ్వరమూర్తి. మధుకలింగ అనే ప్రాంతీయనామం కారణం ఇప్పచెట్లు అయ్యుండును. మధుకేశ్వరమూర్తి మధుక తరుకాండమా?

ఆరణ్యకులలో ఇప్పచెట్టుకు ప్రత్యేకత ఉన్నది. పాండవులు ఆయుధాలు జమ్మిచెట్టుపై ఉంచారు. గిరిజనులు పవిత్రంగా భావించేవాటిని ఇప్పచెట్టుపై దాచె దరట. వారి నిత్య జీవితాలలో ఐహికాముష్మికాల్లో ఇప్పచెట్టు ఉన్నది. గిరిజనులలో అపరకర్మ చేసేది కొడుకుగాదు, మేనల్లుడు. మాతృ స్వామికాన్ని సూచించే ఆచారము. చనిపోయిన వారిని ఇప్పచెట్టుకు ప్రేలాడదీయడం, ఇప్ప చెట్టుకిందఖననం చేయడం, ఆ చెట్టుకిందనే అపర కర్మలు పూర్తిజేయడం, ఆచోట నిలువురాట, రాయి పాతడం గిరిజనాచారము.

ఇప్పచెట్టు గిరిజనుల ఇంద్ర, వాయు, వానదేవుడు, పంటదేవుడు - చెంచి, భీమ - భీముల్. హిందూమత పరిభావంలో ఈ భీముడు పాండవ భీముడై పత్నిని ద్రౌపది అంటున్నారు. ద్రౌపది (కృష్ణ) పరిశోధకాభిప్రాయము ఒక నాటి మాతాదేవి. వీరి భీముని రూపం ఇప్పచెట్టు, ఇప్పస్తంభము - నెమలి ఈకెల అలంకరణ. ఇప్పచెట్టు ఆకులు జీడి (ముంత) మామిడి ఆకుల పోలిక. కాయలలో పప్పు జీడిపప్పు పలుకుల పోలిక కోలగా ఉండును. ఇప్ప కలప శ్రేష్టము, విలువైనది, బరువైనది, గట్టిది. చెట్టు చాలా ఎత్తుగా ఎదుగును. మాను నేరేడు, మామిడి మానులంత 'వలం'గా ఉండును - ఈ లెఖను ముఖ్యంగు గుడియెదుట గోచమీద శిల్పంలో చెట్టు ఇప్ప అనిపించును.

భద్రాద్రి రాముని భక్తులు ఇప్పపూలు ప్రసాదం [illegible] నిత్య జీవితాలలో ఇప్పచెట్టు గిరిజనులకత్యంత ప్రయోజనకరి. [illegible] ఇప్ప పూలు తినదగినవి. మహాత్మ్యంలో సవతులు ఇప్పపూలమ్మి ఉదరపోషణ - గిరిజనులు ఇప్పపూలు విక్రయము. గింజలు [illegible] దీపములు కొన్ని రకాల మద్యాలు (సారా) వారుణి కడిమిచెట్టునుండి, [illegible] కొబ్బరి చెట్లనుండి - ఇప్పసారా చాలా 'కైపు' కలుగుటట. ఈ సారా గుణం కారణంగావచ్చును ఇప్పనే మొహువా అన్నారు. మోహనకర గుణము. ఒకప్పుడు గోదావరీ ముషికుల్యా మధ్య ప్రాంతాన్ని మోహనీ అన్నారట.


V.R. NARLA MEMORIAL LIBRARY (V.R.I.) D.P.R.I. Acc. No.

శ్రీ భీమేశం - కొందరు పరిశోధకులూ ముఖలింగేశ్వర వ్యుత్పత్తి - మొహవలింగ ఉరియా. ఉచ్చారణలో మొహలింగ - చివరికి ముఖలింగ ఐన దనడం లింగానికి ముఖమున్నదన్నంత నిజము. ఒడ్డిరాజులుగా పరిగణింపబడిన కళింగ రాజులు - కపిలేశ్వర గజపతి కాలపు శాసనాలలోనూ మధుకేశ్వరుడనబడెనేగాని ఈ ఉరియా ప్రసక్తి లేదట. ఓడ్రుల ఉచ్చారణగా తోచదు. ఈ పార్శ్వం మధు కళింగ. ఇప్పచెట్టునుండి పుట్టిననే నమ్మకంలో మధూకలింగ అక్షరాలలో ధూ పోతే మకలింగ నెవరో 'సంస్కరించి' ముఖలింగం జేసారా? గుడి శాసనాలలో మధుకేశ్వరుడు కలింగదేవ, త్రికలింగదేవ. త్రికళింగ - జనసామాన్యంనోట త్రి మూడు సంఖ్యాభావంలో ముక్కలింగ - చివరికి 'గీర్వాణించకం'లో ముఖం, ముఖలింగగా మారెనా? ఏదైనా ఇప్ప గిరిజనులకు పరమ పవిత్రము. ఇప్పచెట్టు గవర్నమెంటు ఆస్తి. కళింగరాజుల నాడు ఆత్మ, మధూక వృక్షాలు రాజుల స్వంత ఆస్తి -


ఆరణ్యక భాషలెరిగినవారు తిర్, సిర్ శబ్దార్థులు పరిశీలించాలి. త్రి, సిర్రికాదు.




సవరణ : పేజీ 129 కళింగదేవ శీర్షికలో ఆకాశమునుండి రాలిన శిలగా చదువ గోరెదము.




No. 46




No. 47




No. 48



No. 49



No. 50



No. 51



No. 52




No. 53



No. 54




No. 55




No. 57


No. 56




No. 59



No. 58



No. 61




No. 60



No, 62




No 63



No. 64




No. 65




No. 66




No. 67




No 68



No. 69




No. 71




NATIONAL ARCHIVES OF INDIA
D.P.I.
Acc. No. 2070




No. 72




No. 73




No. 74



No. 75




No. 76




No 77




No 78




No. 79



No. 80



No. 81



No. 82




No. 83



No 84




No 85




No 86




No 87




No. 88



No. 89



No 90



No. 91

కలింగాన కాలానితే....

కళింగాన కాలు పెట్టినవారు ప్రాయశ్చిత్తం చేసుకోవాలని ధర్మసూత్రీకారులు 'శాసించారు'. ఇండియా చేరిన ఇండో యూరోపియన్‌ల్లో తొలితండా హి త్తీలని పరిశోధకాభిప్రాయము. వీరు అనటాలియా (టర్కీ) ప్రాంతీయులు. ఇనుము కరగించుట, ఉపకరణాలు చేయుట, గోప్యంగా కాపాడుకున్నారట. ఖాబిలన్ (టర్కీ) రాజులు. పిమ్మట వచ్చిన తండ్రాలు, పాతవారు, ఆదివాసులు సింధు - రావీ ప్రాంతీయావాసంనాడు మారారు, పరస్పరం పోరాడారు. భారతీయులుగా మారిపోవుటలో దేశీ జనాచారాలు పాటించుట - చివరికి గంగానదీ ప్రాంతాలకు చేరేటప్పటికి మేధావులైనారట. తూర్పుకు వ్యాపించక పూర్వం వీరికి కీటక (మగధ) అపవిత్రభూమి. వారి స్థిరావాసంతో పిమ్మటి కాలానికీ ప్రాంతం ఆర్యావర్తానిదైనది. అంతకు ముందీ ప్రాంతాలలో ఉన్నవారు ఆదిమ జాతివారు, తమ కర్మకాండల పాటించనివారు, మహోమతంవారు, విభిన్నాచారాలవారు.

కళింగ జనులు ఆదివాసులు. పిమ్మట అంగరాజ్యనుండి జైనబౌద్ధాల వ్యాప్తి. బ్రాహ్మణ్యానికి నాటి కళింగ పాపభూమి. గుప్తయుగంనుండి బ్రాహ్మణ్యం బలపడుటతో వారి దైవాలు కళింగ జనోద్ధరణకై వెలయటం, పురాతుల జేయటం కథలు, మహాత్మ్యాలు. నాటినుండి గంగాన్వయుల నాటి వరకు ఇతర రాజ్యాలనుండి రాజులు బ్రాహ్మణులను రప్పించి, దానాలు ఇచ్చి స్థిరనివాసులజేయుటలో 'పునీతం' సర్వతోముఖాభివృద్ధి అనిపించకపోము. బ్రాహ్మణ్యం బౌద్ధంచే ప్రభావితమై తమ మేధను ప్రజాక్షేమంకర కార్యాలకు వినియోగించారనాలి.

మత సాహిత్యం బట్టి జైనం, పిమ్మట బౌద్ధం కళింగ జేరాయి. చారిత్రికంగా అశోకుని దండయాత్రానాటికే కళింగలో బౌద్ధమున్నది. ఖారవేలుని నాటి జైన క్షేత్రాలు ఒరిస్సాలో ఎక్కడేమో. ఖండగిరి పర్వతము. కొరాపుట్టి జిల్లాలో ఇటీవల జైన ప్రతిమల కనుగొన్నారు. కళింగ, కొనోద్య, ఉత్కళ (ఉద్ర) కలసిన కళింగలో మూడో ప్రాంతాన్నే బౌద్ధమెక్కువ అనిపించే ఆధారాలున్నవి.

కళింగ శాసనాలలో బౌద్ధంతో పోల్చిన జైనప్రసక్తి తక్కువట. కొన్యోధ శైలోద్భవ ధర్మరాజు మానభీత (క్రీ.శ. 695 - 735) రాణి కళ్యాణీదేవి భూదానము. పోసు వంశీయులలో జైనాన్ని పోషించినది ఉద్యోత కేసరి. విజయనగరం దగ్గర రామతీర్థం వేంగీచాళుక్య విమలాదిత్యుని నాటికి (క్రీ.శ. 1020) జైనక్షేత్రము. అది బౌద్ధక్షేత్రం అనే వాదమూ ఉన్నది. గంగాన్వయుల నాటి శాసనాలు - చోడగంగ తండ్రిపేట భోగాపురాన రాజరాజజినాలయం - కూనపనాయకుని భూదాన శాసనము.

మౌర్యయుగపు అమిత్ర తోసలి, తోసలి భువనేశ్వర్ దగ్గరి శిసుపాలఘర్‌గా పరిశోధకులు గుర్తించారు. ఉత్కళ, ఉట, ఉచ, ఉడ్డ, ఓడివిశ రాజ్యాలో బౌద్ధం బహుళవ్యాప్తమనిపించును. చీనాయాత్రికుని రాకనాటికి ఉడ్రరాజ్యంలో వంద సంఘారామాలు, వేయిమంది భిక్షులుండిరట. పుష్పగిరి (పుష్పగిరి) విహారం స్తూపానికేవో మహోత్మ్యాలుండెనట. దీనికి వాయువ్యంలో మహాక్షేత్ర (ఉదయగిరి) ముండెనట. నాటి చరిత్రలో (చరిత్రపురి) బౌద్ధక్షేత్రం, వాణిజ్యకేంద్రము - పురీ జగన్నాథము. నాటి దక్షిణ కోసలాధిపతి క్షత్రియుడు, బౌద్ధుడునట. నాటి కొన్యోధలో బౌద్ధ విరాదకణ కారణం క్రీ.శ. 7 - 8 శతాబ్దాలలో శైలోద్భవులు బ్రాహ్మణ్యాన్ని పోషించుటే. హ్వాంగ్‌నాటికి కళింగలో పది సంఘారామాలు, వందమంది భిక్షులుండి 50 దేవాలయాలున్నవట. ఈ లెఖను కొన్యోధ, ఓడ్ర రాజ్యాలలో (ఒరిస్సా) కన్న ఎక్కువగా కళింగలో బౌద్ధం వరించెను. లేదా ఆ క్షేత్రాలు హీనయానక్షేత్రాలుగా మార్చబడెను. ఒక స్తూపం కేవులోనున్నవారికి కనిపించును, దీనికి వాయువ్యంగా మహా సంఘారామముండెనని హ్వాంగ్ చెప్పిన విషయాలు కళింగభాగం, ఒరిస్సాలోని త్రికళింగ అన్న శ్రీకాకుళం, విశాఖ ప్రాంతాలకూ వర్తించును. కళింగపట్నం దేవునకు సాలిహుండా కనిపించును. సాలిహుండా క్రీ.శ. 7వ శతాబ్దం వరకూ నిర్జనం కాలేదు. గంగాన్వయులనాటి శాసనాలలో (శ్రీకూర్మం) ఈ క్షేత్రనామం ముండపర్రు, సాలిపెండాము. పురావస్తుశాఖరివాచట హీనయాన, మహాయాన, వజ్రయానాల గుర్తించారు. శ్రీకాకుళం, విశాఖ జిల్లాలలో సంకరం (సంఘారామం) బొజ్జన్నకొండ, గురుభక్తకొండ - ఇటీవల తొట్లికొండ, మరోచోట, హీనయాన, మహాయాన, క్షేత్రాల కనుకొన్నారు. సర్వసిద్ధి, సింహాచలం, భీమునిపట్నం,

శ్రీహర్మ్యం, ముఖలింగం, సిద్ధాంతం, మందసా వగైరా ఒకప్పుడు బౌద్ధక్షేత్రా లనే సందేహము.

ఒరిస్సాలో పురీ, భువనేశ్వరాలు ఒకనాటి బౌద్ధక్షేత్రాలు - వీటికెగువ, మహానది ఆవల బౌద్ధక్షేత్రాలు, శిథిలాలు చాలా ఉన్నవి. సమకాలిక కళింగ గాంగుల శాసనాలలో బౌద్ధంగూర్చి ఏమీలేదు, కాని నాటి ఉత్కళాధిపుల శాస నాల్లో బౌద్ధ ప్రసక్తి ఉన్నదట. కటకంకీశాస్యంలో రత్నగిరి మహావిహారం గుప్తయుగానికే ప్రసిద్ధ క్షేత్రము. జాజపుర ప్రాంతాలలో గుప్త సంప్రదాయపు ప్రతిపులున్నవి. శైలోద్భవులనాడు నిరాదరింపబడిన బౌద్ధం పిమ్మటి భౌమక రులనాడు ఆచరింపబడెను. శుభకర సింహు (దేవ) డిచ్చిన గ్రంథాన్ని చీనా చక్రవర్తి వద్దకుచేర్చిన ప్రజ్ఞాచార్య (క్రీ.శ. 795) రత్నగిరివాసి. భౌమకరుల నాడు విరజాపుర పరిసరాల్లో - ఉదయగిరి, రత్నగిరి, లలితగిరి - చాల బౌద్ధ క్షేత్రాలు లుండెను. (మహాయాన). భౌమకర క్షేమంకరదేవ పరమోపాసకుడు. ధెంకానల్ శాసనం బట్టి త్రిభువన మహాదేవి భర్త ముమ్మడి శివకరదేవ సకల సౌగత/తథాగత. ఈ రాజునాటి తాల్చేరు దగ్గరి జగతీ శాసనం (క్రీ॥శ॥ 885) లో రాణకశ్రీ వినీతతుంగ కోరగా - గ్రామదాన గ్రహీత బుద్ధ భట్టారక. జయా శ్రయ విహారం భిక్షుణీల పరిచర్యలకు దానీజన నియామకము. అటవి ఆదా యము, రేవుసుంకాలు, కల్లనీ గ్రామం నేతగాండ్రు, పశు పోషకులు, మద్య విక్రేతల సుంకాలీ సంఘారామానికి వెచ్చించారట.

ఉత్కళ పురాతన బౌద్ధ కేంద్రం కాని మహాయాన పంథా, ఆచార్యులూ ఆ ప్రాంతాల ప్రభావితంచే సారనిపించును. సాలిహుండాలో ఈ విషయం స్పష్టం గా ఉన్నదట. ఆచార్య నాగార్జునిచే దీక్ష పొందిన ముంజరాజు పేరిటది ముం జుషీక్షేత్రము. దిన్నాగాచార్యుడు కొంతకాలం భోగశైల విహారవాసి. ఈశ్వర కృష్ణుడీయన కోడెనట. జైనబౌద్ధాల నాశనం చేసెననే లకులీశ పాశుపత్య పం థా ఈ ప్రాంతాన్నుండే వ్యాపించెనంటారు. నాటి బౌద్ధంలో చోటు చేసుకున్న భోగాలాలసత కూడా కారణం గావచ్చును.

బౌద్ధమతం 'కుక్కమూతిపిండె'గా తయారై వ్యాపించుదీ ఉత్కృష్ట ప్రాతాన్నుండే అంటారు. టిబెట్ తాంత్రిక బౌద్ధం - ఆచారాలు అది శీతల ప్రాంతము. ఉష్ణప్రాంతం ఉత్కృష్టకీ పుంథా ఆచరణ కారణాలు తెలియాలి. రత్నగిరి యోగాచార పుంథా కేంద్రంగా మారెను. క్రీ.శ. 6–7 శతాబ్దాలలో ఆచార్యులు - ధర్మపాల యోగాచార పుంథా వ్యాప్తి జేసెనట. చంద్రగోమి వజ్రాసన క్షత్రియుడు. చుంద్రకీర్తిది మాధ్యమిక శూన్యవాద పంథా. మహా యానాచార్యులలో (క్రీ.శ. 7-వ శతాబ్దం) చివరివాడు శాంతిదేవ. ఇదే పేరిట ఆచార్యుడొకడు తాంత్రిక బౌద్ధాన్ని వ్యాప్తి జేసిన వైనమున్నది. ఇదీ భౌమ కర రాజుల నాటి నుండీ వ్యాప్తి అంటారు. ధర్మకీర్తి కుమారిల భట్టు నోడించెనట. ధర్మకీర్తి (క్రీ.శ. 8-వ శతాబ్దం) పిమ్మట తాంత్రిక సాధన వ్యాపించెనట. తాంత్రికాచార్యులలో ముఖ్యుడు శుభకరదేవనాటి మహా పుండలాచార్య పరమ గురు రాహుల రుచి.

ఉద్దాన, ఉడ్డియాన శ్రీకాకుళ పీఠాలలో ఉద్దాను ఉద్యానవన సుబు ధం అంటారు. బౌద్ధుల (విహార) ఆరామ సంబంధం కావొ. ఉద్దాన అనే స్థలాలు ఒరిస్సాలోనూ ఉన్నవి. ఈ శబ్దం ఉష్ట, ఉడ్ర, ఓడ్రకూ అన్వయించును. ఉడ్డియాన రాజు ఇందభూతి (క్రీ॥శ॥ 8-వ శతాబ్దం) వజ్రయాన పంథా వ్యాప్తి జేసెనట. ఈ పంథావారు పంచభ్యాని బుద్ధుల ఆరాధించేవారు. మంత్ర, ముద్ర, మండల పద్ధతులవసరం లేదని తాంత్రికం గూర్చి గ్రంథాలు ఇందభూతి వ్రాసెనట. ఇతడు కురుకుళ్ళా సాధన గూర్చి జ్ఞాన మిత్రాచార్యుడు శబర (ల), హేరుక, యమాంతక, గూర్చి వ్రాసిరట. ఇందభూతి సోదరి, పిమ్మట పీఠాధికారిణి లక్ష్మీకర మోక్షగామికి ఈ శుద్ధి, స్నాన ఉపవాసం ఇబ్బంది: కర్ర, మట్టి, రాతిబొమ్మలకు మ్రొక్కనక్కర్లేదు కర్మకాండ వద్దు - దేహమే దైవం, దేహ సుఖమే మోక్షదాయకమనే పుంథా వ్యాప్తి చేసెనట.

తాంత్రికాచార్యులలో విరూప శైవ విరోధి, ఏవో మహాత్మ్యాలు చూపే వాడట. త్రికళింగ ఇందరాజు ఇతనిచే బలవంతంగా శివలింగానికి మ్రొక్కించగా లింగం బీట వారెనట. జాలంధరాచార్య శిష్యుడు కృష్ణాచార్య

ఓడ్రుడు (క్రీ.శ. 900-50) ఆరాధ్యమూర్తుల మిధునాలుగా వ్యాప్తిజేసెనట. రత్నగిరి ఆచార్యుడొకడు కాలచక్రతంత్ర వ్యాప్తిజేసెనట. రత్నగిరి హేరుక మధ్య పానాసక్త, ముండమాలిని, ప్రేతాసని. లలితగిరి తార పాదాలక్రింద ఇంద్ర-జ్ఞానమిత్రాచార్యుడూ మహాత్మ్యాల ప్రదర్శించేవాడట. పురీ జగన్నాథుని దర్శించేవాడట. గుడిలో అవమానింపబడగా ఆరాధ్యమూర్తుల శక్తి, పాదాలు, చేతులూ నశించాయట. మహీపాలుని (క్రీ.శ. 988-1036) గురువు ఆనందగర్భ తాంత్రికాచార్య దర్శించెను కాబట్టి నాటికి ముంజషీ విహారం తాంత్రిక బౌద్ధ కేంద్రము. నాటి ఉత్కళాధిపుడు వీరాచార్య ఆనందగర్భుని గౌరవించెనట, ఆనందగర్భ టిబెట్ తాంత్రిక బౌద్ధగ్రంథం 'పాల్ చోగ్ దెంగ్ పో' రాజున కిచ్చెనట.

బింబిసార (మగధ) నాటినుండే రాజులు, సామంతులు, వర్తకులు, సామాన్యులు బౌద్ధక్షేత్రాల కిచ్చిన కానుకలు, పోషకత్వము అపారము. అశోకుడు, కుషాను, సాతవాహన చక్రవర్తులు, ఇక్ష్వాకులు, హర్షవర్ధనుడు – గుప్త, కోసలగుప్త, పాలవంశ రాజులు పోషించారు. గహచవల రాజులూ బౌమకరులు పునరుద్ధరించారు. బౌద్ధక్షేత్రాలు కేవల మతవిషయం గాక యూనివర్సిటీలుగా వర్ధిల్లాయి. భిక్షులు సకల శాస్త్రపారంగతులు. శిల్పానికీ, నిర్మాణాలకూ పురాతనం అనిపించేవి బౌద్ధ శిథిలాలు. రాజాదరణ కల్గిననాడు బౌద్ధులు ఇతర మతాలపై దాడిచేసిన సంఘటనలు లేవు. బ్రాహ్మణ్యం బౌద్ధ వినాశనానికి చేసిన చరిత్ర ఉన్నది. బ్రాహ్మణ్యాన్ని పోషించిన శుంగపుష్యమిత్ర, హూణమిహిరకుల, కర్ణసువర్ణపుర శంశాంక, కామరూప భాస్కరవర్మ, ఉజ్జయిని సుధన్వా, కుమారిలభట్టు, పాశుపత, వీరశైవ, తాజికు (అరబ్బు) లు బౌద్ధక్షేత్రాలు 'గుంటపెట్టి గుంట వాగించా' రనడం చరిత్ర. ఈ వినాశన కాండలో బౌద్ధులు సేకరించిన, అపార విజ్ఞాన, శాస్త్ర సంపదీ నశించెను.

క్షేత్రాలు, గ్రంథ భాండాగారాలు పోయినంతలో మతం నశించెనసలేము. మౌర్యులనాడు జనవికాసం కల్గించి దేశం కేంద్రపాలితంగా ఉండగా బహు శాస్త్రసాధకంగా దేదీప్యమానంగా వెలిగిన బౌద్ధం క్రీ. శ. 7వ శతాబ్దినుండీ దిగజారిన కారణాలు రాజుల నిరాదరణ, బ్రాహ్మణ్యం దాడి, విదేశీయుల

దోపిడి మాత్రం అనలేము. దేశసంపద, సహజవనరుల వినియోగం, జన మనోవికాసానికి సుమారు సహస్రాబ్దం మారుపేరైన బౌద్ధక్షేత్రాలు క్రీ. శ. 13వ శతాబ్దానికి నామరూపాల్లేకుండా పోయెను.

కేంద్ర ప్రభుత్వం నశించెను. జీవితమంతా నిత్యచర్చలలో మునిగిన బౌద్ధులు క్షేత్ర రక్షణా బాధ్యతలలో ఐహికం, లౌకిక విషయాలలో శ్రద్ధచూప వలసి వచ్చినంతలో 'కుక్కమూతి పిందెలు' వేసెననలేము. బుద్ధుని అనంత తరం సంఘారామాల్లో స్త్రీలకు చోటిచ్చారు. ఉపాసకులవడానికి సన్యాసం ముఖ్యం కాదన్నారు. ఈ రెండూ దిగజారుడుకు కారణమనలేము. క్రీ.శ. 6-9 శతాబ్దాల మధ్య సంఘారామాల చరిత్ర బట్టి ఆ కారణాలు చెప్పలేము. కాని ఆ కాలాన్నే సంఘారామ జీవితాలు కొన్నిచోట్ల భోగమయమైనాయి. ఆచార్యుల గౌరవం స్థాయి పెరుగుటలో అహంభావము, రాజోచిత మర్యాదలు, గజారోహణాలు, సిల్కుబట్టలు, సన్నబియ్యం రాజ భోజనాలు - అంతకుముందు శతాబ్దాలలో సంఘారామములలో తలయెత్తిన ద్రవ్యార్జనోపాయాలు పెచ్చుట కొంత కారణము.

సమకాలిక బ్రాహ్మణ్యం ధాటి కాగలేకనేమో కర్మకాండలాచరణలు వచ్చెను. బౌద్ధం కారణంగా మూలబడిన పృథ్వీతంత్ర - శైవశాక్తేయ తాంత్రిక పంథాలు జనబాహుళ్యం మతంలో చేరాక తిరిగి తలయెత్తెను. ఏవేవో మంత్ర, తంత్ర ప్రక్రియలతో మానవాతీతమైన శక్తులు, ఋద్ధులు కల్గుననే తాంత్రిక సాధన పెచ్చెను. అది జిజ్ఞాస, మరేదైనా కావచ్చును - శ్మశానాలు, శవాలు, ఉగ్రరూపాలు, జుగుప్సాకర విషయాలు, శవాల నక్కలు, రాబందులు పీక్కుతింటుంటే సాధకుల పరిశీలన - హింసాత్మకారాధన. ఇది ఒక పెట్టు ఇంతకు మించినది - మేథకు పెట్టినపేరు బౌద్ధక్షేత్రం శుంఠలు, మూఢుల హస్తగతమైనది. శ్రమపడకుండా గడచిపోయే జీవనం, దేహావంచలు - కోర్కెలు, శరీరంపై అదుపులేనందున తాంత్రికం - మహాసుఖవాదం - మతం మంది మంచికిగాక కొందరి సుఖానికి మారిపోవుటే బౌద్ధమత పతన కారణం - కాదనలేము. దీక్ష, స్థిరచిత్తం, నిస్స్వార్థం, మేధోవికాసం నశించి సంఘారామాలు కొన్ని కాపుకళాలయాలుగా, జుగుప్సాకరంగా మారెనంటారు. తాంత్రిక బౌద్ధం శాక్తేయంగా మారెనంటారు.

ఒరిస్సావారు త్రికళింగ అన్న ప ఖ, శ్రీకాకుళం కోస్తాలో ఎక్కడెక్కడ తాంత్రిక బౌద్ధం ఉండెనో తెలియదు. ఒరిస్సాతో నేడున్న తథాగత పేరిటవారుగాని శ్రీకాకుళం జిల్లాలో 'గుంపస్వామి' పేరిటవారుగాని భౌద్ధులుకారు. శ్రీకాకుళం జిల్లాలో మిత్రుని 'సుగాత' అనడం ఉన్నది. బౌద్ధ శిథిలాలను గురు / సన్యాసి / సాని / లంజదిబ్బలంటున్నారు. ఒరిస్సాలో ఏమంటున్నారో తెలియదు. విశాఖ, శ్రీకాకుళం జిల్లాతో న్యూనతా భావం (సాని, లంజ) లేదు కృష్ణా - గోగావరీమధ్య ప్రాంతాలలో సాని / లంజ పేరుక్కారణం బౌద్ధక్షేత్రాలు ఒకప్పుడు వ్యభిచారానికీ, కామకేళికీ ప్రసిద్ధమనీ, భిక్షుకిలు భోగినీలైనారని కొందరి నమ్మకము. పశుపాలకులు - బీజవ్యాప్తి; వైతులక్షేత్రం - రెండు వృత్తుల పరస్పరాశ్రయం దేవుడు, అమ్మవారి గుడులలో సురతార్చన బహుపురాతనము - ఆహారోత్పత్తిదార్లు, ఆదిమజనులు - అందరూ కలిసిపోవుటతో తిరిగి తలెత్తిన పూజావిధానమా? "గుడీ - గుంపా" పుస్తకంలోనూ "భారతి" వ్యాసంలోనూ లంజదిబ్బల గూర్చి చర్చించాను. బౌద్ధభిక్కుణీలు స్వామినులు. దేవీదేవుడు హిందూ దేవాలయాలలో కైంకర్యం అయినవారూ, దేవదాసీలూ స్వామినులే - ఆ శృంగారకాండ, కామకచక్ష్యలు హిందూ దేవాలయాలలోనూ ఉన్నవే - స్వామిని భ్రష్టోచ్ఛారణ సాని - చిరకాలం సానిని గౌరవించారేగాని వ్యభిచారిణీ, పణ్యాంగన, వేశ్య, నేటిసాని, లంజ అర్థాల్లో చూడలేదు. "మోక్షకుణ్డమ్"లో విపులీకరించగలను.

గుంటూరు ప్రాంతంలో ఇక్ష్వాకులనాడూ భిక్కుణీ విహారముండెను. తాంత్రిక బౌద్ధం, మహాసుఖవాదం ఉత్కళ ప్రాంతాన్నుండి వ్యాపించెనంటారు. తెలుగునాట ఎక్కడెక్కడీ కేంద్రాలుండెనో తెలియదు. అమరావతిలో ఉండెనని కొందరి నమ్మకము. శ్రీకాకుళంనుండీ కోస్తాలో హిందూ దేవాలయాలలో స్వామి (సా) నులుండిరి - క్రీ. శ. 15వ శతాబ్దం వరకూ హిందూ దేవాలయాల్లో ముఖలింగంలో కూడా గుడి సానులుండిరి - దేవునికి పరిచర్యలుచేసే గుడిచేటి, ఆటపాటల ఆలరించేదీ - దేవదాసీ.

అరసవెల్లి అర్క-క్షేత్రము. ఒకప్పుడీ క్షేత్రం తాంత్రిక బౌద్ధం - శాక్తేయ కేంద్రమనేవారట క్రీ॥ శే॥ మండ నరసింహంగారు. ఉత్కళలో భౌమకర రాజులనాటి తాంత్రికారాధన - మహాసుఖవాదం, తెలుగునాట ఎక్కడుండెనో తెలిసే ఆధారాలు లభించలేదు. వంశధార - గోదావరీమధ్య క్షేత్రాలు క్రీ. శ. 7-8 శతాబ్దాలకే నిర్జనమయ్యేను. చాముండీ, బగళా, వజ్రయాన చిహ్నాలు ముఖలింగంలో ఉన్నవి. వజ్రయాన పద్ధతిపులున్న సాలిహుండాలో బగళా, చాముండీ లేరు. మంత్రయాన, తంత్రయాన పథాలనాటి జనజీవనం, ఆలోచనలూ అన్వేషించగినవి.

•

ఒరిస్సావారు త్రికళింగ అన్న శ్రీకాకుళం, విశాఖ జిల్లాలలో బౌద్ధ క్షేత్రాలు - శిథిలాలున్నవి. ఇవి మౌర్య, సాతవాహన, గుప్తయుగాలనాటివి. తోసలి భౌమకర రాజులునాటివి గావు. సోమ - కర వంశాలవారినాటి విరజా బౌద్ధక్షేత్రం శక్తిపీఠంగా మారెను. ఆ పోలకల్ క్షేత్రాలలో ఉన్నవా?

•

నవరణ : 159 పేజీలో కీకట (మగధ) గా చదువగోరెదము.

ఆదిమ కాండ

ప్రాదేశికత బట్టి గిరిజనులు, ఆరణ్యకులు. వీరిని ఆదిమ జాతివారు. ఆదివాసులు, చరిత్ర/ఆర్యుల రాకకు పూర్వపు వారంటున్నాము. అసుర, దస్యు పిశాచాదులు మానవ యోనులన్నవి ధర్మ శాస్త్రాలు. స్తంభం, పురుషాంగాల పోలిన అర్చామూర్తులున్నవారు ఆదిమ జనులంటే పోలికలితర దేశాల్లో లేక పోలేదు. ఆర్య, అర్యేతర, సంకీర్ణ జాతుల సహజీవనం సప్తఋషుల గాథ అన్నారు. జాతి సాంకర్య నిరోధక పథకంగా చతుర్వర్ణ విభజన చిరకాలం సాగలేదు. విలోమ దాంపత్యాల గూర్చిన ఆంక్షలు జాత్యహంకారాన్ని సూచిస్తే అనులోమ వివాహాలు రెండువర్గాల కిచ్చిన హక్కు. జాతి, భాష, ఆచారాలు ఏనాటినుండో సంకీర్ణమగుచున్నా పాతవాసన పోలేదు. సహజీవనం, స్థాన చలనాలు, పాతకొత్తల కలయికలలో పరస్పరం ప్రభావితులైనారంటే కాదనలేము. అమాయకులు, అల్ప సంతృప్తివారు, సంపద సమిష్టి. శ్రమ సామూహికము, సత్య సంధత, శాంతి ప్రియత, ప్రజాస్వామ్య / గణతంత్రపాలన, మాతృ స్వామికము వగైరాలు ఆదివాసులవిగా గుర్తించారు.

కాల ప్రభావంలో నగరాలు అడవులుగా, అడవులు నగరాలుగా, పుట భూములు ఎడారుల్లుగా మారాయి. పట్నాలు సముద్రంలో కలిసాయి. అనేక కారణాల వలన జనులు గుంపులుగా వలస పోయిన పైనమున్నది. యక్షినాగ పెద్ద, సవర, చెంచువారు ఆస్ట్రలాయిడ్స్, నాగులు (ఆటవికదశ) గంగాపాంతాల నుండి నక్షిణాదికి చేరారట. ఆస్ట్రలాయిడ్ మంగోలాయిడ్ మిశ్రజాతి స్త్రీలు జఘన సుందరులట. ఆది ఆల్పైనులు బీహార్‌లోనే గాదు ఈ రాన్ నుండి జపాన్ వరకున్న ఆనవులు, శేషనాగులు. "రామాయణ" కైకేయి నాగ వంశీయట. ఆనవుల్లో జైన ఋషభదేవ ఆహారాన్ని పచనం చేసి తినడం, గృహాలు, గృహోపకరణాల తయారు నేర్పెనట. సుమెరు ఎంకిడు పోలిక ఋష్య శృంగ - ఇతని మామ దశరథుడు నాగజాతి అంగరాజు లోపుపాదుడట.

పణులు, యాదవులు, పార్సీవారిలో పర్సా, యుతియాలు, బంగారు దేహ చ్ఛాయ గల కాశ్మీరు పిశాచులు (పశై భాషావాచకం), కూర్గువారిలో, కాయస్తుల్లో పార్సీలలో, కర్ణాటక, మహారాష్ట్రాలలో మిశ్రమ జాతులైన వారు టర్కీ నుండి

వ్యాపించిన అల్పాయినులట. బెస్సి పణి మిశ్రిజాతి వణికులు క్రియ విక్రియాలు చేసిన వైశ్యులట. సింధుజనుల పణ దేశవ్యాప్తమైన నాణెము. ఆశాపరులు, అపైదికులట. గ్రీకు లింకా హీనంగా పరిగణించారట. చారిత్రికంగా ఫినీషులు పలుకుబడి గల పణులు, అక్షరజ్ఞానంతో నాగరికతకు దోహదం చేసిన సముద్రి వర్తకులు. పౌరాణిక నివాత కాలకేయులు. ఇంద్రుని ఖాతరు చేయక పోషం, సరమ రాయబారం పవిత్రి సాహిత్యంలో ఉన్నది. వృత్ర వధా నంతరం సింధు పణులు చెల్లాచెదరయ్యారట.

ఫినీషులను దానవుల జాబితాలోనూ చేర్చారు. సిరియా తదితర ప్రాంతాల నుండి వ్యాపించిన దనన, దనౌ, దనోయి, కస్పియనులు, దీర్ఘ కాయులు నుది పూజకులు. వీరిశాఖ మొలోస్సేలు పౌరాణిక మ్లేచ్ఛులట. గారో, సవర వారినీ మ్లేచ్ఛు లన్నారు. కిమ్మెరి, కిమ్మీర, కిన్నర, ముష్టా, మరుడ, శక. తుషార, శిబ్రి, శంబయులూ కిస్పియనులట. విశాల ఫాలం, నిటారు ముక్కు గలవారు. టిబెట్, భూటాన్‌లోనూ ఉన్నారట. పాలస్తీనా దానవులు, మొలోస్సి మెర్చిజడెక్‌లు - సింధు జనులలో మహిష లుండిరట. వీరూ, శంబరులు మహిష ధ్వజులు. కంబోడియా మాన్‌ఖ్మర పంస్కృతి పోలిక. కుశాణ, పఠానులూ దానవులేనట.

దైత్ సాంకేతిక నామమున్న మంగోలాయిడ్స్ దైత్యులు. నేపాల్ తదితర ప్రాంతాల నుండి వ్యాపించిన దైత్యులు పొట్టివారట, వీరి మర్మాంగములు చిన్నవట. ఆఫ్రికా నుండి వ్యాపించిన నీగ్రోలు దస్యులు, దీర్ఘ మేధ్రులట. అస్సీరియన్‌లు అసురులు, ముష్టా (భాగవాచకం) అట. ఆదిమ జాతులలో ఇన్ముషు ఉపయోగమెరిగినవారు. సింధు జనులలో మయూర ధ్వజాలుండిరట - మౌర్యులు. యాదవ శాఖలలో వృష్ణి, అంధక, కుకురాదులు - అంధకులలో శ్వేత / సప్త వాహనులుండిరట.

సింధు శిధిలాలలో అను, పశుపతి, మహిష విషాణ కిరీటి. ఆటవికులలో వివిధ రాష్ట్రాలలో పండుగ వినోదాలలో దున్న కొమ్ముల తలపాగా పురుషులు ధరించే ఆచారమున్నది. మహారాష్ట్రాలలో మహిషం దైత్యుల దేవుడు-మహోబా. మానవ నాగరికతకు మూల పురుషుడు యముని వాహనం, వారాహీ

లాంఛనం మహిషము. గుప్త యుగాన్నుండీ ప్రతిమా శిల్పాలలో ఇతోధికంగా వ్యాపించిన మహిష మర్దనీ భావం నీటి వనరుల సద్వినియోగం, పోడు వ్యవసాయం మాన్పించుటే గావచ్చును. పోడు వ్యవసాయంలో స్త్రీ శ్రమ ఎక్కువ.

సుదాసు నెదిరించిన దశ (జన) రాజులు - ఆర్య, ఆర్యేతర, మిశ్రి జాతులు. శివ, శంబరులు నాగ - సవర సంబంధము. మద్ర, గాంధారులూ నాగులట. మగధ రాజులు శిశునాగులు. శేషనాగులు ఏలం (యుగోస్లావియా) ప్రాంతాలనుండి విస్తృతంగా వ్యాపించిన శక్తి సంపన్నులట. మెడియా (ఇరాన్) నాగులు మాగులు మంత్రి తంత్రిలెరిగినవారు. ఋషులు అగ్నిసంభవులు - బొగ్గు నిప్పు చేసే అంగిరసులు నిప్పు నుండీ, అత్రి (అత్రి) మంటనుండీ, మరీచి (కశ్యప) పెలుగునుండీ, వసు (వసిష్ట) వేడినుండీ, భృగు హోమగుండం నుండి 'పుట్టారట'. ఆర్యేయులు యాదవులు, నాగులు, జ్యోతిష్కులన్నారు. ఈ పడికట్టినాడు పనికి రావు. మన పవిత్ర సాహిత్యంలో నీచులుగా పేర్కొన్న వారిలో వేటాడేవారు, కందమూల ఫలాల ఏరుకునేవారూ, కర్షకులు, వర్తకులు, దోచుకునేవారున్నారు. పురాణేతిహాసాలలో కపి, భల్లాక, నాగ, యక్ష, రాక్షసాదులు అవతారాలు నరుని నాగరికతా చరిత్రలో కొన్ని దశల సూచించేవారేమో!

ఆది వాసులతో మాతృస్వామ్యం కన్యాశుల్కం వగైరా ఆచారాలు ఆర్థిక సాంఘిక విషయాలు. పౌష్టికాహారాన్ని ప్రవేశపెట్టిన బౌద్ధులు పిమ్మటి మేధావులు బ్రాహ్మణులు వీరి ఆహార లోపాల సవరించినట్లు కన్పించదు. వీరి సాంకేతిక నామాలలో జలచర, ఖేచర, శాఖాచర, భూచరాలు, సాధక బాధకాలన్నివి. వీరందరి ముఖ్య లక్షణం సంగీత నృత్యప్రీతి - మ్యూజికల్ చైర్ ప్రాణుల అనుకరించుట, వేటాడుతున్నట్లభినయించుట పిల్లవారికి ఒక విధమైన విద్యా బోధన. పురుషులలో సోమరితనం, స్త్రీలకు బుద్ధిమాంద్యం మేధావులు సగోత్ర, సపిండ దాంపత్య నిషేధాలు ఆదివాసులలో ఒకానొక తిక్క వి హ్నాం గల వారి మధ్య. ఒకే ఊరువారి మధ్య దాంపత్య నిషేధం వంటివే ఋషులు పేర్లు ఋక శౌనికాదులు, వత్స, (చూడ), కౌశిక (విశ్వామిత్ర) వసయిరా గోత్రాలూ, దశరాజు యుద్ధగాథలో శిగ్రు (మునగ), అళిన (తుమ్మెద) ఆదివా

RARL
D.P.R.I.
Acc. No.

సీల సాంకేతిక నామాలు, చారిత్రక రాజుల వంశ నామాలలో వృక్షాలు పోలికలు :

వేదాలు, పురాణేతిహాసాలూ, స్మృతులూ 'కాకిచూపు' వాపతు ఒక జనమత సంస్కృతీ ప్రచార సాహిత్యం - చౌర్య వ్యభిచారాలు పురాతన వృత్తులన్నారు. చౌర్యం చౌషష్టి కళలలో ఒకటి. నాగరికతలో ఒక దశ - ఆర్థిక సంబంధమైతే కావచ్చును. దొంగతనం కులవృత్తిగా మారెను. అవసరాలబట్టి అనేక జాతి, కులాలవారు ఈ రెండు వృత్తులలో ఉన్నారే : నరబలి, నరమాంస భక్షణ - ఆటవిక, బర్బర అనాగరికాచారం అన్నారు. ప్రత్యామ్నాయంగా కొన్ని సందర్భాలలో ఆటవికులలో వచ్చిమాంసం (మనిషిదికాదు) తినే ఆచారము నేడున్నది, కోదు, కోయ, గోండు, శబరాదులలో నరబలి - చంపబోయే ముందు వానిని ప్రార్థించుట "రామాయణ" మాయాతి పోలికలట. ఏవో కోర్కెలు పిద్దించువని ఆటవికులు కానివారు కుటుంబంలో వారినీ బలి ఇవ్వడం నేడూ ఉన్నది, శిష్ట జనుల యజ్ఞాలు. నరమేధం? పాండవులలో ఒకడు తుడ్డి చిటికెన వ్రేలు కొరుక్కుంటే మరొకడు విరోధి రక్తం త్రాగుట?

దేశీ, విదేశీ, సంకీర్ణ, ఆదివాసుల చిన్న రాజ్యాలు, పరస్పర ద్వేషాలు చేటు కాబట్టి దేశాభ్యుదయానికి బలమైన కేంద్ర ప్రభుత్వావశ్యకత ఏనాడో గుర్తించారు. అజిత, కాలామ అలార, మఖలీ గోసాయి, చార్వాకాదుల ఆలోచనలు - పంథాలు మధ్యేమార్గం అవలంబించిన సిద్ధార్థుడు 45 ఏండ్లు పాదచారిగా తిరిగి చేసిన ధర్మప్రచారం - ఆదివాసుల పద్ధతిలో ఏకచ్ఛత్రాధిపత్యానికి పునాది మగధ రాజులు మహా పద్మనంద, కాలశోకుడూ వైదికాన్ని ఖాతరు చేయక పోయినా మౌర్యులు జైన, బౌద్ధాలు. వాని వలన మారిపోయిన బ్రాహ్మణుల తోడ్పాటుతో - అశోకుని నాటికి జనులనభ్యుదయ మార్గానికి తేగల్గారు. సురలోకం, మలో జన్మ•గూర్చి సాగిన క్రతు వర్ణితాలు తగ్గుటతో పశుధన నష్టం, వైతు వర్తకుల ఇబ్బందుబూ తగ్గెను. బ్రాహ్మణ్యం చతుర్వర్ణ సాంకర్య నిరోధకంగా తెచ్చిన తిండి సందర్భంలో ఆంక్షలు, అంతస్తుబూ బౌద్ధుల భిక్షాటనతో తగ్గెను. శాంతి భద్రతలే గాక ఆయా వృత్తుల వారికి రక్షణ, ప్రోత్సాహం, ఆపత్కాలంలో ఆదుకొనడం, ఉత్పాదన పెంపుదల, ప్రభుత్వ యాజమాన్యంలో

సాధించినది బౌద్ధము, వ్యక్తులకిచ్చే దానాలు వ్రిజాసౌకర్యాలకు (రహదారి, చికిత్సాలయం, ఉద్యానవనం, నీటి వనరులు, వసతి వగైరా) పెచ్చింప జేసారు. అడవులు నరికి సాగువాస యోగ్యం చేయడం, సహజ వనరుల అన్వేషణలో కొండలు త్రివ్వడం ఆటవికుల కిబ్బంది యైనా కృషక సార్థ వాహాలకు రక్షణ కల్గి, పరోక్షంగా ఆటవికులను ఉత్పాదకుల చేసెను.

అశోకుని నాడు మారిపోయిన బ్రాహ్మణ్యం గుప్తయుగాన బౌద్ధుల కన్న మిన్నగా జనహిత కార్యాలు చేయించెను. ఏకచ్ఛత్రాధి పత్యం దేశాభ్యుదయానికి కట్టిన మెట్లు కనూజి హర్షదేవ కాపాడుకువచ్చినా పిమ్మటి కాలాన కూలిపోయెను. అశోకుని నాటి పద్ధతులు తారుమారైనా గుప్తులు బల ప్రయోగంతో శాంతి భద్రత అభ్యుదయాన్ని సాధించారు. కౌటల్య రాజనీతిలో అభ్యుదయ, శాంతి, భద్రతలకు, ఆటవికుల ఆగడాలరికట్టు జేసే సూత్రాలు విధి నిర్వహణకు పూజారి, పురోహితులకూ దండన విధించెను.

పురాణేతీహాసాలలో చేర్పులూ, మార్పులూ క్రీ. శ. 12-వ శతాబ్దం వరకు జరిగెనట. ఎవరికి తోచిన అర్థాలు వారు చెప్పుకో వచ్చును. బావరి గాథ - దక్షిణాపథంలో ఇనపకర్మి నాగు వ్యవసాయం ప్రవేశ పెట్టుట అంటే నురొకరు బుద్ధుని నాటి శ్రావస్తీ - ప్రతిష్టానాల వర్తక బిడారు రస్తా అన్నారు. "రామాయణ" గాథ కపి భల్లూకాలు ఆటవిక దశ వాని ఆహారోత్పాదకుల జేయుట గావచ్చును. కృషి సంబంధంగా చతుష్పాదులున్నవి. పండ్ల తోటల ప్రమేయం కపిభల్లూకాలు. "మహాభారత" ఖాండవ వనదహన గాథ ఆటవికుల నణచి సేద్య, వాసయోగ్యం చేయడం గావచ్చును. బలరామకృష్ణ గాథ ఆర్యానార్య - కృషి పశుపాలక మైత్రీ పథకం, సంచారజీవనుల స్థిరవాసుల జేయుట కావచ్చును. సాతకర్ణుల నాటికే వీరద్దరూ ఆరాధ్యదైవాలు - కృష్ణుని గాథలనేకం - హలాయుధుని పరంగా పాంచరాత్ర పంథా ఉండెను. సాతకర్ణులకు పూర్వమే దక్షిణాపథాన వ్యవసాయం, ఆ సంబంధంగా వృషభ పూజలుండెను.

మగధ రాజులు ఉత్పాదకశక్తి పెంచుటకు జనాభా పెరిగిన తావులనుండి మరోచోటికి తరలించి అటవీప్రాంతాల సేద్య, వాసయోగ్యం చేసారు.

యుద్ధాలలో ఓడిన రాజ్యాలలో జనుల తరలించీ ఈ పని చేయించారు. నాటి కర్షకులు స్వతంత్రులు. వీరిని బానిసలు చేయరాదన్నట్లే ఋణగ్రస్తులు, దేహ దార్ఢ్యమున్నవారు సన్యసించరాదనే ఆంక్షలుండెను. ప్రజలకూ, ప్రభుత్వాని కత్యంతోపయుక్తమైన వృత్తులు వైశ్య, శూద్ర జైనబౌద్ధాలు సాంఘికంగా గిగువ మెట్టుకు నెట్టలేదు. బౌద్ధ గహపతులు. ఆర్థిక సాంఘిక కార్యక్ర మాలు ఆటవికుల కిబ్బంది అయ్యేను. శ్రేణులు అడవిప్రాంతాలలో పనిచేయ డంతో ఆటవికులు కొందరు లబ్ధిపొందగా మరికొందరు శ్రద్ధాసక్తులు లేక వ్యవసాయ కూలీలు, శూద్రు (చుద్) లుగా మారారట. ఆ కారణాన కులాల నాటికి హాని (?) తక్కువ కులం వారైనారట.

అశోకుని నాటి పథకాలు అసంపూర్ణం - తారుమారైనా బలప్రయోగంతో గుప్తులు అభ్యుదయం సాధించారు. సముద్రగుప్తుని కోడిన నవనాగులు ఆట విక నాయకులు - సంపదోత్పాదన వికేంద్రీకరణతో గుప్తులనాడు గ్రామీణ వ్యవస్థ, భూస్వామ్య వ్యవస్థకు, బీజమై వ్యక్తిగత సంపదగా మారనారంభించె నట. ఆరణ్యక, గ్రామీణశ్రేణులు జేబు సంస్థలు కాగా, భోజకులూ భూదాన గ్రహీతలూ, బ్రాహ్మణ్యంచే పునీతులైన ఆటవికులు అందరూ భూస్వామ్య వ్యవస్థను బలపించి అధిరాజులు తమపై ఆధారపడేట్లు చేసారట. కాకతీయుల నాటి విష్టి, తెలంగాణా కొర్వి - ప్రజాహిత కార్యాలకు రాజులు విధించిన పన్ను విష్టి - భూస్వామ్య వ్యవస్థ చేయించిన వెట్టిచాకిరీ కొర్వి. ఆయాకాం, గయారం, కింగ్ఖన్, డిఫెక్టర్, డిసిడెంటు, అధికారం అనువంశికం, పరిపాలన లో వ్యక్తి ఆరాధన వగైరాల కుదురు భూస్వామ్య వ్యవస్థ అంటారు.

జనహితానికి జైన, బౌద్ధ, బ్రాహ్మణ్యాల తోడ్పాటుతో దేహనాం ప్రియుడు కట్టిన మెట్లు వైదికధర్మరక్షకులన్న గుప్తులు బౌద్ధుల నిరాదరించక తీర్చిదిద్దారు, క్రీ.శ. 7వ శతాబ్దానికి అన్నీ తారుమారయ్యేను. అశోకునినాడు బౌద్ధంచే ప్రభావితమైన బ్రాహ్మణ్యం, బౌద్ధ మేధావులు దీక్ష, చిత్తశుద్ధి, నీతి నిజాయితీలకు తిలోదకాలిచ్చారు. శ్రేణులు, వర్గాలు వృత్తిపరమైన కులము లైనవి. ధనం, విద్య, మందీ మార్బలం అంతస్తుల పెంచెను. సంస్కృతా ధ్యయనం ఉన్నతినిస్తే పంచాంగం - జోస్యం అంచరాదరించిన వృత్తిగా

మారెను. ఆటవికుల ఆచార్యుల ఆసనాలు, యోగాభ్యాసం, ఉపవాసాలు, ప్రాయశ్చిత్తాలు, తంతు తథాంగాలు బ్రాహ్మణ్యంలో చేరడంతో ఆ ఆచార్యులూ బ్రాహ్మణులైనారట. పూజారి ప్రాముఖ్యత ఆటవికులలో ప్రస్ఫుటము. ఆటవిక పూజార్ల శక్తిపూజలలో ఆడవేషాలు మాత్రం బ్రాహ్మణులు వేయలేదు. బ్రాహ్మణుల ప్రత్యేకతగా మిగిలిన ఖగోళ జ్ఞానం - పంచాంగం ఆటవికుల కబ్బలేదు. వానలు కురవాలని ఆకాశ (వర్ష) దేవుడు, భూదేవినీ పెండ్లి - ఆటవికుల ఆచారాలు శిష్ట జనాచారాలు పోలికలు చూడుడు -

బౌద్ధంవలె బ్రాహ్మణ్యం కూడా దిగజారి క్రీ.శ. 11వ శతాబ్దం వరకూ కులవృత్తి సంఘాలకు పౌరోహిత్యం జేసి, భూస్వామ్యవ్యవస్థను పటిష్టంచేసి భక్తియోగం - దేవాలయాలలో భాగ్యవంతుల వేడుకలు - ఆర్జనోపాయాలు. ఆటవికులకు పౌరోహిత్యం చేయడంలో వారి ఆచార్య వ్యవహారాలు 'స్వీకరించి' హిందూత్వం 'పూసి' ఆటవిక స్త్రీలనూ పెండ్లాడారట. పాత పద్ధతిలో వీరీ విధంగా పతితులైనారంటే పతితులనబడినవారు పునీతులైనారనీ చెప్పవచ్చును. జైన బౌద్ధాలు ఆటవికుల సాత్వికుల జేయగల్గెను. బ్రాహ్మణ్యం వారిని వివిధరంగాల్లో మాన్యులజేసెను. గుహ - గుహలో దూరి వచ్చుట పురాతన విశ్వాసం జన్మ, పునర్జన్మ - గోగర్భ (గుహ) పాపనాశనము - ధర్మసూత్రీకారులు హీనులున్నవారిలో భాగ్యవంతులకు 'పునర్జన్మ' పౌరోహితులిప్పించారు - బంగారం గంగాళంలో తలకిందుగా దింపి గర్భ - ప్రసవ ముహూర్తాలుచ్చరించి వాడిని బైటకు తీయడం 'పునర్జన్మ'ట. స్వర్ణభాండాన్ని పురోహితులు పంచుకోడం - ఈ పద్ధతి చిరకాలం కేరళలో పాటించారట. పురోహితులచే పునీతులైన వారందరూ చంద్రవంశ క్షత్రియులు. అనేక జాతుల్లో దైవాలు సౌరపరంగా ఉన్నారు. ఇండియాలో ఒకప్పుడు అధిక సంఖ్యాకుల దైవం ఇంద్ర సూర్యులుగారు, చంద్రుడు - చంద్రగోళం కొందరికి స్త్రీ -. సోమవంశీయులు మాతృస్వామ్య వర్గం వారనడంలో సూచన ఆదిమ జాతులు. కథ కప్పి పుచ్చి పునీతునిజేసిన వానికో వంశం, ఉత్పత్తి, గాథ కల్పించి రాజుల జాతకాలు ఎదకరావని 'శాసించారు'. తులాపురుషాది దానాలు చేసామని శాసనాల్లో చెప్పుకున్న రాజులనేకులు ఈ బాపతేనేమో!

అంతస్తు తెరిగి, సోమకుల క్షత్రియులై, తమకన్న పూర్వం పునీతులై క్షత్రియులుగా పరిగణింపబడినవారితో వియ్యమొందారు. పురోహితుల పుణ్యమా మాన్యులై పోయిన వారనేకులు తమ పుట్టు పూర్వాలు మరచినా పాతవాసనల వదలించుకోలేకపోయారు వాటికి పౌరోహిత్యాలు హిందూత్వమిచ్చారు.

హిందువులకు సన్నిహితులైనా నేటికీ ఆహారాన్వేషణా దశనాటి నమ్మకాలున్నవి. బౌద్ధ సాహిత్యంలో ఏకోదర దాంపత్యం, ఆర్యజాతులలో ఇతర దేశాచారాలు, ధర్మశాస్త్రాల సృష్టి కథనం, నేటికీ కేరళ మలప్పురం అటవికుల (నల్లవాయకాదు) పద్ధతులు, వదినె, అత్త, మేనత్తల పెండ్లాడుట "మోక్షకుణ్ణమ్"లో చర్చించగలను. శిష్టజనులు ఆమోదించిన గాంధర్వ రాక్షస వివాహాలున్నవి. టీని (కన్యాశులక్-ం) ఉన్నది. అటవికుల పండుగ పబ్బాలు సాధారణంగా చెట్లపూత, పండ్లుకోత, విత్తుట - కోతల సుదర్భాలవి.

పవిత్ర సాహిత్యంలో పాలకులు ఆర్యులు, ఉత్తములు. ధనకనక కాంతలతో పాటు రాజులనే దానంచేసిన చేది (కళ) రాజెవరు? కురుక్షేత్ర యుద్ధంలో పాల్గొన్న కళింగ, కామరూప రాజెవరు? క్షత్రదేవుడెవరు? పాండవులు ఆదివాసీలయ్యుందురా? చారిత్రకమైన మగధ రాజులెవరు? శాతవాహనులు వింధ్య పార్శ్వాలనుండి గోదావరీ పార్శ్వాల జేరకనే ఆంధ్రుల పుదురువారుకాదా? లిచవీ, శాక్యాదులు కత్తి కాడీ పట్టిన వారుకాదా? ఇక్ష్వాకులమన్న శాక్యులు - పక్ర శబ్దం ఆర్యులైన ఈరానీలలో పరాజితులనే అర్థం? ఇక్ష్వాకు నన్న పసేనదికి మల్లనాయకులు పిల్లనీయని కారణం? ఉత్తర, దక్షిణాపథ రాజుల ఊపివేసిన భరవేలు డేజాతివాడు? పైదిక ధర్మోద్ధారకులనబడిన గుప్తులెవరు? చంద్రగుప్త విక్రమాదిత్యుడు అన్నభార్య (ధృవస్వామిని) పెండ్లాడుట ఎవరి ఆచారం? ఇక్ష్వాకు, పల్లవ, చేది (టి), బాణ, కదంబ, కాలచురి, చోళ, చాళుక్య, పాండ్య, చేర, సోమవంశ, కోసలగుప్తులు - బ్రాహ్మణ్యంచే పునీతులైనవారుకాదా? సహస్రాబ్దాలనుండి సంకర సుతానానికి వారసత్వం క్రీ.శ. 6వ శతాబ్దం పిమ్మట ఏకారణాన బుధజన సమ్మతం కాలేదు?

మృతుల ఖననం చేసినచోట నిలువురాళ్లూ, రాటలూ (ముడ్డా) పాతే ఆచారం పోక బౌద్ధుల యేడూకంలో లేదా? ఆలయ నిర్మాణాలలో ఒరిస్సా

శైలి అని పరిశోధకులు చెప్పేపద్ధతి పోలికస్తూపంకాదా? బౌద్ధక్షేత్రాలలో బహిర్ద్వారం - ఆదివాసుల నివాసం పోలికలేదా? ఆటవికుల దైవాలు బౌద్ధ బ్రాహ్మణ్యాలలో లేరా? ఆయి, తాయి, మాయి (అమ్మ) ఎవరిదేవత? సామలాయి శ్యామలేశ్వరి కాలేదా? వాయునందనులు మారుతి, భీముడు పురీజగన్నాధుడు ఎవరి దైవాలు?

మహారాష్ట్రలో క్రీ.శ. 4వ శతాబ్దం క్షేత్రదైవం యక్షఖండక ధేనుకారుల దేవుడు. అటవి పరిసరాలలో మంచలమేపే సంచారజీవనులు భూసార పోషణకు చైతుల పొలాలలో 'పెంటకట్టు' నాడు ధన్గర్ (ధేనుకార) నాయకుడు ప్రారంభించిన ఖండదేవపూజ బ్రాహ్మణ్యంలోచేరి ఖండోబా, మరాఠీల సుహృదేవుడు తెలంగాణా వెలమవీరుల ఖండేరాయ, కన్నడిగుల మల్లారిమార్తాండ, పెబికెవారి మల్లారి - పెనుగొండ పురవరాధీశ్వరు (వైశ్య)లచే కానుకలగొన్న దేవుడు (గుంటూరుజిల్లా) శ్రీనాధుని నాటి 'కలియుగభైరవ' - శైవము. స్కందక క్షేత్రపాలకుడు, సాతకర్ణుల మహాసేనుడు - కార్తికేయుడు - సుబ్రహ్మణ్య, దాక్షిణాత్యుల మురుగ, వేలాయుధ ఎగైరా. కిరాత, పశుపాలక దశల సూచించే మైలారు వంటి ధనుర్ధారి కూర్గువారి ఇలవేల్పు కేరళలో ఉన్నాడట.

వరాహ మిహిరాచార్యుడు కొన్ని చెట్లు (ఇప్పల, తాళ, వట, నింబ, బదరీ, పలాశ, రోహిత, ఖదిర, బిల్వ, న్యగ్రోధ) పరిసరాలలో పాతాళగంగ ఉనికి సూచనేగాదు, ఆయుర్వేదానికీ, మృగ, పక్షి, వృక్ష, శరీర విజ్ఞాన పరిశోధనకూ దారి చూపినది ఆటవికులు కారా? ఈ అమాయకుల మూఢ విశ్వాసాలు! ఆఫీసర్లు, విద్యాధికుల అమ్మ, బాబాలు? త్రాగితందనాలు? హుషార్ పానీయాలు అనేక జాతులకుండెను. ఆర్యులూ, శిష్టజనులూ త్యాగలేదా? నిషాకు మాల్చినదెవరు? మద్యం రెవెన్యూ. అమ్మకాలు పెంచడానికి మేజువాణీల ఏర్పాటు నవాబులనాటిది. బ్రిటిషు పాలననాడు కంట్రాక్టర్లు కల్తీసరుకు అరువు త్రాగించి ఆదివాసీల ఇళ్లూ వళ్లూ గుల్లచేసారు. భుక్తపాన నిషేధం కాంగ్రెస్ సిద్ధాంతం - తాడి, ఈత గెలలు నరికాం, కుండలు పగలగొట్టాం, పికెటింగ్ చేసాం - కాంగ్రెస్ ప్రభుత్వాలే గుడీ, బడీ విచక్షణ లేకుండా దుకాణాలు పెట్టనిచ్చి పల్లె, బస్తీ, వయోభేదం లేకుండా త్రాగుబోతుల సంఖ్య విపరీతంగా పెంచుట అభివృద్ధి! కాంగ్రెసువారూ నిత్యఖద్దరుధారులూ త్యాగము

న్నారు, అమ్ముచున్నారు. తమతమ సంఘశక్తితో సాధించుకున్న వేతనాభివృద్ధి, సౌకర్యాలు, శ్రమకు తగిన వేతనం, 'ఓటు' వేట దృష్టితో అడక్కుండానే జీతాలు పెంచామన్నారో మంత్రి - ఈ ఆదాయాలు, రహస్యాదాయాలు ఎక్కువ భాగం మత్తుపానీయాలకే వినియోగమగుట కాదనగలరా? మద్యం ప్రభుత్వానికి ఆదాయం ఇచ్చేది. ఆటవికులు విందు వినోదాలకూడా మద్యం తయారుచేయరాదనే నిషేధం రద్దు చేసారు, ముదావహము.

కెర, కెలా, గిజ, గుడ, ూడెం, ుంద, ుండ, ుట్టా, వీరా, సమతు (దు) వగైరా అంత్యాక్షరాలున్న స్థలనామాలు ఆటవికుల ఇండ్లు, పల్లెల గుంపు సూచన. చెట్టు పేరిటి వెక్కువున్నాయి. నీలగిరి తోడాలు గోధుమ రంగువారు హిమాలయ ప్రాంతాలనుండి వచ్చారేమో - వీరి గ్రామాలు 'ుంద', ుందలమేపుట - వీరివృత్తి. గేదెలు పవిత్రము. హిమాలయ ప్రాంతాలలో పాండవ వంశంవారి మనేవారు - పాండవుల పోలిక ఉమ్మడి భార్య. దక్షిణాది తోడావారిదీ ఇదే ఆచారము. బాలికల సంఖ్య పెరగనీయరు. కొన్ని సందర్భాలలో దున్నపోతుని బలియిచ్చి మాంసం తినెదరు. జ్యేష్ఠుడు బాలునికి వడుగువంటి సంస్కారం పోలిక - ధనుర్బాణాలీయడం కిరాత, పశుపాలక సంచార జీవనవశ సూచన. ున దైవాల చేతులలో ఆయుధోపకరణాలు నరుని జీవనగాథా చిహ్నాలు.

అభివృద్ధి పథకాలు కొంత 'కెంకర్యం' అయినా నీటివనరులు, ుుణ విద్యా వైద్య సౌకర్యాలు, ఉద్యోగ, వ్యవసాయ వాణిజ్యాలలో ప్రోత్సాహం- ముఖ్యంగా అడవులలో సహజవనరుల అన్వేషణ, పరిశ్రమలు గిరిజనులను ఎక్స్ప్లాయిట్ చేసినా, సంకరమైనా ఇతరుల స్థాయికి చేరే అవకాశాలున్నవి.

శతాబ్దాలుగా అన్నిటా సాంకర్యం - ఎవరు ఎవరికి ఆదివాసులు? ఆర్యులెవరు? అనాగరికులెవరు? 'సర్వం జగన్నాధమే'.

దేశ జనాభాలో హరిజనులు, గిరిజనులు, బహుజను (వెనుకబడిన తరగతులు) లెక్కువ. అసెంబ్లీ, పార్లమెంటు నియోజక వర్గాల సంఖ్య ఈ మూడు వర్గాలవారికి అధిక సంఖ్యలో ప్రత్యేకించుట జనరల్ సీట్స్ అభ్యర్థిత్వాలను వృత్తిపరం చేయుట అవసరము. రాజరికం నుండి విముక్తులైన జనులు రాజకీయ వృత్తివారి బారినుండి రక్షింపబడుదురు గాక!

గాంగులు

ఆదివాసులు, ఆదిమ జాతులు, గిరిజనులు, వనచరులు, పెనుకబడిన తరగతులనబడే వారి జనాభా కళింగలో గణనీయము. కళింగ రాజులందరూ చంద్ర వంశ్యులు. శైలోద్భవులను గిరిజనులనిరి. భౌమకర వంశ్యులు అస్సాం అసురులట. దక్షిణ కోసల గుప్తులు ఉత్కళ సోమవంశీయులు శబరులట. మహాశివగుప్త బాలార్జునుని తల్లి గుప్తరాజ కన్య కాబట్టి వీరూ క్షత్రిలయ్యారట. మాతర - వాసిష్ఠి పుత్రులు, శిలావంశంవారు, తొలిగాంగులు వర్మాభిధానులు. ఆయుధజీవులు, రాజులు దేవ, సింహ (గు) లమన్నారు. కళింగ రాజులందరిలో సుప్రసిద్ధులు గాంగులు. తమకన్నా పూర్వమే క్షత్రియులుగా పరిగణింపబడిన చాళుక్య, చోళ, పైదుంబులతో వియ్యమందారు. వీరి అభిషేకనామాలలో దేవ, వర్మ రెండూ ఉన్నవి. వాసిష్ఠి పుత్రుల పేరులలో ఆనంత, గాంగుల అభిషేక నామాలలో అనంత మూలికా (వృక్ష) విశేషమనే సందేహమున్నది.

రాజులందరూ ఆదిలో సామంతులు. చోడగంగ ముఖలింగ పతాకలో 'మంచమహాశబ్ద' అదే సూచన. గాంగులు స్థానికులో, ఎక్కడివారో తెలిసే ఆధారాల్లేవు. కొందరి కులగోత్రాలు తెలియవు. కొందరు గోత్ర వంశాలు చెప్పుకున్నారు. కాగా గాంగులనబడిన వారందరి కుదురు ఒకటో కాదో తెలియదు. హరిసేనుడు కర్ణాటకుల కళింగరాజుల చేసెననేందుకు ఆధారాలు తెలియవు. గంగారిడీలు గాంగులనే ఆధారాలేవి? గంగా ప్రాంతాలనుండి బ్రాహ్మణులు, ఆటవికులనేకులు కళింగ జేరారు. ఆ ఆటవికులు నాగులని పరిశోధకాభిప్రాయము. విదేశీ దండయాత్రలనాడు కుంతల, అపరాంతల నుండి వలస వచ్చినారు. వారు రాజులై సుప్రసిద్ధులైన గంగవాడి, వనవాసి రాజవంశాలపేర్లు చెప్పుకున్నారా? కర్ణాటక ప్రాంతాల స్థలనామాలు కళింగలో ముఖ్యంగా శ్రీకాకుళం, పొరుగు జిల్లాలలో పోలికలున్నవి.

గంగామల కులస్తులమన్నవారిలో ఇంద్రవర్మనుగూర్చి పృథ్వీమూలుని గోదావరీపతా 'ద్విజాతాన్వయ' అన్నందునేమో వారు బ్రాహ్మణులన్న పరిశోధకులు పిమ్మటి గాంగేయ, గంగానామాన్వయ, రూపగాంగుల క్షత్రియులన్నారు.

కర్ణాటక జాహ్నవేయులు, కళింగ గంగాన్వయులొకే కుదురువారంటే గోత్రాలు, వంశాలు, పేర్లు పోలికల్లేవు. చోడగంగును పిమ్మటికాలపు ఉత్కళులు కర్ణాటకుడన్నారు. కర్ణాటక సంబంధం ప్రప్రథమంగా పేరొక్కన్నది చోడగంగు. ఇతని వంశకథనంలో పూర్వుడు మారసింహుడు క్రీ. శ. 10వ శతాబ్దంలో నరగ శబరరాజు నోడించిన ఇమ్మడి మారసింహుడేనేమో - మలిగాంగులు కర్ణాటకుల (రాష్ట్రికూట) ప్రాపుతో ప్రబలులైన చరిత్ర ఉన్నది. కర్ణాటక జాహ్నవేయుల వంశోత్పత్తి - రాణి గుంగాస్నానం గర్భం - ఆటవికజన విశ్వాసాలు - గంగానది కళింగ, కర్ణాటకాల్లో లేదు. చోడగంగు వంశోత్పత్తి - గుంగాదేవి ఇచ్చిన కొడుకు. చోడగంగునాటి వంశగాథ కామార్ణవుడు కళింగలో గోకర్ణ స్వామి కృపచే, శబరాదిత్య / బలాదిత్య, శబర రాజునోడించి కళింగ రాజైన కథ నిజమా? కళింగ గాంగుల్లో విఖ్యాతుడైన చోడగంగునాటి పురోహితుల 'సృష్టి' అయ్యుండునా? తొలిగాంగులకీ వంశగాథ, కులగోత్రాలు లేవు. చోడగుంగు తాతనాటికి మలిగాంగులు ఆత్రేయగోత్ర, చంద్రవంశ్యులేకాని ఈ గాథలేదు.

ఆటవికుల ప్రాంతీయ నామాలు అనేకము. వీరందరూ కిరాతుల జాబితాలో ఉన్నారు. సాహిత్యంలో ఆటవికదశ భిల్ల, నిషాధ శబరాదులు. పులితోలు, ఆకులు దుస్తులనీ, నెమలి ఈకెలు, పూసలు వగైరా అలంకరణ - మధుకేశ్వరాలయం ముందు రాతిపలక - 'కిరాతార్జునగాథ' అని పరిశోధకులన్న శిల్పం - ఒక వీరుడు, ధనుర్ధారి, పాదాలక్రింద పరాభూతుడో, జంతువో ఉన్నది - చేతవ చామర గ్రాహియున్నది, ఈ ఆటవికరాజు చరిత్ర తెలియదగినది. అతి పురాతన కాలాన్నుండీ వార్వారి ప్రాంతాలలో ، జాతుల నాయకులు - రాజులైన ఆటవికుల రక్తం మధ్యప్రదేశ్ పొరుగు రాష్ట్రాలలో రాజవంశాలలో ఉన్నదన్నారు పరిశోధకులు. మయూర పింఛ ధ్వజుల సంస్కృతి అనేకుల ఆచార వ్యవహారాలలో ఉన్నది.

కళింగ ప్రాంతాలలో చరిత్ర ప్రసిద్ధులు గోండు, శబరులు. రాజగోండు, కోయదొర, కొండదొరలు, కొండరెడ్డి సూచన ఒకనాటి అధికారము. గోండులు చాందా, దేవసగర్, గర్హామండల రాజులు. సముచ్ఛ్రయుని వ్యాఘ్ర రాజున్నాడు. పల్లవ నందివర్మ (క్రీ. శ. 9-వ శతాబ్దం) నాటి శబరరాజు ఉదయన-నిషాదాధీశ్వర

వ్యాఘ్రిరాజు. వేంగీ గుణగవిజయాదిత్యుని నాటి అష్టాదశ ఆరణ్యక రాజులు. గోనదలు, శబరులు - కళింగ శాసనాల్లో సవర మహత్తర సకల / అష్టాదశ గోండ మహాధినాధులున్నారు. అంధకపుర ప్రాంతం క్రీ. శ. 7-8 శతాబ్దాల్లో ఉద్దాన - ఉడ్డియాన (ఉదయన - తూర్పురాజ్యం?) శబర రాజ్యము, రాష్ట్రికూట సైన్యాల్లో శబరవీరులున్నారు. మెఱపుదాడి, గెరిల్లా యుద్ధాలకు సైన్యాలలో ఆటవికవీరుల విభాగములుండెను.

చోడగంగు రాజ్యంలో శబరులుండిరి. త్రికళింగ ఆటవికజన ప్రాంతము. శరభపురీయులనోడించి దక్షిణ కోసలాధిపతులైన కోసలగుప్త రాజొడకడు త్రికళింగాధిపతి. చోడగంగు పూర్వులు కోసల గుప్తుల నుండి త్రికళింగ గెల్చినారా? ఇతని తాత పరిసరాల వానందరినీ సంఘటితంజేసి ప్రబలుడైన చరిత్ర ఉన్నది. చోడగంగుకు బాగా సంబంధమున్న మధుకేశ్వరాలయ గాథలలో శబరులున్నారు; శ్రీకూర్మం నరహరితీర్థులనాటి శబర దండయాత్ర, గాథలలో శబరులు - పురీ జగన్నాధుడు శబర దైవము. ఈ మూటు క్షేత్రాలలో అర్చామూర్తులు ఏ మాత్రం బ్రాహ్మణ్యానికి చెందవు. త్రికళింగ-శ్రీకాకుళం; పురీ ప్రాంతాలకు కోసలగుప్త / సోమవంశ సంబంధముండెను. అరసవల్లి సవరపల్లెయేమో -.

కోదు నాయకుడు, మజ్జి, మజ్జీ - దేవరి జన్ని. సవరనాయకుడు గోమాంగ్. గొమాంగో - దేవరి వంజి. ఈ పేర్లు ఇంటిపేర్లుగా వాడేవారు, పేరు చివర బిరుదవాచకంగా వాడేవారు వంశధార కిటునటు ఉన్నారు. గాంగ, కదంబవంశం వారిసునేవారూ వంశధార కిటునిటున్నారు. మరిగాంగుల బిరుదు అనియంకభీమ అర్థం గొమాంగ్ పోలిక. గొమాంగ్‌ను పురోహితులు గంగగా మార్చారా? గాంగుల శాసనాలలో పుణ్యసరిల, గంగ, వంశధారానది. సవరలు గోవాలురట - వసిష్ఠుని ఆవుతోకనుండి శబరసైన్యం పుట్టెనట. సగర చక్రవర్తి, మరెవరూ వైదికధర్మోద్ధారకునికి పెలచి అడవులపాలైన వారి జాబితా చూడుడు. ఆరణ్యకుల చరిత్రలో నదీప్రాముఖ్యత ఆదిలాబాద గోండు - గోదావరి చూడుడు. గోదావరి ఉపనది శబరి.

చోడగుంగుతాత మలిగాంగులలో తొలిగా ప్రసిద్ధుడు ముమ్మడి వజ్రహస్త దేవ - ఇతనివాడే చంద్రవంశ్యులు. ఆత్రేయగోత్రులనే ప్రశస్తి. చోడగంగు వంశగాథలో అత్రి ఋషి. ఆత్రేయ అర్ధం ఋతుస్నానంచేసిన బ్రాహ్మణి. ఆత్రేయులు యాదవులు, నాగులు, జోస్యులు. గోత్రాలు లేనివారికి పురోహితులు ప్రసాదించే గోత్రాల్లో ఒకటి ఆత్రేయ. మలిగాంగుల చరిత్రలో తుమ్మాణ (బిలాసపూర్, మధ్యప్రదేశ్) నేడూ ఆటవిక ప్రాంతమే. ఇంటిపేరు, గోత్రం వంటి సాంకేత నామాలు - పరి - ఆటవికులు - ఆర్యులన్నదమ్ముల శాఖానామాలు ఆత్రాం, కొరెంగ్ వగైరా. మధ్యప్రదేశ్ గోండురాజుల శాఖానామం ఆత్రాం- ఇంటిపేరుగా ఆదిలాబాద గోండులకున్నది. గాంగులు స్థానికులైన ఆరణ్యక రాజులు, పురోహితులచే పునీతులైనవారా? కళింగ భాగాలు గుణగ విజయాదిత్యుని నాటినుండీ వేంగీ సామంతరాజ్యాలు. ఇమ్మడి చాళుక్యభీమునినాటి వేంగీ శాసనంబట్టి వేంగీరాజ్యం పంచుకొన్నవారు ఇమ్మడి యుద్ధమల్ల (క్రీ.శ. 927-34) వల్లభ (రాష్ట్రికూట) సేనానులు, శబరరాజులు. ఎవరీ శబరనాయకులు? నాటి కళింగరాజు వజ్రిహస్త (క్రీ.శ. 896-940) దేవుడా?

మరో ఉదాహరణ : గిరిరాజులు, పెటికెరాజులు, పురగిరి క్షత్రియులు, పెటికె నాయుడు, పెటిక వారనబడే వారి మైలారు, రేణుకా (ఏకవీర) పూజలు వారెవరో సూచించును. పశ్చిమ గోదావరి జిల్లా పోలవరం తాలూకాలో వీరు గిరిజనులు. మచిలీపట్నంనుండి విశాఖపట్నం చేరినవారిలో మహారాజా సర్ గొడే నారాయణ గజపతి భార్యలు, స్వకులస్తులు, రత్నాయమ్మ, చిట్టి జానికయ్యమ్మ. పుత్రికలు రాణీసాహెబా సీతాభాయి వడ్వాన్ (ఉత్తర ప్రదేశ్) రాణి. లక్ష్మనన్నయమ్మ కురుపాం రాజా వైరిచర్ల వీరభద్రరాజురాణి. వైరిచర్లవారు దేవులమన్నారు. పుత్రులు - నారాయణ గజపతి పత్ని సూర్యమణి బిసంకటక్ (ఒరిస్సా) రాజపుత్రిక. గొడే సూర్యనారాయణపేరిటి సూర్యనారాయణరాజు భార్య తాల్చేరు (ఒరిస్సా) రాజపుత్రిక. గొడే జగ్గారావు దౌహిత్రుడు పుత్రసంతానంలేని అంకితం జగ్గారావు భార్యలు - 1 స్వకులం గొడే నారాయణరావు పుత్రిక చెల్లాయమ్మ, 2. పారీఖుడ్ (ఒరిస్సా) గౌరచంద్ర మదర్రాజు పుత్రిక సత్యభామ, 3. మేరంగి శత్రుచర్ల జగన్నాధరాజు పుత్రిక

వేంకటరత్నం, 4. కధియవాడ్ జాంనగర్ రాజు మరదలు అంజీభాయి, 5. కురుపాం చుచర్వంశం జగన్నాధరాయ శాంతోపుత్రిక వేంకటరత్నయ్యమ్మ, 6. స్వకులం తొంగి (దొంగరి) మల్లికార్జునరావు పుత్రిక సత్యవతమ్మ. వృద్ధాప్యంలో ఉన్న చివరివారినుండి ఈ వివరాలు లభించాయి. వీరందరికీ బంధువులు వడ్డాది మాడుగుల మత్స్యవంశంవారు భూపతిదేవులు. ఆంధ్ర జమీందార్లు శిలావంశంవారు. ఒకరిపేరు గారయదొర. గుగపూర్ (ఒరిస్సా) మాజీ సంస్థానాధిపతులు - అందరూ బంధువులే -

భాషావ్రియుక్త రాష్ట్రాలు ఏర్పడక పూర్వమే ఉడియా రాజులూ ఒరిస్సా ఏర్పాటు చేయించుకున్నారు. శ్రీకాకుళం, విశాఖ జిల్లాలు ఒకప్పుడు విశాఖజిల్లా. ఆంధ్ర, ఒరిస్సా, కర్ణాటక తమిళనాడు భాగాలు ఒకప్పుడు మద్రాసు ప్రెసిడెన్సీ.

ఆ ప్రాంతాలలో రాజాలు కొందరు జమీందార్లు, పొ్రిప్రియిటర్స్ కాని రాజా, రాణీ వాడారు. వీరందరూ క్షత్రియులుగనే పరిగణింపబడినారు. జమీందారీల రద్దుతో అనేకులు రాజకీయ పార్టీలలో చేరారు. మేరంగి రాజ వాచ్యుయా, కురుపాం దేవుబూ రాజకీయాలలో ఉన్నారు. శ్రీకాకుళం జిల్లాలో గిరిజన నియోజక వర్గాలనుండి అసెంబ్లీ, పార్లమెంటుకు ఎన్నుకోబడుచున్న వారిలో, ఓడుచున్న వారిలో వీరున్నారు.

అవతారాలు

మానవాళి మంచికీ, దేశాభ్యుదయానికీ శ్రమించిన వారందరూ మహాత్ములు, అవతార/యుగపురుషులు, పురుషోత్తములు. 'ధర్మ సంస్థాపనార్థం సంభవామి యుగే యుగే' కేవల రాక్షస సంహారం 'కాకిచూపు' ప్రచారము. మెసపొటామియా గిల్గమేశ 'నరుడు దేవుడైనాడు'. వారి జల ప్రళయం, హిబ్రూల 'నోవా', మహోదేశపు 'ఇయో', మత్స్యావతార గాథ అందరూ అంగీకరించిన నీటి నుండి జీవి పుట్టుక సిద్ధాంతము. భూమ్యాకాశాల మధ్య జీవి జనన మనే తాజా సిద్ధాంతమున్నది. సృష్టి పంచ భూతాత్మకం అంటున్నా పురాతన గాథలు సూచన జీవి జలజ. అమృతమంథనం రెండు వర్గాల శ్రమ. కడలి నుండి ఉత్పత్తి - లక్ష్మి - ఇలపై సంపద, ఆదిమ జాతుల సిరి, శ్రీ. అఫ్రోదితి (వీనస్) సముద్రఫేస జనిత భూమిపై (సైప్రస్) కాడగనే మొలకలు. ఈరాన్ సంఖ్య ఎక్కువ; ఇండియాలో అవతారాలను పదికి పరిమితం చేశాయి. కళింగలో కొన్ని అవతారాలకు గుడులున్నవి. ఆలయ శిల్పంలో అన్ని ఉన్నవి.

మధ్యధరా నముద్రం - సింధు తీరాల పురాతన మీన సంస్కృతి - శివుడూ మీననాథుడే. కళింగ రాజులు నంది, మీన లాంఛనులు. కళింగ వాణిజ్యంలో చేపలుండెను. మత్స్య వంశంవారు తినరు కాని కాళింగులు తింటారు. తాబేలు ఉభయచరము. శ్రీ కూర్మం కూర్మనాథుడు గర్భగుడిలో ఎదుటి గోడ, మధ్య గాక పార్శ్వంలో ఉన్నాడు. వీపు అని చూపేది శ్వేత స్థాణు - పీఠం అమర్చి, శంఖం పెట్టి తల అంటున్నారు. అది బౌద్ధ శిల్పమో, శివలింగమో, అనిపించును. చారిత్రకంగా శ్రీ కూర్మం పూర్వం శివక్షేత్రము. చోడగంగునాడు రామానుజాచార్యులు వైష్ణవానికి మార్చెనట. ఏమ్మటి కాలాన రాజగురు, ప్రతినిధి నరసింహ తీర్థులనాడు శబరులు దండయాత్ర చేసారట. క్షేత్ర గాథలలో ఆరణ్యకులున్నారు.

కళింగాలయ శిల్పంలో వరాహ, సింహాలు, నరసింహ, వామనావతారాలున్నవి. 'సివంచలం' సింహా/సీమాచల, విరహణగిరి ఒకనాటి బౌద్ధక్షేత్ర మనే సందేహానికాధారణం 'కప్ప సంభము'. సింహాద్రప్పన్న కపి, కీటి, నర, సింహ సంయుక్తరూపమట. పోలన సంయుక్తరూపాలు పురాతన శిల్పం ఇతరదేశాలలో

ఉండెను. సృష్టి, పుష్టి దైవాలు రక్షక దైవాలు కావడం అంతటా ఉన్నది. సింహాచలం - ధారలకిందస్నానం ఆరోగ్యకరం.

రామదండు, కొమ్మ పట్టుకున్న కోతి, మారుతీ జగన్నాధాలయ శిల్పంలో నూ ఉన్నారట. ఆరణ్యక భాషలో మరక్ మామిడిచెట్టు. మామిడి తోపులలో మరక్‌టా లెక్కవ. కళింగ గాథలు, శిల్పంలో వామన పరశురాములున్నారు. పరశురాముడు శైవ, శాక్తేయ ఆరణ్యకాల్లో ఉన్నాడు. వీరి గాథలు మందిని బ్రాహ్మణ్యానికి మార్చిడి అన్నా, బ్రాహ్మణాధిక్యతా ప్రచారమన్నా కాదన లేము. సీత పాతివ్రత్యానికి ప్రతీక. పరిశోధకాభిప్రాయాన సస్యాధిష్టానదేవి. రాముని పితృ వాక్య పరిపాలన, బహుభార్యాత్వాచార వ్యతిరేకత. రాముడు పాండవులు వనవాస - సంచారం పోలిన గాథలు ఇతర దేశాలలో ఉన్నవి. లక్ష్మణుని సోదర భక్తి. శేషాంశ బలరాముని పోలిక. రాముని బంటు - రెండు పంథాల కలయిక. కళింగలో సంకర్షణ వాసుదేవులకున్న ప్రాముఖ్యత వీరికి లేదు. కళింగరాజు నుండి నరహరి తీర్థులు తెచ్చిపవనే సీతారాములు శ్రీ కూర్మ నాధాలయంలో ఉన్నారు.

ఒరిస్సా క్షేత్రాలలో కోణార్క్ సౌరం, భువనేశ్వర శైవం, విరజాపుర శాక్తేయం, పూరీ వైష్ణవము. భువనేశ్వర్‌లో అశోక స్తంభం భాస్కరేశ్వరుడై నాడు. పాశుపత పంథా కేంద్రమట. కోనాదిత్య గంగరాజు విజయచిహ్నము. ఇచటి బూతు బొమ్మలు కారణం, ప్రయోజనాల గూర్చి సచిత్రంగా "మోక్ష కుణ్ణమ్"న చూడనగును.

జగన్నాధాలయ శిల్పంలో నరుని గత జీవన గాథా చిహ్నమైన కాళీయ మర్దన, గోవర్ధనగిరిధారీ ఉన్నారట. గుడిలో అర్చామూర్తులు వ్యక్తా వ్యక్తం, అసంపూర్ణ మానవ రూపాలట. రామ, కృష్ణులవలె నల్లవారు. బలరామకృష్ణుల పుణ్య సుభద్ర. రామునిపత్ని సీత బౌద్ధంలో సోదరి. బహు పురాతన కాలపు జగజ్జనని మహామాత - శక్తి, భక్తుల భావాలలో తల్లీబిడ్డ మార్క్ దేవత. సీతా రామ, రుక్మిణీ కృష్ణ, రాధాకృష్ణ పోలిన పూజ ఇతర దేశాలలో ఉన్నవి. ప్రతి మూర్త్యారాధన - పూర్వం ఈజిప్టులో దంపతులు, పుత్రుడు - సంయుక్తారాధన శివ పార్వతి గణపతి/కార్తికేయ పోలిన పూజలు.

పురాతన కాలాన అర్చా మూర్తుల రూపకల్పన కుపయోగించినది దారు వులు. పురీ అర్చామూర్తులూ అంతేనట. పుష్కరాని కోసారి ప్రతిమల మార్చుట (నవకళేబర), శరీరంలో ఆత్మభావం పోలిక ప్రతిమలో ఏదో వస్తువుం చుట, రహన్యగోపనాని కన్నట్లుగా కళ్ళకు గంతలు కట్టిన కుర్రాడు ఆ పని చేశాక ఆయువు మూడుట - నవకళేబరంలో గుప్తం చేసేదేమో తెలియదు. జగన్నాధుడు కృష్ణుడు కాబట్టి ఆతని ఎముక అంటే బ్రాహ్మణులు, హిందువులు అస్థికల పూజించరు. అది బుద్ధుని దంతమనే వారికి దంతపుర మిదేఅనడం - దంతం సింహళం చేరిన గాథ: యేడూకాలలో ఉన్నవి శరీరావ శేషాలు. ఈ అర్చామూర్తులు యేడూకములు కావు.

ఇంద్రద్యుమ్నరాజు సాగర తీరపు మర్రిచెట్టు లేక సముద్రంలో కొట్టుకు వచ్చిన దారుపుతో ప్రతిమ నిర్మాణగాథ - కొట్టుకు రావడం ఆదిమ విశ్వాసం పోలిక. ఆరణ్యక జన భావాలలో ఒక పని మధ్యలో ఆపరాదు అనేట్లు పూర్తి కానిదే పరిశీలించరాదనే చిత్త చాంచల్యం - మనసు పట్టలేక మధ్యలో చూచినందున ప్రతిమలు అసంపూర్ణంగా నిలచి పోయాయట. 'కార్టూన్' బొమ్మల పోలినవి బహు పురాతన కాలాన్నుండీ ఉన్నవి. వ్యక్తావ్యక్త - సాంకేతిక చిహ్నాలు తాంత్రిక మనిపించే (gnostic) రూపాలు కొంత "గుడీ-గుంపా" లో చెప్పాను. "మోక్షకుండమ్" లో సచిత్రంగా చూడగలరు.

పురీ దేవుడు ఆదిలో శబర దైవమని పరిశోధకాభిప్రాయము. గాథల్లో శబర రాజు, విశ్వావసుని ఆరాధ్యమూర్తి, నీల మాధవ, మహా మాన్వితమైన నీలమణియట. నీలమణి మహాత్మ్యాలు ఇతర దేశాలలోనూ ఉండెను. మాలవ రాజు మంత్రి విద్యాపతి విశ్వావసుని కల్లుడై రహస్యంగా పూజిస్తున్నదేమిటో పసికట్టెనట, నీలమణి అంతర్ధానమైన చోట పుట్టిన చెట్టు కర్రనుండి ప్రతిమల తయారనెడరు, పురీ గుడిలో శబరులకు (దైత్య, దశపతి) ప్రత్యేక స్థానము న్నదట.

పురీ పూర్వం బౌద్ధ క్షేత్రమట. రథయాత్ర బౌద్ధులదన్నారు. సౌర, శాక్తేయాలలో (దుర్గ) రథయాత్ర, జయేష్టి, స్నానయాత్ర, పోలిన ఉత్సవాలు బుద్ధ, ధర్మ, సంఘ రూపకల్పనలో ధర్మచక్రమట. త్రిరత్న రూప కల్పన

బలరామ సుభద్ర కృష్ణగా మారెనట, ఉడ్డియాన శబర రాజ్యం - క్రీ॥శ॥ 717 నాటి రాజు ఇంద్రభూతి వ్రాసిన తాంత్రిక బౌద్ధ గ్రంధము "జ్ఞానసిద్ధి" లో జగన్నాధుడుండెనట. తాంత్రిక బౌద్ధాచార్య జ్ఞానమిత్ర జగన్నాధుని దర్శించేవాడట. ఒకనాడతడవమానింప బడిన కారణాన అర్చామూర్తుల శరీరాంగాలు నాటినుండీ కనిపించ మానాయట. ఈ లెఖను క్రీ.శ. 8-10 శతాబ్దాలలో జగన్నాధుడు తాంత్రిక బౌద్ధుల అర్చామూర్తి.

పూర్వం కళింగ కుత్తర రాజ్యాలలో సోదర - సోదరీ పూజ లుండెనట, ఇతర రాజ్యాలలో ఏకానాంశ (శక్తి, దుర్గ, సుభద్ర) సోదరులతో పూజింప బడెనట. గాథలలో సుభద్ర ఏనాడు ఈ గుడిలో చేరెనో, జగన్నాధుడు ఏనాడు వాసుదేవుడయ్యెనో తెలియదు. పాంచరాత్ర పంథా కారణంగా హలధర గధాధారుని జేరె నన్నట్లే వైష్ణవ శాక్తేయ సమ్మేళనతో సుభద్ర అనెదరు. ఇవన్నీ క్రీ.శ. 12వ శతాబ్ద పూర్వ విషయాలు.

పురీలో గూడ ఆలయ నిర్మాణ మేనాటిదో తెలియదు. ముమ్మడి అనంగ భీమ నిర్మితమన్నారు. ఆ గుడి కటకంలో ఉన్నదన్నారు. నిర్మాత ఇతనితాత చోడగంగుఅన్న శాసనమున్నది. విజయ చిహ్నంగా క్రీ.శ. 1030లో చోడగంగు నిర్మించినది గోపురమన్నారు. ఇతనికి పూర్వమే గుడి ఉండెనన్నారు. సోమ వంశ యయాతి మహాశివగుప్త; బాలార్జునుని తల్లి కట్టించె ననే వాదమున్నది. ఈ తల్లీకొడుకుల నాటి దక్షిణ కోసల గుడులు పోలినవి ఉత్కళలో ఉన్నవి. పురీ అర్చా మూర్తులను పోలినవి దక్షిణ కోసలలో ఉన్నవా? వీరు శబరులట. వీరి పూర్వపు దక్షిణ కోసల శరభపుర పేరు శబరకు మార్పా?

పురీ జగన్నాధంలో మరో అమ్మవారున్నది. పేరు మరచాను. కళింగలో జైన బౌద్ధాలు, శైవ శాక్తేయాలతో పోల్చిన వైష్ణవం పురాతనం గాదు. ఈ గాథల బట్టి బౌద్ధులు, వైష్ణవులూ ఆరణ్యక దేవుని పూజించారు. పురీ అర్చామూర్తులు ఆరసవల్లి శ్రీకూర్మం గుడుల్లో వున్నారు. సౌర, వైష్ణవ ప్రసక్తి చోడగంగు నాటిది. అరసవెల్లి గుడిలో సూర్యనారాయణ గర్భగుడి మధ్యలో ఉన్నందున పూర్వం అది శైవశాక్తేయాల దనిపించును. తాంత్రిక బౌద్ధం (ప్రతిమలు) శైవశాక్తేయాలలో కలసి పోయిన వైనమున్నది. సూర్య

నారాయణుని ప్రతీమలో కోనాదిత్యుని పోలిక లెక్క-వ. అరసవల్లి భోగీశ్వరుడు (సూర్యశివ) లింగమూర్తి యేమో.

శ్రీ, శక్తి, సుభద్ర - సోదరులు బలరామ కృష్ణులతో సమానంగా పూజ లందుట ఆర్థిక సాంఘికాలలో మాతృ పితృ స్వామ్యాల కలయికలో మాతృ ప్రాధాన్యతకు ప్రతీక సుభద్ర. ఆటవికులలో స్త్రీ ప్రాధాన్యత, అమ్మవార్ల పూజ లెక్క-వ. క్షత్రియులుగా మారిన వారి స్త్రీలు భౌమకర వంశీయుల రాణులూ పాలించారు, శాసనాలు వేశారు. ఇటీవలి కాలంలో గూడా శ్రీకాకుళం జిల్లాలోనూ పిత్రార్జితాలలో పుత్రికలకు పాలుండేదట.

సంకర్షణ వాసుదేవులకు పంట, జన వికాస ప్రమేయ మున్నది. ఈ అర్చా మూర్తులకు పృథ్వీ తంత్ర సంబంధమున్నదేమో "మోక్షకుణ్డమ్" లో వెదుకగలను. జగన్నాధుడు కృష్ణవర్ణుడు కృష్ణ పరమైనాడా? ఈ రూపాలు శాబర మని పరిశోధకాభిప్రాయము. శాంబరీ విద్య ట్రిక్, మ్యాజిక్ తాంత్రికుల్లోనే గాదు ఆరణ్యక పూజార్లలో ఉండెను. ఆరణ్యకుల మాహుకమ్మ (రేణుక) గుండ్రాయి, శీర్ష రూపము. ఆలంపూర్ రేణుక కబంధ పోలిక ఈరాన్ నదీ దేవత - పృథ్వీశక్తి. ఆరణ్యకులు, ఆదిమ జాతులు వర్గ సాంకేతిక చిహ్నాలు (totem) మానవ దేహాలు గాక, చెట్లు, పక్షులు, పాములు, జంతువులు వగయిరా. వారి కవి ఆరాధ్య మూర్తులు (సాళ, ముండ్డా, రాట), ఇలపేల్పులు. గ్రామాలలో పోతురాజు స్తంభాల అగ్రభాగం పోలిక ఊర్ధ్వ కోణ పృష్ఠ చిహ్నం. బౌద్ధులూ ఆదిలో బుద్ధుని రూపంగా చెట్లు పూజించారు. ఈ లెఖను తమ సంస్కృతి నిచ్చి జనుల మాన్యుల జేసిన బ్రాహ్మణ్యం ఆరణ్యక దైవాలకు హీనమూల్య మిచ్చెననాలి.

ఆటవికులలో ఉత్పాదక దశ కాకర్షితులైన వారిలో కృషీవలురలో ప్రసిద్ధులు, కోయ, గోండు, సవరవారు. శబరులనే సంస్కృత సాహిత్యంలో గుండ్రలన్నారట. ధాన్యం సాగు - ఎగుమతులకు పూర్వం కళింగ ప్రసిద్ధము.. మగధ వారికి బస్మతి పోలిన పరిమళ ధాన్యముండెను. కళింగ ధాన్యం రాజ భోజనాలు. సాత కర్ణుల రాజధాని ధాన్య కటకము. కళింగాటవికుల ధాన్యం చినా (కాగని). కళింగలో ధాన్య ప్రసక్తి గల తావులు గుంజాం, ప్రాబూక, సాళి పెపెటక వగయిరా. పురీ అర్చామూర్తులు పుటప్రమేయం పరిశోధనీయము.

కోక - ఈదుచెట్టు - ఈదులవలస పాఠకుని 'వరదపాశం' చాపకూడు పురీనుండి వ్యాపించెనేమో. వంటకాల మధ్యనుంచి చుట్టూ కూర్చొని తినుట అనేక దేశాలలో పురాతనాచారము, బ్రాహ్మణ్యం తెచ్చిన భోజన భేషజాలు బౌద్ధుల భిక్షాటన కారణంగా సహజము. పురీలో కుల - వర్ణ, సాంఘికమైన అంతస్తులు లేవు. జగన్నాధుని పేరిట జరిగిన సంఘ సంస్కారము. ఖుర్దా రాజులు గుడి ధర్మకర్తలు - 'వీరు గుడి వాకిలి చీపురుతో తుడిచే ఆచారంలో పరమార్థం ఆదే. చీపురు (సమ్మార్జని) వాడకం బౌద్ధులదట' కళింగ శాసనాలలో దేవాలయ పారిశుధ్యానికి చాల ప్రాముఖ్యత కాన్పించును, రోజుకు మూడుసార్లు తుడిపించిన వైనమున్నది.

బౌద్ధుల బద్ధ విరోధులుగా భావించిన బ్రాహ్మణ్యం దశావతారాల జాబితాలో బుద్ధుని చేర్చడం విశేషమే. ఐతే బుద్ధావతార గాథలో పేరు తప్ప బౌద్ధ మత ప్రాముఖ్యత కనించదు. కళింగలోగూడ ఒకప్పుడు బౌద్ధం జనమతము. హీనయాన, మహాయాన, వజ్రయాన పంథాల క్షేత్రాలనేకముండెను. దక్షిణ కళింగ మనబడిన ప్రాంతాలలో చాల విహారములుండెను. శ్రీకాకుళానికి 12 మైళ్ళ మూరాన గార గ్రామం చేరువనే కొండ సాలిహుండా చూచాను. దిగువ పరమరగా సాలిహుండా గ్రామంలో వజ్రయాన ప్రతిమలు వంశధారా తీరాన ఉన్నవి.

సాలిహుండా ఏనాటిదో సరైన నిర్ణయం లేదు, కాని జనవాణి కాలావహన సంబంధము. పురావస్తు శాఖ సేకరించిన వాటిబట్టి క్రీ.శ. 1-వ శతాబ్దానికీ క్షేత్రమున్నది. పేరు మహా ఉగ పవ్వత (పర్వత) విహారము, శత్తహారామ సాలిపెట (ర) క, సాలిపెటకేఘస్సకటక. పరిశోధకాభిప్రాయంబట్టి సాలిహుండా శాతవాహనులనాటిది, లభించిన బుద్ధ ప్రతిమలు అమరావతి, నాగార్జున కొండ పోలినపట. ఇది హీనయాన, మహాయాన, వజ్రయాన - మూడు పంథాలవారికీ క్షేత్రం, విక్రమశిల వజ్రయానపంథా పోలికలుండెను. శ్రీహర్షం శాసనంబట్టి సాలిపెండాం, నులిగాంగుల శాసనాలలో ముండపట్టు. పేరు బట్టి సాలిహుండా ధాన్య వర్తక కేంద్రము - క్రీ.శ. 57 నాటి రోమన్ చక్రవర్తి నైబీరియస్ నాణె ముద్రిక లభించుట. వాణిజ్య కేంద్రం (రేపు) అనడానికీ మరో ఆధారం

చేరువలో సింగుపురం దేవుడు హాటకేశ్వరుడు. సాలిహుండా కొండమీదికి తూర్పున కళింగ పట్నం, దక్షిణాన శ్రీకూర్మాం గుడీ, పడమరగా సింగుపురంగుడీ కనిపించును.

క్షేత్రి నామంలో సాలి/శాలి బౌద్ధులకు పవిత్రమైన సాల (మద్ది) వృక్షం, ఆటవికుల సాలి (దేవుడు) సంబంధముండెనా? సింహళం (శ్రీలంక) మరోపేరు సీమురజెన్, సాలిసిముండాం, టాలమీ పేర్కొన్న సాలికె సంబంధం సాలిహుండాంకుండిన ఇదే దంతపురమనిపించును. సాలిహుండా మహా ఉగపర్వత (విహారం) సముద్రి సంబంధంగా కొందరూహించారు. బంగాళాఖాతాన్ని మహోదధి, హరకేలి అనేవారు. సాలిహుండాం మహోదధికి నాలుగు మైళ్ళలో ఉన్నది. సాలిపాటకె ఖుసకటక మన్నందున సాలిపాటక (పథక - రహదారి) క్షేత్రినామం స్తూపమున్న రేఖ, పట్నమనదగునా? గాంగ శాసనాలలో శాలివనం ఇదే కావచ్చును. పాటక అర్థాలలో పరిపాలనా ప్రాంత (తాలూకా, జిల్లా, మండల, విషయ పోలిక) ము కాబట్టి సాలిహుండా సాలిపాటక అనే పాలనా ప్రాంతాన ధుస్య కటక మనదగును.

సవరణ:- 49-వ పేజీలో హస్తివర్మ రొహణంకిలో ప్రతిష్టించిన దేవుడు రణభీతోదయుగా చదువ గోరెదము.

కళింగులు

గాంగుల నాడు అసంఖ్యాకంగా బ్రాహ్మణులు కళింగ జేరారు. వీరు రాజులు, గుడులు చుట్టూ తిరుగుటలో అగ్రహార, భూదాన గ్రహీతలై భూ స్వామ్య వ్యవస్థకే చేరారట. వైదిక కర్మలు చేయిస్తూ ఒక వర్గం - కొందరు కళింగ మంత్రిసేనానులైనారు. కాయస్తులు బ్రహ్మ క్షత్రియులలో కలసిపోయా రట. శాసనాలలో ఏకరణాలు, క్షత్రియులపిమ్మటి అంతస్తువారు, చిత్రగుప్తవంశీ యులు - వ్రియసంవారు. అస్సాం, ఉత్తర రాష్ట్రాలలో కాయస్తులు కాకతి పేరిటి వారున్నారు. కళింగ శాసనాలలో నాయకులలో వీరూ ఉన్నారు. మాధు రియ నాయకుని భార్య గుండమనాయకి మధుకేశ్వరాలయ శాసనాలలో ఉద్ధది. కాయస్తులూ, కళింగ బ్రాహ్మణులమనేవారూ వైదిక కర్మలు చేయించిన వైనం లేదు. కళింగ బ్రాహ్మణులు పాశుపతానికి చెందినవారో, దేవరి సంబంధమో, పూజార్లుగా ఉన్నారు.

వైదిక కర్మానుష్టాన భంగమో, మరే కారణాన్నో బ్రాహ్మణ్యం సము ద్రయానం నిషేధించెను. నౌకా వాణిజ్యానికిది దెబ్బ. వీరికి ప్రాయశ్చిత్త సంస్కారం పెట్టారు. పెనుగొండ వైశ్యులు వైదిక ధర్మాన్ననుసరించారు. తమ పురాణాలలో నిందాపూర్వకంగా పేర్కొన్నవారిలో కళింగ వైశ్యులున్నారు. కళింగ బ్రాహ్మణులవలె కళింగ వైశ్యులు మాంసాహారులు, వైదిక కర్మలు జే యరు. శ్రీకాకుళంలో కన్యకాపరమేశ్వరి గుడి ఉన్నట్లు గుర్తు,

సింహళం, తూర్పు దేశాలతో విరివిగా వర్తకం చేసినది కళింగవైశ్యులు. వారి ఓడలూ ప్రసిద్ధము. పెనుగొండ వైశ్యులకు విదేశీ వాణిజ్యమున్న వైనం లేదు. కళింగ కోమటివారేగాక ఇతరులూ సముద్ర వ్యాపారం సాగించారనడా నికి ఓడబలిజ ఒక కులము. కాళింగులు బౌద్ధ యుగానికే మెట్టదారి సార్థవా హులు. మెట్టదారి ధన్యం వర్తక బిడారు (పెటీకాటము) వాడు. పెటీకెవారి నౌకా వాణిజ్యం పురాతనం కాదు. బర్మా, జావా, సుమిత్రా లో కోయింగ్, హోలిం గ్‌లనబడినవారు కాళింగులు. ఉడ్రుల గూర్చి పరిశోధించినవారు తూర్పు దేశా లలో స్థిరపడిన తైలంగ్‌లు తెలుగువారు, త్రికళింగులన్నారు. కళింగ వైశ్య లలో 'దీక్ష' వైదికం ఒడుగు పోలినదే. పెండ్లి పిమ్మట 'ఓడ వదులుట' ఆ

చారం, శుభకార్యాలలో కుంకుమబొట్టు, తాంబూలం బదులు లవంగాలు పంచే ఆచారం కళింగ కోమటి వారి పూర్వపు నౌకా వాణిజ్య సూచన. కాళిదాసు నాడూ ఈ లవంగాలు పంచే ఆచారముండెనట.

గాంగులు వైశ్యుల కగ్రహారీయడం వాణిజ్య ప్రోత్సాహము. ముఖలింగం, నకరు వైశ్యధర్మాసనా కేంద్రం కూడానేమో. సాంహుండా, కళింగపట్నములే గాక భీమునిపట్నం, విశాఖపట్నం గాంగులనాడభివృద్ధి చెందిన నౌకా వాణిజ్య కేంద్రాలు. నౌకా వాణిజ్యం సాతవాహనులనాటిది. వాణిజ్య విశేషాలు, నాటి ధరలు, సుంకాలు గూర్చిన చరిత్ర, ఆ వర్తకులకు సౌకర్యాలు చరిత్ర తెలుగునాటవి కాకతీయ, రెడ్డి యుగాలవి, మోటుపల్లైయ్యున్నది. పల్లవ రాజులు తూర్పు దీవుల దండయాత్ర - భారతీయ సంస్కృతీ వ్యాప్తి అనే పరిశోధన పసలేనిది. తూర్పు దీవులలో పేర్లు శ్రీవిజయ, వర్మాభిధానులైన రాజుల వంశాలలో శైలం వగైరా - కళింగ శైలోద్భవ, గాంగుల నాటివని పించును. కాగా భౌమకరులనాడు చీనాతో రాక పోక లుండెను. తూర్పు దేశాలలో భారతీయ సంస్కృతీ వ్యాప్తి చేసినది పల్లవులు కారు, కాళింగులు. పురావస్తు శాఖవారి సేకరణల్లో ఉన్న చోడగంగు శాసనాలు ప్రకటించిన కళింగ వాణిజ్య చరిత్ర, భూ, జల మార్గాల భంగపడిన వర్తకులకై ముఖలింగంలో చోడగంగు ఏర్పాటు చేసిన సౌకర్యాలు తెలియగలవు.

గాంగుల శాసనాలలో ప్రాదేశికత సూచించే పేర్లలో వర్తని వర్తక బిడారు రహదారి సూచనయేమో. కళింగలోనూ వర్తకం గుడుల చుట్టూ ఉండెను. క్రీ.శ. 7-వ శతాబ్దం నుండి గుడులలో దేవుని పరిచారికలు గుడిసానులు, ఆట పాటలతో మెప్పించేవారే గాక రాణులు సత్వాలంకారాలతో సుందరాంగులను దేవాలయాలకు వైఖరీయం చేసిన ఆచార పరిశోధ యము. సంతల వంటివే హట్ట, హాటక. కళింగ వైశ్యులలో వైశ్యరాజు ఇంటి పేటి వారు పూర్వం పెట్టిసమయం - ధర్మాసనాధ్యక్షులు. పెనుగొండ వైశ్యులు పురాణంలో స్త్రీలు 'కురూపి' లయ్యే అమ్మవారి శాపం - కళింగ వైశ్యుల కన్వయించదేమో, విజయనగరం భేరీకోమటి (బేహారి) స్త్రీలు అందగత్తెలు. పెనుగొండ వైశ్యులు యుద్ధాలలో పాల్గొనుట నెలనాటివారి పరిపాలనా కాలము. అంతకు పూర్వమే

కళింగ వైశ్యులు యుద్ధాలలో పాల్గొన్నారు. యుద్ధరంగంలో వజ్రహస్తదేవుని ప్రాణాపాయాన్నుండి కాపాడినది కళింగ వైశ్యుడు. సైన్యాలలో పనిచేసిన కాయస్తులు, కోమటివారు, తదితరులు నాయకులనబడినారు.

కళింగ నాయకులు పార్శ్వాధికారాలు, భోజక, రాష్ట్రికూట వగైరా పోయి గ్రామాధికారులుగా మిగిలారు. కళింగలో గ్రామాధికారులను నాయుడనే దరు. వీరందరూ బ్రాహ్మణులు కారు. పద్మనాయక వెలమవారు కళింగలో ఉన్నారు. వీరి కుదురు తెలంగాణా కాకతీయవాసాని - నవాబులనాడూ కళింగ కూ వ్యాపించారు. వీరికి పూర్వులు, పద్మవాయకులుకాని వెలమవారూ (కొప్పు వెలమ, పోల్నాటి వెలమ వగైరా) వ్యవసాయ వాణిజ్యాలలో నాయడు వాచ్యులుగా ఉన్నందున వీరి పూర్వులు సైన్యాలలో, పరిపాలనా యంత్రాంగంలో వారనించును. నాయనంగారు వాడుక నాయుడే.

కాళింగులలో కళింగబ్రాహ్మణ, కళింగ కోమటిగాక మరో వర్గమున్నది. వీరు క్షత్రియ, శూద్ర రెండూను. కాళింగులు ఆయుధజీవనం, కృషివాణిజ్యాలలో ఉండుటే ఈ మూడు కులాల కారణంగావచ్చును. బ్రాహ్మణులు సద్దుమణిగాక కోస్తానుండి ఉప్పు బిడార్లు నడపినవారు, యుద్ధాలలో సామగ్రితో తిరిగినవారు బంజారీవారు - వీరిలో రెండు 'వర్ణము'లు. లంబాడీలనబడిన కారణం లవణ - లమన వర్తకమైయ్యుండును. ఉప్పుగల్లుకు పనికిరావనే తృణీకారాభావం - పూర్వం ఉప్పుకెంతో విలువ ఉండేది - ఉపయోగం అలాంటిది. నేడు చౌకగా లభిస్తున్నది. పూర్వం ధాన్యం కళింగలోకూడా కారుచౌక - అధికోత్పత్తి సాధించిన ఆంధ్రప్రదేశ్ ధాన్యం రాజకీయాలు అందరెరిగినవే - బంజారీవారిలో బ్రాహ్మణులట మధురలు. లంబాడీ స్త్రీలక్కలేని శిరోజ సంస్కారం - గుడ్డతో తయారైన దాని శిలోజాలమధ్యపై బిగించి తలపై ముసుగు గుడారంవలె కనిపించును. ఈ ఆచారం ఇతర జాతులలోనూ ఉన్నది. అందరూ సంచార జాతులే. బంజారీ వారిలో లంబాడీవారు 'క్షత్రియ, వైశ్య, శూద్ర' మూడూను.

కళింగ శాసనాలలో పరిపాలనా ప్రాంతవిభజన మండల– ప్రావిన్స్; భుక్తి, విషయ - డివిజన్; విషయ, రాష్ట్ర్ర - డిస్ట్రిక్టు; భోగ, ఖండ–తాలూకా గా నిర్ణయించారు పరిశోధకులు. ఉత్క–ళ విషయ, కొంగోద మండల, సోదా మండల; కళింగ భుక్తి,, కళింగ విషయ, రూప్యవర్తని, కోల వర్తని, వరాహ వర్తని, కంటకా వర్తని యనబడినవి విషయ - గుహదేవ పాటక, సాలిపాటక, మేంగీ పాటక (తాలూకా) జనాభా. పైశాల్య మెక్కువున్నవి నగరాలు (కళింగ నగర), అంతకన్న చిన్నవి పురాలు (దంతపుర, పిష్టపుర, భోగాపుర, సింహపుర) ఓడ్రులు, కొందరు పరిశోధకులు నాటి రాజ్యాలు ఓడ్ర్ర / ఉత్క–ళ: కొంగోద: కళింగ; దక్షిణ కోసల మొత్తం కళింగ - ఈ ప్రాంతం ఒరిస్సా అనడం భే సబబు.

*　　*　　*

మాన్యుల శాంతియుత ఉద్యమాలు, త్యాగాలు మరచాము. విధ్వంస కాండ స్వరాజ్య సాధన భావం సృష్టించారు. 'క్విట్ ఇండియా' ఉద్యమం కాలాన క్రిమినల్–పొలిటికల్ ఒకే గాట కట్టారు. D.I.R. అరెస్టు, శిక్షలు. నిజానికి బ్రిటిషు వారిని పంపి వేసినది నేపీ తిరుగుబాటు. ఐనా శతాబ్దాల పెనకుక్రపెళ్ళి భారతస్వతంత్ర్ర యుద్ధాలుగా చాలా చెప్పారు. రాజకీయ ప్రమేయం లేని నేరస్తులనూ, స్వాతంత్ర్య సమర యోధుల జేసారు, తమ నాయకుని (గాంధీ) నిర్బంధించిన బ్రిటిషు వారిపై కళింగ సవరవారి ఫిర్యాదే ఈ 'చరిత్ర కర్తల'కు భారత స్వతంత్ర్ర యుద్ధం కాని కారణం?




No 94



No. 95



No, 96




No 97



No 98



No 99




No, 100




No 101




No. 102



No. 103




No. 104




No. 105




No. 107




No. 106




No. 108




No 109



No. 110




No. 111



No. 112



No. 113



No 114

199 . .

చిత్ర సూచిక

పేజీ 71 నెం. 1 పశుపతి, మహిష విషాణ కిరీటి. మొహొంజాదారో– A. S. 1 న్యూఢిల్లీ.

,, 71 ,, 2 మహాదేవి – ఆండాకారం లోథాల్, రాజస్తాన్.

,, 72 ,, 3 అవ్యక్తం – శీర్షం – హొత్తీలనాటి దేవుడు, పూజారి, టర్కీ

,, 72 ,, 4 వ్యక్తావ్యక్తరూపం – శీర్షాకారం – సౌరం ఈజిప్టు

,, 73 ,, 5 వ్యక్తావ్యక్త రూపాలు, సబటినోవ్కా, విథ్వేనియా, రష్యా

,, 73 ,, 6 సెన్నాకెరీబ్‌నాటి మృగవాహన, అస్సీరియన్ దైవాలు, టర్కీ

,, 74 ,, 7 శీర్ష రూపమిచ్చిన గుండార్మియి, రేణుక, మాహూరి

,, 74 ,, 8 రూపకల్పన – జ్యోతిర్మండల – మృగశీర్షలు సుడాన్

,, 75 ,, 9 చాంద్ర, డయానా (జ్ఞాన) బహుస్తవి, మాతాభావం, లిబియా

,, 75 ,, 10 మహామాత, కైబెలీ, సింహలాంఛని టర్కీ

,, 76 ,, 11 జ్యోతిర్మండల రూపకల్పన బాబిలానియా

,, 76 ,, 12 పాలకీదేవి (హారతి), సంకరం. A. S. I. విశాఖపట్నం

,, 77 ,, 13 ఊర్ధ్వరేతస్క, నటరాజు, ముఖలింగం విశాఖపట్నం

,, 77 ,, 14 సోమేశ్వరాలయ శృంగారశిల్పం ముఖలిగం G.R.V.

,, 78 ,, 15 మరీచీ, వజ్రియాన, సాలిహుండా ,,

,, 78 ,, 16 ఆనంతరతి, మధుకేశ్వరాలయం, ముఖలింగం ,,

,, 79 ,, 17 గుంటుపల్లి విహారం D.I.P.R. హైదరాబాద్

,, 79 ,, 18 మధూకేశ్వర నిజరూపం, ముఖలింగం

,, 80 ,, 19 వైష్ణవి. డా॥ బి. వి. నాథ్, భువనేశ్వర్ ఒరిస్సా

,, 80 ,, 20 యమి (వారాహీ) ,,

,, 80 ,, 21 విశ్వబ్రాహ్మణుల కామాక్షి, రాజరాజేశ్వరీ. శ్రీ పి. వి, రాఘవాచారి తా॥గూడెం

80 ,, 22 సోమేశ్వరాలయ శృంగారశిల్పం, ముఖలింగం G.R.V.

1 ,, 23 వృషభశీర్షుడు మిలాక్రం – నరబలి, కనాన్, D.P.R.L. ఫ్లబ్బాయేలు

1 ,, 24 నారసింహ, క్రీ. పూ. 14–వ శతాబ్ది ,,

1 ,, 25 మాతాదేవిలు, క్రీ. పూ. 800 కనాన్ ,,

V.R. NARAYANA RAO LIBRARY
R.NARL.
D.P.R.L.
Acc. No.

పేజీ 82 నెం. 26 పంటదేవత (వారాహీ) ఇజ్రాయేలు

82 27 జ్యేష్టుని దేవునికి బలిఇచ్చే ఆచారం-అబ్రహాం-ఇస్సాకు ,,

83 28 సర్ప. మీన చిహ్నాలు, అథీనా P. M'S ఆఫీస్, గ్రీసు

83 29 సంచారదశ దైవాలు ఇజ్రాయేలు

83 30 నాగపాణి, క్రీటు మహాదేవి తలపై ఉలూకం

84 31 సంచారదశదైవం, నికోసియా, సైప్రస్

84 32 పశుపతి, చేయువ కుక్క - సెరాపిస్. సిరియా

84 33 గ్రీకు శాకంబరి పెర్సిఫోని (కోరి)

85 34 ఫినీషుల మాతాదేవి, బైబ్లస్ లెబనాన్

85 35 మహామాత ఈశి - ఈజిప్టు

85 36 మాతాదేవి; కనాన్ ఇజ్రాయేలు

86 37 చాముండ; డా. బి. వి. నాథ్; భువనేశ్వర్; ఒరిస్సా

86 38 సెఫ్ - బీజప్రాధాన్యత ఈజిప్టు

86 39 ఈశి పూర్వపు గోరూపిణి హాథ్‌హోర్ ,,

87 40 సృష్ట్యారంభం - భూమ్యాకాశాల పేరుజేయుట ,,

87 41 నంది, ఆపిస్ బుల్ ,,

87 42 మధుకేశ్వరాలయం మహిషమర్దని, సోమేశ్వరాలయం
మహిషభమర్దని, సృగాలచిహ్న చండిక, ఆరుగొలను G.R V.

88 43 శృంగారదేవి, వీనస్ బలాత్కారం, P.M'S ఆఫీసు, గ్రీసు

89 44 బుద్ధ, సారనాథ్

89 45 గ్రీకు సముద్రిదేవుడు, పోసిడన్, P.M'S ఆఫీసు, గ్రీసు

90 46 నాగపూజ - సాలేయ - రోహిత డా॥ బి. వి. నాథ్,
భువనేశ్వర్, ఒరిస్సా

90 47 తెలంగాణా - ముకుర వీక్షణ, అజంతా అనుసరణ.

139 48 ఆటవికులు; జంగమదేవర - శ్రీ తుమ్మలపల్లి సత్యనా
మూర్తి,
పెనుగొండ ప్రభ, వైశ్యుల యాచించువారు.

పేజీ 139 నెం. 49 తెలంగాణా శిధిలాలు - రాజు: వీరగల్లు; అశ్వారూఢ: కాలభైరవ GRV

140 50 కట్టమల్లన్న, ఎర్రగొల్లవారు పూజార్లు, మైలార, ఓరుగల్లు ,,

140 51 ఈశి, స్త్రీల దేవత, పూజాభావం ఈజిప్టు

141 52 నృత్యసుందరులు - రామప్పగుడి D.I.P R. హైదరాబాద

141 53 పల్మరీనియా వీరులు సిరియా

142 54 మల్లికార్జునుడైన మైలార; ఖండేరాయా; ఐనవోలు GRV

142 55 తమిళనాడు స్థలరక్షక అయ్యనార్ శ్రీ చెక్కా అప్పారావు

142 56 అజంతా ముకుర వీక్షణ శ్రీ బి. యస్. ప్రకాశరావు

142 57 నృగాల శీర్షం - అనుబిస్ - ప్రేతలోకం ఈజిప్టు

143 58 వసంతలక్ష్మి - కాకతీయ శిల్పం GRV

143 59 మూషిక చిహ్నా; 'ఎల్లారమ్మ' మండపాక GRV

144 60 ఎట్రూస్కన్ దేవత; ఉగ్రభావం ఇటలీ

144 61 'కళింగారమ్మ' శ్రీ రవీంద్రరెడ్డి; ముఖేన

145 62 శ్రేణి - దేసాయి చిహ్నం - వజ్రభైసుగ; సమయప్రభ - బసవ శంకర బిరుద

145 63 ఖండోబా; జెజురి మహారాష్ట్ర

146 64 శ్రీ వాసవీ కన్యక; శ్రీ జి.వి.యల్. గుప్త; పెనుగొండ

146 65 తెలంగాణా - నటరాజు; GRV

146 66 తెలంగాణా; నందులు ,,

146 67 గ్రీకు మహాదేవి అఫ్రోదితీ; (వీనస్) ఇటలీ

147 68 తెలంగాణా ప్రేతాసని; శ్రీ సోమేశ్వరరావు; హనుమకొండ

147 69 మహాబల హెరకిల్స్; ఓంఫలీ (నాభీ) దేవి జర్మనీ

148 70 తెలంగాణా - జైన వాగ్దేవి; మాత; గోధాసని GRV

148 71 తెలంగాణా విష్ణు; జనార్ధన; వరుణ GRV

149 72 కర్ణాటక - రేణుక (ఎల్లమ్మ) సవదత్తి

149 73 ఫరో (దేవాంశుడైన రాజు) ను దేవుళ్లాశీర్వదించుట ఈజిప్టు

150	74 సంచార జీవులు, గంగిరెడ్లవారు	GRV
151	75 పెద్దింటమ్మ, జలదుర్గ, కొల్లేరు కోటలంక శ్రీ వరప్రసాద మూర్తి రాజు.	
152	76 గ్రీకు సూతికాదేవి	
152	77 అగ్ని / భైరవ, మరొక దేవుడు పెనుగొండ	GRV
152	78 ఆదిమ భావం దైవం, ఇజార్పేలు.	
152	79 తాంత్రికం - "సోవియట్ భూమి"	రష్యా
153	80 కొల్లేరు - పెనుకబడిన తరగతి స్త్రీల చేపలపేట - శ్రీ మూర్తి రాజు	
153	81 కోడెన్ భరుణ్ - నిరాకారం సాకారం మార్పు	రాజస్థాన్
154	82 మల్లారి మార్తాండ భైరవ - 4 రూపాలు, బి.ఆర్.జి.దేసాయి మంగసుళి	
154	83 తెలంగాణా శిథిలాలు - చాముండ; ఓరుగల్లు గుడి ప్రాకారం లో ప్రతిమ, సృగాలచిహ్న	GRV
155	84 కోడిపుంజుల పోట్లాట	శ్రీ మూర్తి రాజు
155	85 బహుపురాతన మహామాత - సిగ్గబిళ్ళ	గాబూ
155	86 ఫణిమండన పార్శ్వనాథ, పద్మాక్షీగుడి, హనుమకొండ	GRV
156	87 సంచార జీవులు - లంబాడీ స్త్రీలు	,,
156	88 ఎట్రూస్కన్ దేవత - సుందరభావం	ఇటలీ
156	89 నాగ - గర్భాశయ, తాంత్రిక.	
157	90 శిఖరం, శ్రీ శైలం, శ్రీ చక్ర అప్పారావు	తా॥గూడెం
157	91 సింహా, ఇజార్పేలు	
158	92 మాలవాకిపెండ్లి శ్రీతుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి, పిప్పర	
158	93 తెలంగాణా శిథిలాలు - కొలనుపాక	GRV

పేజీ	193 నెం	94	హరిజన, దసరా, భల్లూక వేషం	G R.V
	193	95	అటకులోయ, ఆదివాసీ	D.I.P R. హైదరాబాద
	193	96	కొమ్ములదేవుడు, ధ్యుయస్ అమ్మాన్?	సైప్రస్
	193	97	మధుకేశ్వరాలయశృంగారశిల్పం, జి. కమలాకర్,	గుంటూరు
	194	98	,, ,, ,,	,,
	194	99	బుద్ధ, భూమిస్పర్శముద్ర, డా॥ బి. పుల్లాన్నయ్య,	ఆంధ్ర యూనివర్సిటీ, వాల్తేరు
	194	100	ఇందుచూడ, శ్రీకాకుళం	G.R V.
	194	101	మధుకేశ్వరాలయం, ఇంద్ర,	A.S.I. విశాఖపట్నం
	195	102	వరహావతారం, జి. కమలాకర్,	M.A., గుంటూరు
	195	103	బగళా ఉత్తరంగుడి, ముఖలింగం,	G R V.
	195	104	సోమేశ్వరాలయ, అర్ధనారీశ్వర ,,	,,
	195	105	మధుకేశ్వరాలయ, కుడి-ద్వార శిల్పం ,,	,,
	196	106	సంచారజాతి, బంజారావారి ఆంగికం,	D.I.P.R. Hyd.
	196	107	దున్నకొమ్ములపాగా, కోయ ,,	,,
	197	108	మధుకేశ్వరాలయం, జి. కమలాకర్,	ఎం.ఏ., గుంటూరు
	197	109	,, పార్శికాశిల్పం,	G.R.V.
	197	110	,, తోరణ శిల్పం	,,
	198	111	సోమేశ్వరాలయం, హరిహర,	,,
	198	112	మధుకేశ్వరాలయం - సప్త ఫణీచ్ఛత్ర్, జి. కమలాకర్,	ఎం.ఏ., గుంటూరు
	198	113	మహిషవిషాణ కిరీటులు - ఒరిస్సా	T.L.N. రావు, M. A., LLM
	198	114	తార, మైత్రేయ, ఏకజటా? సాలిహుండా	G.R.V.
చివరిఅట్ట		115	మధుకేశ్వర ద్వారశిల్పం (ఎడమ)	,,

204

AOUA102B142
BL

కళింగదేవ

July '77

KALINGADEVA.

On Temples and Tribals by G. R. VARMA, in Telugu-Illustrated. Cover by Vaddadi Papayya, Madras. Copyright/Courtesy Credit: A. A. Bard; D. Barrett; D. K. Barua; A. L. Bhasham; S. K. Dixit; M. M. Dunand' V. Elwin; R. E. Enthoven; A. S. Gregor; F. Hintze; C v F-Haimendorf; H. Hodges; V. T. Induchudan; R. A. Jairajbhoy; D. D Kosambi; S. N. Kramer; B. V. Krishnarao; B. C. Law; D. N. Majumdar; R. L. Mitra; Motichandra; R. K. Mukherji; A. P. Sah; S. K. Saraswati; H. K. Sastri; A. K. Sur etc Andhra Historical Research Society; Warburg and Courtland Institute etc.

Chief Epigraphist for Govt. of India, Mysore; Archaeological Survey of India, Hyderabad, New Delhi, Visakhapatnam; Information Dept. Govts. of Andhra, Karnataka, Rajasthan etc. Depts. of Antiquities/Culture/Education: Cyprus; Egypt; Greece; Israel; Italy; Lebonan; Sudan; Syria; Tripolitania; Turkey etc.



Paper used for the printing of this book has been available by the Govt. of India at Concessional rate. Printed at Sri Venkatarama Press, Title at Lakshmi Power Printing Works, Tadepalligudem. Published by VARMAN PUBLICATIONS, TADEPALLIGUDEM. Price Rs. **30**- By Post. Rs. **33**/- NO VPP.

Await Adults & Scholars.

ముఖము ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనావలోక

పుస్తకం సంఖ్య	AOUA102B142
పుస్తకం పేరు	కక్కరేవ
తారీఖు	31 December 2025
ముందు అట్ట	
వెనుక అట్ట	
మొత్తం పేజీలు	
పెద్ద సైజు పేజీలు	
ఖాళీ పేజీలు	
లేని పేజీలు	
తయారు చేసినది	
పేజీలు విడదీసినది	
స్కాన్ చేసినది	
పరీక్ష చేసినది	
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	